# ఉపాధ్యాయుల కరదీపిక

# సాంఘిక శాస్త్రం

## 10 వ తరగతి

రాష్ట్రవిద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు.

## రూపకల్పనలో పాల్గొన్నవారు

1. శ్రీ **కె. సుబ్రమణ్యం**, లెక్చరర్, డైట్, కర్నూలు
2. శ్రీ **యం. నరసింహారెడ్డి**, జి.హెచ్.ఎం., జి.ప.ఉ. పాఠశాల, పెద్దజంగంపల్లి, వైఎస్ఆర్ కడప.
3. శ్రీ **వి. శ్రీనివాసరావు**, జి.హెచ్.ఎం., .జి.ప.ఉ. పాఠశాల, బొండపల్లి, విజయనగరం.
4. శ్రీ **యం. పాపయ్య**, లెక్చరర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.
5. శ్రీ **ఆర్. గణపతి**, యస్.ఎ., జి.ప.ఉ. పాఠశాల, లాదెల్ల, వరంగల్.
6. శ్రీ **ఎ. లక్ష్మణ్‌రావు**, ఎస్.ఎ., జి.హెచ్.ఎస్. దన్‌గర్‌వాడి, కరీంనగర్.
7. శ్రీ **యు. ఆనంద కుమార్**, ఎస్.ఎ., జి.ప. ఉ.పా. సుజాత నగర్, ఖమ్మం.
8. శ్రీ **పి. రథంగపాణి రెడ్డి**, ఎస్.ఎ., జి.ప. ఉ.పా. పోల్కంపల్లి, అడ్డాకల్ (మం), మహబూబ్‌నగర్.
9. శ్రీ **టి. రామకృష్ణ,** యస్.ఎ., జి.ప.ఉ. పాఠశాల, దేవ పెనుగొండ, పశ్చిమగోదావరి.
10. శ్రీ **టి. వెంకటయ్య,** యస్.ఎ., జి.ప.ఉ. పాఠశాల, ఎగువ వీధి, చిత్తూరు.
11. శ్రీ **కె. శ్రీనివాసరావు,** యస్.ఎ., యమ్.పి.యు.పి.యస్. పి.ఆర్.పల్లి, టెక్కలి, శ్రీకాకుళం.
12. శ్రీ **యన్.సి.జగన్నాథ్,** ప్ర.పా., కుల్సుంపుర, హైదరాబాద్.
13. శ్రీమతి **వి. అలివేలుమంగ,** హెచ్.ఎం., శ్రీ సరస్వతి శిశుమందిర్, సైదాబాద్, హైదరాబాద్.
14. శ్రీ **యస్. వినాయక్**, కో-ఆర్డినేటర్, సి & టి విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్

## సమన్వయం

శ్రీ **మల్యాల పాపయ్య**, లెక్చరర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

శ్రీమతి **దుగ్గిరెడ్డి విజయలక్ష్మి**, లెక్చరర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైద్రాబాద్.

## ఎడిటింగ్

**డా॥ఎన్.ఉపేందర్‌రెడ్డి,**

ప్రొఫెసర్, విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తక విభాగం,

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

## సలహాదారులు

**శ్రీ జి.గోపాల్‌రెడ్డి,** పూర్వ సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధనా శిక్షణ సంస్థ,
హైదరాబాదు

**శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి,** సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధనా శిక్షణ సంస్థ,
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు

# ముందుమాట

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005 (NCF-2005), విద్యాహక్కు చట్టం-2009, ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధి పత్రం-2011 మార్గదర్శకాలను ఆధారం చేసికొని మన రాష్ట్రంలో 2012-2013 విద్యా సంవత్సరం నుండి 6, 7 తరగతులకు, 2013-14 నుండి 8, 9 తరగతులకు సాంఘికశాస్త్ర నూతన పాఠ్యపుస్తకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతున్నది. ప్రస్తుతం 2014-15 విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి నూతన పాఠ్యపుస్తకంను అమలు పరచవలసియున్నది.

నూతనంగా రూపొందించిన 6, 7, 8 తరగతుల పాఠ్యపుస్తకాల్లో భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థికశాస్త్రం అనే నాలుగు భాగాలను సమ్మిళితం చేస్తూ 6 ఇతివృత్తాలుగా సంకలనం చేయడం జరిగింది. 9, 10 తరగతుల పాఠ్య పుస్తకాల్లో భూగోళం, ఆర్థికశాస్త్రంలను మొదటి భాగంగానూ, చరిత్ర, పౌరశాస్త్రంలను రెండవ భాగంగానూ సంకలనం చేయడం జరిగింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి భాగం పేపర్ I గానూ, రెండవ భాగం పేపర్ II గానూ ఉంటుంది.

పదవ తరగతి పాఠ్య పుస్తకంలో భారతదేశ భౌగోళిక స్వరూపం, శీతోష్ణస్థితి, నదులు, ప్రజలు-వలసలు, వారి అభివృద్ధికి సంబంధించిన భావనలు, ఉపాధి అవకాశాలు, ప్రపంచీకరణ, ఆహారభద్రత వంటి అనేక అంశాలను విస్తృతరూపంలో చర్చించడం జరిగింది. అలాగే ప్రపంచ యుద్ధాల పరిణామాలు, స్వాతంత్ర్యం కోసం, జాతివిముక్తి కోసం వివిధ వలస రాజ్యాలు చేసిన ప్రయత్నాలు, భారత జాతీయోద్యమం, రాజ్యాంగ నిర్మాణం వంటి మౌలిక అంశాలతో బాటు, స్వతంత్రం తర్వాత మన దేశంలో వచ్చిన పరిణామాలను కాలక్రమానుగతంగా చర్చించడం జరిగింది.

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం 2005 మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చినపుడు దానికనుగుణంగా బోధనాభ్యసన కార్యక్రమాలు, ప్రాజెక్టులు, చర్చలు, ప్రశ్నించటం, జట్టు పనులు, క్షేత్రపర్యటనలు వంటివి నిర్వహించి విద్యార్థి కేంద్రిత అభ్యసనంగా మారవలసియున్నది. విద్యాప్రమాణాలు సాధించుటకు నిరంతర సమగ్ర మూల్యాంకనం నిర్వహించవలసియున్నది. దానికై వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక బోధనా సోపానాలను నూతన పద్ధతిలో ఎలా అమలు చేయాలనే విషయంలో ఉపాధ్యాయులకు స్పష్టత ఇవ్వడంతో బాటు నూతన పరీక్షా విధానం గురించి కూడా శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉంది. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, మూల్యాంకనం నిర్వహణ, గ్రేడులు, విద్యార్థిచే సొంతంగా సమాధానాలు రాయించడం వంటి అంశాలను ఉపాధ్యాయుల అవసరాలను గుర్తించి నూతన పరీక్షా విధానాన్ని సులభంగా అర్థం చేసికొని, దానికి అనుగుణంగా తరగతి గదిలో అభ్యసన కార్యక్రమాలు నిర్వహించడం కోసం కావలసిన అనుభవాలను అందించడానికి ఈ కరదీపిక ఉద్దేశింపబడినది - విద్యార్థి భాగస్వామికి ప్రాధాన్యత ఇస్తూ, ఎప్పటికప్పుడు వారి బలాలు, బలహీనతలు గుర్తిస్తూ ఏ విద్యార్థికి ఎలాంటి సహాయం అందించాలో తెలిసికోవడానికి ఈ కరదీపిక ఉపయోగపడుతుంది.

వీటన్నింటిపై సమగ్ర అవగాహనకు శిక్షణలు తోడ్పడుతాయి. కావున ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొని మాడ్యూల్‌లోని అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకొని, తరగతి గదిలో అమలు చేసి పిల్లల్లో గుణాత్మకతను సాధిస్తారని ఆశిస్తూ .....

సంచాలకులు
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైదరాబాదు

# విషయసూచిక


| క్ర.సం. | పాఠం పేరు | పేజీ నంబరు |
|---|---|---|
| 1. | సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకం – అవగాహన | 1 – 22 |
| 2. | సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకం – విశేషాంశాలు | 23 – 27 |
| 3. | సాంఘికశాస్త్రం – విద్యాప్రమాణాలు | 28 – 37 |
| 4. | సాంఘికశాస్త్రం – బోధనావ్యూహాలు | 38 – 52 |
| 5. | బోధనాభ్యసన ప్రక్రియలు – ప్రణాళికలు | 53 – 66 |
| 6. | ఉపాధ్యాయుని సంసిద్ధత | 67 – 71 |
| 7. | 10వ తరగతి పరీక్షలు – సంస్కరణలు | 72 – 88 |
| 8. | నిర్మాణాత్మక మూల్యాంకనం – నిర్వహణ | 89 – 112 |
| 9. | సంగ్రహణాత్మక మూల్యాంకనం – పరీక్షాంశాలు | 113 – 204 |
| 10. | బోధనావనరులు | 205 – 220 |

# 1 సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకం - అవగాహన

నూతన సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాల రూపకల్పనకు NCF-2005, RTE- 2009, APSCF-2011, సాంఘికశాస్త్ర ఆధారపత్రాలను పరిగణనలోకి తీసుకొన్నారు.

కొన్ని మౌళిక ప్రశ్నలపై ఉపాధ్యాయులు ఆలోచించాల్సి ఉంది.

- సాంఘిక శాస్త్రం ఎందుకు బోధించాలి.
- కర్రికులంలో సాంఘికశాస్త్ర ప్రాముఖ్యత ఏమిటి.
- సాంఘికశాస్త్రం ద్వారా ఏమి బోధించాలి.
- సాంఘికశాస్త్రాన్ని ఎలా బోధించాలి.
- ఈ బోధన ద్వారా పిల్లల్లో ఏమి ఆశిస్తున్నాం.
- సాంఘిఖ శాస్త్ర మంచిగా బోదించాలంటే ఉపాధ్యాయులు ఎలా తయారు కావాలి. ఏ ఏ సామర్థ్యాలు కలిగి ఉండాలి.
- సాంఘికశాస్త్ర బోధనకు కనీసంగా అవసరమయ్యే మరియు సమకూర్చుకోవల్సిన వనరులు/TLM ఏమిటి?
- విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు వచ్చాయని తెలుసుకోవాలంటే ఎలా, ఏ ఏ పద్ధతుల ద్వారా మూల్యాంకనం చేస్తారు.
- మంచి సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుకు ఉండాల్సిన లక్షణాలు ఏమిటి.

సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాలు పిల్లలకు సమాచారాన్ని అందించడానికి బదులుగా సమాచారాన్ని అర్థంచేసుకోవడానికి, విశ్లేషించడానికి విభిన్న అవకాశాలు, అనుభవాలు కల్పించడం ద్వారా పిల్లలు తమ సొంత భావనలను పెంపొందించుకోవడమే కాకుండా బోధనలో మార్పుల కోసం ఉద్దేశించబడ్డాయి. తరగతిగదిలో ఎంత ఎక్కువ వైవిధ్యాలు, సామాజిక నేపథ్యాలు ఉంటాయో పిల్లలు అంత ఎక్కువగా అనుభవాలు పొందగల్గుతారు. కాబట్టి నూతన పాఠ్యపుస్తకాలలో స్థానికవనరులు, స్థానిక చరిత్ర, అనుభవాలు, కేస్‌స్టడీలకు చోటు కల్పించడం జరిగింది. పాఠ్యపుస్తకాలలోని పాఠాలు పిల్లలు ఆలోచించడానికి, పాల్గొనడానికి, చర్చించడానికి, ప్రశ్నించడానికి అవకాశం కల్పిస్తున్నాయి. కాబట్టి పిల్లల్లో జ్ఞాన నిర్మాణం జరగడానికి అవకాశం ఇస్తున్నాయి.

## A) సాంఘికశాస్త్ర స్వభావం

వివిధ రకాలైన సబ్జెక్టులు అనగా చరిత్ర, భూగోళం, రాజనీతిశాస్త్రం, ఆర్థికశాస్త్రం మొదలగు వాటితో సాంఘికశాస్త్రం ఏర్పాటైంది. ఐతే వీటిలో ప్రతి సబ్జెక్టుకూడా దానికి చెందిన ప్రత్యేకమైన పద్ధతులను దృక్పథాలను కలిగిఉన్నది. ఆయా సబెజక్టులకున్న ప్రత్యేకతలను గౌరవిస్తూనే, వివిధ సబ్జెక్టుల మధ్య అంతర్గత సంబంధం ఉండే విధానాలను అభివృద్ధిపరచడం అవసరం. ఇది వివిధ సామాజిక అంశాలను సమగ్రంగా అర్థంచేసుకోడానికి దారితీయాలి. ఈ కారణాల దృష్ట్యా జాతీయ ఫోకస్ గ్రూపు వివిధ సబ్జెక్టుల మధ్య అంతర్గత సంబంధం ఉండే విధాన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ వివిధ అంశాలను జోడిస్తూ రూపొందించాలని ప్రతిపాదనచేసింది.

సాంఘిక శాస్త్రంలోని విభిన్న విభాగాల మధ్య సంబంధం ఏర్పడడానికి ముందుగా ఆయా విషయాలను మొత్తంగా అర్థం చేసుకోవడం అవసరం. సాంఘిక శాస్త్రం మానవ జీవితంలో జరిగే వివిధ సామాజిక దృగ్విషయాలను వివిధ కోణాలలో అర్థం చేసుకోడానికి ఉపకరిస్తుంది. అంతే కాకుండా సామాజిక ధర్మాలను మరియు విధానాలను అర్థం చేసుకోడానికి కూడా ఉపకరిస్తుంది. అందువల్ల సాంఘిక శాస్త్రం అధ్యయనం ద్వారా ఏమి పెంపొందించాలనుకుంటామో వాటి నుండి దూరం కాకుండా ఉండడానికి వీలుకలుగుతుంది. ఇదే సందర్భంలో సామాజిక విషయాలను అర్థం చేసుకోవడంతో పాటు ప్రపంచాన్ని విస్తృత దృష్టితో చూడడాన్ని నేర్పుతుంది. అందువల్ల సున్నితంగా ఆలోచించడం, సహానుభూతి కలిగి ఉండడాన్ని పెంపొందిస్తుంది.

సాంఘికశాస్త్రం సమాజాన్ని ఖచ్చితమైన పద్ధతులద్వారా అధ్యయనం చేస్తుంది. ఇది పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా ఉంటుంది. పరిమాణాత్మక విధానంలో వివిధ అంశాలను అధ్యయనం చేసిన తర్వాత సాంఖ్యకశాస్త్ర పద్ధతులను ఉపయోగించి నిర్ధిష్టమైన, విశ్వసనీయమైన ఫలితాలను సాధారణీకరణాలను సృష్టించడంద్వారా పరిమాణాత్మకమైన ఆధారాలతో సామాజిక దృగ్విషయాలను అధ్యయనం చేస్తారు. గుణాత్మక విధానంలో సామాజిక దృగ్విషయాలను ప్రత్యక్ష పరిశీలనలద్వారా, వ్యక్తి తన ప్రత్యక్ష, పరోక్ష ప్రతిచర్యలద్వారా, నివేదికలను ముద్రిత సామగ్రిని విశ్లేషించడం ద్వారా అధ్యయనం చేస్తారు.

సాంఘికశాస్త్ర విషయాలను అధ్యయనం చేయడానికి ఉపయోగించే పద్ధతులలో సర్వేలు విభిన్న వర్గాలకు చెందిన పరస్పర విశ్లేషణలు, అధ్యయనాలు పెద్ద మొత్తంలో నమూనాలు సేకరించి ప్రతి విభాగాన్ని లోతుగా నిశితంగా విశ్లేషించడం, కాలానుగుణంగా వస్తున్న మార్పులను పోల్చుకోవడం సమకాలీన అంశాలను మానిటరింగ్ చేయడం, చారిత్రక డాక్యుమెంట్ల ద్వారా వాస్తవాలను రాబట్టడం ముఖ్యమైనవి. ఈ విధమైన పద్ధతులన్నీ సాంఘికశాస్త్ర విద్యాప్రణాళికలో చోటుచేసుకొన్నాయి.

సాంఘికశాస్త్రాలు కోరిన విధంగానే ఉండేలా చేయడాన్ని (Determinism), మూసతత్వాన్ని, ఒకేరకంగా ఉండడాన్ని (Typification), తరతరాలుగా ప్రోత్సహించింది. భౌగోళికంగా ఒకే రకంగా ఉండడం (Geographic determinism) లేక ఆర్థికంగా ఒకేవిధంగా ఉండడం (Economic determinism), సమాజాలను మరియు దేశాలను మూసపోసిన విధంగా తయారుచేయడం సాంఘికశాస్త్ర బోధనలో ప్రత్యేకమైన / అధికారకమైన ముద్రగా (Hallmark), ఉంటున్నది. దీనిని తొలగించాల్సిన అవసరం ఉంది. దీనిస్థానంలో విశాలదృక్పథాన్ని బహుళ సకారణాత్మక వివరణలు అనుమతించాలి. ఉదాహరణకు 'అడవులు' అనే అంశం భూగోళ శాస్త్రంలో విషయంగానే చర్చించబడుతుంది తప్ప

దానిని చారిత్రక, పౌరసంబంధ, ఆర్థిక అంశాల దృష్టిలో చూడడం కానీ విశ్లేషించడం గానీ జరగడం లేదు అందువల్ల విస్తృతంగా ఆలోచించడానికి వీలుగా సాంఘిక శాస్త్ర విభాగాల మధ్య ఉన్న అడ్డుగోడలు ఛేదించాలి. సమన్వయ పరిచే చర్యలకు శ్రీకారం చుట్టాలి.

సాంఘికశాస్త్రాలకు సంబంధించిన మరొక కీలకమైన విషయమేమిటంటే సామాజికంగా జరిగే మానవ ప్రతిచర్యలను బహుళ దృష్టి కోణాలలో చూడాలి తప్ప ఏదో ఒక కోణంలో మాత్రమే చూడడానికి, అర్థం చేసుకోవడానికి వీలుకాలేదు. ఇది ప్రజాస్వామ్య నియమాలకు లోబడి జరగాలి. బహుళ దృక్పథ విధానాలు సమగ్రంగా, అర్థవంతంగా ఉంటాయి. ఇవి వివిధ వనరులను గుర్తించడానికి, వినియోగించడానికి తోడ్పడుతుంది. విశ్లేషణాత్మకంగా, విమర్శనాత్మక ఆలోచనలను వృద్ధిపరుస్తుంది.

ఏ సాంఘిక దృగ్విషయమైనా వ్యక్తుల పైన వివిధ రకాలుగా ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఇది వ్యక్తి సమాజంలో తాను ఉన్న స్థానంపై ఆధారపడి ఉంటుంది. అంటే ద్రవ్యోల్బణం అయితేదాని ప్రభావం ఆయా వర్గాలపై వేరువేరు రకాలుగా ఉండడాన్ని గుర్తిస్తాం. అందువల్ల విభిన్న దృష్టికోణాలలో ఆలోచించడం బహుళ రీతుల్లో ప్రతిస్పందిచడం అవసరం. సంపూర్ణమైనదిగా ఉండివివిధ వనరులను సమన్వయించుకుని విశ్లేషించడానికి, విమర్శనాత్మకంగా ఆలోచించడానికి ఉపయోగపడుతుంది.

సాంఘిక శాస్త్రం అంశాలను మరింత లోతుగా విచారించినప్పుడు మాత్రమే సాంఘిక శాస్త్ర విషయ స్వభావాన్ని నిశితంగా పరీక్షించడానికి దాని స్వరూపానికి ఒక స్పష్టత చేకూర్చడానికి వీలుగలుగుతుంది. అంటే సాంఘిక శాస్త్రాలను సంస్కరించడమనేది ఆయా సాంఘిక శాస్త్ర విభాగాల చారిత్రక మూలాలను అర్థంచేసుకోవడం, తులనాత్మకంగా విశ్లేషించడం తద్వారా వివిధ సాంఘిక శాస్త్ర విభాగాల మధ్య సంబంధాన్ని బలపరచడానికి ఒక విషయాన్ని అన్ని విభాగాల దృష్టికోణంలో చర్చించడానికి వీలుకలుగుతుంది.

సాంఘికశాస్త్రంలోని విభిన్న విభాగాలు అన్నీ పైన తెల్పిన ఉమ్మడి లక్షణాలను పొందినపుడు ఒక దానికొకటి సంబంధం కలిగిన అంశాలుగా మారినపుడు విభిన్న బోధనా పద్ధతులు, విభిన్న బోధనావ్యూహాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విధంగా సాంఘిక శాస్త్రం అనే పేరు మీద అందులోని విభిన్న విభాగాలను సమన్వయపరచడం నూతనంగా వర్గీకరించడం ద్వారా సాంఘిక శాస్త్రాన్ని కొత్త కోణంలో చూడడానికి వినియోగించడానికి వీలుకలుగుతుంది.

**చరిత్ర:**

చరిత్ర కేవలం కాలక్రమేణా వచ్చే మార్పులను అవగాహన పరచడమే కాకుండా, ఆ మార్పులు ఏ ఏ సామాజిక వర్గాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయో, ఆ మార్పులు తర్వాత తరాలకు ఎలా అందించబడతాయో తెలిపే శాస్త్రం. చరిత్రలోని అంశాలను మనకు తెలియని అంశాలకు లభించిన ఆధారాలు, సమాచారాలను విశ్లేషించడం ద్వారా వర్తమానానికి అన్వయించుకోడానికి చరిత్ర దోహదం చేస్తుంది. అందువల్ల చరిత్ర పట్ల చర్చకు, అవగాహన పెంపొందించడానికి వీలుకలుగుతుంది. తద్వారా ప్రతి అంశం వెనుక మంచిచెడులుంటాయని గ్రహించగలం. వాటిని నిర్ధారించేందుకు ఉన్న ఆధారాలు, సమాచారాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించటానికి అందరికీఆమోదయోగ్యమైన పద్ధతులను వినియోగించటం జరుగుతుంది. అందువల్ల చరిత్ర బోధన రెండు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. అవి. 1. కాలక్రమేణా వచ్చే మార్పులు 2. ఎందుకు? ఎలా? చరిత్రను విభిన్న కోణాలలో రాశారు?

చరిత్రను బోధించేటపుడు స్థానిక, ప్రాంతీయ, దేశీయ, ప్రాపంచిక అంశాల పట్ల సమతుల్యం పాటించాలి. స్థానిక చరిత్రకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉండగా, స్థానిక వర్గాల ఆధిపత్యానికి భయపడి వాటిని చరిత్రలో చేర్చడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ భయాల నుండి బయటకు వచ్చి, చరిత్రను విద్యార్థులు అధ్యయనం చేయాల్సిన సమయం వచ్చింది. ఆ రకంగా మనకు చారిత్రక అంశాలను విశాల థృక్పథంతో చర్చించటానికి, వివిధ సామాజిక వర్గాలు, వాటి మధ్య గల సంబంధాలు, ఒప్పందాలు, సాంకేతిక అంశాలు, సంస్కృతి, సాంప్రదాయాలను ఆధునిక రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితుల కోణంలో చర్చించడానికి అవకాశం కలుగుతుంది.

**భూగోళ శాస్త్రం:**

సాధారణంగా సామాజిక దృగ్విషయాల్లో స్థలాలకు చెందిన ఆవర్తన క్రమాలను అర్థంచేసుకోవడం, స్థలానికి సంబంధించిన వైవిధ్యాలను వివరించడానికి భూగోళశాస్త్రం ఉపయోగపడుతుంది. ప్రకృతి, మానవుడు (సమాజం) మధ్యగల సంబంధాలను ఇది అధ్యయనం చేస్తుంది. గతంలో నుండే సమాజానికి ప్రకృతికి గల సంబంధాలు సహజ పరిసరాలలో దృఢమైనవిగా చూడబడుతున్నాయి. దేనికదే ప్రత్యేకమైనదిగా భావించబడుతున్నాయి. కానీ శతాబ్ధకాలంగా ఈ ధోరణిలో మార్పులు వస్తున్నాయి. ప్రకృతి – సామాజిక సంబంధాలపై ప్రశ్నించడం మొదలయింది. ప్రకృతి వల్ల సమాజం వల్ల ప్రకృతి మార్పులకు గురికావడమే ప్రధాన కారణం. అంటే సమాజంలోని మానవ చర్యలు ప్రకృతికి నష్టం కలిగించేవిగా ఉండడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో దేశాలు, ప్రాంతాల మధ్య అంతరాలు తొలగిపోయి ప్రపంచమంత ఒక గ్రామంగా మారుతున్న సందర్భంలో సమాజం – ప్రకృతి మధ్య సంబంధాలను నూతన యుగంలో అర్థం చేసుకోవడం అవసరం. ప్రపంచీకరణ వల్ల ప్రాంతాల మధ్య అంతరాలు తొలగిపోతున్నప్పటికీ కొత్త కొత్త ప్రాంతీయ అసమానతలు, వైవిధ్యాలు తలెత్తుతున్నాయని భౌగోళికశాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. నగరీకరణల వల్ల గ్రామీణ వనరులు పట్టణాలకు తరలి నగరవాసులకు అందుబాటులో ఉండగా, గ్రామీణ ప్రాంతాలు వెనకబడిపోవడం జరుగుతున్నదని విశ్లేషిస్తున్నారు. భౌగోళిక వనరులు వాటి వినియోగం, వనరుల పంపిణీ మొదలైన వాటి దృష్ట్యా భూగోళం సాంఘీకశాస్త్ర విభాగంగా సమకాలీన సమాచారంతో పరిపుష్టిపొంది మరింత సమర్థవంతంగా రూపొందించబడాలి.

సహజ ప్రాకృతిక వాతావరణానికి, మానవ సమాజానికి గల అంశాల సంబంధాలు, విభిన్న సమాజాల మధ్య సంబంధాలను, వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్న సమాజాల మధ్య సంబంధాలు గుర్తించడం ద్వారా సాంఘికశాస్త్రాల నిర్మాణం జరగాలి. ఇది పిల్లల స్థానిక ప్రపంచానికి విశ్వప్రపంచానికి గల సంబంధాలను అర్థం చేసుకోడానికి తోడ్పడుతుంది.

భౌగోళికంగా విభిన్న ప్రాంతాలను, ప్రదేశాలను పటాలలో గుర్తించడంలో పిల్లలకు శిక్షణ నివ్వడమనేది భూగోళశాస్త్రాల ముఖ్యకర్తవ్యంగా గుర్తించాలి. అయితే సాంఘికశాస్త్ర అధ్యయనం అంటే కేవలం పటంలో ప్రదేశాలను గుర్తించడం మాత్రమే కాదు ఆయా ప్రదేశాల సామాజిక సందర్భాలను, చారిత్రక నేపథ్యాలను కూడా అర్థం చేసుకోవాలి. పటాలు గీయడం, గుర్తించడం, అధ్యయనంలో ఈ విషయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. అంటే ఈ భూగోళం మీద విభిన్న ప్రాంతాలను గుర్తించడమంటే ఆయా ప్రాంతాలలోని ప్రజలు, వారి జీవన విధానం, వారి అవసరాలు వారికున్న వనరుల మొదలైన వాటన్నింటిని అర్థంచేసుకోవడమనే దిశగా మార్పుకు నాంది పలకాలి.

**సామాజిక – రాజకీయ జీవనం :**

దీనిని సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలో ఒక కొత్త విషయంగా పేర్కొన్నారు. రేపటి పౌరులకు వారు నివసిస్తున్న ప్రాంతాలు / సహజంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను, పరిస్థితులను, ఎదురవుతున్న సవాళ్ళను చర్చించేందుకు, అర్థం చేసుకునేందుకు పిల్లలను సిద్ధం చేస్తుంది. అంటే ఇది సామాజిక, ఆర్థిక, రాజనీతి శాస్త్రాల సమన్వయంగా కూడా కనిపిస్తుంది. ఇది సమాజంలో ఉన్న బహుళత్వం, సమానత్వం, న్యాయం మొదలైన అంశాలను యథాతథంగా చర్చించడానికి వీలు కలిగిస్తున్నది. ఇది సాంఘిక, రాజకీయపరమైన మౌలిక విషయాలను వాటి విశ్లేషణలను తెలుపడానికి వేగవంతం చేయడం ద్వారా, రాజ్యాంగబద్ధంగా మానవ విలువలను పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నది.

విలువలను బోధించడానికి సాధారణ పద్ధతులను, బోధనా విధానాలను ఉపయోగించడం వల్ల అది సరయిన ఫలితాన్నివ్వదు. పైగా విద్యార్థులలో విలువల పట్ల అలసత్వాన్ని పెంపొందిస్తుంది. ఏ విలువలనైనా సమాజంలో ఎదురవుతున్న, ప్రత్యక్షంగా కనిపిస్తున్న సన్నివేశాల పరంగా చర్చించినపుడు మాత్రమే వాటి పట్ల ఒక వైఖరి పెంపొందించవచ్చు. సమాజానికి దూరంగా, వాస్తవాలను కప్పిపుచ్చి ఆదర్శాలు వల్లించడం ద్వారా విలువల బోధన, బోధనకే పరిమితమవుతుంది తప్ప పిల్లలలో ఆచరణాత్మక మార్పుకు సహాయపడదు.

**ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రం, సామాజికశాస్త్రాలు :-**

ఈ సబ్జెక్టులను ప్రత్యేకంగా చదువుకోడానికి వీలుగా హయ్యార్ సెకండరీ స్థాయిలో వేరువేరుగా ప్రవేశపెట్టారు. ఈ సబ్జెక్టులను వేర్వేరుగా చదువుకోడానికి అవసరమైన ప్రాథమిక అవగాహన, భావాలను హయ్యార్ సెకండరీ అంటే ఇంటర్మీడియట్ స్థాయిలో అందించారు. ఇది మరింత విస్తృతంగా డిగ్రీ స్థాయిలో చదువుకోడానికి వీలు కల్పిస్తుంది.

## సాంఘిక శాస్త్ర బోధనా లక్ష్యాలు – విధానాలు

సాంఘిక శాస్త్ర బోధనలో అనేక పద్ధతులు (methods), వ్యూహాలు (stratagies), అమలు చేస్తుంటాం. ఇవి సాంఘికశాస్త్ర స్వభావాన్ని బట్టి, పిల్లల స్వభావాన్నిబట్టి సరైనవి ఎన్నుకుంటాం. సాంఘికశాస్త్రబోధనా విస్తృత లక్ష్యాలు, బోధనా విధానాలు, అనుసరించే బోధనా వ్యూహాల గురించి వివరంగా తెలుసుకుందాం. ఎలా బోధించాలి.

- ఏ ఏ విధానాల ద్వారా బోధించాలి అనేది.
- ఎందుకు బోధించాలి, ఏమి ఆశించి బోధిస్తున్నాం.
- ఏ ఏ సామర్థ్యాలు పిల్లల్లో రావాలి అనే దానిపై ఆధారపడి ఉంటాడు.

**సాంఘిక శాస్త్ర బోధన విస్తృత లక్ష్యాలు**

1. సామాజిక నేపథ్యంలో కారణాలు చెప్పడం, కారణాలను అన్వేషించే నైపుణ్యాలను పెంపొందించడం.
2. తక్షణ సామాజికాభివృద్ధి అంశాలను ప్రపంచ పోకడలతో పరస్పరం అన్వయించడం.
3. స్థల, కాల సంబంధాలకు చెందిన విభిన్న మానవ అనుభవాలను అర్థం చేసుకోవడం.

4. సామాజిక ప్రపంచాన్ని పలు కోణాలలో చూసి అర్థం చేసుకోవడం.
5. విభిన్న వర్గాల ప్రజలపై సామాజిక దృష్టాంతాల ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.
6. పొందిన సమాచారం, పరికల్పనలు, ఊహాత్మక అంశాలను మూల్యాంకనం చేసే నైపుణ్యాన్ని పెంపొందించడం.
7. ముద్రిత అంశం, డేటా, చిత్రాలు (ఉదా:- వివిధ పద్ధతులలో సమాచారం జ్ఞానాన్ని చిత్రరూపంలో పేర్కొనడం/ అన్వయించడం/దార్శనికతను ప్రదర్శించడం) మొదలగు వాటిని నిర్వహించే నైపుణ్యాలను పెంపొందించడం.
8. సామాజిక, రాజ్యాంగ విలువలతో మమేకమవడం.

**చరిత్ర**

1. సమాజంలో వచ్చే మార్పు ప్రక్రియలను అర్థం చేసుకోవడం.
2. సమాజం ఎందుకు, ఎలా మార్పులకులోనవుతుందో అవగాహన చేసుకోవడం.
3. సమాజంలో వచ్చే మార్పులు వివిధ సామాజిక వర్గాల వారిని ఏవిధంగా ప్రభావితం చేస్తుంది. అర్థం చేసుకోవడం.
4. మన గుర్తింపు పొందిన విధానాలలో భాగంగా చరిత్రను అధ్యయనం చేయడం ఎలా అవసరమో అర్థం చేసుకోవడం.
5. చరిత్ర నిర్మాణంలో గుర్తింపు పొందే విధానం ఏ విధమైన ప్రభావం చూపుతుందో అర్థం చేసుకోవడం
6. చరిత్రలో మానవ వ్యవస్థ పరిధి, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.
7. వనరుల సహాయంతో చరిత్రను అర్థం చేసుకోవడానికి విమర్శనాత్మక, నిశిత పద్ధతులను అవలంబించడం.
8. చరిత్ర సామాజిక సందర్భరచన గతాన్ని పునర్నిర్మించడం, దానిని అందించే పద్ధతిని ప్రభావితం చేస్తుందని అర్థం చేసుకోవడం.

**భూగోళ శాస్త్రం**

1. మానవ సమాజాలు, సహజ పరిసరాల మధ్య ఉన్న గతిశీల సంబంధాన్ని అర్థం చేసుకోవడం.
2. అంతరిక్ష, భౌతిక క్రమం సహజ ప్రాంతాలుగా మారడాన్ని అర్థం చేసుకోవడం, సమాజాలు వాటిని ఏ విధంగా మార్చాయో తెలుసుకోవడం.
3. సామాజిక క్షేత్రీయ సంబంధాలు అంటే కాలనీ మరియు మహానగర, పట్టణ ముఖ్య ప్రాంతాల వంటి వాటి మధ్య గల సంబంధాలను అర్థం చేసుకోవడం.
4. ప్రపంచ వ్యాప్తంగా విస్తృత విభిన్నతతో కూడిన మానవ అనుభవాలను పిల్లల ముందు బహిర్గతం చేయడం. అదే సమయంలో మానవుల మధ్య సహచర భావనను పెంపొందిచడం.

5. భౌగోళిక పరిశోధనలో సాంఘిక, చారిత్రక సందర్భాన్ని అర్థం చేసుకోవడాన్ని అభివృద్ధి పరచడం.

6. స్కేలు, వర్షమాపని, థర్మామీటర్ మొదలగు పరికరాలను ఉపయోగించి పటాలను రూపొందించడం, వాటిని చదవడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి పరచడం, భూగోళశాస్త్ర పరిణామక్రమంలో వీటి పాత్రను అర్థం చేసుకోవడం.

**సాంఘిక, రాజకీయ జీవన బోధనా లక్ష్యాలు**

1. సామాజిక, ఆర్థిక, విశ్లేషణా పద్దతులకు ఉపోద్ఘాతాన్నివ్వడం.
2. మౌళిక రాజ్యాంగ విలువలు, లక్ష్యాలను పిల్లలకు పరిచయం చేయడం.
3. ప్రజాస్వామిక పాలన, చట్టంలోని నిబంధనలపై అవగాహనను పెంపొందించడం.
4. క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాన్ని, సాధారణ లేదా ఆదర్శస్థితిని పోల్చే పద్ధతులను అభివృద్ధి చేయడం.
5. వివిధ జీవన విధానాలనుండి మానవ అనుభవాల విభిన్నతపై విస్తృత అవగాహనను ఏర్పరచడం.
6. వివాదాస్పద అంశాలను పక్కనపెట్టకుండా ఆదరించడం, పరిగణలోనికి తీసుకోవడం.

**సాంఘిక శాస్త్ర బోధన విధానాలు**

సాంఘికశాస్త్ర బోధన అనేది సమాచారాన్ని అందించడానికి పరిమితం కావడం వల్ల దానిని బట్టీపట్టి గుర్తుంచుకొని చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. ఇది ఒక సాంప్రదాయంగా నేటికీ కొనసాగుతోంది. పాఠ్యపుస్తకాలకు అసాధారణ ప్రాముఖ్యతను ఇవ్వటం అనేది దీనికి ఒక కారణంగా చెప్పవచ్చు. పాఠ్యపుస్తకాన్ని చదివి, అందులోని (సాంకేతిక) పారిభాషిక పదాలను వివరించి పాఠం చివరి ప్రశ్నలకు జవాబులు రాబట్టడమే ప్రస్తుత బోధనా విధానంగా ఉన్నది. ఎన్.సి.ఎఫ్ – 2005ను అనుసరించి, తరగతి గదిలో పరస్పర చర్యల ద్వారా జ్ఞాన నిర్మాణం జరగాలి. కాబట్టి పిల్లలు ఒక అంశాన్ని నేర్చుకునే క్రమంలో,వారి నిత్యజీవిత సంఘటనల అన్వయం ఆధారంగా అనుభవాలను పరస్పరం పంచుకోవడం, చర్చించడం ద్వారా అభ్యసనం జరగాలి.

జ్ఞాన నిర్మాణం అనేది ఒక సామాజిక ప్రక్రియ. పాతతరంచే అందించబడిన జ్ఞానాన్ని కొత్తతరం జీర్ణించుకొని, అభివృద్ధిపరచి దానిని ముందు తరాలకు అందిస్తుంది. అందువల్ల పిల్లలు తమంతట తామే ఒంటరిగా నేర్చుకోవటం అనే పద్ధతి అనుసరణీయంకాదు. తరగతిగదిలో విషయ నిపుణులు, ఉపాధ్యాయులు (పాఠ్యపుస్తకాల ద్వారా) పిల్లల మధ్య పరస్పర చర్య ద్వారా (Interaction) మాత్రమే జ్ఞాన నిర్మాణం జరుగుతుంది.

జ్ఞాన సముపార్జన అనేది యాంత్రికంగా జరిగే బదిలీ ప్రక్రియ కాదు. పిల్లలు వ్యక్తిగతంగా తమ స్వీయ అనుభవాల ఆధారంగా ఆలోచించి నిర్మించుకునే ప్రక్రియ కనుక పాఠశాల అనేది కేవలం సమాచార బదిలీని ప్రోత్సహించే స్థలంగా కాకుండా జ్ఞాన నిర్మాణానికి, అభివృద్ధికి అనువైన కేంద్రంగా రూపొందాలి.

సామాజిక శాస్త్రాల బోధనలో నిర్మాణాత్మక అభ్యసనానికి ప్రత్యేక స్థానం కలదు. దీనికై మూడు ప్రధాన ప్రక్రియలను తరగతి గదిలో అనుసరించాల్సిఉంది. మొదటగా ప్రతి విద్యార్థి భౌతిక మరియు మేథోపరమైన

కృత్యాలలో పాల్గొనడం. రెండవది – ప్రతిపిల్లవాడు తమ ఆలోచనలను, సందేహాలను తోటి విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో పంచుకోవడం. మూడవది తాము చర్చిస్తున్న అంశాలకు తమ అనుభవాలను జోడించడం.

పిల్లలలో వివిధ అంశాలపై అవగాహనను అభివృద్ధి పరచడానికి, భావవ్యక్తీకరణకు పాత్రాభినయం, మాదిరి ఎన్నికలు, మాదిరి పార్లమెంట్ / అసెంబ్లి, పాఠశాల సంక్షేమం, వాతావరణం వంటివాటికి సంబంధించిన అంశాలు / సమస్యలపై సమిష్టిగా స్పందించగలగడం, సర్వే, జట్లు, ప్రాజెక్టు పనులు, సమాచారాన్ని పట్టికల రూపంలో నమోదుచేయడం వంటి కృత్యాలను కల్పించాలి.

సాంఘికశాస్త్ర అభ్యసనలో పాఠ్యాంశాలతో పిల్లలు మమేకం అయ్యేలా ఆలోచింపజేసే కృత్యాలైన – అవగాహన చేసుకోవటం, తమ అనుభవాలను, అవగాహనను దృష్టియందుంచుకొని నిశితంగా సమీక్షించడం, పోల్చడం, భేదాలు చెప్పడం, అనుబంధ అంశాలను జోడించడం, ఊహాత్మక వివరణలివ్వడం మొదలగునవి కీలక పాత్రవహిస్తాయి.

తరగతి గదిలో చర్చను నిర్వహించటంలో ఉపాధ్యాయుడు చాలా సున్నితమైన పాత్రను పోషించాల్సిన అవసరముంది. తరచుగా ఉపాధ్యాయులలో కులం, మతం, లింగం, మొదలగు వాటికి సంబంధించిన సునిశిత అంశాలను నిర్వహించే సందర్భాలలో ఆత్మవిశ్వాసం కొరవడుతుంది. ఎందుకంటే ఇవి తరగతిగదిలో పిల్లల మధ్య వైరుధ్యాలను, వైషమ్యాలను సృష్టిస్తాయని భావిస్తారు. అయినప్పటికి వీటిని అధిగమించడానికి, అవగాహనను కల్పించటానికి, విరుద్ధ భావనలను తొలగించడానికి సమ్మిళిత విధానం (Inclusive Education), విమర్శనాత్మక బోధనా విధానం (Critical pedagogy) ఉపాధ్యాయునికి దోహదపడుతుంది. వీటిద్వారా ఉపాధ్యాయులలో ఆత్మవిశ్వాసం, నమ్మకం, సున్నితత్వం పెంపొందుతాయి.

**పాఠ్యపుస్తకాల పాత్ర :**

కేవలం పాఠ్యపుస్తకాలలో ముద్రిత రూపంలో ఉన్న సమాచారాన్ని బట్టీపట్టి చెప్పడమే / రాయడమే జ్ఞానమనే భావనకు స్వస్తిపలకాలి. పాఠ్యపుస్తకాలే సర్వస్వంకాదు. కాని కొన్ని పరిస్థితులలో పిల్లలకు సాంఘికశాస్త్ర అంశాలకు సంబంధించిన సంప్రదింపు గ్రంథాలు అందుబాటులో ఉండవని మనకు తెలుసు, అలాంటి సందర్భాలలో తగిన నాణ్యతతో కూడిన ముద్రిత సామగ్రి కేవలం పాఠ్యపుస్తకాల ద్వారానే పిల్లలకు అందుబాటులో ఉంటుంది. పాఠ్యపుస్తకాలు పాఠ్యపుస్తకేతర అంశాల అభ్యసనకు కూడా దోహదపడటంలో కీలకపాత్ర పోషించాలి. దీనికి అనేక మార్గాలను అనుసరించవచ్చు. ఉదాహరణకు పిల్లలకు సుపరిచితమైన భాషను ఉపయోగించడం, పాఠ్యాంశాలపై ప్రశ్నించడానికి అవకాశమివ్వటం, తమ అనుభవాలను ముద్రించి అంశాలకు జోడించటం, తెలుసుకున్న అంశాలను వివిధ దృక్పథాలతో సరిచూసుకొని నిర్ధారణకు వచ్చేలా చూడటం మొదలైనవి. వాస్తవానికి పాఠ్యపుస్తకాలు అసంపూర్ణమైనవి. ప్రతి తరగతి గదిలో దీనిని బోధనాభ్యసన కృత్యాల ద్వారా మాత్రమే సంపూర్ణం చేయగలమని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్పష్టంగా తెలియజెప్పాలి.

పై అంశాల ఆధారంగా ప్రస్తుత పాఠ్యపుస్తకాలను విశ్లేషిస్తే అవి ఆశించిన మేరకు రూపొందించ బడలేదని, ఆకర్షణీయంగా లేవని మనకు తెలుస్తుంది అంతేకాకుండా పాఠ్యపుస్తకంలోని అంశాలను ఏకపక్షంగా (ఇంటరాక్షన్‌కు తావులేకుండా) ఉన్నాయి. కాబట్టి పాఠ్యపుస్తకాల ద్వారా పిల్లలకందించే సామగ్రిపట్ల పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్.సి.ఇ.ఆర్.టి.) రాత, దృశ్యరూపంలో

పిల్లలకు సవాలు విసిరే విధంగా విస్తృతంగా వైవిధ్యభరితమైన సామగ్రిని రూపొందించటం సాధ్యమేనని ప్రయోగపూర్వకంగా తమ పుస్తకాల ద్వారా తెలిపింది. ముక్కలు ముక్కలుగా, వేరు వేరుగా వేటికవే సమాచార రూపంలో జ్ఞానాన్ని అందించడంకంటే ఒకదానికొకటి అనుసంధానం చేస్తూ సమ్మిళితంగా అందించటం మేలు.

**పిల్లల భాష :**

పిల్లలు తమకు తెలిసిన, సామాజిక అంశాలను మాతృభాషలో చర్చించటానికి ఎక్కువ ఇష్టపడతారు. సాంఘికశాస్త్ర అంశాలను మాతృభాషలో బోధించడమే ఉత్తమం లేదా తరగతి గదిలో బహుబాషా విధానాన్ని అనుసరించాలి. 'పిల్లల భాషను' మనం వారి సహజ భావవ్యక్తీకరణగా అభివ్యక్తీకరించవచ్చు. సాంప్రదాయ బోధనా పద్ధతులలో పిల్లలు తమ భావాలను స్వంత మాటలలో వ్యక్తీకరించడానికి అవకాశం ఉండదు. అంతేకాకుండా వల్లెవేయడం, పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన భాషలో లేదా ఉపాధ్యాయుని భాషలో లిఖితరూపంలో వ్యక్తీకరించేలా పురికొల్పుతుంది. ఇలాంటి బోధనాపద్ధతులకు స్వస్తిచెప్పి, పిల్లల భయాన్ని పోగొట్టి వారి భావాన్ని స్వంతమాటలలో వ్యక్తపరచేందుకు దోహదంచేసే మార్గాలను అనుసరించాల్సి ఉంది. సాంఘికశాస్త్ర అభ్యసనలో పిల్లలు అన్వేషించటం, స్వీయ అనుభవాలను, అవగాహనను స్వంతమాటలలో వ్యక్తీకరించటానికి అవకాశమివ్వటం అత్యంత కీలకం.

## 10వ తరగతి పూర్తయ్యేనాటికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు

- ❖ తొలి ఆధునిక యూరొపియన్ల సంస్కృతి, మతము, ఆలోచనలను గూర్చి తెలుసుకొనుట.
- ❖ సామాజిక, ఆర్థిక అభివృద్ధులను పరిశోధించుట.
- ❖ ఆధునిక ప్రపంచ నిర్మాణంలో మారుతున్న పోకడలను అంచనావేయుట.
- ❖ భారత మరియు యూరోపియన్ పోకడల మధ్య పోలికలు, భేదాలను గుర్తించుట.
- ❖ పారిశ్రామిక విప్లవం యొక్క ప్రధాన అంశాలను తెలుసుకొనుట.
- ❖ పారిశ్రామిక వర్గం, ముఖ్యంగా బాలకార్మికుల జీవితాల అవగాహన.
- ❖ ఆధునిక యూరోపియన్ జాతీయతావాద పోరాటాల వివిధ పోకడలను అధ్యయనంచేయుట.
- ❖ జాతీయవాదము మరియు ప్రజాస్వామ్యాల వివిద నమూనాలను పోల్చుట.
- ❖ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోని వలసవాదంలోని వివిధ దశలను తెలుసుకొనుట.
- ❖ వలసవాద సిద్ధాంతాలలో వచ్చిన మార్పులను కనుగొనుట.
- ❖ ప్రస్తుత సామాజిక సమస్యలపై ప్రశ్నించుట.
- ❖ పౌరునిగా బాధ్యతలు నెరవేర్చటం.
- ❖ సమస్యలను విశ్లేషించి, పరిష్కార మార్గాలను సూచించును. తాత్విక భావజాలం (Philosophical Ideology) మతం, ప్రాపంచిక చింతన.
- ❖ సామాజిక జీవనంలో చురుకుగా, ఇష్టంగా పాల్గొనుట.

* ప్రజాస్వామ్యానికి, ఇతర పరిపాలనా విధానాలకి మధ్యన భేదాలను తెలుసుకొనుట, ప్రజాస్వామ్యం పట్ల ఒక దృక్పథంను ఏర్పరచుకోవడం.
* ఆధునిక రాజకీయంలో ప్రజాస్వామ్యం యొక్క ఔచిత్యాన్ని అంచనావేయుట.
* ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వాలను పోల్చుట.
* పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను మరియు వాటి అమలును విశ్లేషించడం.
* ప్రజాస్వామ్యంలో హక్కుల ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకొనుట.
* భారత రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, బాధ్యతల అనుబంధ ప్రాముఖ్యతని పోల్చుట.
* వివిధ నిరసన ఉద్యమాల ఉద్దేశ్యాలను అంచనావేయుట మరియు పోల్చుట.
* భారత సమాజంపై వలసవాద సిద్ధాంతాల ప్రభావాన్ని పరిశోధించుట.
* బాలికా మరియు మహిళా సంరక్షణ చట్టాల గూర్చి తెలుసుకొనుట.
* విపత్తుల పరిణామాలను అర్థం చేసుకొనుట.
* రవాణా విద్య – నియమ, నిబంధనలను తెలుసుకొనుట, పాటించడం. (ట్రాఫిక్ రూల్స్)
* రవాణా సంకేతాలను అర్థం చేసుకొనుట, పాటించడం.
* విపత్తులకు సంబంధించిన చేయాల్సిన, చేయకూడని పనులను తెలుసుకొనుట.
* సమకాలీన సామాజిక సమస్యల విశ్లేషణ అవగాహన, వాటి పట్ల ఒక సమగ్ర దృక్పథం ఏర్పరచుకోవడం.
* పాలసీల అమలు మరియు ప్రజాస్వామ్యంలో వాటి ప్రభావం.

## భూగోళశాస్త్రము & అర్థశాస్త్రము

* అక్షాంశ, రేఖాంశాల మధ్య భేదాలను తెలుసుకొనుట.
* భూ ఉపరితల చలనాలను అర్థం చేసుకొనుట.
* భూమికి ఇతర గ్రహాలకు మధ్యన ఉన్న తేడాలను గుర్తించుట.
* వాతావరణ పొరలను మానవ సహాయకారి జోన్లుగా వర్గీకరించుట.
* భారతదేశంలో వ్యవసాయ ప్రాముఖ్యతను, వ్యవసాయ అనుకూల పరిస్థితులను అర్థం చేసుకొనుట.
* వ్యవసాయంలో ఆహార మరియు వాణిజ్య పంటల సాగుదల మధ్య భేదాలను తెలుపుట.
* వస్తువుల తయారీకి మానవ శక్తి మరియు వస్తువులు ప్రధాన వనరులని అర్థం చేసుకొనుట.
* వ్యవసాయ ఆధారిత పరిశ్రమకు, ఖనిజ ఆధారిత పరిశ్రమకు మధ్యనగల భేదాలను అర్థం చేసుకొనుట.
* ఆదాయము మరియు ఉద్యోగ కల్పనల ఆధారంగా సేవారంగాన్ని వర్గీకరించుట.
* బ్యాంకులను సేవా మరియు వాణిజ్య బ్యాంకులుగా వర్గీకరించుట.
* ఋణాలను వ్యక్తిగత, వ్యవసాయ మరియు పారిశ్రామిక ఋణాలుగా తెలుపుట.

- ❖ జీవన వ్యయాన్ని గ్రామీణ మరియు పట్టణ వ్యయాలుగా వర్గీకరించుట.
- ❖ పన్నులను ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా అర్థం చేసుకొనుట.
- ❖ ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల మధ్యన ఉన్న భేదాలను తెలుపుట.
- ❖ ప్రభుత్వం పరోక్ష పన్నులపైననే ఎందుకు ఎక్కువగా ఆధారపడుతుందో కారణాలను తెలుపుట.
- ❖ **నైపుణ్యాలు అనగా చదవటం, వ్యాఖ్యానించడం, (Interpretation) విశ్లేషణాత్మక ఆలోచన (critical thinking), కారణ కారకాల విశ్లేషణ, పరిశోధన నైపుణ్యాలు. సమస్య పరిష్కారం, కలిసి పనిచేసే నైపుణ్యాలు, మొదలగు వాటిని పెంపొందించుకొనుట.**

## B) సాంఘికశాస్త్ర ఇంతకుముందున్న విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాల విశ్లేషణ

ప్రస్తుతం సాంఘికశాస్త్రాలను ప్రాథమిక స్థాయిలో ఐదవ తరగతి వరకు పరిసరాల అధ్యయనంగానూ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక పాఠ్య విషయంగానూ బోధిస్తున్నారు. ఇది ఒక పాఠ్యవిషయంగా బోధిస్తున్నప్పటికీ దీనిని భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం అనే నాలుగు ఉప విభాగాలుగా బోధిస్తున్నారు. సెకండరీ స్థాయిలో సామాజిక శాస్త్రాన్ని ప్రత్యేక విషయంగా బోధించడం జరుగుతున్నది.

చాలాకాలంగా సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాలను రూపొందించడంలో విశేషంగా కృషి జరుగుతున్నది. పాఠ్యవిషయాలను ఉపాధ్యాయులు తరగతి గదులలో సమర్థవంతంగా బోధిస్తున్నారు. అయితే ఈ పాఠ్యపుస్తకాల ద్వారా సనాతన ఆలోచనలు, సామాజిక అంతరాలు తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఆ ప్రయత్నాలు నెరవేరడం లేదు. ఇంకా సమాజంలో కుల, మత, లింగ వివక్షతలు కొనసాగుతూనే ఉండడాన్ని గమనించవచ్చు.

1993 లో వచ్చిన యశ్‌పాల్ కమిటీ పాఠ్యపుస్తకాలను వివరణాత్మక సమాచారంతో నింపడానికి బదులుగా సామాజిక – రాజకీయ సత్యాలను విశ్లేషించడంలో పిల్లల సామర్థ్యాలను పెంపొందించడానికి కృషి చేయాలని పేర్కొన్నది. ఈ కమిటీ పౌరశాస్త్ర బోధనలో విప్లవాత్మక మార్పులు రావాలని సూచించింది. సాంప్రదాయకంగా వస్తున్న క్లిష్టమైన పాఠ్యాంశాల స్థానంలో సరళంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండే విషయాలు ఉండడం అవసరమని పేర్కొన్నది. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2005 సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలో తీసుకురావలసిన కీలక మార్పుల గురించి చర్చించింది. సమానత్వం, సామాజిక న్యాయం, వ్యక్తి గౌరవం మొదలైన అంశాలను లింగ వివక్షత లేకుండా పాఠ్యప్రణాళికలో పొందు పరచాలని సూచించింది. ప్రస్తుత పాఠ్యాంశాలలో పై విషయాలపట్ల ప్రదర్శిస్తున్న ఉదాసీనతను తీవ్రంగా విమర్శించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ కూడా ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సాంఘికశాస్త్రాల బోధన, ప్రణాళికలో విప్లవాత్మక మార్పులు అవసరమని పేర్కొంది. సాంఘికశాస్త్రం అనగానే అది అంత ప్రాధాన్యత లేని పాఠ్య విషయమని, అనాసక్తికరంగా ఉంటుందని, ఉపాధి అవకాశాలు లేవనే అభిప్రాయం సమాజంలో బలంగా నాటుకుని ఉంది. పిల్లల అవసరాలు, ఆసక్తులు, సామర్థ్యాలను సాంఘికశాస్త్రాల విద్యాప్రణాళిక ఏమాత్రం ప్రతిబింబించడంలేదు. దీనిలో వివరించే విషయాంశాలు ఏవీ పిల్లల స్థానిక అంశాలకు సంబంధించినవి కానీ, వారి వారి సామాజిక అనుభవాలను, అవసరాలను ప్రతిబింబించేవిగా గానీ లేకపోవడం వల్ల పిల్లలకు అనాసక్తిని కల్గిస్తున్నాయి. ఇవి నిరాసక్తతతోపాటు స్తబ్దతకు దారితీస్తున్నది.

పాఠశాల ఉపాధ్యాయులు సాంఘికశాస్త్రానికి కేటాయించిన పీరియడ్లు, మార్కుల దృష్ట్యా సాధారణంగా ఒకే సబ్జక్టుగా పరిగణిస్తున్నారు. వారు దీనిని ఎన్నోమార్లు మళ్ళీమళ్ళీ ప్రస్తావించారు. ఐతే సిలబస్ రూపకర్తలు వివిధ సబ్జక్టులయొక్క డిమాండు, అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాంఘికశాస్త్రాన్ని మూడు లేదా నాలుగు సబ్జక్టులుగా చూస్తున్నారు. ఇది పాఠ్యపుస్తక రచయితలపై తీవ్రమైన ఒత్తిడిని చూపుతున్నది. దీనివల్ల పాఠ్యపుస్తక రచయితలు పాఠాలలో సంక్షిప్త లేదా ముఖ్యమైన సమాచారాన్ని నింపుతున్నారు. దీనివల్ల విషయావగాహన జరగడానికి, భావనలు రూపుదిద్దుకోవడానికి, విశ్లేషణాత్మకంగా ఆలోచించడానికి అవకాశం లేకుండా పోయింది. ఇది పిల్లల్లో సందిగ్ధతకు కారణమవుతున్నది. దీనివల్ల పిల్లలు సబ్జక్టునుండి దూరమౌతున్నారు. విద్యా ప్రణాళికలో ఎక్కువ పాఠాలు మరియు విపరీతంగా విషయాన్ని చొప్పించడం ద్వారా పిల్లలపై కలుగుతున్న ఒత్తిడిని తగ్గించడం అవసరం. సాంఘికశాస్త్రాలలోని నాలుగు విభాగాలను సమన్వయపరచి ఉమ్మడి ప్రణాళికను రూపొందించడం అవసరం జరిగినది.

బోధనాంశాలకోసం పాఠ్యపుస్తకాన్నే ఏకైక వనరుగా భావిస్తున్నారు. ఈ పాఠ్యపుస్తకాల్లో కూడా సమకాలీన అంశాలు, వివిధ సబ్జక్టులలో చోటుచేసుకొన్న అభివృద్ధిని పొందుపర్చడంలేదు. సాధారణంగా తరగతి గదులలో పాఠ్యపుస్తకాలలో ఉన్న సమాచారాన్ని యధాతథంగా అందజేయడమే తప్ప పిల్లల అనుభవాలకు, సమాజంలోని పెద్దలకు దీనిలో ఏమాత్రం భాగస్వామ్యం ఉండడంలేదు. స్థానిక అనుభవాలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల సాంఘికశాస్త్రం క్లిష్టమైన విషయంగా మారిపోయింది. ఇంతేగాకుండా పాఠ్యపుస్తకాలలో సైతం విషయాన్ని సంక్షిప్తంగా, వివరించడం సమకాలీనంగా వివిధ రంగాలలో వస్తున్న మార్పులను ప్రగతిని పరిగణనలోకి తీసుకోకపోవడం మరియు వాటిని తరగతి గదిలో చర్చింపకపోవడం వల్ల కూడా సాంఘికశాస్త్రం నిరాసక్తికరంగా మారింది.

పాఠ్యపుస్తకంద్వారా అందించే అన్నిరకాల జ్ఞానాన్ని వివరించడానికి **"పదాలను"** మాత్రమే వినియోగిస్తున్నారు. ఇతర ముఖ్యమైన చార్టులు, చిత్రాలు, ప్రత్యక్ష అనుభవాలకు అవకాశం లేదు. కృత్యాలకు చోటు లేదు. ఇది పిల్లకు ఆకర్షణీయంగా ఉండదు. ఈ పాఠ్యపుస్తకాలు పెద్దవిగా, అనాసక్తికరంగా తయారయినవి. వీటితోపాటు నాసిరకమైన కాగితం, ముద్రణతో కూడినవిగా ఉండడం వల్ల పిల్లలను సంతృప్తిపరచలేకపోతున్నాయి.

విద్యాప్రణాళికను అమలుచేయడంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడమనేది చాలా తక్కువగా లేదా అసలు లేకుండా ఉంటున్నది. వారు కేవలం సమాచార గ్రహీతలుగా మిగులుతున్నారు. వ్యక్తీకరించడానికి ప్రోత్సహించడం. అయితే ఏమి నేర్చుకుంటున్నారనేది మాత్రం తెలిసి ఉంటున్నది. పాఠ్యపుస్తకంలో కృత్యాధారంగా నేర్చుకోడానికి అవకాశం తక్కువగా ఉంటున్నది. సొంతంగా నేర్చుకోవడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనానికి ఈ పాఠ్యపుస్తకాలలో అవకాశం తక్కువగా ఉంటున్నది.

ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో పిల్లల సామర్థ్యాలు, సబ్జక్టు స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని బోధనాకృత్యాలను తయారుచేయడంలో ఉపాధ్యాయులపాత్ర సంక్లిష్టంగా మారింది. ఉపాధ్యాయుడు తరగతిలో పాత్రకు, సన్నద్ధతల మధ్య సమన్వయం ఉండడంలేదు. ఎక్కువమంది ఉపాధ్యాయులకు చరిత్ర, భౌగోళికశాస్త్రం, అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం మొదలైన సాంఘికశాస్త్ర విభాగాలలో నిపుణత ఉండదు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలు కల్పించే సెమినార్లు, గోష్టులు, సదస్సులు, వర్కుషాపులు అందుబాటులో లేకపోవడంవల్ల సబ్జక్టు స్వభావాన్ని బోధనాశాస్త్రంతో సమన్వయపరచడంలో ఇబ్బంది పడుతున్నారు.

ఉపాధ్యాయుల తయారీ (Teacher Preparation) అతి బలహీనంగా మారినందువల్ల తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలు అత్యంత స్తబ్ధంగా మారాయి. ఇవి ఉపాధ్యాయ కేంద్రంగానో లేక పాఠ్యపుస్తక కేంద్రంగానో మారి పరీక్షలకు శిక్షణనివ్వడానికి పరిమితమౌతున్నాయి. నిర్మాణాత్మకవాదానికి చెందిన తాత్వికతను అనుసరించకపోవడంవల్ల పిల్లల యొక్క సామర్థ్యాలు, నైపుణ్యాల అభివృద్ధికి తక్కువ అవకాశం లభిస్తున్నది. పిల్లలకు అర్థవంతమైన అభ్యసనా కృత్యాలను రూపొందించే ప్రయత్నం, స్థానిక, సామాజిక వనరుల వినియోగం కూడా అత్యల్పంగా మారింది.

**పాఠశాలల్లో ఉన్న వనరులు :**

పాఠశాలల్లో వివిధ రకాల మ్యాపులు, గ్లోబులు ఉన్నాయి. మన రాష్ట్రంలో సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాలలకు బోధనాభ్యసన సామాగ్రి సరఫరా చేశారు. ప్రతీ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలకు గ్రంథాలయాల పుస్తకాలను సరఫరా చేశారు. దీనిని మరింత బలోపేతం చేయడం అవసరం. దాదాపు 40 శాతం పాఠశాలలకు కంప్యూటర్లు కూడా ఉన్నాయి. అట్లాసులు, రిఫరెన్సు పుస్తకాలు సరఫరా చేయడం అవసరం. అట్లే పాఠశాలలకు సి.డి.లు, సినిమాలు, విజ్ఞాన సర్వస్వాలు వంటివి అందచేసి కంప్యూటర్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలి.

**మూల్యాంకనం :**

ప్రస్తుతం పాఠశాలలో బట్టీపట్టడాన్ని, గుర్తుంచుకుని పరీక్షలలో గుప్పించడానికి ప్రాధాన్యతనిచ్చేదిగా మూల్యాంకనం ఉంటున్నది. పాఠశాలలో నిర్వహించే యూనిట్ పరీక్షలు మొదలు వార్షిక పరీక్షలు / బోర్డు పరీక్షలు సైతం ఇదేవిధంగా జరుగుతున్నాయి. కాబట్టి మూల్యాంకనం నిరంతర సమగ్ర మూల్యాంకనంగా మార్పుచెందాలి. మూల్యాంకనం సాంఘికశాస్త్ర బోధనా లక్ష్యాలు సాధించేవిగా ఉండాలి.

## C) నూతన పాఠ్యపుస్తకాల రూపకల్పన - కీలక సూత్రాలు

1) సమ్మిళిత విధానం
2) నిత్యజీవిత అనుభవాలకు, పాఠ్యాంశాలకు అనుసంధానం
3) బట్టీ విధానానికి దూరం - అర్థవంతమైన అభ్యసనానికి అనుకూలం.
4) ఉపాధ్యాయులు - విద్యార్థుల మధ్య చర్చ.
5) విద్యార్థులు ప్రశ్నించుట
6) విద్యార్థులు సొంతంగా చదివి, విషయాలను అర్థం చేసుకోవడం, చదివిన అంశాలపై చర్చ.
7) స్వీయ మూల్యాంకనానికి అవకాశం
8) ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులే నిర్వహించేటట్లుగా ప్రయోగాలు, ప్రాజెక్టులు ఇవ్వడం
9) సొంతంగా మరింత అభ్యసనం కొరకు లక్ష్యాలు నిర్దేశించడం.
10) పాఠ్యాంశాలను సులభంగా అర్థంచేసుకొనే విధంగా ప్రోత్సహించడం.
11) ఇతర సబ్జెక్టులతో అనుసంధానం

12) పట/చిత్ర నైపుణ్యాలను పెంపొందించడం. పటం ద్వారా విషయాన్ని అవగాహన చేసుకోవడం.

13) పిల్లలలో ఆలోచించే నైపుణ్యాలను పెంపొందించడం, ఆలోచించి దానిని స్వతంగా రాయడం, మాట్లాడటం చేయడం.

14) నిరంతర సమగ్ర మూల్యాంకనం

**1. సమ్మిళిత విధానం :**

భౌగోళిక ప్రాంతాల విస్తృతిని గుర్తించడం, వివిధ రకాల పటాలుగీసి వివరించడం, పటాలను చదవడం లాంటి నైపుణ్యాలు భూగోళశాస్త్ర విద్య అందిస్తుంది. పటాలను కేవలం భౌగోళిక సమాచారం ఇచ్చేసాధనాలుగానే గాక సామాజిక సందర్భాలలో చారిత్రక పటాలు గీయటంలో కూడా ఉపయోగించగలగాలి.

చరిత్ర బోధనలో స్థానిక, ప్రాంతీయ, ఉపఖండ, ప్రపంచ విషయాల మధ్య సమతుల్యతను పాటించాలి. విద్యార్థులు సామాజిక పరిస్థితులను, చరిత్రను విమర్శనాత్మకంగా అధ్యయనం చేయాలి. ఇవి వివిధ సామాజిక శ్రేణుల, సంస్కృతి, శాస్త్రసాంకేతిక, జానపదాల, రాజనీతి, సాంఘిక, ఆర్థిక పరిస్థితుల వంటి వాటి చర్చకు దోహదం చేయాలి.

భావి పౌరులుగా కాబోయే బడిపిల్లలకు తాముజీవించే ప్రపంచ సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలను అందజేయడం సాపేక్షంగా విద్యాప్రణాళిక భావన. ఈ ప్రణాళికలో సామాజిక శాస్త్రం. అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రాలు కలిసి ఉంటాయి. సామాజిక శాస్త్రాలు అనేక విభాగాలుగా ఉన్నాయి. ఒక విభాగంతో మరొక విభాగం అంత: సంబంధాన్ని కల్గి ఉంది. అందువల్ల ఈ సంబంధాలను గుర్తెరిగి మనం సమన్వయాన్ని పాటించడం జరిగింది.

ఒక విభాగం బహుళ విభాగాలతో సంబంధం కల్గి ఉన్నందున ఉపాధ్యాయుడు కుటుంబం, వ్యవసాయం, చరిత్ర భూగోళం వంటి విభిన్న అంశాలను బోధించేటప్పుడు ఆయాకాలాల సమకాలీనతలను తెలుసుకోవాలి. గతంలో వ్యయసాయం, పరిశ్రమలు, జనాభా పాఠాలను భూగోళ శాస్త్రంలోనూ, అర్థశాస్త్రంలోనూ చర్చించేవారు. అదేవిధంగా పరిపాలన సంబంధ వ్యవహారాలు, చట్టం, న్యాయం, సంస్కృతి, కళలు వంటి అంశాలను చరిత్ర, పౌరశాస్త్రంలోనూ చర్చించేవారు కొన్నిసార్లు ఒకే పాఠ్యాంశం రెండు సామాజిక శాస్త్రాలలోనూ చెప్పబడేది. కాని నూతన పాఠ్యపుస్తకాల తయారీలో పదే పదే పాఠ్యాంశాన్ని రెండింటిలో చర్చించే వీలులేకుండా సమ్మిళిత విధానాన్ని అనుసరించారు.

ఎందువలనఅంటే భూగోళశాస్త్రంలోని అంశాలకు, ఆర్థికశాస్త్రంలోని అంశాలకు చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. ఎందుకంటే భౌగోళిక పరిస్థితులను బట్టి అనగా నేల స్వభావం, నదీ పరివాహక ప్రాంతాలు, సముద్రతీర ప్రాంతాలు మొదలగు వానిని బట్టి ప్రజల జీవన విధానం, ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఉంటాయి. కావున అర్థశాస్త్రం, భూగోళశాస్త్రంలను సమ్మిళితం చేసి చదవాల్సి ఉంటుంది. అలానే చరిత్ర, రాజనీతిశాస్త్ర అంశాలకు కూడా అదేవిధమైన దగ్గరి సంబంధం ఉంటుంది. అందువల్ల 6 నుండి 8వ తరగతి సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాలలో విభాగాలుగా పాఠ్యాంశాలను రూపొందించలేదు. తద్వారా ఒక పాఠం ఏ శాస్త్ర పరిధిలోకి వస్తుందనే దానికంటే పాఠ్యాంశాలలోని అన్ని విషయాలను కూలంకషంగా తెలుసుకునే విధంగా సమ్మిళిత విధానంలో రూపొందించబడ్డాయి.

భూగోళశాస్త్రం, చరిత్ర, రాజనీతిశాస్త్రం, అర్థశాస్త్రం విడివిడిగా కాకుండా సమ్మిళితంగా పాఠ్యాంశాలను రూపొందించారు. సమ్మిళితవిధానం రెండు రకాలుగా కనిపిస్తుంది.

మొదటిది ఏదైనా ఒక ప్రాంతం గురించి తెలియజేసేటప్పుడు ఆ ప్రాంతపు భౌగోళిక పరిజ్ఞానం, చారిత్రక విషయాలు, పరిపాలనా సంబంధ వ్యవహారాలు, ఆర్థికపరమైన విషయాలు చర్చించడం.

రెండోది ఒక పాఠ్యాంశంలో నాలుగు భాగాలుగా సంబంధించిన విషయాన్ని కలిపి ఒకేసారి చెప్పడం.

ఉదా॥ 10వ తరగతి పాఠ్యపుస్తకంలో 11వ పాఠం, 'ఆహార భద్రత'. ఈ పాఠాన్ని పరిశీలిస్తే భౌగోళిక అంశాలైన ఆహారధాన్యాల ఉత్పత్తి, లభ్యత; ఆర్థికాంశాలయిన ఆహార అందుబాటు, మార్కెట్; రాజనీతి అంశమయిన ప్రజాపంపిణీ వ్యవస్థ; జీవశాస్త్రం అంశాలైన పోషకాహారస్థాయి, ఖనిజ లవణాలు మొదలైన అన్నింటికి సంబంధించిన వివరణలున్నాయి.

అంతేకాక పైన పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే ఇదీ ఫలానా సామాజిక శాస్త్రానికి చెందినదని చెప్పడం కూడా కష్టమే అవుతుంది. 10వ తరగతి పాఠాల రూపకల్పనకు అంశాల పద్ధతిని ఉపయోగించడం జరిగింది.

NCF-2005, APSCF-2011 లు సాంఘిక శాస్త్ర విషయంలో తెలిపిన అంశాల ఆధారంగా ఇరవై రెండు పాఠాలను ఎన్నుకోవటం జరిగింది. ఈ 22 పాఠాలు **భాగం-1 : వనరుల అభివృద్ధి, సమానత, భాగం-2 : సమకాలీన ప్రపంచం, భారతదేశం** గా 2 భాగాలుగా విభజించడం జరిగింది.

### 2) నిత్యజీవిత అనుభవాలకు అనుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన

విద్యార్థులు తమచుట్టూ ఉన్న సమాజంలోని నిజజీవిత అంశాల ఆధారంగా పాఠ్యాంశాలున్నాయి. పిల్లలలో ఉన్న ఆయా అంశాల పూర్వ భావనలను మరింత బలోపేతం చేస్తూ వాటికి సంబంధించిన తరగతి స్థాయి అంశాలను పాఠ్యాంశాలుగా ఇవ్వడం జరిగింది. పిల్లలు బడికిరాకముందే సమాజంలోని అనేక అంశాలపై అవగాహన కలిగి ఉంటారు. వారికి సమాజంలోని వివిధ జ్ఞాన వ్యవస్థలపై అవగాహన ఉంటుంది.

ఉదా :- 10వ తరగతిలో ఉత్పత్తి, ఉపాధి పాఠంలోని వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలలో జరిగే కార్యకలాపాలను నిత్యజీవిత ఉపాధులతో అనుసంధానం చేసి విద్యార్థి సరిచూస్తాడు.

### 3) బట్టీ విధానానికి దూరం - అర్థవంతమైన అభ్యసనానికి అనుకూలం

బట్టీ విధానాలకు అతీతంగా అర్థవంతమైన అభ్యసనాన్ని చేకూర్చేలా బోధనాభ్యసన ప్రక్రియలు ఇవ్వబడ్డాయి. పాఠ్యాంశాలలోని ప్రశ్నలు ఆలోచింపజేసేవిగా, బట్టీ పట్టడానికి అవకాశం లేకుండా అర్థం చేసుకున్న పాఠ్యాంశాన్ని నిత్యజీవిత అనుభవాలకు అనుసంధానం చేసేటట్లుగా ఉన్నాయి. పాఠం చివరలో ఇచ్చిన "మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి" లోని అంశాలకు పాఠంలో నేరుగా జవాబులు ఉండవు. ఒకే ప్రశ్నకు విద్యార్థులు విభిన్న సమాధానాలు పేర్కొనే వీలుంది. వారి స్వీయ అనుభవాలద్వారా ఇవ్వబడిన కృత్యాలు, ప్రాజెక్టులను పూర్తిచేసే అవకాశం ఉంది.

ఉదా॥ 10వ తరగతిలోని 9వ పాఠం రాంపురం-గ్రామ ఆర్థికవ్యవస్థతతో తమ గ్రామ ఆర్థికపరిస్థితిని పోల్చుకుంటారు. గ్రామ ఆర్థిక సమస్యలకు పరిష్కారాలను సూచిస్తారు.

ఉదా : పాఠ్యపుస్తకంలోని 'సమకాలీన సామాజిక ఉద్యమాలు' పాఠంలో "మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి" లోని రెండవ ప్రశ్నను పరిశీలిద్దాం.

మానవ హక్కుల కోణంలో మీరు ఎవరితో ఏకీభవిస్తారో పేర్కొని మీ కారణాలను తెలియచేయండి.

ఈ ప్రశ్నకు విద్యార్థులు ప్రశ్న కింద ఇచ్చిన సమాచారాన్ని చదివి విశ్లేషించుకొని సమాధానాన్ని తెలపాల్సి ఉంటుంది. ఈ సమాధానం కూడ ప్రతి విద్యార్థికి వేరువేరుగా ఉండే అవకాశం ఉంది.

13వ పాఠం 'ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం : 1900-1950లో 4వ ప్రశ్న :

రెండు ప్రపంచ యుద్ధాల కారణాలను విశ్లేషించండి.

ఈ ప్రశ్నకు విద్యార్థి జవాబును చెప్పాలంటే పాఠం అంతాచదివి అర్థంచేసకుంటేనేగాని చెప్పలేడు. ఇలా ప్రతి ప్రశ్న ప్రతి పని, ప్రాజెక్టులు, కృత్యాలు, విద్యార్థి బట్టీపట్టి పాఠంలో ఉన్నదున్నట్టు చెప్పడానికి, రాయడానికి వీలులేకుండా రూపొందించబడ్డాయి. ఈవిధంగా విద్యార్థిని బట్టీ విధానం నుండి దూరం చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులను అర్థవంతమైన అభ్యసనానికి దగ్గర చేసింది.

**4) ఉపాధ్యాయులు - విద్యార్థుల మధ్య చర్చకు అవకాశం**

ప్రతిపాఠం ప్రారంభంలో, మధ్యలో అనేక చిత్రాలు, ఆలోచింపజేసే ప్రశ్నలు ఉన్నాయి. ఈ అంశాలపై చర్చ జరగాలి. పిల్లలు ఆలోచించేటట్లు ఉపాధ్యాయులు ప్రశ్నించడం, విద్యార్థులు తమ అనుభవాలు పంచుకోవడం, విద్యార్థులమధ్య చర్చ జరగాలి.

ఉదా : 1. 6వ పాఠం - చిత్రం 6.1, 7వ పాఠం - చిత్రం 7.1 చిత్రాలపై చర్చలను నిర్వహించుట.

2. 6వ పాఠంలోని పట్టిక-2, తర్వాత బాక్స్‌లో ఇచ్చిన ఒక ప్రశ్నను పరిశీలిద్దాం.

- వ్యవసాయ భూమిని సాగుచేసే వ్యక్తికి, వ్యవసాయ కూలీకి మధ్యగల తేడాలేమిటి?

3. 15వ పాఠం 207వ పేజీలోని బాక్స్ ఐటమ్‌లోని 3వ ప్రశ్న- దేశాభివృద్ధికి, స్వాతంత్ర్యానికి, స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు, వాళ్ళ సమాన భాగస్వామ్యం అవసరమన్న దృక్పథంతో మీరు ఏకీభవిస్తారా?

**5) విద్యార్థులు ప్రశ్నించగలగాలి**

పాఠ్య పుస్తకంలోని వివిధ అంశాలు అభ్యసించేందుకు ఉపాధ్యాయులు చెబితే వినడం కాకుండా విద్యార్థులు ప్రశ్నించి విషయాలు తెలుసుకోవాలి. బోధనాభ్యసన ప్రక్రియలో అన్ని సందర్భాలలో విద్యార్థులకు ప్రశ్నించే అవకాశాన్నిచ్చే రకంగా పాఠ్యాంశ బోధన జరగాలి.

ఉదా : • లోక్ అదాలత్ వల్ల కలిగే లాభాలు తెలుసుకొనుటకు సంబంధిత వ్యక్తులను ఇంటర్వ్యూ చేయుటకు ప్రశ్నలు రూపొందించుట.

• సమాచార హక్కు కార్యాలయాల సిబ్బందిని కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకొనుటకు ప్రశ్నలను రూపొందించుకొనుట.

**6) విద్యార్థులు సొంతంగా చదివి విషయాలను అర్థం చేసుకోగలగడం**

పాఠ్యపుస్తకాన్ని విద్యార్థులు సొంతంగా చదువుకొని విషయాలను అర్థం చేసుకునేట్లుగా వాడుకపదజాలంలో భాష, పాఠ్యాంశాలు, చిత్రాలు, ఉదాహరణలు, కృత్యాలు ఇవ్వబడ్డాయి. నిఘంటువులు, పదకోశాల అవసరం లేకుండా విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలను అర్థం చేసుకోగలరు.

ఉదా: 12వ పాఠం, 'సమానత-సుస్థిర అభివృద్ధి' లో వార్షిక ఆదాయాలలో తేడాలు, పర్యావరణం-అభివృద్ధి, పర్యావరణంపై ప్రజల హక్కులు, ప్రజాపంపిణీ వ్యవస్థ మొదలైన అంశాలను చిత్రాలు, టేబుల్స్, గ్రాఫ్‌లు, నిజ సంభాషణలు ఉత్తరాల ద్వారా విద్యార్థులు సులభంగా, సొంతంగా నేర్చుకునే విధంగా రూపొందించడం జరిగింది.

ఇదేవిధంగా ప్రతి పాఠంలోనూ ప్రశ్నలు, బాక్స్‌లు, గ్రాఫులు, టేబుల్స్, రంగురంగుల చిత్రాలు, ఆలోచింపజేసే బొమ్మలు, కార్టూన్లు, కల్పిత కథలు, యదార్థగాథలు, కేస్‌స్టడీలు, ప్రాజెక్టుల ద్వారా విద్యార్థి స్వీయ అభ్యసనాన్ని పెంపొందించే విధంగా పాఠ్యపుస్తకాలు రూపొందించబడ్డాయి.

**7) స్వీయ మూల్యాంకనానికి అవకాశం**

ఒక పాఠం పూర్తయ్యాక ఏఏ అంశాలలో విద్యార్థికి అవగాహన కలిగిందో సొంతంగా తెలుసుకొనుటకు వీలుగా ప్రతిపాఠం చివర స్వీయ మూల్యాంకన అంశాలు ఇవ్వబడ్డాయి. అదేవిధంగా ఎప్పటికప్పుడు పాఠం మధ్యలోని ప్రశ్నలుకూడా విద్యార్థి తాను ఏ స్థాయిలో ఉన్నాడో తెలుసుకొనుటకు అవకాశం ఇచ్చునట్లుగా పాఠ్యాంశాలన్నీ స్వీయ మూల్యాంకనానికి అనుకూలంగా ఉన్నాయి.

ఉదా : 8వ పాఠంలో ప్రజలు-వలసలు అనే భావనను అధ్యయనం చేసి విద్యార్థులు సొంతంగా మూల్యాంకనం చేయగల్గుతారు.

**8) ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులే నిర్వహించేటట్లుగా ప్రయోగాలు, ప్రాజెక్టులు**

విద్యార్థులు సొంతంగా సామగ్రిని సేకరించుకొని, రూపొందించుకొని కృత్యాలు, ప్రయోగాలు, ప్రాజెక్టులు, పరిశోధనల వంటివి ఉపాధ్యాయ మార్గదర్శకత్వంలో నిర్వహించేటట్లుగా ఇవ్వబడ్డాయి. విద్యార్థులు ఉపాధ్యాయ మార్గదర్శకత్వంలో నిర్వహించడం, నిర్వహించిన అంశాల పరిశీలనలపై చర్చించడం, తద్వారా అర్థవంతమైన అభ్యసనం జరుగునట్లుగా అన్ని పాఠ్యాంశాలున్నాయి.

ఉదా : • 1వ పాఠం-భారతదేశం, భౌగోళిక స్వరూపాలలో ఇవ్వబడిన ప్రాజెక్టు : నేలమీద మట్టితో భారతదేశ నమూనాని తయారు చేయడం. వివిధ రంగులతో భారతదేశ నమూనాని తయారు చేయడం-వివిధ భౌగోళిక అంశాలను చూపడానికి రకరకాల మట్టి, ఇసుక, గడ్డి, ఆకులను ఉపయోగించడం.

- మీ గ్రామంలో లేదా మీ ప్రాంతంలో అమలుపరిస్తే అందరికీ మేలు చేసే ప్రణాళికల గూర్చి రాయండి.

– 5వ పాఠం– భౌరతదేశ నదులు, నీటి వనరులలోని ప్రాజెక్టు.

- పాఠంలో ఇచ్చిన చిత్రాలపై చర్చించండి. ఈ కాలానికి సంబంధించిన మరిన్ని చిత్రాలు సేకరించండి.

– 14వ పాఠం – ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900–1950 : భాగం–2.

- సేంద్రియ ఎరువు తయారీ–12వ పాఠం, సమానత–సుస్థిర అభివృద్ధిలో ఇవ్వబడిన ప్రాజెక్టు.

### 9) సొంతంగా, మరింత అభ్యసనం కొరకు లక్ష్యాలు నిర్దేశించడం

పాఠ్యపుస్తకంలో ఇచ్చిన కృత్యాలు, చర్చనీయాంశాలు, క్షేత్ర సందర్శనలు, సమాచార సేకరణ, ప్రాజెక్టు పనుల వంటి వాటి ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించి, సొంతంగా మరిన్ని అంశాలను తెలుసుకొనుటకు అవకాశం ఉండునట్లుగా పాఠ్యాంశాలున్నాయి. ఒక పాఠ్యాంశానికి సంబంధించి మరింత జ్ఞానం సొంతంగా పొందుటకు వీలుగా అన్ని పాఠ్యాంశాలున్నాయి.

ఉదా :
- ఇటీవలికాలంలో పశ్చిమ బెంగాలోని (నందిగ్రాం), ఒడిశా (నియమగిరి), ఆంధ్రప్రదేశ్ (పోలవరం, సోంపేట, మొ॥వి) లో జరిగిన ఇటువంటి పోరాటాల గురించి మరింత తెలుసుకోండి. 21వ పాఠం–సమకాలీన సామాజిక ఉద్యమాలు.
- రైతులను, గిరిజనులను నిర్వాసితులను చేయకుండా కర్మాగారాలు కట్టడం, గనులు తవ్వకం, సాగునీటి ప్రాజెక్టులు కట్టడం, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను చేపట్టటం సాధ్యంకాదా? ఎటువంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయి? ఈ అంశాలపై మీ ఇంటిలోనూ, తరగతిలోనూ చర్చించండి.

### 10) పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా తీర్చిదిద్దడం

పాఠ్యాంశాలలో ఇచ్చిన రంగురంగుల బొమ్మలు, చిత్రాలు, నిజజీవిత సన్నివేశాల నుండి సేకరించిన ఫోటోలు, ఉదాహరణలు, చిన్న చిన్న అభ్యాసాలు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడానికి తోడ్పడుతాయి. అదేవిధంగా, పాఠాల సంఖ్య, అక్షరాల పరిమాణం, పుస్తక పరిమాణం, నాణ్యత, పేజీలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, భాష, ముందు వెనుక పేజీలు, లోగోలు వంటివి అనేకం ఇందుకు దోహదపడతాయి.

ఉదా:
- 1వ పాఠం – 'భారతదేశం : భౌగోళిక స్వరూపాల' లోని పటాలు, చిత్రాలు.
- 2వ పాఠం – 'అభివృద్ధి–భావనలు' లోని కార్టూను చత్రాలు, ఫోటోలు, పటాలు.
- 7వ పాఠం – 'ప్రజలు–నివాస ప్రాంతాలు' లోని హిమాలయాలు, ఇళ్ళు, విశాఖపట్నం ఫోటోలు.
- 13వ పాఠం – ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900–1950 : భాగం –1 లో ఇవ్వబడిన చిత్రం: 13.1 – అంతర్జాతీయ మహిళల ఓటు హక్కు ఉద్యమ సంస్థ లోగో, ఇతర ఫోటోలు, చిత్రాలు.

## 11) ఇతర సబ్జెక్టులతో అనుసంధానం

భాష, గణితం, ఆరోగ్యం, పర్యావరణం వంటి అనేక సబ్జెక్టులతో పరిసరాలను అనుసంధానం చేస్తూ పాఠ్యాంశాలున్నాయి. ఏ పాఠం అయినా పరిపుష్టం కావాలంటే ఇతర సబ్జెక్టులపై ఎంతో కొంత ఆధారపడక తప్పదు.

ఉదా:
- 11వ పాఠం - ఆహార భద్రత. పట్టిక : 1 తలసరి ఆహార ధాన్యాల లభ్యతను చేయడం, కనుగొనడం.
- 12వ పాఠం - సమానత-సుస్థిర అభివృద్ధిలో పర్యావరణం, పరిరక్షణ గూర్చి చర్చించడం.

## 12) పటనైపుణ్యాలను పెంపొందించడం - చిత్రాలను పరిశీలింపజేయడం

నూతన సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలోని పాఠ్యాంశాలు విద్యార్థులలో చక్కటి నైపుణ్యాలను పెంపొందించేవిధంగా రూపొందించబడ్డాయి. గత పాఠ్యపుస్తకంలో మాదిరిగా కేవలం పటాలలో ప్రదేశాలను గుర్తించడమే కాకుండా, పటాలను తయారుచేయడం, పటాలను చదవడం వంటి విషయాలను కొత్తగా పరిచయం చేయడం జరిగింది.

ఉదా:
- 6వ పాఠం - 'ప్రజలు' లో పటం 1, 2, 3 ల ద్వారా ప్రపంచ జనాభా, భారతదేశ జనసాంద్రత, ఆంధ్రప్రదేశ్ జనాభాలపై చర్చ.
- 2వ పాఠం - 'అభివృద్ధి భావనలు' లోని పటం :1 మానవాభివృద్ధిని సూచించు ప్రపంచ పటం.
- **చిత్రాల ద్వారా కూడా పాఠాలలోని భావాలను మరింత సులభంగా అర్థం చేసుకునే రకంగా పాఠ్యాంశాలు రూపొందించారు :**

చిత్రాలు విద్యార్థులలో అవగాహనకు ఉపయోగపడటమే గాకుండా వారిలో నూతన ఆలోచనలు రేకెత్తించే రకంగా, సహజసామర్థ్యాలను వెలికితీసే రకంగా, సృజనాత్మకతను పెంపొందించే రకంగా రూపొందించబడ్డాయి.

ఉదా:
- అభివృద్ధి భావనలు (2వ పాఠం)లో ప్రాజెక్టు కింద ఇచ్చిన జీవనోపాధి-వివిధ వనరులు అంశంపై వ్యాఖ్యానించుట.
- ప్రపంచీకరణ (10వ పాఠం) - బహుళ జాతి సంస్థల పైన ఆలోచింపచేసే చిత్రాలు.

## 13) పిల్లల్లో ఊహాత్మకశక్తిని, ఆలోచించే నైపుణ్యాలను పెంపొందించే రకంగా రూపొందించబడ్డాయి

నూతన సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాలలో, పిల్లలలో వివిధ సన్నివేశాలను, జరగబోయే పరిస్థితులను ఊహించేరకంగా ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఉన్నత ఆలోచనలను పెంపొందించే రకంగా ప్రశ్నలు రూపొందించబడ్డాయి. పిల్లలలో సమైక్య ఆలోచన ప్రజ్ఞను, విభిన్న ఆలోచన వారిలో సృజనాత్మకతా శక్తిని పెంపొందిస్తాయి. ఇలా పిల్లలలో వివిధ రకాల ఆలోచనలను పెంపొందించే రకంగా పాఠ్యాంశాలు రూపొందించడం జరిగింది. 10వ తరగతిలో ఇవ్వబడిన కొన్ని ప్రశ్నలను పరిశీలిద్దాం.

ఉదా:
- ఈ దేశానికి అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉండాలి? (17వ పేజీ)
- సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది? (43వ పేజీ)

- సగటు ఉష్ణోగ్రతలు $25^0$ సెం.గ్రే. ఉండే ప్రాంతాలకు దగ్గరగా $20^0$ సెం.గ్రే. ఉష్ణోగ్రత ఉండే చిన్న వృత్తాకార ప్రాంతం ఉంది. ఇది ఎలా సాధ్యం? (49వ పేజీ)
- భూగర్భజలాలు అందరికీ చెందిన వనరులు – మీ అభిప్రాయాన్ని వివరించండి. (69వ పేజీ)
- భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జనాభా వేగంగా పెరగటానికి కారణాలు ఏమై ఉండవచ్చు? (78వ పేజీ)
- నైక్, కోకాకొలా, పెప్సి, హోండా, నోకియా వంటి బహుళ జాతి కంపెనీలు దాదాపుగా అమెరికా, జపాను లేదా ఐరోపా దేశాలకు చెందినవే. ఎందుకు ? (134వ పేజీ)

**14) నిరంతర సమగ్ర మూల్యాంకనానికి వీలుగా రూపొందించబడ్డాయి:**

పాఠం ప్రారంభానికి ముందు, పాఠం మధ్యలో, ప్రతి కొత్త "భావన" పరిచయం చేయునప్పుడు, పాఠం పూర్తయ్యే సమయంలో, కృత్యాలు, ప్రాజెక్టులు, ప్రయోగాలు, పరిశోధనల వంటిచోటా, ఇలా ప్రతి సందర్భంలో నిరంతర మూల్యాంకనం చేయడానికి వీలుగా, "అభ్యసనం కొరకు మూల్యాంకనం" అనే విధంగా పాఠ్యాంశాలు ఉన్నాయి. ఆయా సందర్భాలలో విద్యార్థుల ప్రతిస్పందనను బేరీజు వేసే విధంగా 'సమగ్ర' మూల్యాంకన ప్రక్రియకు దోహదం చేసేటట్లుగా పాఠ్యాంశాలన్నీ ఉన్నాయి. స్వీయ మూల్యాంకనం, "అభ్యసనాన్ని మెరుగు పరుచుకుందాం" వంటివి కూడా నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా ప్రతిపాఠంలో చేర్చబడ్డాయి.

**D) నూతన సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాలు – పాఠం నిర్మాణక్రమం (Lesson Structure)**

**పాఠ్యాంశ పరిచయము :**

- ప్రతి పాఠ్యాంశ పరిచయం / ఉపోద్ఘాతం సన్నివేశం, సంఘటన, చిత్రం, కథనాలు, మేథోమథనం, ఆలోచింపజేసే ప్రశ్నలతో ఆరంభించడం జరిగింది.

  ఉదా: 4వ పాఠం – భారతదేశ శీతోష్ణస్థితి, 5వ పాఠం – భారతదేశ నదులు, నీటి వనరులు పాఠ్యాంశాల పరిచయం పూర్వజ్ఞానాన్ని పరీక్షించే, ఆలోచింపజేసే ప్రశ్నలతో ప్రారంభించడం జరిగింది. 10వ పాఠం ప్రపంచీకరణ పాఠ్యాంశ ప్రారంభాన్ని చిత్రం చూపించి, ప్రశ్నించడం, చర్చించడం ద్వారా పరిచయం చేయడం గమనించవచ్చు.

**భాష :**

- పాఠ్యాంశాలలో వాడిన భాష పిల్లలకు అర్థమయ్యే, సరళమైన, వ్యావహారిక భాషతో, బహుభాషత్వాన్ని దృష్టియందుంచుకొని వ్రాయబడినది.

**భావనల వివరణ :**

- ప్రతి పాఠ్యాంశం నందు బోధనాంశాలు, భావనలు చిన్న చిన్న పేరాలుగా విభజింపబడి ఉపశీర్షికలతో పొందుపరచడం జరిగింది.

**భిన్న కోణాలలో ఆలోచనలు రేకెత్తించే అంతర్గత ప్రశ్నలు:**

- పాఠ్యాంశ బోధనాభ్యసన ప్రక్రియలో అంతర్భాగంగా ప్రతి ఉపశీర్షికలో, పాఠం మధ్యలో ఆలోచింపజేసే అదనపు సమాచార బాక్సులు, అభ్యసనాంశాలు, ఎంతవరకు అవగాహన పొందారో తెలుసుకునేందుకు ప్రశ్నలబాక్సులు ఇవ్వబడి నిరంతర సమగ్ర స్వీయ మూల్యాంకనానికి దోహద పడ్డాయి. 'తెలుసుకోండి' వంటి ప్రశ్నలు పిల్లలు బహుకోణాల్లో ఆలోచించడానికి, ప్రతిస్పందించడానికి, స్థానికాంశాల అన్వయానికి, అనుభవాల వ్యక్తీకరణకు దోహదపడతాయి.

  ఉదా: 16వ పాఠం భారతదేశ జాతీయోద్యమం - దేశవిభజన స్వాతంత్ర్యం : 1939-1947లో ఇచ్చిన బాక్స్ ఐటమ్‌లలోని ప్రశ్నలు, ఎం.కె.గాంధీ ఉత్తరం, డా॥బి.ఆర్.అంబేద్కర్, పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన 'పరిచయం' 1940 లోని సమాచార భాగం ఇతర అంతర్గత, పాఠ్యాంశ ప్రశ్నలు, అదనపు సమాచారం విద్యార్థులలో ఆసక్తిని పెంచుతాయి.

**స్వీయ అభిప్రాయాలను విద్యార్థులు వెలిబుచ్చే అవకాశం:**

పాఠ్యాంశాలలో స్వీయ అభిప్రాయాలను, సమకాలీన అంశాలను వ్యక్తం చేసే అవకాశం కల్పించబడి, చర్చలో పాల్గొనడం ద్వారా అవగాహన పెంపొందించడం జరిగింది. ఉదా : 17వ పాఠం - స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణంలోని 245వ పేజీలో బాక్స్ ఐటమ్స్‌లో ఇచ్చిన ప్రశ్నలు : ఈ చర్చలో పాల్గొనే అవకాశం మీకు లభిస్తే, మీరు ఏ పరిష్కారాన్ని సూచిస్తారు? ఈ పదాన్ని రాజ్యాంగంలో నిర్వచించకుండా పొందుపర్చడం ఒక మంచి ఆలోచన అని మీరు భావిస్తున్నారా? మీ వాదనకు కారణాలను తెలపండి. 'కేవలం అంటరానితనమే కాకుండా రాజ్యాంగం కుల వ్యవస్థకు సంబంధించిన అన్ని విషయాలకు అంతం పలికుండాల్సింది' అనే విషయంతో మీరు ఏకీభవిస్తారా? ఇది ఏ విధంగా చేసి ఉండాల్సిందని మీరు అనుకుంటున్నారు? వంటి ప్రశ్నలు విద్యార్థుల మెదళ్ళకు పదును పెడతాయి.

**కేస్ స్టడీలుగా స్థానిక అంశాల వివరణ:**

- ప్రతి పాఠ్యాంశం ఏదో ఒక నూతనత్వాన్ని ప్రతిబింబించే విధంగా రూపకల్పన జరిగింది. ఉదా: 22వ పాఠం 'పౌరులు, ప్రభుత్వాలలో సమాచార హక్కు చట్టం ద్వారా లబ్ధిపొందిన గట్టుశ్వేత 'కేస్‌స్టడీ' విషయాన్ని స్పష్టంగా వర్ణించింది.

**గ్రాఫ్‌ల వినియోగం :**

- సందర్భానుసారంగా పాఠ్యాంశాలలో గ్రాఫ్‌ల ద్వారా విషయాలను పరిచయం చేయడానికి ప్రయత్నించడం జరిగింది.

ఉదా: • 4వ పాఠంలో భారతదేశ శీతోష్ణస్థితిని క్లైమోగ్రాఫ్‌ల ద్వారా వివరించడం జరిగింది.

- 6వ పాఠం 'ప్రజలు'లో జనాభాను పటాలు, గ్రాఫ్‌లు, పట్టికల ద్వారా వివరించడం జరిగింది.

**విజయగాథలద్వారా విద్యార్థులలో ప్రేరణ :**

- 22వ పాఠం పౌరులు, ప్రభుత్వాలు గట్టుశ్వేత విజయగాథ విద్యార్థులలో ఆలోచనను, ప్రేరణను కల్గించి, సమాచారాన్ని సేకరించే నైపుణ్యాన్ని వృద్ధి పరుస్తుంది.

**చిత్రాల ద్వారా విషయ అవగాహన :**

- 10వ తరగతి పాఠ్యపుస్తకంలో ప్రతీ పాఠ్యాంశంలో అనేక చిత్రాలు ఇవ్వబడ్డాయి. చిత్రాలన్నీ ఆలోచింప చేసేవిగా, చర్చను చేపట్టేవిగా, విషయావగాహనను పెంచేవిగా, భావాలను వివరించేవిగా ఉన్నాయి. ఉదా॥ 2వ పాఠంలోని చిత్రాలు అభివృద్ధి భావనలను పెంపొందిస్తాయి. 3వ పాఠంలోని చిత్రాలు ఉపాధి మార్గాలను, 4వ పాఠంలోని చిత్రాలు ప్రకృతి భీభత్సాన్ని, 7వ పాఠంలోని చిత్రాలు వివిద నివాస ప్రాంతాలు, ఇళ్ళ నిర్మాణంలో ఎదుర్కొనే ముప్పులు, భూ వినియోగం మొదలైన అంశాలను వివరిస్తాయి.

**కార్టూన్లు :**

- నూతన పాఠ్యపుస్తకాలలో సందర్భోచితంగా అనేక కార్టూన్లు పొందుపరచడమైంది. ఇవి ఫోటోలకు ఏ విధంగా భిన్నమైనవో, వాటి ఉపయోగాలను చర్చించండి. వివిధ కార్టూన్లు ప్రత్యేకమైన విషయాన్ని పరిచయం చేయడానికి, వ్యాఖ్యలతో పాటు పొందుపరచడం జరిగింది. ఉదా: 2వ పాఠంలో "అభివృద్ధి భావనలు" లో ఇవ్వబడిన కార్టూన్ల నుండి పిల్లలు ఏమి గ్రహిస్తారు? ఏ అనుభవాలు పొందుతారు? విమర్శనాత్మకంగా కార్టున్ల ద్వారా తమ అభిప్రాయాలు ప్రకటిస్తారు. 6వ పాఠం 'ప్రజలు' నందు గీయబడిన కార్టూన్లు, నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వర్ణించాయి. వాటిలో వ్యక్తుల భావాలు వ్యాఖ్యలతో ప్రకటించబడినాయి.

**ప్రాజెక్టులు :**

- ప్రజలు-నివాస ప్రాంతాలపై 7వ పాఠంలో విద్యార్థులు ప్రాజెక్టు పనిని చేపట్టి పెద్దల సహకారంతో సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, ప్రదర్శనకోసం నివేదికను తయారు చేయడం ద్వారా, వారిలో సహకారభావం, అభిప్రాయాలు గౌరవించడం, పంచుకోవడం, వ్యక్తంచేయడం, సమిష్ఠి నిర్ణయాలు తీసుకోవడం వంటి సామర్థ్యాలు పెంపొందుతాయి.

**కీలకపదాలు :**

- ప్రతి పాఠ్యాంశం చివరన ముఖ్య భావనలు కీలకపదాలుగా ఇవ్వబడినాయి. వీటి అర్థాలు తెలుసు కోవడటం ద్వారా పాఠ్యాంశంలోని సందేహాలు నివృత్తి చేయబడి, పదజాలాభివృద్ధి పెంపొందును.


**మూల్యాంకనం ద్వారా మెరుగుకానున్న విషయ అవగాహన :**

- మూల్యాంకనం కోసం ఇవ్వబడిన 'మీ అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి' శీర్షిక కిందనీయబడిన ప్రశ్నలు ఆశించిన విద్యాప్రమాణాలు సాధించడానికి అనువుగా రూపొందించబడినాయి. ఇవి విద్యార్థి బట్టీ పట్టి సమాధానాలు చేప్పేవి కాకుండా, చర్చించి, ఆలోచించి, విభిన్న కోణాల్లో, సొంత మాటల్లో, అనుభవాల ప్రాతిపదికగా సమాధానాలు ఇచ్చేవిధంగా పొందుపరచడం జరిగింది. ఇందులో వ్యక్తిగత, జట్టు కృత్యాలు, ప్రాజెక్టు పనులు కూడా పాఠ్యాంశాల ననుసరించి పాఠాల్లో పొందుపరచడం జరిగింది.

# 2 సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకం - విశేషాంశాలు

సాంఘిక శాస్త్రం నూతన పాఠ్యపుస్తకాలలో ఉన్న ప్రత్యేకతల గురించి మనం కిందటి అధ్యాయంలో చర్చించాం. సాంఘికశాస్త్ర బోధనా లక్ష్యాలు, నిర్దేశించుకున్న విద్యా ప్రమాణాల సాధనకు అవసరమైన అనేక విశేషాంశాలను నూతన పాఠ్యపుస్తకాలలో పొందుపరచడం జరిగింది. పాఠ్య బోధనలో ఉపాధ్యాయులకు, పాఠ్యాంశాల అవగాహనలో విద్యార్థులకు ఈ విశేషాంశాలు బాగా దోహదం చేయగలవు. వీలైనన్ని పటాలు, చిత్రాలు, ఫోటోలు, అంతర్గత ప్రశ్నలు, అదనపు సమాచార పట్టికలు, గ్రాఫులు, ఛార్టులు, కేస్ స్టడీలు, కార్టూన్లు, యదార్థ సంఘటనలు, సమాచారాలు మొ॥వి పాఠ్యాంశాలను సులభగ్రాహ్యం చేయుటకై పాఠ్యపుస్తకాలలో పొందుపరచబడినవి. 10వ తరగతి పాఠ్యపుస్తకం ఆధారంగా మచ్చుకు కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం.


**1. పటాలు :** ఉదాహరణకు క్రింద ఇవ్వబడిన 'రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సామ్రాజ్యం' అంశానికి చెందిన పటాన్ని చూడండి.




*పటం 1 : రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సామ్రాజ్యం*

పై పటం ద్వారా పిల్లలు జర్మనీ ఆక్రమిత ప్రాంతాలు, మిత్రదేశాలు అంశాలను సులభంగా అవగాహన చేసుకొనగలరు.

**2. ఫోటోలు :** ఉదాహరణకు క్రింద యివ్వబడిన ఉపగ్రహఛాయ చిత్రంను పరిశీలించండి.



*చిత్రం 13.6 : అణు బాంబు వేయటానికి ముందు, వేసిన తరువాత నాగసాకి పట్టణం*

పై ఫోటో ద్వారా విద్యార్థులు అణుబాంబు వేయటానికి ముందు, వేసిన తర్వాత నాగసాకి పట్టణం యొక్క రూపురేఖలను సులభంగా గ్రహిస్తారు. తద్వారా శాంతిని నెలకొల్పవలసిన ఆవశ్యకతను అర్థం చేసుకోగలరు.

**3. యథాతథ సమాచారం :**

ఉదాహరణకు గాంధీజీ, హిట్లర్‌కు వ్రాసిన ఈ క్రింది ఉత్తరాన్ని చూడండి.

**అడాల్ఫ్ హిట్లర్‌కి ఉత్తరం**

హెర్ హిట్లర్

బెర్లిన్,

జర్మనీ

ప్రియమైన మిత్రమా,

మానవాళికోసం నీకు ఉత్తరం రాయమని మిత్రులు నన్ను ఒత్తిడి పెడుతున్నారు. నా నుంచి ఉత్తరం అసందర్భంగా ఉంటుందన్న అభిప్రాయంతో వారి అభ్యర్థనలను తోసిపుచ్చుతూ వచ్చాను. అయితే నేను లెక్కలు వేయటం మాని నా విన్నపాన్ని మీకు తెలియచేయాలి.

మానవాళిని ఆటవిక దశకి దిగజార్చే యుద్ధాన్ని నివారించగల వ్యక్తి ప్రపంచంలో మీరు ఒక్కరే అన్నది స్పష్టంగా ఉంది.

మీ ఆశయం మీకు ఎంత ముఖ్యమైనది అయినప్పటికీ దానికి ఇంతటి మూల్యం చెల్లించాలా? హింసను కావాలని తిరస్కరించి ఎంతో కొంత విజయాలు సాధించిన వ్యక్తిగా నేను చేస్తున్న విన్నపాన్ని ఆలకిస్తారా?

మీకు రాయటంలో ఏదైనా తప్పు జరిగితే మన్నించండి.

మీ


ఎం.కె. గాంధీ

మూలం : మహాత్మా గాంధీ సంకలిత రచనలు సంపుటి 76:31 మే,

పై ఉత్తరాన్ని విద్యార్థులు చదవటం ద్వారా గాంధీజీ, హిట్లర్‌ల వైఖరులు సులభంగా అవగాహన చేసుకొనగలరు.

**4. గ్రాఫ్‌లు :** ఉదాహరణకు 1952, 1962 ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలను తెలిపే గ్రాఫ్/పై (Pie) చిత్రాన్ని పరిశీలించండి.

*గ్రాఫ్ 1 :  1952, 1962 ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు*





పై గ్రాఫ్ ద్వారా 1952, 1962 మధ్యన రాజకీయాలలో వచ్చిన మార్పులను సులభంగా అవగాహన చేసుకొనగలరు. ఇలాంటి గ్రాఫులు పాఠ్యపుస్తకంలో అనేకం మనకు వివిధ రూపాలలో కనిపిస్తాయి.

**ఉదా :**

1. పేజి నెం.160లోని గ్రాఫ్ భారతదేశంలోని సంపన్నుల పెరుగుదలను అవగాహన పరుస్తుంది.
2. పేజి నెం.159లోని గ్రాఫ్ 'వార్షిక ఆదాయం ఆధారంగా భారతీయ కుటుంబాల పంపిణీ' ని అవగతం చేస్తుంది.
3. పేజి నెం.147లోని గ్రాఫ్ ద్వారా మనం 'వివిధ ఆహారధాన్యాల దిగుబడి సమాచారాన్ని పొందవచ్చు.

**5. చిత్రాలు :** ఉదాహరణకు 'జలచక్రం' గురించి గీసిన క్రింది చిత్రాన్ని గమనించండి.



*చిత్రం 5.1 : జలచక్రం*

పై చిత్రం 'జలచక్రం' లోని వివిధ దశలను అవగాహన పరచడానికి ఉపాధ్యాయునికి బాగా తోడ్పడును.

**6. పట్టికలు :** ఉదాహరణ క్రింది పట్టికను పరిశీలించండి.


*పట్టిక 1 : భారతదేశంలో వలస (2001 జనాభా లెక్కలు)*

| వర్గీకరణ | ప్రజల సంఖ్య | శాతం | శాతాన్ని లెక్కించే సూత్రం | వివరణలు |
|---|---|---|---|---|
| మొత్తం జనాభా | a.1,028,610,328 | | | |
| మొత్తం వలస | b.307,149,736 | 29.9 | (b÷a) × 100 | మొత్తం వలస శాతం, జన్మస్థలం నుంచి |
| రాష్ట్రంలోనే వలసపోయినవారు | c. 258,641,103 | 84.2 | (c÷b) × 100 | జన్మించిన రాష్ట్రంలోనే వలస వెళ్ళినవారు |
| రాష్ట్రం బయటినుంచి వలస వచ్చిన వారు | d.? | 13.8 | (d÷b) × 100 ? | |
| ఇతర దేశాల నుంచి వలస వచ్చిన వారు | e. 6,166,930 | 2.0 | (e÷b) × 100 ? | |
| | | | | |

- పై పట్టిక మరొకసారి చదివి ఖాళీలను పూరించండి.

పై పట్టిక 'భారతదేశంలో వలస (2001 జనాభా లెక్కలు) పరిస్థితిని వివరించును. దీని ఆధారంగా వలసల ప్రభావాన్ని విద్యార్థులకు అవగాహన పరచవచ్చు.

**7. కార్టూన్లు :** ఉదాహరణకు కింది కార్టూన్‌ను పరిశీలించండి.




పై కార్టూన్‌లోని చిత్రం 'నేను ఉత్పత్తి చేసిన గోధుమల పూర్తి విలువ నాకు మాత్రమే రావలసి ఉండగా, అలా ఎందుకు రావటం లేదని ఆశ్చర్యంగా అడుగుతుండటం' కన్పిస్తుంది. దీని ఆధారంగా విద్యార్థులను వస్తువు విలువ నిర్ణయం గురించి ఆలోచింపజేయవచ్చు.

**8. కేస్ స్టడీలు :**

నూతన పాఠ్యపుస్తకంలోని 9వ పాఠం: రాంపురం-గ్రామ ఆర్థిక వ్యవస్థ, 22వ పాఠం: పౌరులు, ప్రభుత్వాలు కేస్ స్టడీలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఒక సంఘటన ఆధారంగా పాఠ్యాంశాల పై అవగాహన కల్పించటానికి ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది..

**9. పాఠ్యాంతర ప్రశ్నలు :**

ఉదాహరణకు ఈ క్రింది ప్రశ్నను పరిశీలించండి.

**ప్రశ్న:** ఒక పనికి ఆడవాళ్ళకంటే మగవాళ్ళకు ఎక్కువ కూలి ఎందుకు లభిస్తోంది? దీనిని మీరు సమర్థిస్తారా? చర్చించండి.

ఇలాంటి ప్రశ్నలు ప్రతి పాఠంలోను భావనల మధ్యలో యివ్వబడినవి. తరగతి గదిలో భావనల అవగాహనకు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడానికి, ప్రశంస-సున్నితత్వం మొదలైన విద్యాప్రమాణాలను పెంచటానికి ఉపాధ్యాయునికి ఈ ప్రశ్నలు/చర్చనీయాంశాలు బాగా ఉపయోగపడతాయి. ఇలాంటివే మరిన్ని చర్చనీయాంశాలు తయారు చేసుకోడానికి కూడా ఇవి సహాయపడతాయి.

**10. "మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి" అంశాలు :**

పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠం చివరన "మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి" అనే అంశం కింద పాఠం ద్వారా విద్యార్థులలో విద్యాప్రమాణాలను పెంపొందించటానికి కావలసిన మాదిరి ప్రశ్నలు, చర్చనీయాంశాలు, కృత్యాలు, ప్రాజెక్టు పనులు, సమాచార పట్టికలు, ఆలోచింపజేసే ప్రశ్నలు అనేకం యివ్వబడినవి. ఇవి విద్యార్థులు సొంతంగా ఆలోచించి రాయడానికి ఉపకరిస్తాయి.

# 3 సాంఘికశాస్త్రం - విద్యాప్రమాణాలు

## (పిల్లల్లో ఆశించే సామర్థ్యాలు, వైఖరులు మరియు జ్ఞానం)

సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాలు కేవలం సమాచారం అందించేవిగా కాకుండా పిల్లల్లో జ్ఞాననిర్మాణం చేయడానికి గానూ రూపొందించడం జరిగింది. బోధనాభ్యసన ప్రక్రియలో వ్యక్తిగత కృత్యాలు, జట్టు కృత్యాలు, చర్చలు, చిత్రాలు గీయడం, పట్టికలు చదవటం, విశ్లేషించటం వంటి వాటికి ప్రముఖ స్థానం ఇవ్వటం వలన తార్కిక ఆలోచన, విమర్శనాత్మక దృష్టి పెరుగుతుంది.

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం – 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం – 2011, సాంఘికశాస్త్రం ఆధారపత్రం ప్రతిపాదనల ఆధారంగా విద్యా ప్రమాణాలను రూపొందించారు. సాంఘిక శాస్త్రంలో నిర్ధారించిన ఆరు విద్యా ప్రమాణాలను సాధించుటకు వీలుగా తరగతి గది సమయాన్ని ప్రణాళికాబద్ధంగా విభజించి బోధనాభ్యసన కృత్యాన్ని నిర్వహించాలి. తరగతిలో అన్నీ ఒకే విధమైన ప్రశ్నలు కాకుండా విద్యా ప్రమాణాలను దృష్టి యందుంచుకొని వివిధ కోణాలలో విద్యార్థి ఆలోచించి, సమాధానం చెప్పడానికి అవకాశం కల్పించే ప్రశ్నలు ఇవ్వాలి. ఒకే ప్రశ్న పిల్లలందరినీ అడిగినా, వారు ఒక ప్రశ్నకు అనేక కోణాల నుండి సమాధానాలు చెప్పడానికి తరగతిలో అవకాశం ఇవ్వడం వలన మనం ఏ ఉద్దేశ్యంతో విద్యా ప్రమాణాలు నిర్ధారించుకున్నామో ఆ ఉద్దేశ్యం నెరవేరుతుంది. అన్ని విద్యా ప్రమాణాలు తరగతి గదిలోనే సాధించాలనే నియమం లేదు. ప్రాజెక్టులు, క్షేత్ర పర్యటనల ఆధారంగా, ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పిల్లల్లో కల్పించాలి. సమాచార సేకరణ సమయంలో కూడా ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరమౌతాయి. వీటన్నింటికీ అవసరమైన విద్యా ప్రమాణాలను విపులంగా తెలిసికొందాం.

**విద్యా ప్రమాణాలు** (Academic Standards):

I. విషయావగాహన (Conceptual Understanding)

II. ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం (Reading the text (given) understanding and interpretation)

III. సమాచార నైపుణ్యాలు (Information Skills)

IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందించుట – ప్రశ్నించుట. (Reflection on Contemporary Issues and Questioning)

V. పటనైపుణ్యాలు (Mapping Skills)

VI. ప్రశంస / అభినందన – సున్నితత్వం. (Appreciation and Sensitivity)

## I. విషయావగాహన :

పాఠ్యాంశాల్లోని కీలక పదాలు, కీలక భావనలు విద్యార్థులు అర్థం చేసికొని వారికి అర్థమయిన అంశాలను చెప్పగలగాలి. కారణాలు చెప్పడం, వర్గీకరించటం, ఉదాహరణలు ఇవ్వడం, పోలికలు, భేదాలు తెలియజేయడం, విశ్లేషించటం, ఊహించటం, వివరించటం వంటివన్నీ విషయావగాహన క్రిందికి వస్తాయి.

- తాను చూసిన సంఘటన గురించి గానీ, తాను చేసిన పనిని గురించి గానీ తన సొంత మాటల్లో వివరించగల్గాలి.
- ఇతరులు చెప్పే వాటిని వింటూ సహేతుకంగా ఆలోచించ గల్గాలి.
- తాను పరిశీలించిన వివిధ అంశాల మధ్య గల సంబంధాలను గుర్తించ గల్గాలి.
- తాను పరిశీలించిన అంశాల యొక్క లక్షణాల ఆధారంగా వాటిని వర్గీకరించ గల్గాలి. వాటి మధ్యగల పోలికలు, భేదాలు చెప్పగల్గాలి.
- ఉపాధ్యాయుడు చెప్పిన పాఠ్యాంశం యొక్క ముఖ్యాంశాలను సొంతమాటల్లో చెప్పగల్గాలి.

**విషయావగాహన పెంపొందించడానికి చేయవలసిన పనులు :**


- పాఠంలోని పాఠ్యాంతర ప్రశ్నలను జట్లలో చర్చించటం.
- పాఠాన్ని చదివి అర్థమైన అంశాలను సొంత మాటల్లో చెప్పించటం.
- చిత్రాలను పరిశీలించి - చర్చించటం.
- కీలక పదాలు - భావనలపై చర్చ నిర్వహించటం.
- వివిధ కార్యాలయాలు సందర్శించటం. ఉదా:- చిన్న పరిశ్రమలు, పాడిపరిశ్రమ వంటివి.
- ప్రాజెక్టు పనుల్లో తయారుచేసిన నివేదికను ప్రదర్శించటం-వారిని ప్రోత్సహించడం.
- జట్టు పనులు జరిగేటప్పుడు ఉపాధ్యాయుడు అవసరమైన జట్టులో సభ్యుడుగా ఉండాలి.

**పిల్లలకు ఉపాధ్యాయుడు అందించాల్సిన సహాయం ఏమిటి? (ఉపాధ్యాయుని పాత్ర)**

- పిల్లలు సమాచారం కోసం ఉపాధ్యాయునిపై ఆధారపడే వాతావరణం సృష్టించరాదు. స్వయంగా నేర్చుకొనేలా ప్రోత్సహించాలి.
- భావనలు అవగాహన పొందేలా బోధనాభ్యసన ప్రక్రియలుండాలి.
- పిల్లలు ప్రశ్నించడాన్ని ప్రోత్సహించాలి. జట్టు పనులను, చర్చలను ప్రోత్సహించాలి.
- పిల్లల అభిప్రాయాలు అసంబద్ధమైనవిగా ఉన్నప్పుడు వారిని నిరుత్సాహపరచరాదు. సరియైన పద్ధతిలో ఆలోచించేలా సలహా లివ్వాలి. అవసరమైతే తాను ఆ గ్రూపులో కొద్దిసేపు పాల్గొనాలి.
- క్షేత్ర సందర్శనలు, ఇంటర్వ్యూ, ప్రాజెక్టు పనులు పూర్తయిన తర్వాత వారి అనుభవాలు, అభిప్రాయాలు, విశ్లేషణలు ఆధారంగా వారు తయారు చేసిన నివేదికలను తరగతి గదిలో చెప్పించి ప్రోత్సహించాలి.

**ఉదాహరణలు :**

1. విదేశీపెట్టుబడి, వాణిజ్యాలపై భారత ప్రభుత్వం అవరోధాలు కల్పించడానికి గల కారణాలు ఏమిటి? ఈ అవరోధాలను తొలగించాలని అది ఎందుకు అనుకుంది?
2. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి? హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులతో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చండి.
3. తూర్పుమైదాన ప్రాంతాలు, పడమటి మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలు ఏవి?
4. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు?
5. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఈ క్రింది అంశాలలో రక్షణ కావాలి. కూలీ, భద్రత, వైద్యం; ఉదాహరణలతో వివరించండి.
6. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.
7. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.




తరగతిలో చర్చించడం, జట్లలో పాల్గొనడం, sharing ద్వారా జ్ఞాన నిర్మాణం జరగటం వల్ల ఇది విద్యార్థి కేంద్రితమై అర్థవంతమైన అభ్యసనం (meaningful learning) అవుతుంది. బోధనాభ్యసన ప్రక్రియలో విద్యార్థి పూర్తిగా పాల్గొనడం వల్ల దీనిని active learning అంటారు.

## 2. ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసికొని వ్యాఖ్యానించటం

ఇచ్చిన పాఠ్యాంశాన్ని విద్యార్థి చదివి, దానిని అర్థం చేసికొని, వివిధ సందర్భాలలో పొందిన అనుభవం ఆధారంగా వ్యాఖ్యానం చేయగల్గాలి. విద్యార్థి బహుకోణాలలో ఆలోచించడానికి అనుకూలమైన పేరాగ్రాఫ్‌ను/అంశాన్ని ఈ విద్యా ప్రమాణం కోసం ఎంపిక చేసికోవాలి.

**ఉదాహరణలు :**

1. ఈ కాలంలో సామాజిక, ఆర్థిక మార్పు సాధించాలన్న లక్ష్యంతో అనేక ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేస్తూ చేసిన చట్టం, రాజ భరణాలను రద్దు చేస్తూ చేసిన చట్టం ముఖ్యమైనవి. ఈ రెండు చట్టాలను న్యాయస్థానాలలో

సవాలు చేశారు. దాంతో రాజకీయ లక్ష్యాలలో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటున్నాయనిపించేట్టుగా చేశారు. (పేజి నెం. 260; 10వ తరగతి)

- న్యాయస్థానాల జోక్యం సరియైనదేనని భావిస్తున్నారా? దీనిపై నీ అభిప్రాయం ఏమిటి?

2. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం 30.7 కోట్ల మంది వలసవెళ్లారు. అనేక కారణాల వల్ల వలసలు జరగవచ్చు. ఆడ వాళ్లలో వలస వెళ్లడానికి వివాహం ప్రధానకారణంకాగా మగవాళ్లలో ఉపాధి లేదా ఉపాధికోసం అన్వేషణ ప్రధానకారణం. ఉన్న ఊరిలోని ఉపాధి అవకాశాలపై అసంతృప్తి, విద్యకు మెరుగైన అవకాశాలు, వ్యాపారంలో నష్టాలు, కుటుంబతగాదాలు వంటివి జనగణన సర్వేలో ప్రజలు వలసకు కారణాలుగా పేర్కొన్నారు. (పేజి నెం.103, 10వ తరగతి)

- ఈ పేరాగ్రాఫ్‌లో పేర్కొన్న కారణాలు సరియైనవేనని భావిస్తున్నారా? నీ అభిప్రాయం తెల్పండి.

3. "ప్రస్తుతం మనం వనరులను ఉపయోగిస్తున్న తీరు చూస్తే, అరుదైన వనరులలో భవిష్యత్తు తరాలు తమ న్యాయమైన వాటాను పొందే అవకాశాలు దెబ్బతింటున్నాయి. అంతేగాకుండా మనం ఉపయోగించే వనరుల ప్రభావం పర్యావరణంపై పడి దాని సామర్థ్యాన్ని శాశ్వతంగా దెబ్బతీసే అవకాశం ఉంది." (పేజీ నెం. 163. 10వ తరగతి)

- ఈ పేరాగ్రాఫ్ చదివిన తర్వాత నీకు కలిగిన అభిప్రాయాన్ని సొంతమాటల్లో రాయండి.

4. 10 వ తరగతి పాఠ్యపుస్తకము పేజి నెం.182 లోని సైనిక వాదం అంశాన్ని చదివి వ్యాఖ్యానించండి.

**చేయవలసినవి :**

- పిల్లలు తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా రాసే విధంగా ప్రోత్సహించాలి.
- ఇది ప్రశ్నలకు జవాబులివ్వటం కాదు.
- వాస్తవ పరిస్థితులను అర్థం చేసికొని వ్యాఖ్యానించే అలవాటు చేయాలి.
- బహుళ కోణాల్లో చర్చించడానికి అవకాశంగల పేరాగ్రాఫ్‌లను ఎంపిక చేసికోవాలి.

**చేయకూడనివి :**

- ఇది పేరాగ్రాఫ్ ఇచ్చి క్రింద ప్రశ్నలు ఇచ్చే భాషాపరిచ్ఛేదం కాదు.
- అందరి సమాధానం ఒకేలా ఉండాలని భావించవద్దు.
- ఉపాధ్యాయుని దృష్టికి విద్యార్థి జవాబు భిన్నంగా ఉంటే నిరుత్సాహపరచవద్దు.

సాధారణంగా మనం పత్రికల్లో వార్తలు చదివి, అర్థం చేసికొని వెంటనే దానిపై ఒక వ్యాఖ్య (comment) చేస్తాం. అలాంటిదే ఈ విద్యాప్రమాణం.

## 3. సమాచార నైపుణ్యాలు

విద్యార్థులు పాఠ్యాంశాల అవగాహనకు అవసరమైన సమాచారాన్ని సేకరించాలి. సేకరించిన సమాచారాన్ని పట్టికల రూపంలో నమోదు చేయగలగాలి. విశ్లేషించాల్సిన అంశాలను దృష్టియందుంచుకొని పట్టికలో కాలమ్స్ నిర్ణయించుకోవాలి. సమాచార పట్టికలను పరిశీలించి, విశ్లేషించి వాటి ఆధారంగా నిర్ధారణ చేసి నివేదికలు రూపొందించాలి. దీని ద్వారా ఇతరులతో మాట్లాడటం. అవసరమైన విధంగా ప్రశ్నించడం, జట్టులో కలిసి పనిచేయడం వంటి లక్షణాలు పిల్లలకు అలవడతాయి.

ప్రాజెక్టుపనులు కూడా సమాచార నైపుణ్యాలలో భాగంగా నిర్వహించాలి. పిల్లలు సహజ వాతావరణములో తమంతట తాముగా అన్వేషించి, పరిశోధించి అవసరమగు సమాచారం సేకరించి ఒకే విషయం పట్ల గానీ, అంశం పట్ల గానీ అవగాహన ఏర్పరచుకొని నిర్ధారణకు రావడానికి దోహదపడే కృత్యాలనే ప్రాజెక్టులు అని పిలుస్తారు.

సమాచార నైపుణ్యాలలోని సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ణయానికి రావడం, నివేదిక తయారీ, నివేదికను సమర్పించుట అనే విషయాలు ఒక అంశానికి వర్తింపజేసిన దానిని ప్రాజెక్టుగా భావించాలి.

సమాచార నైపుణ్యాలలో దిగువ విధంగా చేయించవచ్చు.

ఉ॥ 1. Text to table 2. Table to questions 3. Table to Graph 4. Graph to Questions 5. Graph to table 6. Graph to Text 7. Text to Graph... వీటిలో ఏది తగినది అనిపిస్తే దానికి సంబంధించిన కృత్యం ఇవ్వవచ్చు.


**ఉదాహరణలు :**

1. భారతదేశంలో సగటున ప్రతివ్యక్తి రోజుకు 300 గ్రాముల కూరగాయలు, 100 గ్రాముల పళ్లు తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెపుతున్నారు. అయితే వీటి లభ్యత వరుసగా 180 గ్రా., 58 గ్రా. మాత్రమే ఉంది. అదే విధంగా సగటున ప్రతి వ్యక్తి సంవత్సరంలో 180 గుడ్లు తీసుకోవలసి ఉండగా వీటిలభ్యత 30 మాత్రమే. ఆహారంలో సగటున ప్రతి వ్యక్తి సంవత్సరానికి 11 కిలోల మాంసం తీసికోవలసి ఉండగా లభ్యత 3.2 కిలోలు మాత్రమే. రోజుకు ప్రతివ్యక్తి 300 మి.లీ. పాలు తీసికోవలసి ఉండగా లభ్యత 210 మి.లీ. మాత్రమే.

- పై పేరాలోని విషయం ఆధారంగా కింది పట్టిక పూరించండి.

| క్రమ సంఖ్య. | వస్తువు/పదార్థం | కావలసినది | లభ్యత |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

2. *రేఖా చిత్రపటం 1 : ఎంపిక చేసిన ఆహార ధాన్యాల ఉత్పత్తి (మిలియన్ టన్నులలో)*




**ప్రశ్నలు :**

1) 1970-71లో వరి ఉత్పత్తి సుమారుగా ఎంత ఉంది?

2) 2010-11 నాటికి ఏ ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగింది?

3) నూనె గింజల ఉత్పత్తి ఏ సం॥లో తగ్గింది?

4) వరి, గోధుమ ఉత్పత్తి పెరగడానికి కారణం ఏమిటో ఊహించి చెప్పండి.

3. క్రింది పట్టికను చదవండి. ప్రశ్నలకు సమాధానం రాయండి.

(డిశంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజు వారి కూలీ రేట్లు (రూ.లో)

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపు తీయటం | నాట్లు వేయటం | కోత | పోత | మార్పిడి | పత్తిఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

1) కేవలం పురుషులు మాత్రమే చేస్తున్న పనులు ఏవి?

2) కేవలం స్త్రీలు మాత్రమే చేస్తున్న పనులు ఏవి?

3) ఏయే పనుల్లో స్త్రీ-పురుషుల కూలీల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది?

4) కొన్ని పనులు పురుషులకు, కొన్ని స్త్రీలకు మాత్రమే ఎందుకు కేటాయించారు.

5) పురుషుల కన్న స్త్రీలకు కూలీ ఎందుకు తక్కువ ఉంది?

**చేయవలసినవి :**

- వివిధ రకాల పట్టికలు, గ్రాఫ్‌లు సేకరించి పెట్టుకోవాలి.
- ఆలోచింపజేసే ప్రశ్నలు, విశ్లేషణకు సంబంధించిన ప్రశ్నలు ఇవ్వాలి.
- వివిధ దిన పత్రికల నుండి విద్యార్థులచే సేకరింపజేయాలి.

**చేయకూడనవి :**

- అంకెలు, సంఖ్యలు ఉన్నదున్నట్లుగా చూసి రాసేవి ఇవ్వకూడదు.
- ప్రశ్నలు అన్నీ ఒకే అంశాన్ని ప్రతిబింబించేలా ఉండకూడదు.
- విశ్లేషణ, విభిన్న కోణాలలో ఆలోచించడం వంటి వాటికి అవకాశం ఉన్న ప్రశ్నలు ఇవ్వాలి.

## 4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందించుట - ప్రశ్నించుట

విద్యార్థులు పాఠ్యాంశాలను విమర్శనాత్మకంగా అవగాహన చేసుకొని, జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను పరిష్కరించుకోగలిగిన జ్ఞానం పొందవలసి ఉంటుంది. కాబట్టి తరగతి గదిలో పాఠ్య విషయానికి మాత్రమే పరిమితం కాకుండా సమకాలీన అంశాలను విశ్లేషించడం ద్వారా విద్యార్థి ఫలితాలను రాబడతాడు. జరుగబోయే ఫలితాలను ఊహిస్తాడు. పాఠ్యాంశంలోని విలువలను అన్వయించుకుంటాడు. వివిధ సమకాలీన అంశాలపై తనకు గల వైఖరిని వ్యక్తం చేయగల్గుతాడు.

పాఠ్యాంశమును నిత్య జీవితానికి సంబంధించిన అంశాలతో జోడించాలి. పాఠాన్ని నేర్చుకుంటున్న సమయంలో ఆ కాలానికి సంబంధించిన సంఘటనలను తరగతిగదిలో చర్చించాలి. పిల్లలు ప్రశ్నించేలా చేయాలి. ఒక ప్రాంత ప్రజల జీవన విధానం గురించి చర్చించేటప్పుడు తమ ప్రాంత ప్రజల జీవన విధానంతో పోల్చమనడం ద్వారా సమకాలీన అంశాలు ప్రశ్నించబడతాయి. మయన్మార్ దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమం గురించి చర్చించేటప్పుడు మన దేశంలో ప్రజాస్వామ్యం గురించి, ఇతర ఉద్యమాల గురించి ప్రతిస్పందించే విధంగా, పిల్లలకు ప్రశ్నించే అవకాశం కల్పించి లోతుగా ఆలోచించే విధంగా చేయాలి.

**ఉదాహరణలు :**

1. మీ ప్రాంతంలోని ప్రధాన వ్యవసాయేతర పనులు ఏమిటి? ఏదైనా ఒక కార్యక్రమాన్ని ఎంచుకొని ఒక చిన్న నివేదిక తయారు చేయండి.(పేజీ నెం.129. 10వ తరగతి ప్రశ్న.8)
2. బరువు తక్కువగా ఉండడానికి, ఆహార అందుబాటుకు మధ్యగల సంబంధాన్ని తెలియజేయటానికి మీ ప్రాంతం నుండి ఒక ఊహా జనిత ఉదాహరణ ఇవ్వండి. (పేజీ నెం.157, 10వ తరగతి ప్రశ్న.4)
3. ఎండోసల్ఫాన్ వంటి పురుగుమందులు, రసాయన ఎరువులను వ్యవసాయదారులు వాడుతున్నారా?మీ ప్రాంతంలో వీటి వినియోగం ఎలా ఉంది? వాటి ప్రభావం, పరిణామాలు ఏమిటి? (పేజి.నెం.163,164 10వ తరగతి)

4. రైతుల ఆత్మహత్యలకు కారణాలు విశ్లేషించండి, పరిష్కారాలపై చర్చించండి.

5. ప్రస్తుత సమాజంలో నెలకొన్న అవినీతి, లంచాలు తీసుకోవడం ఒక పెద్ద సామాజిక రుగ్మత. వ్యాఖ్యానించండి.

**చేయవలసినవి :**

1. పాఠం చదివేటప్పుడు – చర్చించేటప్పుడు సమకాలీన అంశాల పై దృష్టి ఉంచాలి. సమకాలీన అంశాలను ముందే గుర్తించి వ్రాసి పెట్టుకోవాలి.
2. విద్యార్థులు వేర్వేరు జవాబులు చెబితే వాటిని స్వాగతించి ప్రోత్సహించాలి.
3. సమాధానాలు–స్పందనలేకాకుండా ప్రశ్నించడం, కారణాలు అన్వేషించడం, పరిష్కార మార్గాలు కనుక్కోవటం వంటి వాటిపై దృష్టి ఉండాలి.
4. జట్లలోగాని, మొత్తం తరగతిలో గానీ చర్చించాలి. ఆ తర్వాత మాత్రమే సూచనలు యివ్వాలి.
5. సొంతంగా ఆలోచించడానికి అవకాశం ఇవ్వాలి.

**చేయకూడనివి :–**

1. సమస్యను ఉపాధ్యాయులే విశ్లేషించి, వివరించకూడదు.
2. పరిష్కారం ఇలా ఉండాలి..... అని ముందే సూచించవద్దు.
3. ఇది సరియైనది – ఇది తప్పు అని నిర్ణయించకుండా చర్చించాలి.

## 5. పటనైపుణ్యాలు

పాఠ్యపుస్తకాల్లో వివిధ చిత్రాలు, పటాలు ఇవ్వబడినాయి. పటాలను చదవటం, చర్చించటం, ప్రశ్నించటం, వాటి గురించి మాట్లాడుకోవటం ద్వారా పట నైపుణ్యాలు సాధించడంతో బాటు విషయం సరిగా అవగాహన అవుతుంది. పాఠాన్ని చదవటంతో పాటు పటాలను చూస్తూ, విషయానికి పటాలను జోడిస్తూ అన్వయంతో అర్థం చేసికొంటే అవగాహన సులువు అవుతుంది.

పట నైపుణ్యాలలో ప్రధానంగా 3 అంశాలుంటాయి.

1. పటాలు గీయడం (Map Drawing)
2. పటాలు చదవడం (Map Reading)
3. పటాలలో గుర్తించడం (Map Pointing)

పటనైపుణ్యాలు పెంపొందించడం ఎలా?

1) పటాలు పాఠ్యపుస్తకంలో వివిధ రంగుల్లో ఇవ్వడమైనది. వాటిని చదివి వివిధ ప్రదేశాలకు సంబంధించిన అంశాలను రాయించాలి. ఉ॥ 10వ తరగతి–పాఠ్యపుస్తకం పేజి 10. పీఠభూములను సూచించడానికి ఒక రంగు, కనుమలను

గుట్టలను సూచించడానికి మరొక రంగు వాడడం జరిగింది. ప్రక్కనే ఇచ్చిన సూచిక (Index)ను చదివి పటంను అర్థం చేసికోవాలి. పదవ తరగతి – పేజినెం. 82 జనసాంద్రత పటం చూడండి.

2) ఉపగ్రహ ఛాయాచిత్రాలను అవగాహన చేయించడం. ఉ॥ చిత్రం 1.2. పేజినెం. 4. 10వ తరగతి.

3) రాజకీయ పటాల విశ్లేషణ – సరిహద్దులు, సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాలు, మొ॥నవి పాఠ్యాంశంతో జోడిస్తూ చర్చించాలి.

4) గోడ పటాల ఆధారంగా కృత్యాలు చేయించడం.

5) అట్లాస్‌ల ద్వారా కృత్యాలు చేయించడం

**పటాలు గీయడం Map Drawing :**

1) భారత దేశం ఔట్‌లైన్ పటం గీయండి.

2) ఆంధ్రప్రదేశ్ ఔట్‌లైన్ పటం గీయండి.

3) భౌతిక పటాలను గీయడం.

**పటాలను చదవడం :**

ఉదా॥. 1) 10వ తరగతి పాఠ్య పుస్తకం పేజీ నెం. 60 లోని పటాన్ని చూసి గంగానది ఉపనదులేవో చెప్పండి.

2) పేజీ నెం. 58 లోని పటము –1ని పరిశీలించి, జవాబు వ్రాయండి.

ఎ) 3000 మీ. కంటే ఎక్కువ ఎత్తైన ప్రాంతాలేవి.

బి) 0–3000 మీ. ఎత్తుగల ప్రాంతాలేవి.

3) పేజీ నెం. 60లోని పటము 5.2 ను చూసి గంగానది ఏయే రాష్ట్రాల గుండా ప్రవహిస్తుందో చెప్పండి.

4) గంగానది ఉపనదులలో ఉత్తర దిశగా ప్రవహించేవి ఏవో, దక్షిణదిశగా ప్రవహించేవి ఏవో పటం చూసి చెప్పండి.

**పటాలలో గుర్తించడం :**

ఉదా॥. 1) భారతదేశ పటంలో హిమాలయాలను, పశ్చిమ కనుమలను గుర్తించండి. (పేజి 58)

2) అట్లాస్ సహాయంతో భారతదేశం, పాకిస్తాన్‌లలో సింధూనది ప్రవాహ మార్గాన్ని గుర్తించండి. (పేజి 59)

3) భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

i) కొండలు–పర్వతశ్రేణులు – కారకోరం, జస్కర్, పాట్‌కాయ్, జింతియా, వింధ్యపర్వతాలు, ఆరావళీ, కార్డియం కొండలు.

ii) శిఖరాలు – $K_2$, కాంచనగంగ, గంగ పర్వతం, అనైముడి

iii) పీఠభూములు – ఛోటానాగపూర్, మాల్వా

iv) తూర్పు, పశ్చిమ కనుమలు, లక్షద్వీప్ దీవులు, హిమాలయాలు.

## 6. ప్రశంస/అభినందన - సున్నితత్వం

పాఠ్యబోధన ద్వారా పిల్లల్లో "తోటి వారితో కలిసి పనిచేయటం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించటం, స్వేచ్ఛగా ప్రశ్నించటం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి లక్షణాలు, వైఖరులు అలవర్చడం ద్వారా ప్రశంస / అభినందన – సున్నితత్వం అనే విద్యా ప్రమాణం సాధించగలం.

**ఈ విద్యా ప్రమాణం పెంపొందించడానికి ఉపాధ్యాయులు ఏమేం చేయాలి?**

- పిల్లలచే వివిధ సమస్యలపై తమ స్పందనను తెలిపే నినాదాలు, పోస్టర్లు, కరపత్రాలు తయారు చేయించవచ్చు.
- వివిధ సమస్యలపై విశ్లేషణ చేస్తూ పత్రికలకు, అదికారులకు లేఖలు రాయించవచ్చు.
- స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, దేశ సమైక్యత వంటి రాజ్యాంగ పరమైన విలువలు కూడా పెంపొందించాలి.
- సభలు, సమావేశాల్లో, పాల్గొనేలా ప్రోత్సహించాలి.
- జీవన నైపుణ్యాలు పెంపొందించాలి.
- వివిధ వ్యక్తులు, తోటి వారు చేసిన మంచి పనులను ప్రశంసించగలిగే వైఖరిని నిర్మాణం చేయాలి.
- దయ, ప్రేమ, వంటి మానవతా విలువలు పిల్లల్లో కల్పించాలి.
- పాఠం చర్చించేటప్పుడు పిల్లల్లో సంబంధిత images రూపం దాల్చుతాయి. ఆ images గురించి మౌఖికంగా చెప్పించాలి. లేదా రాయించాలి.

ఉదా: 1) "ఆహారభద్రత" గురించి కరపత్రం తయారు చేయండి.

2) PDS పనితీరు గురించి తహసీల్దార్‌కు లేఖ రాయండి.

3) గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లడం వలన ఎదురయ్యే సమస్యలు విశ్లేషిస్తూ పత్రికల సంపాదకులకు లేఖ రాయండి.

4) ఐక్యరాజ్య సమితి ఆశయాలలో మీకు నచ్చినవి ఏవి? ఎందుకు?

5) జాతి ఐక్యతకు భాషా విధానం ఎలా దోహదపడుతుందని అనుకుంటున్నావు?

విద్యా ప్రమాణాలు కేవలం పరీక్షల సమయంలో, ప్రశ్నాపత్రంలో ఇవ్వడానికి, విద్యార్థిని ప్రశ్నించడానికి ఉద్దేశించినవికావు. ప్రతి పాఠం బోధించేటప్పుడు ఆ పాఠంలో ఎక్కడెక్కడ ఏయే విద్యా ప్రమాణాలు పొందుపరచబడి ఉన్నాయో ఉపాధ్యాయుడు గుర్తించి, వాటిని దృష్టి యందుంచుకొని పాఠం బోధించాలి. సమకాలీన అంశాలు ఏ సందర్భంలో చర్చించాలో ముందుగా ఆలోచించుకోవాలి. పటనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు తరగతిగదిలో ఏయే అంశాలపై దృష్టి ఉంచాలో, అవి ఏ సమయంలో నిర్వహించాలో ప్లాన్ చేసుకోవాలి. పాఠం పూర్తయ్యేసరికి ఆ పాఠంలోని ఆరు విద్యా ప్రమాణాలు పూర్తిగా చర్చించబడాలి. విద్యార్థి ఏం నేర్చుకున్నాడో తెలుసుకోవడానికి మూల్యాంకనం ఉద్దేశింబడలేదు. మూల్యాంకనం విద్యార్థి నేర్చుకోవడానికి దోహదపడేది అనే విషయం మరువరాదు.

# 4 సాంఘికశాస్త్రం - బోధనా విధానాలు

పిల్లలు ఆనందంగా, ఆహ్లాదకరంగా నేర్చుకోవాలి. భయం, ఒత్తిడిలేని స్వేచ్ఛాయుత వాతావరణం ఉన్నచోటనే పిల్లల్లో వికాసం బాగా జరుగుతుందని మనకు తెలుసు. పిల్లల అభిప్రాయాలకు, అభిరుచులకు తగిన స్థానం కల్పించినప్పుడు మాత్రమే వారు ఉత్సాహంగా అభ్యసనలో పాల్గొనగలరు. శిశు కేంద్రీకృత బోధనాభ్యసన ప్రక్రియలు, స్వేచ్ఛాయుత అభ్యసన వాతావరణం ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు నేర్చుకునేందుకు ఇష్టపడతారు. ఇలాంటి వాతావరణాన్నే 'సహజ అభ్యసన వాతావరణం' అంటారు.

**స్నేహపూరిత వాతావరణ లక్షణాలు - తరగతి గది వాతావరణం**

- భయం లేకుండా ఉపాధ్యాయునితో పిల్లలు స్వేచ్ఛగా వ్యవహరించేట్టుగా చేయాలి. స్వేచ్ఛ కలిగి ఉండాలి.
- పిల్లల పట్ల ప్రేమ, అభిమానం, ఆదరణ కల్గి ఉండడం, పిల్లల్ని ప్రోత్సహించాలి.
- పిల్లలు స్వేచ్ఛగా, ప్రశ్నించగలిగే వాతావరణం ఉండడం.
- ఉపాధ్యాయుడు చిరునవ్వుతో ఉండాలి.
- తరగతి గదులు తగినంత గాలి, వెలుతురు కల్గి ఉండడం.
- పిల్లల స్థాయికి తగిన కృత్యాలు కల్పించి, బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించబడడం.
- ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శిగా, సలహాదారుగా, సౌకర్యకర్తగా, స్నేహితుడిగా వ్యవహరించడం.
- పిల్లలందరూ కృత్యాలలో పాల్గొనేటట్లు చూడడం. భాగస్వామ్య అభ్యసనానికి తగిన వాతావరణాన్ని కల్పించడం.
- వ్యక్తిగత, జట్టు, తరగతి గది కృత్యాలు నిర్వహించబడుతూ ఉండటం. పాఠ్యాంశాల అవగాహనలో వారికి తగిన సహకారాన్ని ఉపాధ్యాయులు అందిస్తూ ఉండటం.
- కృత్యాలు ఆసక్తికరంగాను, ఆలోచింపజేసేవిగాను, కొత్తగాను ఉండేలా రూపొందించబడటం.
- ఉపాధ్యాయుడు స్తబ్ధంగా ఒకేచోట ఉండకుండా, కృత్యాలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిశీలిస్తూ ఉండాలి. అవసరమైనప్పుడు వారికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం.
- పిల్లల అభిప్రాయాలను గౌరవించడం, వారి అనుభవాలు, భావాలు, స్వేచ్ఛగా ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థులతో వ్యక్తీకరించే అవకాశం ఉండటం.
- ఒత్తిడి, దండనలేని భయరహిత వాతావరణం కల్గి ఉండడం.
- అభినందన, ప్రోత్సాహం, ప్రేరణ, అవకాశం వంటి వాటికి ప్రాధాన్యత ఉండడం మొదలగునవి.

- ఇప్పుడు, సహజ అభ్యసన వాతావరణంలో ఒక సాంఘికశాస్త్ర కాలాంశాన్ని (Period) నిర్వహించే విధానాన్ని పరిశీలిద్దాం.

**సాంఘికశాస్త్ర బోధన - సోపానాలు :**

**I. ఉపోద్ఘాతం**

1. పలకరింపు :
2. మైండ్ మ్యాపింగ్ / పునశ్చరణ ప్రశ్నలు :
3. పాఠ్యాంశ ప్రకటన :

**II. పాఠ్యాంశం పిల్లలు చదువుట తెలియని పదాలు / భావనలు గుర్తించుట**

1. గుర్తించుట :
2. తెలియని పదాలపై అవగాహన కల్గించుట :

**III. భావనల అవగాహన - చర్చ**

1. మాట్లాడించుట : పిల్లలు చదివిన పాఠ్యాంశముపై మాట్లాడించుట
2. ప్రశ్నించుట : చదివిన పాఠ్యాంశంపైన, అర్థంకాని అంశాలపైన పిల్లలు ప్రశ్నలు అడుగుట
3. పాఠ్యాంశ భావనలపై అవగాహన ప్రశ్నలు

   ఉపాధ్యాయుడు సమకాలీన అంశాలను జోడిస్తూ, పాఠ్యాంశం అవగాహన ప్రశ్నలు / చిత్రం లేదా పటంపై ముందుగా తయారుచేసుకున్న ప్రశ్నలను నల్లబల్లపై రాయుట. వాటిపై చర్చల ద్వారా అవగాహన కల్పించుట.
4. నైపుణ్యాలను అభ్యాసం చేయుట : పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన కృత్యాలు, పరిశీలనలు, చర్చలు చేయించుట.

   1) సమాచార నైపుణ్యాలు :

   2) పట నైపుణ్యాలు :

బోధనా సోపానాల గురించి తెలుసుకున్నారు కదా మరి తరగతి గదిలో వీటిని నిర్వహించడానికి ఒక్కొక్క సోపానం గురించి వివరంగా తెలుసుకుందామా!

**IV. ముగింపు/స్వీయమూల్యాంకనం** (విద్యార్థుల అవగాహన శక్తిని రికార్డు చేయాలి)

**1. ఉపోద్ఘాతం :**

ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి ప్రవేశించిన తరువాత మొదట తానే పిల్లలను పలకరించాలి. తరువాత చెప్పబోయే పాఠ్యాంశానికి సంబంధించి భావనలపై పాఠ్యాంశంపై మైండ్ మ్యాపింగ్ / కాన్సెప్ట్ మ్యాపింగ్ ద్వారా పిల్లల పూర్వజ్ఞానాన్ని, అనుభవాలను తెలుసుకోవాలి.

పాఠం పేరును అనగా ముఖ్యమైన భావనలను నల్లబల్ల పై రాసి, దానిపై పిల్లలకు ఏమి తెలియునో మొత్తం తరగతి గది కృత్యం ద్వారా చెప్పించి వారి భావాలను, Ideaలను తెలిసిన దానిని నల్లబల్లపై ఉపాధ్యాయుడు రాయాలి.

దీని వలన పిల్లలకు చెప్పబోయే భావనా అంశంపై ఏ విధమైన పూర్వజ్ఞానం ఉన్నవో తెలుస్తుంది. పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొంటారు.

దీనివల్ల చెప్పబోయే భావనల గురించి పిల్లలకు ఏమి తెలుసో, ఉపాధ్యాయుడు తెలుసుకోవచ్చు. దీని ద్వారా ఉపాధ్యాయునికి తాను ఏమి అందించాలో ఒక అవగాహన ఏర్పడుతుంది. అలాగే అదే భావన గురించి రెండో పీరియడ్‌లో కూడా చెబుతున్నప్పుడు మొదటి పీరియడ్‌లో నేర్చుకొన్న అంశాలపై పునశ్చరణ ప్రశ్నలు అడగాలి. తరువాత పాఠ్యాంశ ప్రకటన చేయాలి. నల్లబల్లపై వ్రాయాలి.

**2. పాఠ్యాంశం చదువుట తెలియని పదాలు / భావనలు గుర్తించుట :**

ఉపాధ్యాయుడు చెప్పబోయే పాఠ్యాంశానికి సంబంధించి, పిల్లలను పాఠాన్ని వ్యక్తిగతంగా చదవమనాలి. పాఠంలోని విషయాలను చిత్రాలను, పట్టికలను, పటాలను, గ్రాఫ్‌లను పరిశీలించి అవగాహన చేసుకోమనాలి. పిల్లలను పాఠం చదువుతున్నప్పుడు తమకు అర్థం గాని భావనలు, సాంకేతిక పదజాలం, తెలియని పదాల క్రింద పెన్సిల్‌తో గీత గీయమనాలి.

ఉపాధ్యాయుడు పిల్లలకు తెలియని పదాలు, గీత గీసిన వాటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. తెలియని పదాలను విద్యార్థులు ఒక్కొక్కరుగా చెబుతూ ఉంటే ఉపాధ్యాయుడు నల్లబల్లపై కుడివైపు రాయాలి. ఉపాధ్యాయుడు ఒక్కొక్క పదాన్ని పిల్లలచే చర్చింపజేసి వాటి అర్థంపై అవగాహన కల్గించాలి.

**3. భావనల అవగాహన – చర్చ :**

ఉపాధ్యాయుడు పిల్లలచేత పాఠ్యాంశం గురించి మాట్లాడించాలి. అందరు పిల్లలు మాట్లాడేటట్లు ప్రోత్సహించాలి. తర్వాత, పాఠ్యాంశంలో తమకు అర్థం కాని మరియు సమకాలీన అంశాలపై పిల్లలు ప్రశ్నలు అడిగేటట్లు ప్రోత్సహించాలి. వాటిని నల్ల బల్లపైన వ్రాయాలి. తరువాత ఉపాధ్యాయుడు పాఠంలోని విషయము / చిత్రము / పటము / గ్రాఫ్ / పట్టిక గురించి అవగాహన చేయించడానికి కొన్ని ఆలోచింపజేసే ప్రశ్నలు (విద్యా ప్రమాణాల ఆధారంగా) నల్లబల్లపై రాయాలి. ఈ ప్రశ్నలను మొత్తం తరగతి/జట్టు కృత్యంగా నిర్వహించాలి. ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్నకు పిల్లలు చెప్పిన సమాధానాలను నల్లబల్లపై ముఖ్యాంశాలుగా concept maping చుట్టూ రాయాలి. ఒకవేళ పిల్లల నుండి సరియైన సమాధానం రాకపోతే ఉపాధ్యాయుడు సమాధానాన్ని తాను కూడా జోడించాలి. ఇలా concept maping చుట్టూ ముఖ్యంశాలు రాస్తూ, ఉపాధ్యాయుడు ప్రశ్నల వారీగా మొత్తం పాఠ్యాంశంపై అవగాహన కల్పించాలి.

**<u>నైపుణ్యాలను</u> అభ్యాసం చేయడం.**

పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన కృత్యాలు, ప్రశ్నలు, ప్రాజెక్టు పిల్లలచే చేయించడం ద్వారా ఉపాధ్యాయుడు సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలను ఇతర నైపుణ్యాలను పిల్లల్లో అభివృద్ధి చెయ్యవచ్చు. పాఠ్యాంశంలోని సమాచార పట్టికలను పూర్తి చేయించడం, విషయం ఆధారంగా పట్టికలను తయారు చేయించడం, పట్టిక ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి విశ్లేషింపచేయడం, పట్టిక ఆధారంగా గ్రాఫ్ రూపంలో చూపటం, గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి విశ్లేషింపచేయడం

వంటివి తరగతి గదిలో ఉపాధ్యాయుడు పిల్లలతో అభ్యాసం చేయించాలి. ఒక వేళ చెప్పే పాఠంలో సమాచార నైపుణ్యాలకు అవకాశం లేనట్లయితే ఉపాధ్యాయుడు స్వయంగా పట్టికలను తయారు చేయడం, టెక్ట్స్, గ్రాఫ్‌లను సేకరించి పిల్లలచే అభ్యాసం చేయించడం. ఇలా అభ్యాసం చేయించడం వల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలైన సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్థారణకు రావడం వంటివి పెంపొందుతాయి.

అలాగే పట నైపుణ్యాలలో పాఠ్యాంశంలోని పటాలను పరిశీలించటం, గుర్తించడం, విశ్లేషించడం, గీయడం వంటివి పిల్లలచే అభ్యాసం చేయించాలి. ఒక వేళ పాఠ్యాంశంలో పటాలు లేనట్లయితే ఉపాధ్యాయుడు స్వయంగా పాఠ్యాంశానికి అనుబంధ అంశాలపై పటాలను సేకరించి పిల్లలచే అభ్యాసం చేయించాలి. అలాగే పటాలు గీయడంలో తరగతి గది మొదలుకొని భారతదేశ పటం వరకు అభ్యాసం చేయించాలి.

బోధనా సోపానాల గురించి తెలుసుకున్నారు కదా! మరి బోధనాభ్యసన ప్రక్రియలో ఎటువంటి వ్యూహాన్ని అనుసరిస్తే, అనుకున్నవి సాధించగలుగుతాం? ఆలోచించండి....

సాంఘిక శాస్త్ర స్వభావరీత్యా పిల్లల సమగ్రాభివృద్ధికై కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. ఈ లక్ష్యాల సాధన కోసం నూతన పాఠ్యపుస్తకాలను ఇతివృత్తాలు, అంశాల ఆధారంగా రూపొందించుకున్నాం. వైవిధ్యభరితమైన పాఠ్యాంశాలన్నింటినీ ఒకే పద్ధతిలో బోధించడం సరియైన విధానం కాదు. పాఠ్యాంశ స్వభావాన్ని బట్టి ఉపాధ్యాయుడు అనువైన బోధనా వ్యూహాలను ఎన్నుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలు, ఏర్పాటు చేసుకున్న విద్యాప్రమాణాలు సాధించగలుగుతాడు. పిల్లలు సహజ అభ్యసన వాతావరణంలో చురుకుగా, ఆసక్తిగా పాల్గొంటారు. కావున సాంఘికశాస్త్రం పాఠ్యాంశాలను బోధించడానికి అనుసరించాల్సిన బోధనా వ్యూహాలేమిటో పరిశీలిద్దాం!

**సాంఘికశాస్త్ర వివిధ బోధనా వ్యూహాలు :**

| | | |
|---|---|---|
| 1) మైండ్ మ్యాపిగ్ | 2) తరగతి గది కార్యశాల | 3) సెమినార్ |
| 4) మాదిరి ఎన్నికలు | 5) యూత్ పార్లమెంట్ | 6) మీట్ ది ప్రెస్ |
| 7) డిబేట్ | 8) ఇంటర్వ్యూ | 9) క్విజ్ |
| 10) క్షేత్రపర్యటన | 11) నాటకీకరణ | 12) రీడింగ్ అండ్ రీరైటింగ్ ది టెక్ట్స్ |
| 13) ప్రశ్నలు మరియు చర్చ | | 14) చదువుట - ప్రతిస్పందించుట |
| 15) కేస్ స్టడీ | 16) పదజాలంపై చర్చ | 17) సర్వే |

ఇప్పుడు ఒక్కొక్క బోధనావ్యూహం గురించి, వాటి నిర్వహణా విధానం, 10వ తరగతి పాఠ్యాంశాలకు అనుసరించ తగిన వ్యూహాలను ఉదాహరణలతో విపులంగా చర్చిద్దాం.

## 1. మైండ్ మ్యాపింగ్/కాన్సెప్ట్ మ్యాపింగ్ :


**ప్రక్రియ :-** విద్యార్థులకు ఏదైనా అంశం/భావనను ఇచ్చి, ఆలోచింపచేసి, వారి పూర్వజ్ఞానం ద్వారా వచ్చిన ఆలోచనలను క్రోడీకరించి, విషయావగాహనను సాధించడం/పెంపొందింప చేయడం.

**వినియోగించతగిన అంశాలు :-**


- భావం/అంశం యొక్క అవగాహన కోసం వినియోగించాలి.
- ప్రతి పాఠ్యాంశం మొదటి పీరియడ్‌లో పాఠం పేరుమీద మైండ్ మ్యాపింగ్ చేయాలి.
- ప్రశ్నలకు సొంతంగా జవాబులు రాయడం కోసం వినియోగించుకోవాలి.
- కీలక పదాల అవగాహన కోసం వినియోగించుకోవాలి.

ఉదా॥ 1వ పాఠం - హిమాలయాలు - పేజి నంబరు 5

పాఠం. 1 లో హిమాలయాలను గూర్చి బోధించేటప్పుడు 'హిమాలయాల గూర్చి మీకేమి తెలుసో చెప్పండి, అని అడిగినప్పుడు విద్యార్థులు హిమాలయాలను గూర్చి ఆలోచిస్తారు. తమకు ఇంతకుముందే తెలిసిన విషయాలను చెప్తారు. పిల్లలు చెప్పిన పదాలను మైండ్ మ్యాపింగ్ చుట్టూ రాయాలి.




ఉదా॥ 2వ పాఠం: 11 ఆహార భద్రత




ఉదా: 3 పాఠం : 9

మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి.

2వ ప్రశ్న: : రాంపురం లోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలీ ఎందుకు లభిస్తోంది?

రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలి ఎందుకు లభిస్తోంది?

కూలీల మధ్య తీవ్రపోటీ ఉండడంవల్ల పని చేజిక్కించుకోవడం కోసం తక్కువ కూలీకి కూడా పనిని ఒప్పుకుంటారు.

పెద్ద రైతులు ట్రాక్టర్లు, యంత్రాలపై ఆధారపడడం వలన కూలీలకు పనిదినాలు తక్కువైపోయి పనిదొరకగానే తక్కువ కూలీకైనా సిద్ధపడతారు.

గుత్త పద్ధతిలో పనికి ఒప్పుకోవడం వలన తక్కువ కూలీ లభిస్తుంది. అన్ని రోజులు పని దొరకదు.

ప్రాంతాన్ని బట్టి, పంటను బట్టి, పనిని బట్టి కూలీ రేట్లలో తేడాలుంటాయి.

ఉదా॥ 3లో పాఠంచివర ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను విద్యార్థులచే చర్చింపచేసి మైండ్‌మ్యాపింగ్ చుట్టూ రాసిన అంశాలను ఒక క్రమపద్ధతిలో అమరిస్తే అదే సరియైన జవాబు అవుతుంది. ఈ విధంగా అన్ని ప్రశ్నలకు విద్యార్థులచే మైండ్ మ్యాపింగ్ ద్వారా వారి సొంత జవాబులను రాయించవచ్చు.

**మైండ్ మ్యాపింగ్ వల్ల కలిగే ప్రయోజనాలు :-**

- పిల్లలు స్వయంగా ఆలోచించి జవాబులు చెప్పడానికి దోహదం చేస్తుంది. దీనివల్ల క్రియాశీల అభ్యసనం జరుగుతుంది. పిల్లలలో ఆలోచించే స్వభావం పెరుగుతుంది. పిల్లలు నేర్చుకోవడంలో నిమగ్నం అవుతారు. ఆలోచించడం ద్వారా పిల్లలు అభ్యసనంలో పాల్గొంటారు.
- విద్యార్థుల పూర్వజ్ఞానం, అనుభవాల ఆధారంగా నూతన విషయంతో జ్ఞానం అనుసంధానం కావడం వల్ల అర్థవంతమైన అభ్యసనం జరుగుతుంది.
- పిల్లలందరూ అభ్యసనలో భాగస్వాములు అవుతారు. అందరు ఆలోచనలలో పాల్గొంటారు. తమ తమ జ్ఞానాన్ని చెప్పుతారు. ఇతరులు నేర్చుకుంటారు.
- మైండ్‌మ్యాపింగ్ వ్యూహం అన్ని భావనలు, అంశాల బోధనాభ్యసనకు ఉపయోగించవచ్చు.

## 2. తరగతిగది కార్యశాల :

బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా విద్యార్థుల భాగస్వామ్యంతో వివిధ పాఠ్యాంశాలకు అనుగుణంగా పిల్లలచే అవసరమైన సామగ్రిని తయారు చేయించడమే తరగతిగది కార్యశాల. దీనికోసం ఉపాధ్యాయుడు ఒక ప్రణాళిక రూపొందించుకోవాలి. పిల్లలకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుకుని, కార్యశాలను నిర్వహించాలి.

**కార్యశాలలో చేయించదగిన పనులు :-**

- సమాచార పట్టికల తయారీ
- పటాల తయారీ
- ఛార్టుల తయారీ
- పోస్టర్, బ్రోచర్ తయారీ
- వివిధ నమూనాల తయారీ

**తరగతిగది కార్యశాలవల్ల కలిగే ప్రయోజనాలు :-**

- విద్యార్థులు స్వయంగా పాల్గొనడం వలన, వివిధ అంశాలు తయారుచేయడం ద్వారా పని అనుభవం సాధ్యమవుతుంది.
- విద్యార్థులు జట్లలో పాల్గొనడం వలన అనేక విలువలు పెంపొందుతాయి.
- విద్యార్థులు అభ్యసనలో చురుకుగా, ఉత్సాహంగా పాల్గొంటారు.

**ఉదాహరణలు :**

1) 10వ తరగతి 3వ పాఠం-ఉత్పత్తి మరియు ఉపాధి-సమాచార పట్టికలు.

2) 10వ తరగతి 13,14 పాఠాలు-ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం - పటాల తయారీ.

3) పాఠం 17- స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం - రాజ్యాంగ బ్రోచర్ తయారీ.

4) పాఠం 11 - ఆహార భద్రత, పాఠం21- సమకాలీన సామాజిక ఉద్యమాలు -పోస్టర్ తయారీ.

## 3. సెమినార్ :

ఉపాధ్యాయుడు ప్రకటించిన విషయాన్ని లోతుగా అధ్యయనం చేసి, పత్రాలను తయారుచేసుకుని తరగతిగదిలో విషయ వివరణ చేయడమే సెమినార్. ఉపాధ్యాయుడు అంశంతోపాటు అవసరమయిన, అధ్యయనం చేయాల్సిన వనరులను కూడా విద్యార్థులకు తెలియచేయాలి. పత్రసమర్పణ (Paper Presentation) చేయాల్సిన విద్యార్థి తరగతిలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పత్రాలను తయారు చేసుకుని, సమర్పణ సమయంలో అందరికీ తలా ఒక కాపీని ఇవ్వాలి. పత్ర సమర్పణ, విషయ వివరణ తరువాత విద్యార్థుల సందేహాలను తీర్చాలి. ఈ విషయంలో విద్యార్థులే పూర్తిగా పాల్గొంటున్నా, అవసరమైన సమయాలలో ఉపాధ్యాయుడు సహకరించాలి.

**వినియోగించిన తగిన అంశాలు :-**

- అన్ని భావనలు, పటాలు, సమాచార విశ్లేషణ

**సెమినార్ నిర్వహణ వలన కలిగే ప్రయోజనాలు :**

- విద్యార్థులే స్వయంగా నిర్వహిస్తూ, అభ్యసనా ప్రక్రియలో పాల్గొంటారు.
- విద్యార్థులకు సమాచార సేకరణ, విశ్లేషణ, స్వీయ అధ్యయనం మొదలైన నైపుణ్యాలు పెంపొందుతాయి.

ఉదా॥ ఉత్పత్తి, ఉపాధి, భారతదేశ శీతోష్ణస్థితి, ప్రపంచీకరణ, ఆహారభద్రత, ప్రపంచ యుద్ధాలు, స్వతంత్ర భారతదేశం మొదలైన అంశాలు.

**4. మాదిరి ఎన్నికలు :**

రాజ్యాంగబద్ధంగా గ్రామ స్థాయి నుండి కేంద్రస్థాయి వరకు భారతదేశంలో నిర్వహించబడే ఎన్నికల గురించి అవగాహనకోసం విద్యార్థులు పాల్గొనడం ద్వారా మాదిరి ఎన్నికలు నిర్వహించాలి.

గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో నిర్వహింపబడే అన్ని రకాల మాదిరి ఎన్నికల నిర్వహణవల్ల కలిగే ప్రయోజనాలు.

- విద్యార్థులు అభ్యసనలో చురుకుగా, ఉత్సాహంగా పాల్గొంటారు.
- నాయకత్వ లక్షణాలు అలవడుతాయి.
- ఎన్నికల నిర్వహణా విధానంపై, సరియైన అభ్యర్థులను ఎన్నుకోవడంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది.
- రహస్య ఓటు పద్ధతి యొక్క విలువను గుర్తిస్తారు.

ఉదా॥ 10వ తరగతి పాఠం-16 నుండి 19 వరకు

**5. యూత్ పార్లమెంట్ :**

తరగతి విద్యార్థులే కాకుండా, పాఠశాల మొత్తాన్ని, తల్లిదండ్రులను, సమాజాన్ని ఒక దగ్గరకు చేర్చి, సాంఘికశాస్త్ర, ఉపాధ్యాయుని మార్గదర్శకత్వంలో, గ్రామసభలో, రాష్ట్రస్థాయి శాసనసభలో, కేంద్రస్థాయి లోక్‌సభ, రాజ్యసభలలో జరిగే సమావేశాల తరహాలో నిర్వహించుకునే ఆసక్తికరమైన కార్యక్రమం "యూత్ పార్లమెంట్".

ఎవరిని భాగస్వాములను చేయాలి?

- చురుకైన, ఆసక్తిగల విద్యార్థులు
- గ్రామస్థులు
- తల్లిదండ్రులు

**నిర్వహణ విధానం :-**

- ఉపాధ్యాయుడు చురుకైన, స్పష్టంగా, ధారాళంగా మాట్లాడే విద్యార్థులను సభ్యులుగా, మంత్రులుగా, స్పీకర్‌గా, ముఖ్యమంత్రి/ప్రధానమంత్రిగా ఎంపిక చేసుకోవాలి.
- కొంతమంది అధికారపక్ష, మరికొంతమందిని విపక్ష సభ్యులుగా నియమించాలి.
- విద్యార్థులు ఎవరెవరు ఏమేమి మాట్లాడాలో, ప్రశ్నించాలో మొదలైన పార్లమెంటు ప్రక్రియను ఉపాధ్యాయుడు విద్యార్థులకు తెలిచేయాలి.
- కార్యక్రమానికి 10 రోజులు ముందుగానే ప్రణాళికను సిద్ధం చేసుకుని, విద్యార్థులకు అభ్యాసం చేసుకోవడానికి, సమాధానాలు సిద్ధం చేసుకోవడానికి, అవసరమైన సామగ్రి సమకూర్చుకోవడానికి అవకాశం కల్పించాలి.

- ప్రధానోపాధ్యాయుని అనుమతి తీసుకోవాలి. తోటిఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు, గ్రామస్థులకు కార్యక్రమ నిర్వహణా సమయాన్ని తెలిపి, ఆహ్వానించాలి.

**ప్రక్రియ :-**

1) స్పీకర్, ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత, మంత్రులు (అంగరక్షకులతో సహా), శాసనసభ్యులు, ప్రెస్, ప్రేక్షకులు మొదలైన పేర్లను కార్డ్స్ పై వ్రాసి, పద్ధతి ప్రకారం వివిధ స్థానాలలో ఉంచి, ఆయా ప్రదేశాలలో విద్యార్థులను కూర్చోబెట్టాలి.
2) స్పీకర్ అనుమతితో సభ్యుల పరిచయం.
3) ప్రశ్నోత్తరాల కార్యక్రమం – ముఖ్యమైన శాఖలు, సమకాలీన సమస్యలను సంబంధించిన ప్రశ్నలు అడిగే కార్యక్రమం (ప్రతిపక్ష సభ్యులచే).
4) మంత్రుల సమాధానాలు
5) ప్రతిపక్షనేత సందేశం
6) ముఖ్యమంత్రి సమాధానం
7) సభవాయిదా

**యూత్ పార్లమెంట్ నిర్వహణ ద్వారా కలిగే ప్రయోజనాలు :-**

- విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా అభ్యసన
- సమకాలీన అంశాలపై విద్యార్థులతో పాటు మొత్తం సమాజానికి అవగాహన.
- విద్యార్థులచే విషయంపై, రాజ్యాంగంపై లోతైన అధ్యయనం.
- పాఠ్యాంశాన్ని, నిజజీవిత సంఘటనలతో అనుసంధానం చేయటం.
- ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ స్ఫూర్తి ప్రదానం.


ఉదా॥ పాఠం : 16 నుండి 19 వరకు

### 6. 'మీట్ ది ప్రెస్ :

బోధనా వ్యూహాలలో విద్యార్థులు పరస్పరాధారిత అభ్యసనం (collaborative learning) జరపగలిగే, ఆసక్తిగా పాల్గొనడానికి అవకాశం ఇచ్చే కార్యక్రమం 'మీట్ ది ప్రెస్'. మంత్రులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, సంఘసంస్కర్తలను పత్రికా విలేఖరులు ప్రెస్‌మీట్‌లో ప్రశ్నించడం ద్వారా విషయాలను రాబడ్తారు. అదే విధంగా తరగతి గదిలో కొంతమంది విద్యార్థులు పత్రికా విలేఖరులుగా మరికొంతమంది నాయకులుగా వ్యవహరిస్తారు. నాయకులకు చర్చించాల్సిన అంశాలను ముందుగానే ఇవ్వాలి. ఒక్కొక్క నాయక విద్యార్థికి ఒక్కొక్క అంశాన్ని/భావనను ఇవ్వాలి. వారు తమకు కేటాయించిన అంశం గురించి లోతుగా అధ్యయనం చేసి తరగతికి రావాలి. విలేఖరులుగా ఉండే విద్యార్థులకు కూడా అంశాలను కేటాయించి, ప్రశ్నలను తయారు చేసుకోమనాలి. మిగిలిన పిల్లలు జరుగుతున్న సంభాషణను నిశితంగా పరిశీలిస్తూ, వినాలి. దీనిద్వారా కష్టమైన భావనలను కూడా విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకోడానికి అవకాశం కలుగుతుంది.

ఈ బోధనావ్యూహాన్ని అన్ని భావనల అవగాహనకు, మీ అభ్యసనాన్ని మెరుగుపర్చుకోండి. ప్రశ్న-జవాబులకు ఉపయోగించుకోవచ్చు. ఒకేసారి ఒకటికంటే ఎక్కువ భావనలను చర్చించవచ్చు.

1) ఉదా॥ జనాభా, ప్రజలు-నివాస ప్రాంతాలు, ప్రజలు-వలసలు.




ఉపాధ్యాయుడు పర్యవేక్షిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలి.

## 7. డిబేట్ :

విద్యార్థులను రెండు జట్లుగా విభజించి, ఒక అంశాన్ని ఇవ్వాలి. ఒక జట్టు ఇచ్చిన అంశానికి అనుకూలంగా మరియొక జట్టు వ్యతిరేకంగా చర్చకు సిద్ధం కావాలి. మిగిలిన విద్యార్థులు జరుగుతున్న కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలిస్తూ విషయావగాహనను పెంపొందించుకోవాలి. ఉపాధ్యాయుడు అంశంపైన ఒక వాక్యాన్ని ప్రకటించడం ద్వారా డిబేట్‌ను ప్రారంభించాలి.

**వినియోగించ తగిన అంశాలు :-**

సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడానికి, కారణాలను విశ్లేషించడానికి, నిర్ధారణలకు రావడానికి ఈ వ్యూహం బాగా ఉపయోగపడుతుంది.

**ఉదాహరణలు :**

1) 2వ పాఠం - అభివృద్ధి భావనలు - మనరాష్ట్రంలో ప్రజాసౌకర్యాలు

2) 4వ పాఠం - భారతదేశం శీతోష్ణస్థితి - గ్లోబల్ వార్మింగ్ (భూతాపం)కు గల కారణాలు

3) 16వ పాఠం - భారతదేశ జాతీయోద్యమం-దేశ విభజన, స్వాతంత్ర్యం 1939-1947 : ప్రస్తుత కాలంలో గాంధేయ విలువలు అవసరమా? ఎందుకు?

**8. ఇంటర్వ్యూ :**

ఒక అంశానికి సంబంధించిన వ్యక్తిని పాఠశాలకు ఆహ్వానించి లేదా విద్యార్థులే ఆ వ్యక్తి పనిచేస్తున్న కార్యాలయానికి వెళ్ళి అతన్ని ప్రశ్నించడం ద్వారా విషయావగహనను పొందడమే 'ఇంటర్వ్యూ'. దీనికోసం విద్యార్థులు ముందుగానే అంశానికి సంబంధించిన ప్రశ్నలను తయారు చేసుకోవాలి. ఉపాధ్యాయుడు విద్యార్థులను పర్యవేక్షిస్తూ మార్గదర్శనం చేయాలి. ఈ అభ్యసనా ప్రక్రియలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటారు.

**వినియోగించ తగిన అంశాలు :-**

సర్పంచ్‌ను, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరును, బ్యాంకు మేనేజరును మొదలైన సామాజిక సంస్థల అధికారులను ప్రశ్నించడం ద్వారా విషయావగాహనను పొందవచ్చు.

**ఉదాహరణలు :**

1) 3వ పాఠం - ఉత్పత్తి, ఉపాధి, కార్మిక నాయకుడు, మేనేజర్, బ్యాంకు అధికారులు.

2) 6వ పాఠం - జనాభా-జనగణన అధికారి, సర్పంచ్

3) 11వ పాఠం - ఆహార భద్రత-వ్యవసాయాధికారి

4) 22వ పాఠం - పౌరులు, ప్రభుత్వాలు-న్యాయాధికారులు, సామాజిక సంస్థలు, RTI అధికారులు.

**9. క్విజ్ :**

సాంఘికశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు తమ బోధనా వ్యూహంలో "క్విజ్" ను చేర్చడం తప్పనిసరి. దీనికోసం ఉపాధ్యాయుడు ఒక రోజు ముందుగానే విద్యార్థులకు క్విజ్‌లో అడగబోయే పాఠ్యాంశం తెలియచేయాలి. మరుసటి రోజు ముందుగానే తయారు చేసుకున్న ప్రశ్నలతో తరగతి గదికి రావాలి. క్విజ్‌లో పాల్గొనే విద్యార్థులను 3,4 జట్లుగా విభజించి, వారికి క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. మిగిలిన విద్యార్థులు ఈ ప్రశ్నలను రాస్తూ, జవాబులను ఆలోచించాలి. ఒకవేళ క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులు జవాబులు చెప్పలేక పోయినట్లయితే తామే జవాబులు చెప్పాలి. ఈ బోధనా వ్యూహం ద్వారా అభ్యసన వేగవంతంగా, ఉత్సాహంగా, ఆసక్తికరంగా జరుగుతుంది.

**నిర్వహించ తగిన అంశాలు :-**

పాఠ్యపుస్తకంలో అన్ని పాఠ్యాంశాలు, పునశ్చరణ.

**ఉదాహరణలు :**

1) 19వ పాఠం - రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977-2007.

2) 5వ పాఠం - భారతదేశ నదులు, నీటివనరులు.

## 10. క్షేత్ర పర్యటన :

విద్యార్థులకు ప్రత్యక్ష పరిశీలన ద్వారా విషయ పరిజ్ఞానం ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా గుర్తుండిపోతుంది. అదే విధంగా పూర్వభావనలను ప్రత్యక్ష పరిశీలనకు అనుసంధానం చేయడం ద్వారా జ్ఞాన నిర్మాణం జరుగుతుంది. కావున ఉపాధ్యాయులు అవసరంమేరకు క్షేత్ర పరిశీలనకు అవకాశం కల్పించాలి.

**ఉదాహరణలు :**

1) 3వ పాఠం – ఉత్పత్తి, ఉపాధి–ఫ్యాక్టరీ సందర్శన.

2) 5వ పాఠం – భారతదేశనదులు, నీటివనరులు–ప్రాజెక్ట్‌ల సందర్శన.

3) 18వ పాఠం – గ్రామసభ/అసెంబ్లీ/పార్లమెంటు సందర్శన.

4) 22వ పాఠం – పౌరులు, ప్రభుత్వాలు–న్యాయస్థానం.

### పోస్టర్స్ & బ్రోచర్స్ :–

విద్యార్థులకు ఏదైనా ఒక విషయం గురించి చైతన్యం కలిగించడానికి వారే స్వయంగా పోస్టర్ & బ్రోచర్ తయారుచేయడానికి అవకాశం కల్పించాలి. దీనివలన ఏదైనా ఒక విషయము తక్కువ కాలంలో ఎక్కువ మందికి తెలియచేయడానికి ఉపయోగపడుతుంది. అదే విధంగా భవిష్యత్తులో కూడా ఏదైనా ఒక విషయం పట్ల లోతుగా చర్చించడానికి అవకాశం ఉంటుంది.

ఉదా॥ మానవ హక్కులు–చట్టాల గురించి పోస్టర్స్ రూపంలో తయారుచేయడం, మహిళల చట్టాల గురించి అవగాహన కలిగించడానికి, వారిని చైతన్యపరచడానికి బ్రోచర్ రూపంలో (కరపత్రాలు) తయారుచేసి పంచడం. ఇలా అనేక సమస్యలపై స్వయంగా పోస్టర్ & బ్రోచర్ తయారుచేయడానికి విద్యార్థులను ప్రోత్సహించాలి. ఈ వ్యూహాన్ని అమలుపరుస్తూ, ఉపాధ్యాయుడు విద్యార్థుల చేత తరగతి గదిలో పోస్టర్స్, బ్రోచర్స్ తయారు చేయించాలి. దీనివలన పిల్లలు స్వయంగా పాల్గొనడం వలన పాఠ్యాంశాలలోని విషయం బాగా అర్థం అవుతుంది.

**ఉదాహరణలు :**

1) 2వ పాఠం – అభివృద్ధి భావనలు–'బాలికల చదువు–ప్రాధాన్యత'

2) 4వ పాఠం – భారతదేశ శీతోష్ణస్థితి–అడవుల నరికివేత – దుష్ప్రభావాలు, అడవుల పరిరక్షణ–ప్రాధాన్యత

3) 10వ పాఠం – ప్రపంచీకరణ–భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం.

## 11. నాటకీకరణ :

పాఠ్యబోధనాభ్యసన క్రమంలో వివిధ నాయకులు, వారు చేసిన పనులు, చరిత్రలో వారి పాత్రలను అనుకరిస్తూ, తన భావాలను వ్యక్తపరచడమే 'నాటకీకరణ'.

**ఉదాహరణలు :**

1) 16వ పాఠం - భారతదేశ జాతీయోద్యమం-దేశవిభజన, స్వాతంత్ర్యం:1939-1947 -మహాత్మాగాంధి, బ్రిటీషు పాలకుల పాత్రధారణ.

2) 17వ పాఠం - స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం - డా॥ బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగసభ సభ్యుల పాత్రధారణ.

## 12. రీడింగ్ అండ్ రీరైటింగ్ టెక్స్ట్ :

ఉపాధ్యాయుడు విద్యార్థులను పాఠ్యాంశాలను చదువమనాలి. తరువాత పిల్లలకు ఏమర్థమయిందో చెప్పమనాలి. పిల్లలను తాము చెప్పిన విషయాన్ని రాయమనాలి. పిల్లలు తమకు అర్థమయిన, అంశాన్ని సొంతవాక్యాలలో రాయడం వలన వారి ఆలోచనాశక్తి, భావప్రకటనా సామర్థ్యం, రచనా పాటవం మొదలైన నైపుణ్యాలు పెంపొందుతాయి. కష్టమయిన భావాలు కూడా సులభంగా అర్థమవుతాయి.

**ఉదాహరణలు :**

1) 17వ పాఠం - స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం - రాజ్యాంగం-సామాజిక నిర్మాణం'.

2) 20వ పాఠం - ప్రపపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం-ఐక్యరాజ్యసమితి

3) 21వ పాఠం - సమకాలీన సామాజిక ఉద్యమాలు-భోపాల్ గ్యాస్ దుర్ఘటన, నర్మదానదిపై ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమాలు.

## 13. ప్రశ్నలు మరియు వాధనలు (Arguments) :

ఈ బోధనావ్యూహాన్ని ప్రతి పాఠ్యాంశ బోధనకు తప్పనిసరిగా ఉపయోగించాలి. పాఠ్యాంశ బోధనకు ముందు, బోధన జరుగుతున్న సమయంలో, బోధన పూర్తయిన తరువాత తప్పనిసరిగా విద్యార్థులకు ప్రశ్నలిచ్చి, సమాధానాలపై చర్చ నిర్వహించాలి. బోధనకు ముందు పునశ్చరణ ప్రశ్నలపై చర్చను నిర్వహించడం ద్వారా విద్యార్థుల పూర్వజ్ఞానం తెలియడమేకాకుండా, విద్యార్థులందరూ పాఠ్యాంశంవైపుకు ఉన్ముఖీకరణ చెందుతారు. పాఠం మధ్యలో పుస్తకంలో ఇచ్చిన ప్రశ్నలు, ఉపాధ్యాయులు వేసే ప్రశ్నల ద్వారా సమకాలీన అంశాల అనుసంధానం, భావాల సంపూర్ణ అవగాహన సాధ్యమవుతుంది. పాఠం పూర్తయిన తరువాత చేపట్టే ప్రశ్న-జవాబుల చర్చ ద్వారా విద్యాప్రమాణాల సాధన నిర్వహింపబడుతుంది. ఈ వ్యూహం వలన విద్యార్థులు తరగతిలో పూర్తి సమయం వివిధ కృత్యాలలో ఆసక్తిగా పాల్గొంటూ, పాఠ్యాంశాలను అభ్యసిస్తారు.

**ఉదాహరణలు :** అన్ని పాఠ్యాంశాలు.

## 14. చదువుట - ప్రతిస్పందించుట (Read and Reflection) :

విద్యార్థులకు పాఠ్యాంశాలలోని భాగాలను విడివిడిగా ఇచ్చి, చదివి, ప్రతిస్పందించమని అడగటం వలన తమకు అర్థమయిన విషయంపై వ్యాఖ్యానించగలుగుతారు, ఇచ్చిన భాగంలోని ముఖ్యాంశాలను చెప్పగలుగుతారు, అంశాన్ని వివరించగలుగుతారు, సొంతమాటలలో వ్యక్తీకరించగలుగుతారు, వివిధ సమస్యలపై ప్రతిస్పందించి, పరిష్కారాలను, నివారణోపాయాలను సూచించగలుగుతారు. ఈ వ్యూహం ద్వారా సాంఘికశాస్త్రం 2వ మరియు 4వ (ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించుట మరియు సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, (ప్రశ్నించుట) విద్యాప్రమాణాలను సాధించవచ్చు మరియు విద్యార్థుల విషయావగాహనను పెంపొందించవచ్చు.

**ఉదాహరణలు :** అన్ని పాఠ్యాంశాలు,

1) 12వపాఠం – సమానత, సుస్థిర అభివృద్ధి–ఖనిజాలు, సహజవనరులను సంగ్రహించడంపై వ్యాఖ్యానించడం, పర్యావరణ కాలుష్యం, పరిరక్షణపై ప్రతిస్పందించడం.
2) 22వ పాఠం – పౌరులు, ప్రభుత్వాలు–లోక్ అదాలత్‌పై ప్రతిస్పందించడం, ప్రశ్నించడం.
3) కొన్ని ఇతర పుస్తకాలు, గ్రంథాలయ పుస్తకాలు చదివించి వాటిపై పుస్తక సమీక్ష చేయించడం అంటే, మాట్లాడించుట, రాయించుట.

## 15. కేస్ స్టడీ :

వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను పరిశోధించి అధ్యయనం చేసి విషయావగాహనను పెంపొందించుకోవడమే కేస్ స్టడీ. ఈ వ్యూహంలో భాగంగా వివిధ ముద్రిత కేస్‌స్టడీలను అధ్యయనం చేయడం లేదా విద్యార్థులచే స్వయంగా పరిశోధన జరిపి, వ్యక్తులతో చర్చించి అవగాహనకు రావడం అనే రెండు అంశాలు సాధ్యమవుతాయి. సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు, పట నైపుణ్యాలు మొదలైన విద్యా ప్రమాణాలన్నీ ఈ వ్యూహంలో భాగంగా ఉంటాయి.

**ఉదాహరణలు :**

1) 2వ పాఠం – అభివృద్ధి భావనలు–వివిధ వర్గాల ప్రజలు–వారి అభివృద్ధి, ఆకాంక్షలు.
2) 3వ పాఠం – ఉత్పత్తి, ఉపాధి–అవ్యవస్థీకృత రంగం.
3) 4వ పాఠం – భారతదేశ శీతోష్ణస్థితి – భారతదేశంపై శీతోష్ణస్థితిలో మార్పులు ప్రభావం.

   లేక ఒక గ్రామ పంచాయతి పని తీరును కేస్ స్టడీ ద్వారా అధ్యయనం చెయ్యవచ్చు.

## 16. పదజాలంపై చర్చ :

ప్రతీ పాఠంలోని కీలకపదాలను విద్యార్థులను గుర్తించమనాలి. విద్యార్థులు గుర్తించిన పదాలను, పాఠం వెనుక ఇచ్చిన కీలక పదాలను బోర్డుపై వ్రాసి, వాటి అవగాహనకై విద్యార్థుల మధ్య చర్చ నిర్వహించాలి. అవసరమైన చోట ఉపాధ్యాయుడు వివరణలు, ఉదాహరణలిస్తూ పదాలపై అవగాహన కల్పించాలి.

**ఉదాహరణ :** అన్ని పాఠ్యాంశాల చివరన ఉన్న కీలక పదాలు.

## 17. సర్వే :

పాఠ్యాంశ భావనల విస్తృత అవగాహనకై ఉపాధ్యాయుడు రూపొందించిన లేదా విద్యార్థులే స్వయంగా తయారు చేసుకున్న ప్రణాళికతో క్షేత్ర పర్యటన చేసి, వివిధ వ్యక్తులతో మాట్లాడి, పటాలు, గ్రాఫులు, పట్టికలు తయారు చేసి, వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి, అవగాహన చేసుకోవడమే సర్వే. దీనిలో విద్యార్థులు జట్లలో పాల్గొనాలి. నివేదికలను తయారుచేసి, తరగతి గదిలో ప్రదర్శించి, చర్చను చేపట్టాలి.

**ఉదాహరణలు :**

1) 6వ పాఠం – ప్రజలు–జనగణన

2) 7వ పాఠం – ప్రజలు–నివాస ప్రాంతాలు–సమస్యలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పాఠ్యాంశ స్వభావానికి అనుగుణంగా ఏ బోధనావ్యూహం సరియైనదో నిర్ణయించుకుని అమలు చేయాలి. దీనివలన పిల్లలు ఉత్సాహంగా బోధనాభ్యసన ప్రక్రియలో భాగస్వాములవుతారు. తద్వారా విషయావగాహన సమర్థంగా పెంపొందడమే కాకుండా, సాంఘికశాస్త్ర విద్యాప్రమాణాలు సాధింపబడ్తాయి.

# 5 బోధనాభ్యసన ప్రక్రియలు- ప్రణాళికల తయారీ

**A) సాంఘికశాస్త్రం-బోధనాభ్యసన ప్రక్రియలు :**

సాంఘికశాస్త్ర బోధన గతంలోలాగా కేవలం ఉపన్యాస పద్ధతి వంటి సాంప్రదాయ ధోరణులలో కాకుండా, ఆధునిక పద్ధతులలో జరగాల్సి ఉంది. ప్రతి అంశాన్ని సమకాలీన ప్రపంచంతో పోల్చి, పిల్లలు వివేచనాత్మకంగా ఆలోచించి, విశ్లేషించి, వివరించగలిగేలా బోధన సాగాల్సి ఉంది. అందుకు అవసరమైన చర్చలు తరగతి గదిలో నిర్వహించాలి. సానుకూల దృక్పథంతో ప్రతి అంశంపై పిల్లలు ప్రతిస్పందించి, సాంఘికశాస్త్ర బోధనా లక్ష్యాలు విద్యా ప్రమాణాలను సాధించగలిగేలా బోధన ఉండాలి. మంచి బోధనకు అవసరమైన క్రింది బోధనా సోపానాలు ఉపాధ్యాయులు అనుసరించాలి.

**బోధనా సోపానాలు**

**I. ఉపోద్ఘాతం**

1. పలకరింపు :
2. మైండ్ మ్యాపింగ్ / పునశ్చరణ ప్రశ్నలు : (పాఠ్యాంశంపై)
3. పాఠ్యాంశ ప్రకటన :

**II. పిల్లలు పాఠ్యాంశం చదువుట తెలియని పదాలు / భావనలు గుర్తించుట**

1. గుర్తించుట :
2. వాటిపై చర్చ - మరియు అవగాహన కల్గించుట :

**III. భావనల అవగాహన - చర్చ**

1. మాట్లాడించుట : పిల్లలు చదివిన అంశంపై మాట్లాడించుట
2. ప్రశ్నించుట : చదివిన పాఠ్యాంశంపైన, అర్థంకాని అంశాలపైన పిల్లలు ప్రశ్నలు అడుగుట
3. పాఠ్యాంశ భావనలపై అవగాహన ప్రశ్నలు-చర్చ.

   ఉపాధ్యాయుడు సమకాలీన అంశాలను జోడిస్తూ, పాఠ్యాంశం అవగాహన ప్రశ్నలు / చిత్రం లేదా పటంపై ముందుగా తయారుచేసుకున్న ప్రశ్నలను నల్లబల్లపై రాయుట.

4. నైపుణ్యాలను అభ్యాసం చేయుట :

1) సమాచార నైపుణ్యాలు :

2) పట నైపుణ్యాలు :

బోధనా సోపానాల గురించి తెలుసుకున్నారు కదా మరి తరగతి గదిలో వీటిని నిర్వహించడానికి ఒక్కొక్క సోపానం గురించి వివరంగా తెలుసుకుందామా!

**IV. ముగింపు/స్వీయమూల్యాంకనం :**

**1. ఉపోద్ఘాతం :**

ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి ప్రవేశించిన తరువాత మొదట తానే పిల్లలను పలకరించాలి. తరువాత చెప్పబోయే పాఠ్యాంశానికి సంబంధించి భావనలపై మైండ్ మ్యాపింగ్ / కాన్సెప్ట్ మ్యాపింగ్ ద్వారా పిల్లల పూర్వ అనుభవాలను తెలుసుకోవాలి.

దీనివల్ల చెప్పబోయే భావనల గురించి పిల్లలకు ఏమి తెలుసో, ఉపాధ్యాయుడు తెలుసుకోవచ్చు. దీని ద్వారా ఉపాధ్యాయునికి తాను ఏమి అందించాలో ఒక అవగాహన ఏర్పడుతుంది. అలాగే అదే భావన గురించి రెండో పీరియడ్‌లో కూడా చెబుతున్నప్పుడు మొదటి పీరియడ్‌లో నేర్చుకొన్న అంశాలపై పునశ్చరణ ప్రశ్నలు అడగాలి. తరువాత పాఠ్యాంశ ప్రకటన చేయాలి. నల్లబల్లపై వ్రాయాలి.

**2. పాఠ్యాంశం చదువుట తెలియని పదాలు / భావనలు గుర్తించుట :**

ఉపాధ్యాయుడు చెప్పబోయే పాఠ్యాంశానికి సంబంధించి పిల్లలను వ్యక్తిగతంగా చదవమనాలి. పాఠంలోని విషయాలను చిత్రాలను, పట్టికలను, పటాలను, గ్రాఫ్‌లను పరిశీలించి అవగాహన చేసుకోమనాలి. పిల్లలను పాఠం చదివిన తరువాత తమకు అర్థం గాని భావనలు, సాంకేతిక పదజాలం, తెలియన పదాల క్రింద పెన్సిల్‌తో గీత గీయమనాలి.

ఉపాధ్యాయుడు పిల్లలకు తెలియని పదాలు, గీత గీసిన వాటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. తెలియని పదాలను విద్యార్థులు ఒక్కొక్కరుగా చెబుతూ ఉంటే ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి. ఉపాధ్యాయుడు ఒక్కొక్క పదాన్ని పిల్లలచే చర్చింపజేసి పాఠ్యాంశంపై అవగాహన కల్గించాలి.

**3. భావనల అవగాహన – చర్చ :**

ఉపాధ్యాయుడు పిల్లలచేత పాఠ్యాంశం గురించి మాట్లాడించాలి. అందరు పిల్లలు మాట్లాడేటట్లు ప్రోత్సహించాలి. తర్వాత పాఠ్యాంశంలో తమకు అర్థం కాని మరియు సమకాలీన అంశాలపై పిల్లలు ప్రశ్నలు అడిగేటట్లు ప్రోత్సహించాలి. వాటిని నల్ల బల్లపైన వ్రాయాలి. తరువాత ఉపాధ్యాయుడు పాఠంలోని విషయము / చిత్రము / పటము / గ్రాఫ్ / పట్టిక గురించి అవగాహన చేయించడానికి కొన్ని ఆలోచింపజేసే ప్రశ్నలు (విద్యా ప్రమాణాల ఆధారంగా) నల్లబల్లపై రాయాలి. ఈ ప్రశ్నలను మొత్తం తరగతి/జట్టు కృత్యంగా నిర్వహించాలి. ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్నకు పిల్లలు చెప్పిన సమాధానాలను నల్లబల్లపై ముఖ్యాంశాలుగా concept maping చుట్టూ రాయాలి. ఒకవేళ పిల్లల నుండి సరియైన సమాధానం రాకపోతే ఉపాధ్యాయుడు సమాధానాన్ని తాను కూడా జోడించాలి. ఇలా concept maping చుట్టూ ముఖ్యంశాలు రాస్తూ, ఉపాధ్యాయుడు ప్రశ్నల వారీగా మొత్తం పాఠ్యాంశంపై అవగాహన కల్పించాలి.

### 4. నైపుణ్యాలను అభ్యాసం చేయడం.

ఉపాధ్యాయుడు సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలను తగగతి గదిలో అభ్యాసం చేయించాలి. పాఠ్యాంశంలోని సమాచార పట్టికలను పూర్తి చేయించడం, విషయం ఆధారంగా పట్టికలను తయారు చేయించడం, పట్టిక ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి విశ్లేషింపచేయడం, పట్టిక ఆధారంగా గ్రాఫ్ రూపంలో చూపటం, గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి విశ్లేషింపచేయడం వంటివి తరగతి గదిలో ఉపాధ్యాయుడు పిల్లలతో అభ్యాసం చేయించాలి. ఒక వేళ చెప్పే పాఠంలో సమాచార నైపుణ్యాలకు అవకాశం లేనట్లయితే ఉపాధ్యాయుడు స్వయంగా పట్టికలను తయారు చేయడం, టెక్స్, గ్రాఫ్‌లను సేకరించి పిల్లలచే అభ్యాసం చేయించడం. ఇలా అభ్యాసం చేయించడం వల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలైన సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం వంటివి పెంపొందుతాయి.

అలాగే పట నైపుణ్యాలలో పాఠ్యాంశంలోని పటాలను పరిశీలించటం, గుర్తించడం, విశ్లేషించడం, గీయడం వంటివి పిల్లలచే అభ్యాసం చేయించాలి. ఒక వేళ పాఠ్యాంశంలో పటాలు లేనట్లయితే ఉపాధ్యాయుడు స్వయంగా పాఠ్యాంశానికి అనుబంధ అంశాలపై పటాలను సేకరించి పిల్లలచే అభ్యాసం చేయించాలి. అలాగే పటాలు గీయడంలో తరగతి గది మొదలుకొని భారతదేశ పటం వరకు అభ్యాసం చేయించాలి.

బోధనా సోపానాల గురించి వివరంగా తెలుసుకున్నాం కదా! మరి ఇప్పుడు పాఠానికి పీరియడ్ ప్రణాళిక ఎలా రాయాలో చూద్దాం. మొదటి పీరియడ్ ప్రణాళిక రాసే ముందు పాఠం మొత్తానికి లక్ష్యాలు రాసుకోవాలి. దీనివల్ల పాఠం పూర్తి అవగాహన కావడమే గాక, పిల్లల్లో ఏ ఏ సామర్థ్యాలు పెంపొందించాలో కూడా తెలుస్తుంది. పాఠం లక్షాలు విద్యా ప్రమాణాల వారిగా రాయాలి.

### బోధనా ప్రణాళికలు :-

ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే తరగతికి మరియు సబ్జెక్టుకు సంవత్సరాంతానికి పిల్లల్లో ఏమి రావాలి? పిల్లలు ఏఏ సామర్థ్యాలు సాధించాలి? ఆ సామర్థ్యాల సాధనకు ఎటువంటి బోధన మరియు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి అని ముందే ప్రణాళిక చేసుకోవాలి. ఈ ప్రణాళికలు ముఖ్యంగా 2 రకాలు. అవి 1. వార్షిక ప్రణాళిక 2. పాఠ్య ప్రణాళిక. వీటిపై ప్రతి ఉపాధ్యాయునికి మంచి అవగాహన ఉండాలి మరియు ఆశించిన సామర్థ్యాలు సాధించడం కోసం ముందే ఆలోచించి ప్రణాళిక తయారు చేసుకొని నిర్వహించాలి.

## I. వార్షిక ప్రణాళిక (Annual Plan)- నమూనా :

1) **తరగతి :** పదవ తరగతి

2) **సబ్జక్టు :** సాంఘికశాస్త్రం

3) **సంవత్సరంలో ఈ సబ్జక్టుకు కేటాయించబడిన మొత్తం పీరియడ్లు :** 155 పీరియడ్లు

4) **సంవత్సరకాలానికి పిల్లల్లో ఆశించే సామర్థ్యాలు :** (విద్యా ప్రమాణాల వారీగా)

**1. విషయ అవగాహన :-**

- భారతదేశ ఉనికి, భౌగోళిక స్వరూపాలు, దీవులు, ఆదాయ భావనలు, మానవాభివృద్ధి భావనలు, ఆర్థిక వ్యవస్థ లోని రంగాలు, ఉపాధి అవకాశాలు, వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు, శీతోష్ణస్థితి, వాతావరణాలను

ప్రభావితం చేయు అంశాలు, భారతదేశం కాలాలు, ఋతుపవనాలు, భారతదేశంలోని హిమాలయ ద్వీపకల్పనదులు, జనాభా, జనసాంద్రత, నివాస ప్రాంతాల వ్యవస్థీకరణ, పట్టణీకరణ సమస్యలు, ప్రజల వలస, ఉత్పత్తుల నిర్వహణ, రాజ్యాంగ నిర్మాణం, దేశవిభజన, విప్లవ కారణాలు, ప్రపంచ యుద్ధ కారణాలు, UNO, ప్రచ్ఛన్న యుద్ధాలు, సైనిక ఒప్పందాలు మొదలైన వాటి గురించి వివరిస్తారు.

- భారతదేశ భౌగోళిక స్వరూపాలు, నదులు, ఋతుపవనాలు, హక్కులు, ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, వలస తీరులను వర్గీకరిస్తారు.
- అక్షాంశాలు–రేఖాంశాలు, శీతోష్ణస్థితి–వాతావరణస్థితి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వలసలు, లోక్ అదాలత్ – న్యాయస్థానాలకు, మైరాపైబీ ఉద్యమాల మధ్య గల పోలికలు, తేడాలు చెప్పుతారు.
- సామాజిక ఉద్యమాలలో సాధారణ ప్రజల పాత్ర, సామాజిక సమానత్వ, అసమానత్వాన్ని సూచించుట ప్రత్యేక నియోజక వర్గాల కేటాయింపు, దురహంకార పూరిత జాతీయవాదం, సామ్రాజ్యవాదం, మిలటరీ వాదము మొదలైన ఉదాహరణలివ్వగలుగుతారు.

**2. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం :–**

- భారతదేశంలోని హిమాలయాలు, ద్వీపకల్ప పీఠభూమి, గంగామైదానం మొదలైన భౌగోళిక స్వరూపాలను గురించి, అల్ప ఉపాధి గూర్చి ఏమి అర్థం చేసుకున్నారో చెప్తారు.
- శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాల గురించి వ్యాఖ్యానిస్తారు.
- భారతదేశ వాతావరణంపై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావం ఏ విధంగా వుంటుందో అని దానిపై తన అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తారు.
- 317 లోని సమాచార హక్కు చట్టంలోని అంశాలు చదివి దానిపై వ్యాఖ్యానిస్తారు.
- 309 లోని ఆడవాళ్ళు ఏకమైతే అను అంశాన్ని చదివి దానిపై వ్యాఖ్యానిస్తారు.
- రెండు అగ్రరాజ్యాల మధ్య పోటీతో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏ విధంగా ప్రభావితమౌతాయో తమ సొంత మాటల్లో వ్యక్తీకరిస్తారు.
- సరళీకృత ఆర్థిక విధానాన్ని చదివి దానిపై తన అభిప్రాయాన్ని చెప్తారు.
- రాజ్యాంగంలో మౌలిక సూత్రాలు వుంటాయి అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పువస్తుంది. దీనితో మీరు ఏకీభవిస్తారా? అభిప్రాయం చెప్తారు.
- 130వ పేజీలోని ప్రపంచీకరణ గురించి చదివి ఫలితాలు ఊహిస్తారు.

**3. సమాచార నైపుణ్యాలు :–**

- వివిధ వర్గాల ప్రజలు, అభివృద్ధి లక్ష్యాలు పట్టిక చదివి దానిని పూర్తిచేస్తారు.
- వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల వారీగా స్థూల జాతీయోత్పత్తి విశ్లేషిస్తారు.
- భారతదేశంలో వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల వివరాలను విశ్లేషిస్తారు.

- 45 పేజీలోని క్లైమోగ్రాఫ్‌లను పరిశీలించి అట్లాసు సహాయంతో ఆ ప్రాంతాలు ఎక్కడ వున్నాయో విశ్లేషిస్తారు.
- భారతదేశ జనాభా పెరుగుదల, వివిద రాష్ట్రాలలో లింగ నిష్పత్తులను విశ్లేషిస్తారు.
- ప్రజల వలసలను విశ్లేషిస్తారు.
- వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తారు.

**4. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన :-**

- సమాచార హక్కు చట్టం - ప్రభుత్వ పనితీరు - పర్యవేక్షణలపై ప్రశ్నిస్తారు.
- భోపాల్ గ్యాస్ దుర్ఘటన మానవ తప్పిద విపత్తులపై దాని గురించి ప్రశ్నిస్తారు.
- మనదేశంలో సామాజిక-ఆర్థిక మార్పులు తీసుకురావటానికి సూచనలిస్తారు.
- ప్రస్తుత ఎన్నికల విధానం గూర్చి ఫలితాలను గూర్చి ఊహిస్తారు.
- ప్రపంచ యుద్ధాల వల్ల నష్టాలను తెలుసుకొని నివారణకు సూచనలిస్తారు.
- ఆధునిక కాలంలో ఏర్పడే పర్యావరణ సమస్యలకు కారణాలు ఊహిస్తారు. పర్యావరణ సమస్యలకు కారణాలు సూచిస్తారు.
- ప్రకృతి వైపరీత్యాలు గురించి ప్రశ్నిస్తారు.
- ప్రపంచీకరణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. యిప్పటి నుంచి ఇరవై ఏళ్ళలో ఎలా వుంటుందో ఊహించి కారణాలను తెల్పుతారు.

**5. పట నైపుణ్యాలు :-**

- సామాజిక ఉద్యమాలు జరిగిన ప్రదేశాలను ప్రపంచపటంలో గుర్తిస్తారు.
- ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్న దేశాలను ప్రపంచ పటంలో గుర్తిస్తారు.
- పేజీ నెం.3 లోని భారతదేశ ప్రమాణిక రేఖాంశం పటాన్ని చదివి, విశ్లేషిస్తారు.
- భారతదేశ పటంలో మైదానాలు, పీఠభూములు, పర్వతాలకు రంగులను గుర్తిస్తారు.
- పేజీ నెం.23లో మానవాభివృద్ధి తీరు తెన్నులను పటం చూసి విశ్లేషిస్తాడు.
- భారతదేశం పటం ఆధారంగా నదులు, నీటి వనరులు సగటు ఉష్ణోగ్రత ప్రాంతాలను గుర్తిస్తారు.
- పేజీ నెం.71 ప్రపంచ పటం ఆధారంగా మిగిలిన పటాలకు దానికి వున్న తేడాను విశ్లేషిస్తారు.

**నోట్ :** ఒక సంవత్సర కాలంలో ఈ పాఠ్య పుస్తక బోధన ద్వారా మనం పిల్లలో ఆశించే సామర్థ్యాలు, వైఖరులు, జ్ఞానం రాయాలి. దీని కోసం ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం మొత్తం చదివి పాఠ్యాంశాలను అవగాహన చేసుకోవాలి. ఒక మంచి పౌరునికి ఉండాల్సిన లక్షణాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆశించే సామర్థ్యాలను రాయాలి.

**6. ప్రశంస, సున్నితత్వం :-**

- ప్రాథమిక హక్కుల గురించి వివరించి వాటిని పాటిస్తారు.
- అడవుల, జంతువుల సంరక్షణకు చెందిన పోస్టర్లను తయారుచేస్తారు.
- ప్రపంచీకరణ గూర్చి కరపత్రం తయారు చేస్తారు.
- ప్రజలను చైతన్యం చేయడానికి కొన్ని నినాదాలు వ్రాస్తారు.
- భూగర్భజలాలు అందరికీ చెందిన వనరులు–నీటి పొదుపు గూర్చి పోస్టర్లు తయారు చేస్తారు.
- వ్యవసాయ రంగంలో రైతు పాత్ర గురించి ప్రశంసిస్తారు.
- ప్రమాదాలు జరిగినపుడు తమకు చేతనైన సహాయం చేస్తారు.

**5) వార్షిక ప్రణాళిక (నెల మరియు యూనిట్ వారీగా) – 10వ తరగతి**

| Month | పాఠము | పీరియడ్ల సంఖ్య | బోధనావనరులు సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|
| జూన్ | – భౌగోళిక స్వరూపాలు<br>– అభివృద్ధి భావనలు | 8<br>4 | భారతదేశ పటం<br>గ్లోబు–నమూనా<br>ప్రపంచ పటం<br>అట్లాసు, అంతర్జాలం<br>అర్థశాస్త్రం Inter | ప్రకృతిని కాపాడుట, మృత్తికాసంరక్షణ, చెట్లు పెంచుట మొ॥వాటిపై వక్తృత్వం<br>పర్వతాల రకాల నమూనాల ప్రదర్శన |
| జులై | – అభివృద్ధి భావనలు<br>– ఉత్పత్తి ఉపాధి<br>– ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900–50 | 2<br>6<br>12 | ప్రపంచ పటం<br>యూరప్ పటం<br>Inter అర్థశాస్త్రం<br>యూరోపియన్ చరిత్ర degree | వివిధ వృత్తులకు సంబంధించిన చిత్రలేఖన పోటీలు.<br>ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం CCE వ్యాసరచన. |
| ఆగష్టు | ప్రపంచ యుద్ధాలమధ్య ప్రపంచం 1900–50<br>భారతదేశ శీతోష్ణస్థితి | 10<br>12 | భారతదేశ పటం<br>ప్రపంచ పటం<br>చరిత్ర (Inter&degree)<br>Internet, అట్లాసు | ప్రపంచయుద్ధాల మధ్య ప్రపంచం – సెమినార్ |
| సెప్టెంబర్ | – భారతదేశ నదులు–నీటి వనరులు<br>– వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు | 10<br>12 | భారతదేశ పటం<br>ఆసియా పటం<br>చరిత్ర పుస్తకములు<br>Internet, అట్లాసు | అడవుల సంరక్షణ, నీటి పొదుపు, జంతు సంరక్షణ చర్చా కార్యక్రమాలు |

| Month | పాఠము | పీరియడ్ల సంఖ్య | బోధనావనరులు సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|
| అక్టోబర్ | -భారతదేశ జాతీయోద్యమం దేశవిభజన, స్వాతంత్ర్యం 1939-47 | 8<br><br>7 | భారతదేశ పటం Internet, Indian Hisotry Degree, అట్లాసు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు | భారత జాతీయ నాయకుల జీవిత చరిత్రలు-కథా కథనం. ప్రపంచ జనాభా దినోత్సవం - సెమినార్ |
| నవంబర్ | - ప్రజలు-నివాస ప్రాంతాలు<br>- ప్రజలు-వలసలు<br>- రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థ<br>- స్వతంత్ర భారత<br>- రాజ్యాంగ నిర్మాణం | 6<br>7<br><br>4<br><br>6 | ప్రపంచ పటం ఆం.ప్ర. పటం రాజనీతి శాస్త్రం పుస్తకములు Intenet అట్లాసు Constitution పుస్తకము | గృహ నమూనాలు విద్యార్థుల ప్రదర్శన. స్వతంత్ర భారత రాజ్యాంగంపై క్విజ్. |
| డిసెంబర్ | - ప్రపంచీకరణ<br>- ఆహార భద్రత<br>- స్వతంత్ర భారతదేశం<br>- సమానత సుస్థిర<br>- అభివృద్ధి | 3<br>3<br>6<br><br>4 | Indian History, Inter అర్థశాస్త్రం, భారతదేశ పటం, ప్రపంచ పటం, Internet Atlas | ప్రపంచీకరణ } ఆహార భద్రత } Seminar<br>స్వతంత్ర భారత దేశంపై క్విజ్ |
| జనవరి | - రాజకీయ ధోరణుల ఆవిర్భావం<br>- ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం | 7<br><br>7 | ప్రపంచ చరిత్ర ప్రపంచ పటం Internet అట్లాస్ | వివిధ పార్టీల నినాదాలు ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం యొక్క స్థితిని గూర్చి సాంస్కృతిక కార్యక్రమం. |
| ఫిబ్రవరి | - సమకాలీన సామాజిక ఉద్యమాలు<br>- పౌరులు ప్రభుత్వం | 6<br><br>5<br><br>155 | Civics Inter Books World History విభిన్న రాజనీతి శాస్త్ర వేత్తల జీవిత చరిత్రలు | ప్రభుత్వాల గూర్చి, పౌరుల బాధ్యతలు గూర్చి విషయనిపుణులచే ఉపన్యాసాలు |

**6) వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుల ప్రతిస్పందన (నెలకొకసారి రాయాలి)**

**7) ప్రధానోపాధ్యాయుడు సలహాలు, సూచనలు (2 నెలలకొకసారి రాయాలి)**

(వార్షిక ప్రణాళికను ఉపాధ్యాయులు వేసవి సెలవులలోనే రాసుకోవాలి. పాఠ్యపుస్తకాలు, రిఫరెన్సు పుస్తకాలు చదివి, మంచి అవగాహనతో Plan రాయాలి. పాఠశాల ప్రారంభరోజునే ఈ Plan లను ప్రతి ఉపాధ్యాయుడు హెడ్‌మాస్టర్‌కు సమర్పించాలి. హెడ్‌మాస్టర్ చూసి తన సూచనలను రాయాలి.)

## II. యూనిట్ / పాఠ్య (lesson) ప్రణాళిక :

ఏమి బోధించాలి? ఎలా బోధించాలి? ఎటువంటి అభ్యసన కృత్యాలు ఇవ్వాలి? పిల్లల్ని ఏవిధంగా అభ్యసనంలో భాగస్వాములను చేయాలి? ఏమి కొత్త విషయాలు చెప్పాలి? అనేవి ఉపాధ్యాయుడు ముందు ఆలోచించి ప్రణాళిక తయారు చేసుకోవాలి. కావున, ప్రణాళిక సులభతరంగా, ఆచరణయోగ్యంగా, ఆలోచించేవిధంగా ఉండటానికి ఒక కొత్త ఫార్మాట్ తయారుచేయడమైనది. ఈ ప్రణాళిక రెండింటికి కలిపి అనగా యూనిట్ మరియు పీరియడ్ ప్లాన్‌లను కలిగి ఉంటుంది. ఈ ప్రణాళికలోని సోపానాలు ఈకిందివిధంగా ఉంటాయి. అన్ని సబ్జక్టులకు ఇదే ఫార్మాట్‌ను ఉపయోగించాలి.

**యూనిట్ / పాఠ్య (lesson) ప్రణాళికలోని సోపానాలు :**

1. యూనిట్/పాఠం పేరు :
2. తరగతి :
3. యూనిట్‌కు కేటాయించిన మొత్తం పీరియడ్ల సంఖ్య :
4. సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :
5. పీరియడ్ వారీగా భావనలు, బోధనాభ్యసన అంశాలు మరియు విధానాలు :

| పీరియడ్ సంఖ్య (Periods) | బోధించాల్సిన అంశం/భావనలు (Teaching item/ concepts) | ఋబోధనా వ్యూహాలు/అభ్యసనా అనుభవాలు (Teaching learning strategies/learning experiences) (Steps) | బోధనాభ్యసన సామగ్రి (Resources for teaching [TLM]) | విద్యార్థుల అవగాహన పరిశీలన (CCE) |
|---|---|---|---|---|
| 1<br>2<br>3 | | | | |

6. టీచర్స్ నోట్స్ – Teacher's Notes : (బోధనాంశాలు మరియు విధానాలపై ఉపాధ్యాయుడు అదనంగా సేకరించుకోవాల్సిన సమాచారం. అనగా రిఫరెన్సు పుస్తకాలు, మ్యాగజైనులు, జర్నల్స్ నుండి అదనపు సమాచారం, మరికొన్ని ఆలోచింపజేసే ప్రశ్నలు (HOT), కృత్యాలు, కథలు, హాస్య సంఘటనలు–వంటివి.
7. ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు :

### పాఠ్యప్రణాళికలోని సోపానాలపై వివరణ

**సాధించాల్సిన విద్యా ప్రమాణాలు :** యూనిట్/మొత్తం పాఠంను ముందే ఒకసారి పూర్తిగా చదివి అవగాహన చేసుకొని ఆ పాఠం ద్వారా సాధించే సామర్థ్యాలను విద్యాప్రమాణాల వారీగా రాయాలి. విద్యా ప్రమాణాల గురించి పాఠ్యపుస్తకాలలో కూడా వివరణ ఇవ్వడం జరిగింది. పాఠం చివరలో ఉన్న అభ్యాసాలు కూడా విద్యా ప్రమాణాల ఆధారంగానే ఉన్నాయి. కావున, ఉపాధ్యాయులు చదివి, ఈ విద్యా ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలి. ఇవి ముందే రాయడం వల్ల ఇవి సాధించడానికి ఎలాంటి బోధనాభ్యసన ప్రక్రియలను మరియు వనరులను వినియోగించాలో ఉపాధ్యాయునికి ఒక అవగాహన కలుగుతుంది.

**పీరియడ్ వారీగా భావనలు, బోధనాభ్యసన అంశాలు మరియు విధానాలు :**

**భావనలు / అంశాలు (concepts / areas) :**

ప్రతి పాఠంలో కొన్ని ముఖ్యమైన భావనలు ఉంటాయి. భాషేతర సబ్జక్టులలో వీటిని ముఖ్యంగా పాఠంలో శీర్షికలు (side headings) గా చూపడం జరిగింది. ఇవేకాకుండా ఈ భావనలు ఒక్కోసారి పాఠంలో అంతర్లీనంగా ఉంటాయి. ఉపాధ్యాయుడు వీటిని గుర్తించి ఈ భావనలను పీరియడ్ల వారీగా ప్రణాళిక చేసుకోవాలి. ఈ భావనలకు సంబంధించిన సమాచారాన్ని ఉపయుక్త గ్రంథావళి చదవడం ద్వారా సేకరించి మంచి సమాచారాన్ని పిల్లలకు ఇవ్వడానికి ప్రయత్నించాలి. ఈ అదనపు సమాచారాన్ని టీచర్స్ నోట్స్ కింద ప్రణాళికలో రాసుకోవాలి.

**బోధనాభ్యసన విధానాలు, బోధనావ్యూహాలు :**

బోధనా వ్యూహాలు ప్రతి సబ్జక్టుకు వివిధ రకాలుగా ఉంటాయి. నేర్చుకోవడం అనేది కేవలం వినడం ద్వారా, చదవడం ద్వారానే కాకుండా, ఇతర పద్ధతులు అంటే చర్చలు (dialogues and discussions), కృత్యాలు (activities), ప్రాజెక్టులు (projects), ప్రశ్నించడం (questioning), పరిశీలన (observation), అన్వేషణ (exploration), కనుగొనడం (discovery), విశ్లేషణ (analysis), సంశ్లేషణ (synthesis), మూల్యాంకనం (evaluation) మొ॥ వాటి ద్వారా కూడా జరుగుతుంది.

బోధనాభ్యసన విధానాలు ముఖ్యంగా కాన్సెప్ట్ మ్యాపింగ్ (concept mapping), ప్రశ్నలు మరియు చర్చ (questions and discussions), చదవడం మరియు ప్రతిస్పందించడం (reading and reflection), పదజాలంపై చర్చ (discussion on vocabulary), పటాలు (mapping activity), క్షేత్ర సందర్శన (field visit), కేస్ స్టడీ (case study), జట్టుపని–ప్రదర్శన మరియు చర్చ (group work, presentation and discussion), ప్రశ్నించడం మరియు వాదనలు (questioning and arguments), పరిస్థితి విశ్లేషణ మరియు ప్రతిస్పందన (situation analysis and reflection), సమాచార సేకరణ–విశ్లేషణ మరియు ప్రదర్శన (information collection, analysis and presentation). ప్రాజెక్టు పనులు (project works), KWL technique - Waht I know ? What additionally I want to know? and What I learnt? (prior knowledge, knowledge to be acquired through lesson transactions and knowledge gained finally).

**బోధనా వనరులు మరియు సామగ్రి (Resources for teaching [TLM]) :**

ప్రతి ఉపాధ్యాయుడు బోధించాల్సిన యూనిట్/పాఠానికి కావలసిన వనరులను ముందే సిద్ధం చేసుకోవాలి. వనరులు అనగా ఉపయుక్త గ్రంథావళి (reference books). ఉపాధ్యాయుల కరదీపికలు, చార్టులు, మ్యాప్‌లు, గ్లోబు, అట్లాస్, ప్రయోగాలకు సంబంధించిన సామగ్రి, బోధనలో ఉపయోగించే సామగ్రి, నిఘంటువులు, సి.డి.లు/వీడియోలు, మ్యాగజైన్స్, కంపాస్ బాక్సు, కిట్స్, మోడల్స్, మైక్రోస్కోప్, ఆయా రంగాలలో నిపుణులైన వ్యక్తుల సేవల వినియోగం, దినపత్రికల క్లిప్పింగ్స్, టీచర్స్ నోట్స్ మొదలగునవి. ఉపాధ్యాయులు ఇంకనూ ఆలోచించి బోధించే విషయాన్ని అనుసరించి తగిన బోధనా వనరులను సొంతంగా తయారుచేసుకోవాలి. బోధన ఆసక్తికరంగా ఉండాలంటే పిల్లలు అభ్యసనంలో పాల్గొనాలంటే ఉపాధ్యాయుడు ముందే ఆలోచించి తగిన వనరులు ఉపయోగించి ఆసక్తికరంగా బోధించుటకు ప్రయత్నించాలి.

**టీచర్స్ నోట్స్ :**

**పాఠ్యపుస్తకంలో ఉన్న సమాచారాన్ని టీచర్స్ నోట్స్ కింద రాయకూడదు**

- ఈ ప్రణాళికకు ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఒక పెద్ద నోట్‌బుక్ పెట్టుకోవాలి. ప్రతి యూనిట్/పాఠానికి దాదాపు 20 పేజీల వరకు వదిలేయాలి. ప్రతి ఉపాధ్యాయుడు సొంతంగా తయారై ఆ పాఠానికి సంబంధించిన బోధనాంశాలు / భావనలపై సమాచారం అనగా ఆ అంశాలకు సంబంధించిన అదనపు సమాచారం, కొత్త ఉదాహరణలు, ఆలోచింపజేసే ప్రశ్నలు, అదనపు కృత్యాలు, సంబంధించిన కథలు, సంఘటనలు మొదలగునవి సేకరించి అనగా రెఫరెన్స్ పుస్తకాలు మరియు మ్యాగజైన్లు, వార్తాపత్రికల నుంచి సేకరించి టీచర్స్ నోట్స్ కింద రాసుకోవాలి. ప్రతి సంవత్సరం కొత్త విషయాలు ఈ టీచర్స్ నోట్స్‌కు చేర్చాలి. దీనికి ఎక్కువ పేజీలు కేటాయించాలి. ఒక ఉపాధ్యాయుని యొక్క వృత్తిపరమైన తయారీ ఈ టీచర్స్ నోట్స్ పరిశీలిస్తే తెలిసిపోతుంది. పాఠ్యపుస్తకంలో ఉన్న సమాచారాన్ని మాత్రం ఈ టీచర్స్ నోట్స్ కింద రాయకూడదు. కేవలం అదనపు సమాచారం మాత్రమే ఉదాహరణలు, కృత్యాలు, ఆలోచింపజేసే ప్రశ్నలు మొదలగునవి రాయాలి.

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు :**

- ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు అంటే పాఠం ఏరకంగా జరిగింది? పిల్లలు ఏమి నేర్చుకున్నారు? ఏ పద్ధతి నేర్చుకోవడానికి బాగా ఉపయోగపడింది? ఏఏ పిల్లలు సృజనాత్మకంగా జవాబులు చెప్పారు? మంచిగా జరిగిన తరగతులు, జరగని తరగతులు, కారణాలు, మంచిగా అనిపించిన అంశాలు, విజయవంతమైన వ్యూహాలు మొదలగునవి మరియు తన అనుభవాలను ఉపాధ్యాయుడు ఇక్కడ రాయాలి.

**ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుడు ఈ పాఠ్య ప్రణాళికలను మరియు వార్షిక ప్రణాళికలను తయారుచేసుకోవాలా?**

ప్రతి సంవత్సరానికి మరియు యూనిట్/పాఠాలకు ప్రణాళికలను రాయవలసిన అవసరం లేదు. ఒకసారి రాసుకున్న తరవాత పుస్తకాలు మారనంత వరకు వాటినే కొనసాగించవచ్చు. కానీ ప్రతి సోపానం కింద అదనపు సమాచారాన్ని అనగా బోధనాభ్యసన ప్రక్రియలు, వనరులు, టీచర్స్ నోట్స్, ప్రతిస్పందనలు అదనంగా అవసరమైనది మెరుగుకోసం ప్రతి సంవత్సరం రాసుకోవాలి.

- ప్రతి యూనిట్‌కు, ప్రతి సంవత్సరానికి టీచర్స్ నోట్స్ కింద మరియు ఉపాధ్యాయుని ప్రతిస్పందనల కింద ఉపాధ్యాయుడు రాసుకోవాలి. ఈ ప్రణాళిక కొన్ని సంవత్సరాల వరకు పనిచేస్తుంది. కొత్త విషయాలను ఎప్పటికప్పుడు వివిధ పుస్తకాలు చదివి టీచర్స్ నోట్స్ కింద రాసుకోవాలి.
- ముఖ్యంగా టీచర్స్ నోట్స్ కింద ప్రతి ఉపాధ్యాయుడు ఆధార మరియు ఉపయుక్త గ్రంథాలు, మ్యాగజైన్లు, దినపత్రికలు, ఉపాధ్యాయ కరదీపికలు చదివి, అదనపు సమాచారాన్ని, పిల్లలను ఆలోచింపజేసే ప్రశ్నలు, పజిల్స్, కృత్యాలు, ఉదాహరణలు, ఆలోచింపజేసే కేస్‌స్టడీలు, టీచర్స్ నోట్స్ కింద ప్రతి సంవత్సరం రాయాలి. వీటిని బోధనలో ఉపయోగించడం ద్వారా బోధనాభ్యసనం ఆసక్తికరంగా ఉంటుంది. పిల్లలు ఆలోచించడం మరియు వారి భాగస్వామ్యం పెరుగుతుంది. కావున ప్రతి టీచరు ప్రతిరోజు బోధనకు ఉపయోగపడే ఉపయుక్త గ్రంథావళి మరియు మ్యాగజైన్లను చదవడం అలవాటు చేసుకోవాలి. ఉపాధ్యాయ

వృత్తిపరమైన నైపుణ్యాలకు మరియు పిల్లలకు న్యాయం చేయాలంటే ఇది తప్పనిసరి. చదవడం ఆగిపోతే చదివే అలవాటు లేకపోతే వృత్తిలో స్తబ్ధత చోటు చేసుకుంటుంది. దీనివల్ల చెప్పేవారికి, వినేవారికి అనాసక్తి ఏర్పడుతుంది. కావున పుస్తక పఠనం, ప్రతిస్పందించడం, చర్చించడం, అనేవి వృత్తిపరమైన అభివృద్ధికి మూలాధారాలు. ఇవి లేకుండా మనం బోధించేది ఉండదు, పిల్లలు నేర్చుకునేదీ ఉండదు.

## పాఠ్య ప్రణాళిక - నమూనా

**1. పాఠం పేరు :** భారతదేశ భౌగోళిక స్వరూపాలు

**2. తరగతి :** 10వ

**3. పీరియడ్‌ల సంఖ్య :** 8

**4. పాఠం లక్ష్యాలు/సామర్థ్యాలు :**

**ఎ) విషయ అవగాహన :-**

1) భారతదేశ ఉనికిని అక్షాంశ రేఖాంశాల ఆధారంగా వివరిస్తారు.

2) శీతోష్ణస్థితిలోని వైవిధ్యతలను, వివరిస్తారు.

3) భారతదేశ భౌగోళిక స్వరూపాలను వర్గీకరిస్తారు.

4) ద్వీపానికి-ద్వీపకల్పానికి మధ్య తేడాలను చెబుతారు.

5) ప్రామాణిక కాల భావనని వివరిస్తారు.

6) అంగారా, గోండ్వానా భూములను గురించి వివరిస్తారు.

7) పీఠభూమికి, మైదానానికి భేదాన్ని తెలుపుతారు.

8) ఎడారులు ఎలా ఏర్పడతాయో తెలుపుతారు.

9) మైదానాల, పీఠభూముల రకాలను వర్గీకరిస్తారు.

**బి) పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించుట :-**

1) పేజీ నెం.5 లోని హిమాలయాలు అంశం చదివి దానిపై వ్యాఖ్యానిస్తారు.

2) ద్వీపకల్ప పీఠభూమిలోని ఛోటానాగపూర్ నందు ఖనిజ వనరులు అభివృద్ధి చెందటంపై వ్యాఖ్యానిస్తారు.

**సి) సమాచార నైపుణ్యములు :-**

1) హిమాలయాలలోని విభిన్న వృక్షజాలం గూర్చి సమాచారం సేకరించి పట్టికలో నమోదు చేసి విశ్లేషణ చేస్తారు.

2) వివిధ రకాల హిమాలయ జీవుల వివరాలు సేకరిస్తారు.

3) భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో సూర్యోదయ సూర్యాస్తమయములను గుర్తించి పట్టిక రూపంలో వ్రాసి, విశ్లేషిస్తారు.

**డి) సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించుట :-**

1) తుఫానుల తాకిడిని తీరప్రాంతాలు ఎదుర్కొనే సమస్యలపై స్పందిస్తారు, పరిష్కారాలను సూచిస్తారు.

2) చెరువులు కనుమరుగవటంపై ప్రతిస్పందిస్తారు, నివారణా చర్యలను సూచిస్తారు.

**ఇ) పటనైపుణ్యాలు :-**

1) భారతదేశ భౌతిక పటంలో డెల్టాలను గుర్తిస్తారు.

2) పర్వత నమూనాలు తయారు చేస్తారు.

3) భారతదేశ పటంలో పర్వతాలు, పీఠభూములు, మైదానాలు గుర్తించి వాటికి రంగులు వేస్తారు.

4) బ్రహ్మపుత్రానదీ మార్గాన్ని గుర్తిస్తారు.

**ఎఫ్) ప్రశంస, సున్నితత్వం :-**

1) అడవుల ప్రయోజనాలను తెలుపుతారు.

2) వన మహోత్సవాన్ని అందరితో కలిసి నిర్వహిస్తారు.

3) తీర ప్రాంత ప్రజల జీవన విధానం, అంతర్గత ప్రాంత జీవన విధానం, ఎడారి ప్రజల జీవన విధానం, దీవుల ప్రజల జీవన విధానాలపై స్పందించి సహాయ సహకారాలను అందిస్తారు.

## 5. పీరియడ్ వారీగా భావనలు, బోధనాభ్యసన అంశాలు మరియు విధానాలు

| పీరియడ్ | భావనలు/ బోధనాంశం | బోధనావ్యూహాలు,పద్ధతులు అభ్యసన అనుభవాలు | TLM/ వనరులు | పిల్లల అవగాహన-పరిశీలన |
|---|---|---|---|---|
| 1వ | ఉనికి, భూగర్భ నేపథ్యం | 1) మైండ్ మ్యాపిగ్<br>2) పదజాలంపై చర్చ<br>3) చదువుట ప్రతిస్పం-దించుట.<br>4) ప్రశ్నలు మరియు చర్చ. | 1) గ్లోబు<br>2) అట్లాసు<br>3) భారతదేశ పటం<br>4) సూర్యోదయ సూర్యాస్తమయాల పేపర్ కట్టింగ్స్ | 1) ఉనికి అంటే ఏమిటి?<br>2) భారతదేశ భూభాగం ఎలా ఏర్పడింది? దీని ఆధారంగా భూగర్భ నేపథ్యం |
| 2వ | భౌగోళిక స్వరూపాలు హిమాలయాలు | 1) నిన్నటి పాఠంపై ప్రశ్నలు<br>2) చదువుట ప్రతిస్పం-దించుట<br>3) విశ్లేషణ | 1) భారతదేశ పటం<br>2) హిమాలయాలలోని శిఖరాల ఎత్తుల గ్రాఫ్.<br>3) వృక్షజాల సమా-చారం పట్టిక | 1) హిమాలయాలలోని ముఖ్య శిఖరాలు గుర్తించటం.<br>2) ఇతర పర్వతాలు పటంలో గుర్తించుట.<br>3) హిమాలయాలు లేకపోతే ఏం జరుగుతుంది ప్రతిస్పందన |
| 3వ | గంగాసింధుమైదానం | 1) నిన్నటి పాఠంపై ప్రశ్నలు<br>2) చదువుట ప్రతిస్పం-దించుట. | 1) భారతదేశ పటం.<br>2) ఔట్‌లైన్ మ్యాప్<br>3) మైదానాలలోని భేదాల పట్టిక. | 1) మనదేశంలోని మైదానాలలోని రకాల వర్గీకరణ<br>2) గంగా మైదానంలో నదులు ఉపనదుల పరిశీలన.<br>3) ఉపరితల వ్యత్యాసాల ఆధారంగా మైదానాలు. |
| 4వ | ద్వీపకల్ప పీఠభూమి | 1) నిన్నటి పాఠం మీద ప్రశ్నలు<br>2) విషయ అవగాహన<br>3) చదువుట, ప్రతిస్పం-దించుట.<br>4) సమాచార సేకరణ | 1) భారతదేశ పటం<br>2) పీఠభూమికి చెందిన చిత్రపటాలు<br>3) ఔట్‌లైన్ మ్యాప్<br>4) తూర్పు, పశ్చిమ కనుమల కొండల పటం. | 1) ద్వీపకల్ప పీఠభూమి వర్గీకరణ<br>2) ద్వీపకల్ప నదుల వర్గీకరణ<br>3) విభిన్న పీఠభూములు పటంలో గుర్తించడం<br>4) పీఠభూముల పై చర్చ |

| పీరియడ్ | భావనలు/ బోధనాంశం | బోధనావ్యూహాలు,పద్ధతులు అభ్యసన అనుభవాలు | TLM/ వనరులు | పిల్లల అవగాహన- పరిశీలన |
|---|---|---|---|---|
| 5వ | థార్ ఎడారి తీరమైదానాలు దీవులు | 1) పునశ్చరణ 2) విషయ అవగాహన 3) విషయ విశ్లేషణ 4) చదవడం-ప్రతిస్పం-దించుట. | 1) భారతదేశ పటం 2) ఎడారులు, దీవులకు సంబంధించిన చిత్ర పటాల సేకరణ 3) ఎడారి జీవుల చిత్రాలు 4) దీవులలోని పక్షుల చిత్రాలు. | 1) ఎడారులు ఏర్పడటానికి కారణాలు చెప్పటం. 2) ఎడారులలో ఉన్న వృక్షజాలం తీర ప్రాంతా-లలోని వృక్షాల తేడా-చర్చ. 3) భారతదేశంలో తీర ప్రాంతాలకు చెందిన వివిధ పేర్లకు చెందిన సమాచార సేకరణ. |
| 6వ | కీలక పదాలు | 1) ప్రశ్నలు-చర్చ | - | - |
| 7వ | అభ్యసనాన్ని మెరుగు పరుచుకోండి. | 1) పూర్తి తరగతికి చర్చ 2) ప్రాజెక్టుపని | - | - సమాచార విశ్లేషణ నైపుణ్యాలను పొందటం. |
| 8వ | అభ్యసనాన్ని మెరుగు పరచుకొనుట | 1) పూర్తి తరగతిలో చర్చ 2) ప్రాజెక్టుపని | 1) భారతదేశ పటం | - పటాన్ని పరిశీలించి వివరాలు చెప్పడం. |

**6. ఉపాధ్యాయుని నోట్సు** : (ఉపాధ్యాయులు అదనంగా సేకరించుకోవలసిన సమాచారం, కృత్యాలు) :

1) భౌగోళిక స్వరూపం, 2) హిమాలయాలు, 3) గంగా, సింధూ నదీ మైదానాలు, 4) ద్వీపకల్ప పీఠభూమి, 5) ఎడారులు, 6) అట్లాస్, 7) మరికొన్ని ఆలోచింపజేసే ప్రశ్నలు, 8) సునామీలు-చిత్రాలు, 9) ప్రాజెక్టు పనులకు కావలసిన సమాచారం, కథలు, హాస్య సంఘటనలు మొదలైనవి.

**7. ఉపాధ్యాయుని ప్రతిస్పందన :** (బోధనలో తన అంచనాలు, ఎదురైన అనుభవాలు, కృత్యాలు సఫలం/విఫలం అయిన వివరాలు, మొదలైన అంశాలపై స్వీయ మూల్యాంకనం రాయాలి).

# 6 ఉపాధ్యాయుని సంసిద్ధత

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ వ్యవస్థ పునర్నిర్మాణం జరగాలి. కేవలం ఉపాధ్యాయుడు ఇతరులు రూపొందించిన విద్యా ప్రణాళిక, సిలబస్‌ను ఆచరణలో పెట్టే వ్యక్తికాదు. విద్యాప్రణాళిక, సామాగ్రికి సంబంధించి నిర్ణయం తీసుకోగలిగే వ్యక్తులుగా ఉపాధ్యాయులను గుర్తించాలి. విద్యార్థి లోకానికి, విస్తృత విద్యాప్రణాళికా లక్ష్యాలకు మధ్య ఉన్న అంతరాలను పూడ్చటానికి వీరు కృషి చేయాల్సివుంది. కార్యక్షేత్రంలో తుది నిర్ణయం తీసుకొనే సాధికారత వీరికే ఉంది.

సాంఘికశాస్త్ర విద్యలో నిర్ణయాలు చేయటంలో, అవకాశాల కల్పనలో ఉపాధ్యాయుల సాధికారత కీలకమైనది. దీనికి నిర్మాణాత్మక మార్పులతో పాటు ఉపాధ్యాయుల సంసిద్ధత కూడా అవసరం. నిర్ధారిత సమయంలో ఏం చెప్పాలి? ఎలా బోధించాలి? ఏ సామాగ్రి ఉపయోగించాలి? అనే అంశాలలో ఉపాధ్యాయులు స్వతంత్రులై ఉండాలి. అదేవిధంగా ఫలితాలకు కూడా వారు జవాబుదారీతనం వహించాల్సి ఉంటుంది.

**ఉపాధ్యాయుల తయారీలో ఈ కింది అంశాలు చోటు చేసుకోవాలి**

- సాంఘిక శాస్త్రంను ఎందుకు బోధిస్తున్నాం, పిల్లలో ఏ ఏ సామర్థ్యాలు రావాలి.
- బోధనకు అవసరమైన వార్షిక, పాఠ్య ప్రణాళికలను ఉపాధ్యాయులు ముందుగానే తయారుచేసుకోవాలి.
- సాంఘిక శాస్త్రాల బోధనా ఉపగమం (Approach), బోధనా పద్ధతులు, విభిన్న సామగ్రి, తరగతి గదిలో అనుసరించాల్సిన బోధనావిధానాలు, వ్యూహాలపై ఆలోచించి, తగిన రిఫరెన్సు పుస్తకాలు చదివి నోట్స్ తయారుచేసుకోవడం.
- సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు అవసరమైన, ఉపయుక్త గ్రంథాలు, పాఠ్యపుస్తకాలు, గ్లోబు, మ్యాప్, అట్లాస్ వంటి సామగ్రి, పిల్లలకు చేపట్టవలసిన కృత్యాలు, వాటికి తగిన బోధనాభ్యసన సామాగ్రి మొదలగునవి ముందుగానే సిద్ధం చేసుకోవాలి.
- వెబ్‌సైట్లను వీక్షించి, వివిధ అంశాలపై సమగ్ర అవగాహనను పెంపొందించుకోవాలి.
- ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సమానత్వం మొదలగు అంశాలను అవగాహనపరచుటకై తరగతి గదిలో చేపట్టవలసిన చర్చలు, కృత్యాలపై ఉపాధ్యాయులకు అవగాహన ఉండాలి.
- విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం మాధ్యమిక తరగతులు బోధించే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సంబంధిత విషయంలో గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. వీలుకాని పక్షంలో ఉపాధ్యాయులకు తాము అభ్యసించని విషయాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

- వృత్తి పూర్వక శిక్షణలో కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ బోధన సాగాల్సిన అవసరముంది.
- సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులలో వృత్తి నైపుణ్యాలను పెంచడానికై విషయపరమైన నిపుణులతో కూడిన సంస్థలు / సంఘాలు ఏర్పాటు చేయాలి. సాంఘికశాస్త్ర బోధనోపాధ్యాయుల సంసిద్ధతకు / తయారీకి ప్రేరణ కల్పించడం, వృత్తిపర అభివృద్ధి వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.
- CCE, RTE-2009 లను దృష్టిలో ఉంచుకొని పై అంశాలన్నీ నిరంతరంగా కొనసాగాలి.

సాంఘికశాస్త్ర అభ్యసనలో ఉపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకమైనది. బోధన అంటే సమాచారం అందించడమే అని ఉపాధ్యాయుడు భావించరాదు. విద్యార్థులలో ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ బోధనా వ్యూహాలయిన ప్రశ్నించడం, చర్చించడం, బొమ్మలు, పటాలు గీయడం లాంటి ప్రక్రియలలో విద్యార్థులను పాల్గొనేలా చేయాలి. అప్పుడే విద్యార్థులు అభ్యసనా క్రమంలో ఎదురయ్యే సవాళ్ళను సృజనాత్మకంగా, నిశితంగా ఆలోచించి, ఎదుర్కొని, సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. వీటిని సాధించడానికి ఉపాధ్యాయుడు కింది అంశాలను పాటించాలి.

- ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం మొత్తాన్నీ కూలంకషంగా చదవాలి.
- పాఠ్యపుస్తక అధ్యాయాలను, అంశాలను విస్తృతమైన పరిధిలో చదివి అర్థం చేసుకోవాలి.
- బోధనాంశాన్ని పూర్తిగా చదివిన తరువాతనే తరగతిగదిలో బోధనకు పూనుకోవాలి. బోధనాభ్యసన ప్రక్రియలో ఏ సమకాలీన అంశాలపై ప్రశ్నించాలో ముందుగానే సిద్ధం చేసుకోవాలి.
- బోధనలో సందర్భానుసారంగా చిత్రాలు, ఉదాహరణలు, పట్టికలు, రెఫరెన్సు పుస్తకాలు, ఇంటర్ నెట్ మరియు యూ ట్యూబ్ లను ఉపయోగించాలి.
- అన్ని విద్యా ప్రమాణాలను చేరుస్తూ పాఠ్యప్రణాళిక మరియు యూనిట్ ప్రణాళికలను ముందుగానే తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి.
- బోధనాంశము, తరగతి పరిమాణము, విద్యార్థుల స్థాయిలకి అనుగుణంగా కృత్యాలను నిర్వహించాలి.
- సాధించాల్సిన సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని, తరగతిని నిర్వహించాలి.
- కాలాగుణంగా బోధనా పద్ధతులలో వస్తున్న మార్పులను గమనిస్తూ అభ్యసనా అవసరాలను గుర్తిస్తూ బోధనా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.
- విద్యార్థులను బట్టీ విధానాలకు దూరంగా ఉంచుతూ ప్రశ్నలకు జవాబులను తమంతట తామే ఆలోచించి చెప్పే విధానానికి ప్రాముఖ్యతనివ్వాలి.
- బోధనకు, విషయానికి సంబంధించిన రిఫరెన్సు పుస్తకాలను ఉపాధ్యాయుడు సేకరించుకొని చదవాలి.
- విద్యార్థుల అభ్యసన వికసించేవిధంగా ఉపాధ్యాయుడు తన సృజనాత్మకతను, అనుభవాన్ని ఉపయోగించాలి.
- విద్యార్థులను జట్లుగా విభజించి జట్లలో చర్చను నిర్వహించాలి.

♦ చర్చలలో ఎటువంటి కోపము, అసహనం, అణచివేతలను ప్రదర్శించకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో అందరికీ సమాన అవకాశాన్ని కల్పిస్తూ విద్యార్థుల అభిప్రాయాలను గౌరవిస్తూ నిర్వహించాలి.

♦ తరగతిగదిలో ప్రశ్నించేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించాలి.

♦ విద్యార్థుల నిత్యజీవిత అనుభవాలతో సంబంధం ఉండేటట్లు అనుసంధానం చేస్తూ కృత్యాలను, ప్రాజెక్టులను నిర్వహించాలి.

♦ జ్ఞాన సముపార్జనతో పాటు విద్యార్థులు వివిధ విలువలు, వైఖరులు, మంచి అలవాట్లు పెంపొందించుకునేటట్లు బోధన జరగాలి.

♦ అభ్యసనా ప్రక్రియలో విద్యార్థులందరికీ సమాన అవకాశాలను కల్పించాలి.

♦ ఉపాధ్యాయులు దృశ్య-శ్రవణ పరికరాలను (A.V.aids), వార్తాపత్రికల క్లిప్పింగ్స్, కరపత్రాలు, మ్యాగజైన్‌లను ఉపయోగించాలి.

♦ బోధన పాఠ్యపుస్తక విషయానికే పరిమితం కాకుండా, సంబంధించిన బయటి విషయాలను కూడా బోధించాలి.

♦ బోధనాభ్యసన ఉపకరణాలు, పటాలు, చార్టులు, నమూనాలను ముందుగానే తయారుచేసుకుని వాటిని తరగతిగదిలో ఫలవంతంగా వినియోగించాలి.

♦ వృత్తిపర అభివృద్ధికోసం శిక్షణా కార్యక్రమాలకు హాజరు కావాలి.

పై అంశాలను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు 3 దశల కొరకు ప్రధానంగా సంసిద్ధులు కావలసిన అవసరముంది.

1. బోధన కొరకు సంసిద్ధత
2. మూల్యాంకనం కొరకు సంసిద్ధత
3. విద్యార్థులను మూల్యాంకనంలో పాల్గొనుట (పరీక్షలకు) కొరకు సంసిద్ధత.

వీటిని గురించి వివరంగా చర్చిద్దాం.

### 1. బోధనకొరకు సంసిద్ధత :

బోధన కొరకు సంసిద్ధమగుటకు ఉపాధ్యాయులు ఈ క్రింది అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది.

- సంబంధిత పాఠాన్నే కాకుండా ఉపాధ్యాయులు మొత్తం పాఠ్యపుస్తకాన్ని చదివి, అవగాహన కల్గి ఉండాలి.
- సాధించాల్సిన విద్యాప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని వార్షిక ప్రణాళికను ముందుగానే రూపొందించుకోవటం.
- విద్యా ప్రమాణాల సాధనకు తగిన కృత్యాలతో కూడిన పాఠ్యప్రణాళికను తయారు చేయడం.
- పాఠ్యాంశాల బోధనకు అవసరమైన బోధనాసామగ్రిని గుర్తించటం, వాటిని సమకూర్చుకోవటం.

- కృత్యాల నిర్వహణకు అవసరమైన కృత్యపత్రాలు, బోధనా సామగ్రిని సిద్ధం చేసుకోవటం.
- బోధనకు అవసరమైన అదనపు సమాచారాన్ని ఇంటర్నెట్, రెఫరెన్సు పుస్తకాలు మొ॥వాటి నుండి సేకరించటం.
- బోధన సోపానాలను అనుసరించి తరగతి గదిలో అభ్యసన ప్రక్రియలను నిర్వహించటం.
- చర్చల సారాన్ని క్రోడీకరించి భావనలపై అవగాహన కల్పించటం.
- సమకాలీన అంశాలను జోడించి బోధన జరపడం.
- సహజ అభ్యసన వాతావరణంలో పాఠ్యబోధన జరపడం.
- అసైన్‌మెంట్లు లేదా ప్రాజెక్టుపని మొదలైనవి ఇంటిపనిగా యివ్వటం.
- అంతకు పూర్వం యిచ్చిన ఇంటిపని/ప్రాజెక్టు పనిని సమీక్షించడం. అవసరమైన సూచనలు యివ్వటం.

**2. మూల్యాంకనంనకు సంసిద్ధత :**

ఉపాధ్యాయులు బోధనలో భాగంగా నిరంతర సమగ్రమూల్యాంకనం జరపాల్సి ఉంటుంది. నిర్మాణాత్మక, సంగ్రహణ మూల్యాంకనంలు (F.A.-Formative Assessment, S.A.-Summative Assessment) నిర్ణీత వ్యవధిలో నిర్వహించాల్సి ఉంటుంది. 10వ తరగతిలో 20% నిర్మాణాత్మక మూల్యాంకనంనకు, 80% సంగ్రహణాత్మక మూల్యాంకనంనకు మార్కులు కేటాయించబడినవి.

**A) నిర్మాణాత్మక మూల్యాంకనంకు సంసిద్ధత :**

నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా దీనినే అంతర్గత మూల్యాంకనం అని కూడా పిలువవచ్చు.

ఎ) ఇచ్చిన అంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం మరియు సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడం.

బి) పిల్లలు తమ నోట్ పుస్తకాలలో సొంతంగా రాసిన జవాబులు.

సి) ప్రాజెక్టు పనులు

డి) లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్)

- పై అంశాల నిర్వహణకై ఉపాధ్యాయులు ముందుగానే పరీక్షాంశాలను, ప్రాజెక్టు పనుల జాబితాను సిద్ధం చేసుకోవాలి.
- పిల్లలు నిర్ణీత వ్యవధిలో 4 F.A. (Formative Assessment)లకు హాజరు కావాలి. ఒకవేళ హాజరు కానట్లయితే, వారు హాజరైన వెంటనే నిర్మాణాత్మక మూల్యాంకనంను నిర్వహించాల్సి ఉంటుంది.
- వెనుకబడిన విద్యార్థులలో ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యా ప్రమాణాలను పెంపొందించాలి.
- మొత్తం మీద సగటున (4FA లకు కలిపి) 20కి కనీసం 7 మార్కులు సాధించిన విద్యార్థులు నిర్మాణాత్మక మూల్యాంకనంలో ఉత్తీర్ణులైనట్లుగా భావించడం జరుగుతుంది. మార్కుల ఆధారంగా గ్రేడులు యివ్వాలి.

- 9వ తరగతిలో కూడా యిదే పద్ధతిని అనుసరించి నిర్మాణాత్మక మూల్యాంకనం జరపాలి. అందువలన విద్యార్థులు 10వ తరగతిలో ఈ పద్ధతికి బాగా అలవాటు పడగలరు.

**B) సంగ్రహణాత్మక మూల్యాంకనంనకు సంసిద్ధత :**

ఉపాధ్యాయులు విద్యా సంవత్సరంలో మొత్తం మూడు సార్లు వ్రాతపరీక్షలు నిర్వహించి, సంగ్రహణాత్మక మూల్యాంకనం చేయాలి. దీనికి తగిన విధంగా ఉపాధ్యాయులు సంసిద్ధులు కావాలి.

- DCEB చే రూపొందించబడిన ప్రశ్నాపత్రాలను వినియోగించి $S_1$, $S_2$ పరీక్షలు నిర్వహించాలి.
- ఈ బాహ్య మూల్యాంకనం మొత్తం 80 మార్కులకు ఉంటుంది. ఇది 2 పేపర్లుగా ఉంటుంది.
- 2 పేపర్లకు విడివిడిగా మార్కులను, గ్రేడులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.
- 2 పేపర్లలోను పబ్లిక్ పరీక్షలలో విడివిడిగా విద్యార్థులు ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది.

**3. విద్యార్థులను (పరీక్షలకు) మూల్యాకనంనకు తయారు చేయుటకై ఉపాధ్యాయుని సంసిద్ధత :**

ఉపాధ్యాయులు నిర్వహించవలసిన అంతర్గత, బాహ్య మూల్యాంకనములకు విద్యార్థులను సన్నద్ధం చేయుటలో ఈ క్రింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.

- పాఠ్యాంశ బోధనలో సమకాలీన అంశాలను జోడించి, వాటిపై చర్చలు జరపాలి.
- పాఠ్యాంశాలను చదివించి వ్యాఖ్యానాలు చేయించాలి.
- పాఠ్యాంశం వెనుక యిచ్చిన 'మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి' ప్రశ్నలకు జవాబులను విద్యార్థులచే నోటు బుక్కులలో సొంతంగా వ్రాయించి ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేస్తూ ఉండాలి. సరైన సూచనలు, సలహాలు యివ్వాలి. గైడ్‌లు, స్టడీమెటిరియల్, టెక్స్ట్ బుక్‌లో చూసి ప్రశ్నలకు జవాబులు రాయరాదు. స్వంతంగా ఆలోచించి రాయాలి.
- పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రాజెక్టు పనులను పిల్లలచే నిర్వహింపచేయాలి. వారికి ప్రణాళిక, సమాచార సేకరణ, విశ్లేషణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలి.
- నిర్వహించిన ప్రాజెక్టు పనులను భద్రపరచాలి.
- పఠనైపుణ్యాలు, ప్రశంస–సున్నితత్వం, విషయావగాహన వంటి విద్యా ప్రమాణాలను పిల్లలలో పెంపొందించేందుకు అవసరమైన కృత్యాలు, చర్చలు నిర్వహించాలి.
- విద్యార్థులకు FA, SA లలో వచ్చిన గ్రేడులను బట్టి వారికి కావలసిన అంశాలలో రెమెడియల్ టీచింగ్ నిర్వహించాలి. రాబోయే FA, SA లకు స్వీయ అభ్యసనా విదానములో, open ended గా ఉండే స్వీయ అభిప్రాయాలను వ్యక్తం చేయునట్లుగా సిద్ధం చేయాలి.

# 7 10వ తరగతి పరీక్షలు - సంస్కరణలు

**జి.వొ.యం.స్.నం.17, తేది : 14-05-2014న ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం**
**9వ, 10వ తరగతుల పరీక్షా సంస్కరణల గురించిన వివరాలు**

## A. ఆవశ్యకత

♦ ప్రధానంగా పాఠశాల అంటే కేవలం పరీక్షలకు సిద్ధం చేసే సంస్థగా పాఠ్యపుస్తకాలకే పరిమితమై పిల్లలను యాంత్రికంగా సిద్ధం చేయడం ఆందోళన కలిగించే అంశం. పుస్తకాలలోని విషయాలను బట్టీ పట్టించడం, యాంత్రికంగా సిలబస్‌ను పూర్తి చేయడం విద్యా లక్ష్యాల సాధనకు ఏమాత్రం దోహదపడదు. పాఠశాల అంటే పిల్లల్లో అన్వేషించడం, చర్చించడం, రిఫరెన్స్ పుస్తకాలు చదివేలా చేయడం, విచక్షణా జ్ఞానాన్ని పెంపొందించేలా విశ్లేషణా నైపుణ్యాలు అలవడేలా చేయడం జరగాలి. వీటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇప్పుడున్న పరీక్షల విధానం మారాల్సి ఉన్నది.

♦ పాఠశాల విద్యలో కేవలం 10వ తరగతి మాత్రమే అతి ముఖ్యమైనదిగా భావించి ఏదో రకంగా ఫలితాలు సాధించాలనే ధోరణి నెలకొన్నది. దీనివల్ల యాంత్రికంగా సిలబస్‌ను నిర్ధారించిన సమయం కంటే ముందే తూతూమంత్రంగా పూర్తి చేస్తున్నారు. పిల్లలకు ఆలోచించేలా, విశ్లేషించేలా, అన్వయించేలా అభ్యాసం కల్పించడం లేదు. దీనికి బదులుగా పిల్లలు గైడ్లు, ప్రశ్నల బ్యాంకులు, స్టడీ మెటీరియళ్ళను ఆశ్రయించి అర్థమైనా కాకున్నా బట్టీపడుతున్నారు. మార్కుల కోసం, ర్యాంకుల కోసం అదేపనిగా అనాలోచితంగా గంటల తరబడి గైడ్లతో కుస్తీపట్టడం జరుగుతున్నది. 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను తయారు చేయడమనే ప్రక్రియ ఉపాధ్యాయులలో మరియు విద్యార్థులలో తీవ్ర మానసిక ఒత్తిడి, ఆందోళనలకు గురిచేసే ప్రక్రియగా తయారైంది. దీనివల్ల పిల్లల్లో స్తబ్ధత నెలకొని మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. పాఠశాలలు జ్ఞానార్జన కేంద్రాలకు బదులుగా కోచింగ్ సెంటర్ల పాత్రకు పరిమితమవుతున్నాయి. దీన్ని నివారించడం అత్యంత ఆవశ్యకం.

♦ బట్టీ విధానాల ద్వారా పిల్లలు మార్కులు పొందినప్పటికీ వారి వాస్తవ శక్తి సామర్థ్యాలు బహిర్గతం కావడం లేదు. పిల్లల మార్కులను వాస్తవ జ్ఞానంగా, శక్తి సామర్థ్యాలుగా పరిగణించి వారిపైన అధిక భారాన్ని మోపడం, వారి నుండి అతిగా ఆశించడం వల్ల పై తరగతుల్లో పిల్లలు ఈ అంచనాలను అందుకోలేక వైఫల్యాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాలలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్నారు. దీన్ని నివారించి పరీక్షలు పిల్లల యొక్క వాస్తవ శక్తి సామర్థ్యాలను, విశ్లేషణ, అన్వయించే శక్తులను బహిర్గతపరిచేవిగా సంస్కరించబడాలి.

♦ పాఠశాల – పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలి. సమగ్ర అభివృద్ధి జరగాలంటే పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా, భావోద్వేగపరంగా, నైతికపరంగా వివిధ కృత్యాలలో, కార్యకలాపాలలో పాల్గొనాల్సి

ఉంటుంది. ప్రస్తుత పరిస్థితులలో కేవలం భాషలు, విజ్ఞానశాస్త్రం, గణితం, సాంఘికశాస్త్రం వంటి పాఠ్య విషయాలకే పరిమితమై బోధనాభ్యసన జరుగుతున్నది. వీటినే మూల్యాంకనం చేస్తున్నాం. సహపాఠ్య కార్యక్రమాలుగా భావిస్తున్న వ్యాయామ ఆరోగ్య విద్య, కళలు-సాంస్కృతిక విద్య, కంప్యూటర్- పని విద్య, విలువలు-జీవన నైపుణ్యాలు వంటి అంశాలను కూడా పాఠ్య విషయాలుగానే పరిగణించి బోధనాభ్యసన జరగాలి. వీటిని కూడా మూల్యాంకనం చేయాల్సిన అవసరం ఉన్నది.

- పాఠశాల విద్యలో అతి ముఖ్యమైన వ్యక్తి ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడు నిర్వహించే వివిధ కార్యకలాపాలపైననే విద్యార్థుల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. కానీ దురదృష్టవశాత్తు ప్రతి అంశాన్ని పరీక్షలతో ముడిపెట్టి అభివృద్ధికి సంబంధించిన కార్యలాపాలను వెనుకకు నెట్టివేయడం జరుగుతున్నది. ఇది ఒక రకంగా ఉపాధ్యాయులను నమ్మకపోవడమే. ఉపాధ్యాయులను నమ్మి బాధ్యతలు అప్పగించి లక్ష్యాలను నిర్ధారిస్తే ఇప్పుడున్న పరిస్థితి కంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. కాబట్టి, మూల్యాంకన విధానాలను కూడా ఈ కోణంలో సంస్కరించాల్సిన అవసరం ఉంది. అనగా కేవలం పబ్లిక్ పరీక్షలకే పూర్తి భారత్వాన్ని కేటాయించకుండా పాఠశాల స్థాయిలో కూడా ఉపాధ్యాయుడిని పరిగణనలోకి తీసుకొని కొంత భారత్వాన్ని అంతర్గత మూల్యాంకనానికి లేదా నిర్మాణాత్మక మూల్యాంకనానికి కేటాయించాల్సి ఉంటుంది.
- ప్రస్తుత పరిస్థితులలో పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయడానికి కేవలం పరీక్షలకే పరిమితం కావడం వల్ల పిల్లలు ఆందోళనకు, ఒత్తిడికి గురవుతున్నారు. వీటిని నివారించడానికి ప్రత్యామ్నాయ అంశాలను చేర్చాల్సి ఉంటుంది. ప్రాజెక్టు పనులు, ప్రయోగాలు, అసైన్‌మెంట్లు, పిల్లల నోట్‌బుక్స్, పిల్లల భాగస్వామ్యం మొదలగు అంశాలను కూడా మూల్యాంకనంలో వినియోగించుకోవాల్సి ఉంటుంది.

## B. నేపథ్యం

- నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009, జాతీయ విద్యాప్రణాళికా చట్రం-2005 ప్రకారం మన రాష్ట్రంలో రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం-2011ను రూపొందించారు. దీని ప్రకారం 1 నుండి 10వ తగరతి వరకు పాఠ్యపుస్తకాలను ఆధునీకరించారు.
- ఈ నూతన పాఠ్యపుస్తకాలు తరగతి వారీగా, సబ్జక్టువారీగా నిర్ధారించిన సామర్థ్యాల సాధన కోసం, పిల్లల్లో బహుముఖ మూర్తిమత్వాన్ని పెంపొందించడానికి, ఆలోచింపజేయడానికి, వ్యక్తీకరించడానికి, విశ్లేషణా సామర్థ్యాలు మొదలగు వాటిని పెంపొందించడానికి ఉద్దేశించినవి.
- రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో రావలసిన మార్పుచేర్పుల గురించి ఒక్కొక్క సబ్జక్టుకు సంబంధించిన ఆధారపత్రాలను రూపొందించుకున్నాం. అట్లే బట్టీ విధానాలకు స్వస్తి చెపుతూ పరీక్షల సంస్కరణల గురించి కూడా ఆధారపత్రాన్ని రూపొందించుకున్నాం.
- 2010 ఏప్రిల్ మాసం నుండి రాష్ట్రంలో 1 నుండి 8వ తరగతి వరకు నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరుగుతున్నది. దీనిలో ప్రశ్నించే విధానంలో మార్పు జరిగింది. ప్రాజెక్టు పనులకు, స్వయం వ్యక్తీకరణకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.

- కృత్యాలు, సంభాషణలు, చర్చలు, ప్రాజెక్టుపనులు, ప్రయోగాల ద్వారా తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలో పిల్లలు పాల్గొనే విధానాలలో పూర్తి మార్పులు తీసుకురావడం జరిగింది. దీనివల్ల విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణం జరిగే విధానాలలో మార్పు వచ్చింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు 9, 10వ తరగతి పరీక్షలలో కూడా సంస్కరణలు చేపట్టడం అవసరం.

పాఠశాల ప్రణాళికలో పై మార్పులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాల్లో, బోధనాభ్యసన ప్రక్రియల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కాబట్టి, మూల్యాంకన విధానంలో కూడా మార్పు అనివార్యమైనది. ఇందులో ఏ అంశాలను మూల్యాంకనం చేయాలి? ఎలా మూల్యాంకనం చేయాలి? అభ్యసనం మెరుగపరుచుకోవడానికి ఎటువంటి సూచనలు ఇవ్వాలి? అనేవి ప్రాధాన్యమైనవి.

## C. మార్గదర్శకాలు

- 10వ తరగతి పరీక్షలలో సంస్కరణల ఆవశ్యకత గురించి పాఠ్యపుస్తక రచయితలు, విషయనిపుణులతో సెప్టెంబర్ 2013 మాసంలో సమావేశం నిర్వహించి చర్చించారు.
- ప్రస్తుత CBSE పరీక్షా విధానాలను దృష్టిలో ఉంచుకొని సంస్కరణలకు సంబంధించిన నేపథ్యాన్ని, అవసరమైన అంశాలను నిర్ధారించారు.
- మాసంలో ప్రాథమికంగా రూపొందించిన ప్రతిపాదనల గురించి చర్చించడానికి సబ్జక్టువారీగా ఉపాధ్యాయులు, కొంతమంది ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంఘ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాథమిక ప్రతిపాదనలు తయారు చేశారు.
- 2014 మార్చి, ఏప్రిల్ మాసాలలో అన్ని జిల్లాల్లో జిల్లా విద్యాధికారుల ఆధ్వర్యంలో డి.సి.ఇ.బి ద్వారా 10వ తరగతి పరీక్షల సంస్కరణల గురించి ఎస్.సి.ఇ.ఆర్.టి. రూపొందించిన ప్రాథమిక ప్రతిపాదనలను చర్చించి అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో నివేదిక రూపొందించి సమర్పించాలని కోరారు. ఇందుకనుగుణంగా అన్ని జిల్లాల్లో జిల్లా విద్యాధికారులు సమావేశాలు నిర్వహించి నివేదికలు సమర్పించారు.
- అట్లే రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలకు కూడా ప్రాథమిక ప్రతిపాదనలను పంపించి అధ్యయనం చేయమని కోరారు. వారు అధ్యయనం చేసిన అంశాలను చర్చించడానికి తేది. 26.04.2014 రోజు ఎస్.సి.ఇ.ఆర్.టి. సమావేశ మందిరంలో రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘ బాధ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.
- పైన తెలిపిన అంశాల ఆధారంగా ఒక్కొక్క అంశాన్ని నిశితంగా పరిశీలించి, విషయాలను క్రోడీకరించి, విశ్లేషించి ఎస్.సి.ఇ.ఆర్.టి ప్రభుత్వానికి సమర్పించడానికి తుది ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అవి:

# ప్రతిపాదనలు

## ఎ) పరిమాణాత్మక అంశాలు:

### 1. ఒకొక్క సబ్జక్టుకు ఉండాల్సిన పేపర్ల సంఖ్య

- ప్రస్తుతం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ద్వితీయ భాష (తెలుగు/ హిందీ) మినహాయించి మిగతా అన్ని సబ్జక్టులకు రెండేసి పేపర్ల చొప్పున పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీన్ని ఇలాగే కొనసాగిస్తారు.
- సామాన్యశాస్త్రంలో జీవశాస్త్రానికి, భౌతిక రసాయన శాస్త్రాలకు వేర్వేరు పేపర్లు ఉండాలి. సాంఘికశాస్త్రంలో భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం మొదటి పేపర్‌గా, పౌరశాస్త్రం, చరిత్ర రెండవ పేపర్‌గా; గణితంలో సంఖ్యలు, సమితులు, బీజగణితం, ప్రోగ్రెషన్, కోఆర్డినేట్ జామెట్రీ మొదటి పేపర్‌గా, జామెట్రీ, త్రికోణమితి, మెన్సురేషన్, సాంఖ్యకశాస్త్రం, సంభావ్యత, రెండవ పేపర్‌గా ఉంటాయి. అయితే, మొదటి పేపర్, రెండవ పేపర్‌ను 40 మార్కుల చొప్పున నిర్వహిస్తారు.

### 2. పరీక్షలు - మార్కులు

పాఠ్య విషయాలు

| సబ్జక్టు | మొత్తం మార్కులు | పేపర్ 1 మార్కులు | పేపర్ 2 మార్కులు | నిర్మాణాత్మక మూల్యాంకనం మార్కులు |
|---|---|---|---|---|
| ప్రథమ భాష (తెలుగు/ హిందీ/ ఉర్దూ మొ॥వి) | 100 | 40 | 40 | 20 |
| ద్వితీయ భాష (తెలుగు/ హిందీ) | 100 | 80 | – | 20 |
| తృతీయ భాష (ఆంగ్లం) | 100 | 40 | 40 | 20 |
| గణితం | 100 | 40 | 40 | 20 |
| సామాన్య శాస్త్రం | 100 | 40 | 40 | 20 |
| సాంఘికశాస్త్రం | 100 | 40 | 40 | 20 |
| **మొత్తం మార్కులు** | **600** | **280** | **200** | **120** |

## 3. మార్కులు - భారత్వం

- ప్రతి సబ్జక్టులో 80% మార్కులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. మిగతా 20% మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment) ద్వారా కేటాయిస్తారు.

- 20% మార్కులను ఒక విద్యా సంవత్సరంలో నిర్వహించే నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటును లెక్కించి జమ చేస్తారు.

- పిల్లలకు పబ్లిక్ పరీక్షలలో రాయడానికి అవసరమైన శిక్షణ పొందేలా మొదటి, రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనాలను (Summative Assessment) కూడా 80% మార్కులకే ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు నిర్వహిస్తారు. మిగతా 20% మార్కులను అంతకుముందు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం ఆధారంగా కేటాయిస్తారు.

  మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం - 20% (FA) + 80% ప్రశ్నాపత్రాలు.

  రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం - 20% (FA) + 80% ప్రశ్నాపత్రాలు.

- ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనంలో మార్కులను కిందివిధంగా కేటాయిస్తారు. అవి:

| వ.సం. | నిర్మాణాత్మక మూల్యాంకన అంశం | మార్కులు |
|---|---|---|
| 1 | భాషా విషయాలలో గ్రంథాలయ మరియు ఇతర పుస్తకాలు అంటే - కథా సాహిత్యం, బాలసాహిత్యం, వార్తా పత్రికలు - మ్యాగజైన్లు ఇతర పుస్తకాలు చదివి నివేదికలు, సమీక్షలు రాసి ప్రదర్శించడం. విజ్ఞానశాస్త్రంలో ప్రయోగాలు చేయగలగడం; సాంఘికశాస్త్రంలో చదవడం, విశ్లేషించడం మరియు ప్రస్తుత సామాజిక విషయాలపై ప్రతిస్పందించడం; గణితంలో వివిధ భావనలకు సంబంధించిన గణిత సమస్యల తయారీ. | 5 |
| 2 | పిల్లలు నోట్ పుస్తకాలలో సొంతంగా రాసిన అంశాలు (పాఠంలోని అభ్యాసాలకు స్వయంగా రాయడం). | 5 |
| 3 | ప్రాజెక్టు పనులు | 5 |
| 4 | లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్) | 5 |

- 10వ తరగతిలో వచ్చే పరీక్షల సంస్కరణలను 9వ తరగతిలో అమలుపరచాలి. దీనివల్ల పిల్లలకు 9వ తరగతి నుండే అభ్యాసం లభిస్తుంది.

- పిల్లలు తప్పనిసరిగా నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాలకు హాజరుకావాల్సి ఉంటుంది. ఒకవేళ పిల్లలు ఎవరైనా ఏదైనా సందర్భంగా నిర్మాణాత్మక మూల్యాంకనాలకు గైర్హాజరయితే ఉపాధ్యాయులు తప్పనిసరిగా వారికి వెంటనే మళ్ళీ నిర్వహించి మార్కులు కేటాయించాల్సి ఉంటుంది.

- 4వ నిర్మాణాత్మక మూల్యాంకనం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన తరవాత రికార్డులను పరిశీలించి సరిచూసి ఈ వివరాలను ఆన్‌లైన్ ద్వారా ప్రధానోపాధ్యాయుడు నిర్ధారించిన ఫార్మాట్‌లో పరీక్షల బోర్డుకు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ను కమీషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం వారు చేపడతారు.
- నిర్మాణాత్మక (అంతర్గత) మూల్యాంకనం సక్రమంగా నిర్వహించేలా చూసే బాధ్యత ప్రధానోపాధ్యాయుడిదే. జిల్లా విద్యాశాఖాధికారి రెండు లేదా 3 మండలాలకు ఒక మాడరేషన్ బోర్డును ఏర్పాటు చేస్తారు. ఈ బోర్డులోని సభ్యులు పిల్లలకు కేటాయించిన మార్కులను అందుబాటులో ఉన్న రికార్డులు, పిల్లల ప్రాజెక్టు పనులు, పిల్లల రాత అంశాలతో పోల్చి పరిశీలిస్తారు. ఈ కమిటీలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతోపాటు ఎయిడెడ్/ రికగ్నైజ్డ్ పాఠశాలలకు చెందిన అనుభవజ్ఞులైన ప్రధానోపాధ్యాయులను కూడా సభ్యులుగా ఉంటారు. వీరు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను పరిశీలిస్తారు. ఉప విద్యాశాఖాధికారి మరియు జిల్లా విద్యా శిక్షణా సంస్థల ఉపన్యాసకులు మండల స్థాయిలో ఏర్పాటు చేసి మాడరేషన్ కమిటీ పరిశీలించిన వాటిలో కొన్నింటిని ర్యాండమ్‌గా పరిశీలించి తమ పరిశీలనలను ప్రభుత్వ పరీక్షా విభాగానికి మరియు ప్రతిని జిల్లా విద్యాధిశాఖాధికారులకు పంపిస్తారు. ఇదేవిధంగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ప్రతి జిల్లాలో కొన్ని పాఠశాలలను సందర్శించి అంతర్గత మూల్యాంకనాన్ని పరిశీలించి CGE కు ప్రతిని DEO లకు, RJD SE లకు పంపుతుంది.
- పైన తెలిపిన విధంగా మానిటరింగ్ చేయడానికి రెండు లేక మూడు మండలాలను ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఒక కమిటీ కనీసం 10 నుండి 15 పాఠశాలల వివరాలను పరిశీలించాల్సి ఉంటుంది.

### 4. ఉత్తీర్ణతా మార్కులు

- నిర్మాణాత్మక మూల్యాంకనానికి 20% మార్కులు కేటాయించినప్పటికీ పిల్లలు తప్పనిసరిగా పబ్లిక్ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది. పబ్లిక్ పరీక్షలలోని ఒక్కొక్క సబ్జక్టుకు సంబంధించిన 80% మార్కులకు అనగా 80 మార్కులకు కనీసం 28 మార్కులు పొందినపుడే ఉత్తీర్ణత పొందినట్లుగా భావిస్తారు.
- అయితే, ఒక్కొక్క సబ్జక్టులో తప్పనిసరిగా పిల్లలు పబ్లిక్ పరీక్షల్లో 28 మార్కులు పొందాలి. నిర్మాణాత్మక మూల్యాంకనంలో పూర్తి మార్కులు పొందినా, పబ్లిక్ పరీక్షలో 28 కంటే తక్కువ మార్కులు పొందితే అనుత్తీర్ణులుగానే భావిస్తారు. అందుకని విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో తప్పనిసరిగా నిర్దేశించిన మార్కులు పొందాలి.
- ద్వితీయ భాషలో అనగా హిందీ, తెలుగు సబ్జక్టులలో గతంలో 20 మార్కులు పొందితే ఉత్తీర్ణులుగా భావించేవారు. అయితే, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల ప్రతిపాదనలను అనుసరించి 2015 మార్చి పబ్లిక్ పరీక్షల నుండి ఇతర సబ్జక్టులలాగానే వీటిలో తప్పనిసరిగా 35 మార్కులు పొందితేనే ఉత్తీర్ణులుగా భావిస్తారు.

## 5. గ్రేడింగ్ విధానం

- ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలలో అమలుపరుస్తున్న గ్రేడింగ్ విధానం బాగున్నప్పటికీ గ్రేడింగ్ కోసం నిర్ధారించిన మార్కుల శ్రేణిని కిందివిధంగా అమలుపరిస్తే బాగుంటుంది.

| గ్రేడు | మార్కులు (100) | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|
| A1 | 91 నుండి 100 | 10 |
| A2 | 81 నుండి 90 మార్కులు | 9 |
| B1 | 71 నుండి 80 మార్కులు | 8 |
| B2 | 61 నుండి 70 మార్కులు | 7 |
| C1 | 51 నుండి 60 మార్కులు | 6 |
| C2 | 41 నుండి 50 మార్కులు | 5 |
| D | 35 నుండి 40 మార్కులు | 4 |
| E | 0 నుండి 34 | 3 |

క్యుములేటివ్ గ్రేడ్ పాయింట్ల సగటును, సగటు గ్రేడు పాయింట్ల ఆధారంగా నిర్ధారిస్తారు.

## 6. అదనపు పాఠ్య కార్యక్రమాలు (Other curricular subjects) – మూల్యాంకనం

- రాష్ట్రంలో పాఠ్య ప్రణాళికా సంస్కరణలలో భాగంగా 1 నుండి 8వ తరగతి వరకు వ్యాయామ ఆరోగ్య విద్య, కళలు–సాంస్కృతిక విద్య, పని–కంప్యూటర్ విద్య, విలువలు–జీవన నైపుణ్యాలు అంశాలను కూడా పాఠ్య విషయాలుగానే భావించి వీటికి కూడా మూల్యాంకనం నిర్వహిస్తున్నారు. కాబట్టి 9, 10 తరగతులకు కూడా ఇదేవిధంగా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఒక్కొక్క దానికి 50 మార్కులు ఉంటాయి. పిల్లల్లో సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి కోసం, సృజనాత్మక నైపుణ్యాలు, మంచి వైఖరులు, శీల నిర్మాణం, జీవ నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఈ విషయాలు పాఠశాల ప్రణాళికలో చేర్చబడినవి.

**ఈ కార్యక్రమాలను అమలుపర్చడానికి అవలంబించాల్సిన చర్యలు:**

- అంశాల వారీగా 1 నుండి 10 తరగతుల వరకు సిలబస్ తయారు చేయాలి.
- అంశాల వారీగా 1 నుండి 10 తరగతుల వరకు ఉపాధ్యాయుల కరదీపికలు తయారు చేయాలి.
- ఉపాధ్యాయులకు వీటి మీద శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలి.
- కళలు–సాంస్కృతిక విద్యపై బోధనాభ్యసన సామగ్రిని, ఆడియో, వీడియో సి.డిలను తయారు చేసి పాఠశాలలకు పంపించాలి.
- ఆరోగ్య విద్య, క్రీడలు, కంప్యూటర్ విద్య–పనివిద్యకు సంబంధించిన పాఠ్య సామగ్రిని పాఠశాలలకు అందించాలి.

- పాఠ్యప్రణాళికలో భాగంగా ఈ నాలుగు విషయాలలో ప్రస్తుతం 1 నుండి 8 తరగతులకు అమలవుతున్న మూల్యాంకన విధానాలను 9, 10 తరగతులకు కూడా అమలుచేయాలి. ప్రతి అంశానికి 50 మార్కులు కేటాయించాలి.
- 10వ తరగతి మార్కుల మెమోరాండంలో ఈ అంశాలకు సంబంధించిన గ్రేడు వివరాలను పొందుపరచాలి. (సి.బి.ఎస్.ఇ 9, 10 తరగతులకు మాదిరి).
- ఈ నాలుగు అంశాలలో పబ్లిక్ పరీక్షలు ఉండవు. మొదటి, రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటు మార్కుల ఆధారంగా ఉపాధ్యాయుడు పరిశీలించి గ్రేడులను కేటాయిస్తారు. ఈ వివరాలను ప్రధానోపాధ్యాయుడు ఆన్‌లైన్ ద్వారా పరీక్షల విభాగానికి పంపిస్తాడు.
- ఈ కార్యక్రమాలను పాఠశాలలో అమలు చేయుటకు ఉపాధ్యాయుల అభిరుచిని బట్టి ప్రధానోపాధ్యాయుడు వారికి బాధ్యతలను అప్పగించాలి. ఇది సాధ్యంకాని పక్షంలో కింది విధంగా బాధ్యతలను కేటాయించాలి. ఉ దా:
    - విలువల విద్య–జీవన నైపుణ్యాలు: భాషోపాధ్యాయులకు/ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు.
    - కళలు–సాంస్కృతిక విద్య: భాషోపాధ్యాయులకు/ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు.
    - పని–కంప్యూటర్ విద్య: భౌతిక రసాయన/ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు.
    - వ్యాయామ–ఆరోగ్య విద్య: వ్యాయామ ఉపాధ్యాయులకు (వ్యాయామ ఉపాధ్యాయులు లేని పక్షంలో జీవశాస్త్ర ఉపాధ్యాయునికి కేటాయించాలి).
- 10వ తరగతి మార్కుల మెమోలో వీటికి సంబంధించిన గ్రేడు వివరాలు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది.
- వీటికి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఉండదు. మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం, రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం సందర్భంగా మార్కులను పాఠశాలలో ఉపాధ్యాయులే కేటాయిస్తారు. వీటి సగటును లెక్కించి గ్రేడు వివరాలు ఆన్‌లైన్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

## 8. పరీక్షల నిర్వహణ రోజులు – సమయం

- గతంలోలాగానే రోజుకొక పరీక్ష చొప్పున నిర్వహిస్తారు (సాధారణ సెలవులు మినహాయించి).
- పబ్లిక్ పరీక్షకు 2.30 గంటల సమయం ఉంటుంది. అట్లే ప్రతి పరీక్షలో ప్రశ్నాపత్రాన్ని చదవడానికి, అర్థం చేసుకోవడానికి అదనంగా 15 నిమిషాల సమయాన్ని కేటాయిస్తారు. కాని ద్వితీయ భాష (తెలుగు/హిందీ) లకు మాత్రం 3.00 గంటల సమయం ఉంటుంది.

## బి) గుణాత్మక అంశాలు

### 1. ప్రశ్నాపత్రాలు – స్వభావం మరియు ప్రశ్నల స్వభావము

- పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలలోని ప్రశ్నలు జ్ఞాపకముంచుకొని రాయడానికి, బట్టీపట్టి రాయడానికి వీలుగా ఉండకూడదు. ఈ ప్రశ్నలు పిల్లలు ఆలోచించి రాసేలా ఉండాలి. ప్రశ్నలు విశ్లేషణాత్మకంగా, అన్వయించి రాసేలా ఉండాలి. ప్రశ్నలకు సమాధానాలు ఒకే రకంగా రాయడానికి బదులు బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నల స్వభావం ఉండాలి (open ended questions/ analytical questions/ thought provoking and application oriented questions).
- ఒకసారి పబ్లిక్ పరీక్షలో వచ్చిన ప్రశ్నలు ఎట్టి పరిస్థితులలో మరొకసారి పునరావృతం కారాదు.
- పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలు ఎట్టి పరిస్థితులలో ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షలలో ఇవ్వరాదు. ఇలాంటి స్వభావం ఉన్న ఇతర ప్రశ్నలను రూపొందించి ఇవ్వాలి. ప్రశ్నలు తప్పనిసరి నిర్ణయించిన విద్యాప్రమాణాలకనుగుణంగా ఉండాలి.

### 2. విద్యాప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలు

- పబ్లిక్ పరీక్షలలోని ప్రశ్నలు ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన విద్యాప్రమాణాలు/ సాధించాల్సిన సామర్థ్యాలకు సంబంధించినవై ఉండాలి.
- ఆయా సబ్జక్టుకు సంబంధించిన సామర్థ్యాలకు భారత్వాన్ని నిర్ధారించి వాటి ప్రకారం ప్రశ్నలను రూపొందించాలి.

### 3. ప్రశ్నల సంఖ్య

| భాషేతర పరీక్షలలో ప్రశ్నలు ఈ కింది రూపాల్లో ఉంటాయి. | భారతీయ భాషా పరీక్షల్లో |
|---|---|
| – వ్యాసరూప ప్రశ్నలు<br>– లఘు సమాధాన ప్రశ్నలు<br>– అతి లఘు సమాధాన ప్రశ్నలు<br>– బహుళైచ్ఛిక ప్రశ్నలు | – పఠనావగాహన (అతి లఘు / బహుళైచ్ఛిక / ప్రతిపదార్థ పద్యభావ ప్రశ్నలు)<br>– రాత (సొంతమాటల్లో) (లఘు / వ్యాసరూప సమాధాన ప్రశ్నలు)<br>– సృజనాత్మకత<br>– పదజాలం, వ్యాకరణం (అతి లఘు / బహుళైచ్ఛిక) |

- వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (Essay type questions): వీటికి 8 నుండి 10 వాక్యాలు లేదా మూడు నుండి నాలుగు పేరాలలో సమాధానాలు రాయాల్సి ఉంటుంది.
- లఘు సమాధాన ప్రశ్నలు (Short Answer Questions): వీటికి 4 నుండి 5 వాక్యాలు లేదా ఒక పేరాలో సమాధానం రాయాల్సి ఉంటుంది.

- అతి లఘు సమాధాన ప్రశ్నలు (Very Short Answer Questions): వీటికి 1 లేదా 2 వాక్యాలలో సమాధానాలు రాయాలి.
- లక్ష్యాత్మక ప్రశ్న (Objective types qurestions)లలో కేవలం బహుళైచ్ఛిక ప్రశ్నలు (MCQs) మాత్రమే ఉంటాయి.

**4. ప్రశ్నలు – అవకాశం (choice)**

- ప్రతి ప్రశ్నాపత్రంలో వ్యాసరూప ప్రశ్నలకు అంతర్గతంగా ఎంపిక చేసుకొని (internal choice) రాసే అవకాశం ఇవ్వవచ్చు. అనగా ఏదైనా ఒక వ్యాసరూప ప్రశ్నను ఇచ్చినపుడు అదనపు ప్రశ్నను అడగాలి. ఈ రెండింటిలో ఏదైనా ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని జవాబు రాయడానికి అవకాశం ఇవ్వాలి.
- లఘు సమాధాన ప్రశ్నలకు ఎంపిక చేసుకొనే అవకాశం లేదు.

**5. ప్రశ్నలు – భారత్వం**

- గతంలో మాదిరిగా పాఠాల వారీగా ప్రశ్నలకు భారత్వం కేటాయించరాదు. పాఠ్యపుస్తకంలోని వేటి నుండైనా ప్రశ్నలు సామర్థ్యాల ఆధారంగా రావచ్చు.
- ప్రశ్నాపత్రాలు రూపొందించేటప్పుడు భారత్వ పట్టికలు దృష్టిలో ఉంచుకోవాలి. అవి:

  ప్రశ్నలు రకాలు (వ్యాసరూప, లఘు సమాధాన, అతి లఘు సమాధాన, లక్ష్యాత్మక ప్రశ్నలు)

  సామర్థ్యాల వారీగా ప్రశ్నలు (ఏ సామర్థ్యానికి ఎన్ని మార్కులు, ఎన్ని ప్రశ్నలు)

**6. సమాధానాలు రాయడానికి ఒకే జవాబు పత్రం (single booklet)**

- ప్రస్తుతం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో జవాబులు రాయడానికి ప్రధాన జవాబుపత్రంతోపాటు అవసరమైతే అదనపు జవాబుపత్రాలను కూడా అందిస్తున్నారు. వీటికి పరిమితి లేదు. అన్ని సబ్జక్టులలో లక్ష్యాత్మక, లఘు సమాధాన, అతి లఘు సమాధాన ప్రశ్నలతోపాటు వ్యాసరూప సమాధాన ప్రశ్నలు ఉంటున్నాయి. ఒక్కొక్క వ్యాసరూప సమాధాన ప్రశ్నకు కూడా ఎన్ని వాక్యాల్లో జవాబు రాయాలో ప్రశ్నాపత్రంలోనే సూచనలిస్తున్నారు. అయితే, సూచించిన విధంగా జవాబులు రాయడానికి బదులు కొంతమంది పిల్లలు అపరిమితంగా అదనపు జవాబుపత్రాలను కూడా వినియోగిస్తున్నారు. కొన్ని సందర్భాలలో ఇవి అక్రమాలకు తావిస్తున్నాయి. వీటిని నివారించడానికి సూచించినవిధంగా పిల్లలు జవాబులు రాసేవిధంగా ప్రధాన జవాబుపత్రంలోనే జవాబులు రాసేలా ఒకే జవాబుపత్రాన్ని తగినన్ని పేజీలతో (single booklet) ఇవ్వాలని నిర్ణయించారు.

**7. జవాబు పత్రాలను దిద్దడం**

- ప్రతి రోజు ఒక ఉపాధ్యాయుడు ఉదయం 20 జవాబు పత్రాలను, మధ్యాహ్నం 20 జవాబు పత్రాలను దిద్దాల్సి ఉంటుంది. అనగా ఒక రోజు 40 జవాబు పత్రాలు మాత్రమే దిద్దాలి. ఎందుకనగా ప్రశ్నలు ఆలోచింపజేసే రీతిలో, బహుళ సమాధానాలు వచ్చేలా ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా పిల్లలు రాసిన జవాబులను దిద్దాల్సి ఉంటుంది.

- పబ్లిక్ పరీక్ష అనంతరం జవాబు పత్రాలను మళ్ళీ దిద్దే అవకాశం లేదు. కేవలం మళ్ళీ మార్కులను లెక్కించే పద్ధతి మాత్రమే కొనసాగుతున్నది.

- జవాబు పత్రాలను దిద్దడానికి ఉపాధ్యాయులకు మార్గదర్శకాలను SCERT రూపొందించాలి. ఇందుకోసం ఒక్కొక్క రకమైన ప్రశ్నకు సమాధానాలను రాసే విధానాలను మూల్యాంకనం చేయడానికి సూచికలు రూపొందించాలి. గతంలో జవాబులను ముందస్తుగానే సిద్ధం చేసి "కీ పేపర్" ప్రకారం పేపర్లు దిద్దేవారు. దీనికి బదులుగా పిల్లలు సొంతంగా రాయడాన్ని అర్థం చేసుకోవడం, వారి వ్యక్తీకరణ శక్తిని, విశ్లేషణాశక్తిని, స్వీయరచనాశక్తిని, అన్వయించేశక్తిని, వివరించే శక్తిని సరిగ్గా మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించేలా సబ్జక్టు వారీగా సూచికలను మార్గదర్శకాలో పొందుపరచాలి.

## 8. S.S.C. మార్కుల మెమో

కింద సూచించిన విధంగా S.S.C. మార్కుల ధృవపత్రాలు ఉంటాయి.

PART-I. – విద్యార్థి సాధారణ సమాచారం.

PART-II. – ఆయా విషయాలకు గ్రేడ్లు

PART-III. – సహపాఠ్య ప్రణాళిక కార్యక్రమాలకు ఫలితాల వివరణ. మెమో వెనుక భాగంలో గ్రేడ్లు, వాటికి సంబంధించిన పాయింట్ల వివరాలను పొందుపరుస్తారు.

## 9. శిక్షణా కార్యక్రమాలు

- నూతన పాఠ్యపుస్తకాలపైన, వాటిని వినియోగించాల్సిన తీరుపైన ఉపాధ్యాయులకు సమగ్రంగా శిక్షణ నిర్వహించాలి. అట్లే సామర్థ్యాల వారీగా పిల్లలకు అభ్యాసం కల్పించేలా శిక్షణ ఇవ్వాలి.

- 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలోని ప్రశ్నాపత్రాల స్వభావం, వాటిని మూల్యాంకనం చేసే విధానాల గురించి ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ నిర్వహించాలి.

- నిర్మాణాత్మక మూల్యాంకనం నిర్వహణ, అదనపు పాఠ్య కార్యక్రమాల నిర్వహణ, వీటిని మూల్యాంకనం చేయడం, ఆ వివరాలను ఆన్‌లైన్ ద్వారా సమర్పించే విధానాల గురించి విద్యాశాఖలోని అధికారులతో మొదలుకొని ఉపాధ్యాయుల వరకు అందరికీ శిక్షణ ఇవ్వాలి.

- 10వ తరగతి పరీక్షలలో సంస్కరణలు 2015 మార్చిలో నిర్వహించే పబ్లిక్ పరీక్షల నుండి అమలులోకి వస్తున్నందున 2014 జూన్ మాసం నుండే శిక్షణా కార్యక్రమాలపై దృష్టిపెట్టాలి. ఒకేసారి అన్ని అంశాలపై శిక్షణ ఇవ్వకుండా శిక్షణాంశాలను విభజించి జూన్ నుండి డిసెంబర్‌లోగా శిక్షణా కార్యక్రమాలను రెండు మూడు విడతలుగా నిర్వహిస్తే బాగుంటుంది.

- నెలకొకసారి టెలికాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులందరికీ 10వ తరగతి నూతన పాఠ్యపుస్తకాలు, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానాలు, పిల్లల అభ్యసనా సమస్యలు మొదలగు అంశాలపైన శిక్షణ ఇవ్వడంతోపాటు సందేహాలను నివృత్తి చేయాలి.

- 1వ, 2వ సంగ్రహణాత్మక మూల్యాంకనం ప్రశ్నాపత్రాలు కూడా పబ్లిక్ పరీక్షలో మాదిరిగానే రూపొందించి పరీక్షలు నిర్వహించాలి. 1వ సంగ్రహణాత్మక మూల్యాంకనానికి సంబంధించిన జవాబు పత్రాలను ఉపాధ్యాయులు దిద్దిన తరవాత పరిశీలించి వీటిలోని లోటుపాట్లను విశ్లేషించి ఉపాధ్యాయులు మార్గదర్శకాల ప్రకారం పబ్లిక్ పరీక్షలలో జవాబు పత్రాలను దిద్దేలా సూచనలివ్వడం లేదా శిక్షణ ఇవ్వడం చేయాలి.
- 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వచ్చే ప్రశ్నల స్వభావం గురించి అందరికి అర్థమయ్యేలా చేయడానికి ఎస్.సి.ఇ.ఆర్.టి. సబ్జక్టు వారీగా నమూనా ప్రశ్నాపత్రాలు రూపొందించి, వీటిపైన శిక్షణ ఇవ్వాలి. అట్లే పరీక్షల సంస్కరణల గురించి కరదీపిక తయారుచేసి పాఠశాలలకు అందించాలి.

**10. డి.సి.ఇ.బి. బాధ్యతలు**

- మంచి అనుభవం మరియు విషయనిపుణులు, జిల్లాలోని పాఠ్యపుస్తక రచయితలు, SRG సభ్యులు, బోధనోపాధ్యాయులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను కలుపుకొని 10-15 మందితో డి.సి.ఇ.బి. కమిటీని రూపొందించాలి. ఇది ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేకంగా ఉండాలి. అకడమిక్ అంశాలపై పట్టు ఉన్న ఒక ప్రధానోపాధ్యాయుడిని డి.సి.ఇ.బి. ఇన్‌చార్జిగా నియమించాలి. డి.సి.ఇ.బి. లో ఉన్న విషయనిపుణులు మాడరేషన్ బోర్డులో కూడా సభ్యులుగా నియమించవచ్చు. ఈ సభ్యులను పాఠశాలలకు పంపి అమలయ్యే పరీక్షా విధానాలను మానిటరింగ్ చేయించాలి. డి.సి.ఇ.బి. సెక్రటరీ మరియు విషయనిపుణులకు ఎస్.సి.ఇ.ఆర్.టి వారిచే శిక్షణ ఇప్పించి జిల్లా స్థాయిలో ఒక మంచి రిసోర్స్ గ్రూప్‌గా తయారు చేయాలి.
- 9, 10వ తరగతులకు ప్రశ్నాపత్రాలను (పబ్లిక్ పరీక్షలు మినహాయించి) రూపొందించే బాధ్యతను డి.సి.ఇ.బి చేపట్టాలి. వీటిని పాఠశాలకు పంపే బాధ్యత కూడా డి.సి.ఇ.బి. ద్వారా జరగాలి.
- ప్రశ్నాపత్రాలను డి.సి.ఇ.బి. రూపొందించడానికి ఆయా జిల్లాలలో పాఠ్యపుస్తక రచయితలు, విషయనిపుణులు, ఉపాధ్యాయ విద్యా బోధకులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సబ్జక్టు వారీగా ఏర్పడిన బృందాలు, ప్రశ్నపత్రాలను తయారుచేస్తాయి. జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక డైట్స్, సి.టి.ఇ., ఐ.ఏ.ఎస్.ఇ. ల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో జరగాలి.
- డి.సి.ఇ.బి. ప్రశ్నాపత్రాలను రూపొందించడానికి ముందు జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు సంగ్రహణాత్మక ప్రశ్నాపత్రాలను రూపొందించి డి.సి.ఇ.బి. కి పంపేలా చర్యలు చేపట్టాలి. ఇలా వచ్చిన ప్రశ్నాపత్రాలను సబ్జక్టువారీ బృందాలు పరిశీలించి మంచి ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాలను రూపొందించి సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని నిర్వహించాలి.
- డి.సి.ఇ.బి. జిల్లాల్లో పరీక్షా విధానాలపై, ప్రశ్నాపత్రాల మూల్యాంకనంపై ఉపాధ్యాయులకు సెమినార్లు మరియు శిక్షణా కార్యక్రమాలు, ఇతర అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి.
- ఎస్.సి.ఇ.ఆర్.టి ప్రతి జిల్లాలోని డి.సి.ఇ.బి.ల పనితీరును మానిటరింగ్ ద్వారా సమీక్షించాలి.

### 11. ఇతరములు

- 2015 మార్చి మాసంలో నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సంస్కరణల గురించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ముందస్తుగా అవగాహన ఏర్పడేలా జిల్లా విద్యాశాఖాధికారులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు విద్యా సదస్సులను, కార్యశాలలను నిర్వహించాలి.
- ప్రసార మాధ్యమాల ద్వారా అందరికీ అవగాహన ఏర్పడేలా ప్రచారం చెయ్యాలి.
- 10వ తరగతి పరీక్షల గురించి అవసరమైన సహాయ సహకారాలు, సలహాలు, సూచనలివ్వడానికి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో లేదా జిల్లా విద్యాశిక్షణా సంస్థ లేదా బి.ఇడి. కళాశాలలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పరచాలి.
- పరీక్షలకు సంబంధించి సవివరమైన వివరాలతో ఒక పుస్తకం ప్రచురించాలి. దీంట్లో నమూనా ప్రశ్నాపత్రాలను కూడా పొందుపరచాలి. మూల్యాంకన విధానాలు, వాటి సూచికలు కూడా చేర్చాలి.

### ఎస్.సి.ఇ.ఆర్.టి:

- ఎస్.సి.ఇ.ఆర్.టి సంచాలకులు పరీక్షా సంస్కరణలపై ప్రభుత్వ పరీక్షా సంచాలకులతో చర్చించి తగిన ప్రతిపాదనలు రూపొందించి పాఠశాల విద్యా కమీషనర్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించాలి.
- ఈ పరీక్షా సంస్కరణలపై ఉపాధ్యాయులకు మరియు విద్యాశాఖ అధికారులకు, పర్యవేక్షణ సిబ్బందికి సబ్జక్టు వారీగా కరదీపికలు మరియు తగిన సూచనలు రూపొందించాలి.
- జవాబు పత్రాలను దిద్దడానికి తగిన మార్గదర్శకాలను రూపొందించి ఉపాధ్యాయ కరదీపికలో పొందుపరచాలి.
- ఈ పరీక్షా సంస్కరణల అమలుకు అవసరమయ్యే వనరులు మరియు సామగ్రిని పాఠశాలలకు సరఫరా చేయడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలి.
- అంతర్గత మూల్యాంకనం (ఇంటర్నల్స్)కు తగిన మార్గదర్శకాలను రూపొందించాలి.
- ఈ పరీక్ష సంస్కరణల అమలు పర్యవేక్షణ మరియు తగిన పరిశోధనలను ఎస్.సి.ఇ.ఆర్.టి. చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలి.

### ప్రభుత్వ పరీక్షా విభాగ సంచాలకులు (Commissioner for Government Exams):

- 10వ తరగతి పరీక్షా సంస్కరణలపై ప్రతిపాదనలు ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్‌తో కలిసి చర్చించి, ప్రభుత్వానికి తగు ఉత్తర్వుల కోసం పంపాలి.
- అంతర్గత మార్కులను పాఠశాలను ఆన్‌లైన్ ద్వారా పంపడానికి తగిన కంప్యూటర్ ప్రోగ్రామింగ్ రూపొందించి, మార్గదర్శకాలతో సహా పాఠశాలలకు పంపించాలి. దీనిపై అవగాహన ఏర్పరచాలి. మార్కుల మెమో మరియు సర్టిఫికెట్ తయారీలను చేయాలి.

- అంతర్గత (Formative) మార్కులను మరియు నామినల్ రోల్స్‌ను పాఠశాలలు తగు సమయంలో పంపించేవిధంగా చర్యలు చేపట్టాలి.
- జవాబుపత్రాలను మూల్యాంకనం చేయించి ఫలితాలను విడుదల చేయుట.

**RJD SEs and DEOs:**

- ఉపాధ్యాయులకు మరియు పర్యవేక్షణాధికారులకు పరీక్షా సంస్కరణలు, విధానాలపై శిక్షణలు ఏర్పాటు చేయడం. ఈ శిక్షణలు కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకే కాకుండా ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా ఇవ్వాలి.
- డి.సి.ఇ.బి. ని పునర్మిర్మాణంలో భాగంగా ఒక మంచి ప్రధానోపాధ్యాయుని ఇన్‌చార్జిగా నియమించి ప్రతి సబ్జక్టులో 10 నుండి 15 మంది సబ్జక్టు నిపుణులను నియమించాలి. ఈవిధంగా ప్రతి సబ్జక్టుకు ఒక మంచి రిసోర్స్ గ్రూప్‌ను ఏర్పరచుకోవాలి.
- ఇంటర్నల్ పరీక్షలు మరియు మార్కులపై మాడరేషన్ బోర్డులను ఏర్పరచాలి. ఇద్దరు సభ్యులు గల మాడరేషన్ బోర్డును రెండు లేదా మూడు మండలాలకు ఒకటిగా ఏర్పరచాలి. ఈ మాడరేషన్ బోర్డులోని సభ్యులందరికి ఎస్.సి.ఇ.ఆర్.టి. లేక డైట్స్‌చే శిక్షణలను ఇప్పించాలి.
- 9, 10వ తరగతి పరీక్షలకు పరీక్షా పేపర్లను రూపొందించి సరఫరా చేయాలి (10వ తరగతి పబ్లిక్ పరీక్ష పేపర్లు మినహాయించి).
- గైడ్లను మరియు స్టడీ మెటీరియళ్ళను పాఠశాలలో వాడకాన్ని నిషేధించి పిల్లలు సొంతంగా ఆలోచించి జవాబులు రాసే విధానాన్ని ప్రోత్సహించాలి మరియు దీన్ని పర్యవేక్షించాలి. జవాబులను బట్టీపట్టి రాసే విధానాన్ని తొలగించాలి.
- జవాబులను సొంతంగా ఆలోచించి రాసే విధానాన్ని కేవలం 10వ తరగతిలోనే కాకుండా 1వ తరగతి నుండే పిల్లలతో ప్రాక్టీస్ చేయించాలి మరియు ప్రోత్సహించాలి. ఈ విధానంలో పిల్లలు చక్కగా తమ సొంత భాషలో ఆలోచించి వ్యక్తీకరించడానికి ప్రయత్నిస్తారు మరియు నైపుణ్యాలను పొందుతారు. పాఠ్యపుస్తకాల్లో ఇవ్వబడిన విధంగా కృత్యాల ద్వారా, చర్చల ద్వారా, జట్టుపనుల ద్వారా నేర్చుకోవడాన్ని ప్రోత్సహించాలి.

**డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్:**

- తమ ఆధీనంలో ఉన్న పాఠశాలల్లో ఈ పరీక్షా సంస్కరణల 100% అమలుకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బాధ్యత వహించాలి. అంతర్గత మూల్యాంకనంపై పర్యవేక్షణ చేయాలి. పాఠశాలల్లో ఇచ్చిన మార్కులకు మరియ రికార్డులకు సరిపోల్చి చూడాలి. ఈ సంస్కరణలు కేవలం ప్రభుత్వ పాఠశాలలే కాక ప్రైవేట్ పాఠశాలల్లో కూడా పర్యవేక్షణ జరపాలి.
- తమ ఆధీనంలో ఉన్న పాఠశాలల్లో పనిచేసే మంచి నిపుణులైన ఉపాధ్యాయులను గుర్తించి డి.సి.ఇ.బి. బోర్డులో సబ్జక్టు గ్రూపులలో నియామకానికి తగిన ప్రతిపాదనలు జిల్లా విద్యాశాఖాధికారికి పంపించాలి.

- కరికులం, కో–కరికులం కార్యక్రమాలను మరియు అంతర్గత మూల్యాంకనాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవిధంగా పర్యవేక్షిస్తున్నాడో గమనించాలి. తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలి, తగు చర్యలు చేపట్టాలి.
- పాఠశాలల్లో బోధనా విధానాలపై పరీక్షా సంస్కరణలపై అమలును పరీక్షించి మంచి విషయాలను మరియు బాగాలేని విషయాలను అనగా అభివృద్ధి చెందాల్సిన అంశాలను తప్పనిసరిగా అకడమిక్ గైడెన్స్ రిజిష్టర్‌లో రాయాలి. ఇలా రాసిన అంశాల అమలును తదుపరి సందర్శనలో చూడాలి.
- బోధనా విధానాలపై SCERT చే ఇవ్వబడిన కరదీపికలను మరియు పరీక్షా సంస్కరణలపై ఇవ్వబడిన పుస్తకాలను, సూచనలను మరియు నూతన పాఠ్య పుస్తకాలను పూర్తిగా చదివి అవగాహన చేసుకొని, ఇవి ఏ రకంగా పాఠశాలలో అమలవుతున్నాయో పరిశీలించడానికి తగిన దృక్పథాన్ని మరియు జ్ఞానాన్ని ఏర్పరచుకోవాలి. వీటిని ఇంకా మెరుగుపరచుకోవడానికి ఇతర ఆధార గ్రంథాలను లేదా అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి. ఇవి తెలియకుండా పర్యవేక్షణ అనేది కేవలం అధికారికమే అవుతుంది కానీ ఏవిధంగా కూడా నాణ్యతా వృద్ధికి మరియు ఉపాధ్యాయుల పనితీరు మెరుగుదలకు ఉపయోగపడదు.

## ప్రధానోపాధ్యాయుడు:

- పాఠశాలలో నాణ్యమైన బోధన, పాఠ్య ప్రణాళికల ఏర్పాటు, ఉపాధ్యాయుల తయారీ, తరగతి గదిలో బోధనాభ్యసన విధానాలు, పరీక్షల నిర్వహణ, మొదలగు వాటిపై బాధ్యత వహించాల్సింది ప్రధానోపాధ్యాయుడే. ఇతనే మొట్టమొదటి పర్యవేక్షకుడు. పాఠశాలల్లో పైవేవి సక్రమంగా అమలు జరగడంలేదంటే దానికి ప్రధానోపాధ్యాయుడే బాధ్యత వహించాలి.
- పాఠశాలల్లో అంతర్గత పరీక్ష నిర్వహణ అనగా నిర్మాణాత్మక మరియు సంగ్రహణాత్మక పరీక్షల నిర్వహణ, మార్కుల కేటాయింపు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల రాసిన రికార్డుల పరిశీలన మరియు వాటిపై ప్రతిస్పందన అనేది తప్పనిసరిగా ప్రధానోపాధ్యాయుడు చేయాల్సిన పని.
- అంతర్గత మరియు పరీక్షల షెడ్యూల్‌ను అందరూ పాటించేలా ప్రధానోపాధ్యాయుడు చేయాలి.
- పాఠశాలలో ఉన్న వివిధ వనరుల ఉపయోగం అనగా లైబ్రరీ, లాబోరేటరీ పరికరాలు మొదలగు వాటి ఉపయోగం ద్వారా నాణ్యమైన బోధనాభ్యసన విధానాల అమలు జరిగేలా ప్రధానోపాధ్యాయుడు చూడాలి.
- ఉపాధ్యాయుల బాధ్యతల నిర్వహణ, బోధనాభ్యసన విధానాలు, విద్యార్థుల అభ్యసనా ఫలితాలు మొదలగు వాటిపై నెలకొకసారి ఉపాధ్యాయులచే సమావేశం ఏర్పరచి సమీక్షించాలి. ఉపాధ్యాయుని వారీగా సూచనలను ఇచ్చి వాటిని మినట్స్ పుస్తకంలో రాయాలి. ఇచ్చిన సూచనలు మరియు సలహాలను ఏవిధంగా పాటిస్తున్నారనేది ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షించాలి మరియు తగిన చర్యలు తీసుకోవాలి.
- పిల్లల అభ్యసన స్థాయిలపై మరియు వారు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంపై తల్లిదండ్రులకు తగిన సమాచారాన్ని ఇవ్వాలి.
- ఉపాధ్యాయులు ఆచరించే బోధనాభ్యసన విధానాలను అవగాహన చేసుకొని సూచనలు ఇవ్వాలంటే వివిధ బోధనా పద్ధతులు మరియు సబ్జక్టు విషయంపై పట్టు ఉండాలి. దీనికై ప్రధానోపాధ్యాయుడు వివిధ రకాలైన

పుస్తకాలను, కరదీపికలను చదవాలి. పాఠశాలకు సంబంధించి తగిన జ్ఞానాన్ని పొందటానికి నిరంతరం ప్రయత్నించాలి. గ్రంథాలయాలకు ఇవ్వబడిన ఉపాధ్యాయులకు ఉపకరించే గ్రంథాలను వారిచే చదివించి వాటిపై మాట్లాడించాలి. అప్పుడప్పుడు నిపుణులను పిలిపించి ఆయా విషయాలపై చర్చించాలి. జ్ఞానాన్వేషణను ఒక నిరంతర ప్రక్రియగా సాగించినప్పుడు మాత్రమే మనం ఈ ఉపాధ్యాయ వృత్తికి అర్హులవుతాము.

- ప్రధానోపాధ్యాయుడు FA మార్కులను గ్రేడ్లను, సహపాఠ్య ప్రణాళిక విషయాల వివరణను ప్రభుత్వ పరీక్షల డైరక్టర్‌కు నిర్ధారిత నమూనా ద్వారా ఆన్‌లైన్లో పంపాలి.
- బోధనోపకరణాలను, బోధనాభ్యసన సామాగ్రిని గ్రంథాలయపుస్తకాలను తప్పనిసరిగా పాఠశాలకు సమకూర్చుకోవాలి.
- పిల్లల అభ్యసన స్థాయిని, పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలపై అభిప్రాయాలను తల్లిదండ్రుల దగ్గర నుండి ప్రధానోపాధ్యాయుడు సేకరించాలి.
- పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడి తరగతి నిర్వహణను పరిశీలించాలి. సూచనలివ్వాలి. మెరుగుపరచుకొనుటలో తోడ్పడాలి.

**ఉపాధ్యాయులు :**

- కొత్త పాఠ్యపుస్తకాలను సంస్కరణల కనుగుణంగా అమలుపరచటం అనేది ప్రధాన బాధ్యత. ఉదా: ప్రాజెక్టుపనులు, సామర్థ్యాల సాధన మొ॥
- ఉపాధ్యాయుడు ఎట్టి పరిస్థితుల్లోను పిల్లలు గైళ్ళు, స్టడీ మెటీరియల్స్‌ను వాడకుండా చూడాలి. వాటిని నిషేధించాలి. పాఠాల్లో ఉన్న అభ్యాసాలను విధిగా చేయించాలి. చూసి రాసే విధానాన్ని నిరుత్సాహపరచాలి. పిల్లలు వారి వారి సొంతమాటలో, సృజనాత్మకంగా రాసే విధానాన్ని ప్రోత్సహించాలి.
- బాక్స్‌ల్లో ఇచ్చిన ప్రశ్నలను తరగతి గదిలో చర్చించే అవకాశం కల్పించాలి. పిల్లల అభిప్రాయ వ్యక్తీకరణకు స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పించాలి. వారి దైనందిన జీవితంలో ఉపయోగపడేలా భాషా వ్యవహారాలను నిర్వహించాలి.
- పాఠ్య – సహపాఠ్య విషయాల ప్రాధాన్యంగా పిల్లల భాగస్వామ్యంతో బోధన నిర్వహించాలి. ఆధార గ్రంథాలను, ఇతర పుస్తకాలను చదవటానికి పూనుకోవాలి. అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి. పాఠ్యపుస్తకాన్ని కూడా ఒక ఆధార గ్రంథంగా పరిగణించుకోవాలి. సమగ్ర విషయ వివరణలతో టీచింగ్ నోట్స్ రాయాలి.
- సంగ్రహణాత్మక, నిర్మాణాత్మక పరీక్షలను నిర్వహించి విద్యార్థుల ప్రగతిని ప్రధానోపాధ్యాయులకు అందించాలి. నోట్‌బుక్స్‌ను క్రమపద్ధతిలో చూడాలి. మాడరేషన్ కమిటీకి చూడడానికిగాను అన్ని ఆధారాలను సిద్ధం చేసి ఉంచుకోవాలి.

- టీచర్ హ్యాండ్ బుక్‌ను, మాడ్యూల్స్‌ను తప్పనిసరిగా చదవాలి. భద్రపరచుకోవాలి. బోధన అనేది వృత్తి. బోధకుడు అనేవాడు వృత్తినిపుణుడు. కాబట్టి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ, కొత్త పోకడలను అవగాహన చేసుకుంటూ, ముందుకెళ్ళాలి. అందుకోసం మ్యాగజైనులు, ఆధార గ్రంథాలు చదవాలి. సంబంధిత సెమినార్‌లకు హాజరుకావాలి. శిక్షణలలో ఉత్సాహంగా పాల్గొనాలి. ఇతరుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి. తాను ఎంతగా పురోభివృద్ధి చెందితే విద్యార్థులకు అంత న్యాయం జరుగుతుంది.
- వార్షిక / యూనిట్ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి.
- పిల్లల్లో ఉండే సృజనాత్మకతను ప్రోత్సహించండి. వారి అభిప్రాయాలను గౌరవించండి. వారు చెప్పే విషయాలను వినండి. వారి అభివృద్ధి చేయూతనందించండి.
- S.C.E.R.T. డైరెక్టర్ వారి ప్రతిపాదనలనన్నింటిని సునిశితంగా పరిశీలించిన పిమ్మట ప్రభుత్వం వాటిని అంగీకరిస్తున్నది. కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్, S.C.E.R.T. వారు కలసి 9వ, 10వ తరగతులకు నిర్దేశించిన సంస్కరణలను ముందుకు తీసుకెళ్ళాలి. ప్రభుత్వ/పంచాయత్ రాజ్/ప్రభుత్వ సహాయ/ప్రైవేట్ పాఠశాలలన్నింటికి ఇవి వర్తిస్తాయి.
- కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరక్టర్, S.C.E.R.T. వారిని తదుపరి చర్యల నిర్వహణ గురించి ప్రభుత్వం కోరుతున్నది.

**పిల్లలూ - పరీక్షలూ**

నిరంతరం పరీక్షిస్తున్నందువల్ల ఆత్మ విశ్వాసానికీ, ఆత్మగౌరవానికీ తీవ్రమైన నష్టం కలుగుతుంది. తాము నేర్చుకోగలమనే సంగతి ఇతరులు నమ్మాలని పిల్లలు కోరుకొంటారు. పరీక్షల వల్ల ఈ నమ్మకానికి అడుగడుగునా అడ్డంకి కల్గుతుంది. పిల్లలు ఏమి నేర్చుకొన్నారో పరీక్షించడానికి ప్రయత్నించడం వాళ్ళు ఏమి నేర్చుకోలేదో ఎత్తి చూపి భయపెట్టే ప్రమాదంగా మారుతుంది. ఇది పిల్లల పట్ల పదేపదే అవిశ్వాసం వ్యక్తం చేయడమై ప్రళయాంతకమవుతుంది.

- జాన్‌హోల్ట్

# 8 నిర్మాణాత్మక మూల్యాంకనం - నిర్వహణ

## 9 మరియు 10 తరగతుల మూల్యాంకనం

**సాంఘికశాస్త్రం-మూల్యాంకనం :-**

ప్రస్తుత పరీక్షావిధానం స్థానంలో నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (CCE) ప్రవేశపెట్టాలని నిర్ణయించడం జరిగింది. దీనిని వారాంతపు లేదా రోజువారీ టెస్టులుగా పరిగణించకూడదు. ఇది కృత్యాధార బోధనా విధానానికి అనుగుణంగా ఉండాలి. విద్యార్థులు తరగతి గదిలో, బయటి కృత్యాలలో పాల్గొన్నప్పుడు ఉపాధ్యాయుడు వారిని నిశితంగా పరిశీలించి ప్రగతిని నమోదు చేయాలి. దీని ఆధారంగా వెనుకబడిన పిల్లలకు ఆయా రంగాలలో ఆశించిన ప్రగతి సాధనకు కావలసిన కృత్యాలను రూపొందించుకోవాలి. ఇందుకోసం సిలబస్, పాఠ్యపుస్తకాలలో నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని తప్పనిసరిగా చేర్చారు. బోధన జరుగుతున్నప్పుడే పరిశీలించి విద్యార్థుల ప్రగతిని అంచనావేయాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో 'సమగ్రం' అంటే కేవలం ఒక అంశాన్ని గ్రహించి తిరిగి చెప్పడం అనేదానిపై దృష్టిపెట్టే మూల్యాంకనం కాదు. పలు నైపుణ్యాలలో, అంటే బహు - కోణాలలో ఆలోచించి చెప్పడం, జోడించి చెప్పడం, కార్యకారక సంబంధాలను అన్వేషించడం, పోల్చడం, పాఠ్యపుస్తక సారాంశాన్ని చెప్పగలగడం, సర్వే చేపట్టడం, చర్చించడం, సమాచారాన్ని అన్వయించడం వంటి మొదలుగువాటిని మూల్యాంకనం చేయడం. మూల్యాంకనం, కోకరికులర్ అంశాలను కూడా చేర్చినప్పుడు మాత్రమే అది సమగ్ర మూల్యాంకనం అవుతుంది.

పిల్లల సామాజిక అవగాహనను, ఆలోచనలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసేలా నిరంతర సమగ్ర మూల్యాంకనం కొనసాగాలి. అంతేకాని పిల్లలు జవాబులను బట్టీపట్టి అందరూ ఒకే విధంగా పరీక్షల్లో రాసేలా ఒత్తిడి తేవడం అర్థరహితం. ప్రస్తుత పరీక్షావిధానం విషయనిష్ఠతపై ఎక్కువ దృష్టిపెట్టడం వలన ప్రస్తుత పరీక్ష విధానం పిల్లలందర్నీ ఒకే రకమైన జవాబు రాసేలా చేస్తుంది. పిల్లలు సొంతంగా ఆలోచించి, బహుకోణాల్లో విశ్లేషించి రాసేలా పరీక్షలు ఉండాలి.

పాఠ్యబోధనకు ముందు, బోధనాభ్యసన ప్రక్రియ జరుగుతున్నపుడు, జరిగిన తరువాత - తరగతిగదిలో, ప్రయోగశాలలో, గ్రంథాలయంలో, ఆటస్థలంలో విద్యార్థి యొక్క శారీరక మానసిక సాంఘిక, ఉద్వేగ వికాసాలను పరిశీలించి నమోదుచేయుట CCE ముఖ్య ఉద్దేశ్యము. ఈ నమోదు ఆధారంగా విద్యార్థి ప్రగతిని ఎప్పటికపుడు విశ్లేషించి బోధనాభ్యసన ప్రక్రియలో క్రమానుగత మార్పులు చేసే సవరణాత్మక బోధనకు విభిన్న పద్ధతులను అన్వయిస్తూ విద్యార్థి సంపూర్ణవికాసానికి తోడ్పడితే అదే నిరంతర సమగ్ర మూల్యాంకనం.

## నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు-మూల్యాంకనం రకాలు :

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని రెండు విధాలుగా నిర్వహిస్తారు. వాటిలో మొదటిది నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation), రెండవది సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation). ఒక విద్యా సంవత్సరంలో నిర్మాణాత్మక మూల్యాంకనంను 4 సార్లు, సంగ్రహణాత్మక మూల్యాంకనంను 3 సార్లు నిర్వహిస్తారు.

### 1. నిర్మాణాత్మక మూల్యాంకనం :-

పిల్లలు ఎలా నేర్చుకొంటున్నారు? ఏమి నేర్చుకొంటున్నారు? ఎక్కడ వెనుకబడుతున్నారు? దీన్ని ఎలా సరిదిద్దాలీ? అనే అంశాలును ఎప్పటికప్పుడు అంచనావేస్తూ, అవసరమైన చర్యలను చేపట్టి ప్రగతిని సాధించడానికి తోడ్పడేదే నిర్మాణాత్మక మూల్యాంకనం. ఇది నిరంతరం జరుగుతూనే ఉంటుంది. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సమయంలో, తదనంతరం పిల్లలూ తోటివారితో కల్సి పనిచేస్తున్నపుడు, కృత్యాలు/ప్రాజెక్టలు/అన్వేషణలు వంటి పాఠ్య, పాఠ్యేతర కార్యకలాపాలలో పాల్గొంటున్నపుడు నిర్మాణాత్మక మూల్యాంకనం చోటుచేసుకుంటుంది. ప్రధానంగా ఇది నేర్చుకోవడానికే తోడ్పడేది (Evaluation for learning) అనగా పరీక్షించడానికి లేదా అంచనా వేయడానికి పరిమితం కాకుండా, తదుపరి అభివృద్ధికి లేదా ప్రగతికి తోడ్పడుతుంది.

### F.A. సాధనాలు/ అంశాలు :-

నిర్మాణాత్మక మూల్యాంకనం అనేది కేవలం పరీక్షలకే పరిమితం కాదు. ఇతర ప్రత్యామ్నాయ సాధనలపై ఆధారపడుతుంది. నిర్మాణాత్మక మూల్యాంకనం స్వభావరీత్యా నిరంతరం జరుగుతూనే ఉంటుంది. కాబట్టి కింది సాధనాలను నిర్మాణాత్మక మూల్యాంకనంలో వినియోగిస్తారు.

| వ.సం. | అంశం/సాధనాలు | మార్కులు |
|---|---|---|
| 1. | ఇచ్చిన అంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం; సమకాలీన/సామాజిక అంశాలపై ప్రతిస్పందించడం | 5 |
| 2. | విద్యార్థుల రాత అంశాలు | 5 |
| 3. | ప్రాజెక్ట్ పని | 5 |
| 4. | లఘుపరీక్ష (స్లిప్ టెస్ట్) | 5 |
| | మొత్తం | 20మా |

**నోట్ :** పై అంశాలను క్రమ సంఖ్య 1, 2 మరియు 3లను 10 మార్కులకు 4వ దానిని 20 మార్కులకు నిర్వహించి వాటిని 5 మార్కులకు తగ్గించి, రికార్డు చెయ్యాలి.

## ఫార్మెటివ్ పరీక్ష - అంశాలు :

**1. ఇచ్చిన అంశాన్ని చదివి వ్యాఖ్యానించడం; సమకాలీన/ సామాజిక అంశాలపై ప్రతిస్పందించడం :**

- ఈ అంశాన్ని రెండు విధాలుగా నిర్వహించాలి.
- 'ఇచ్చిన అంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం' అనే అంశాన్ని రెండుసార్లు, 'సమకాలీన/సామాజిక అంశాలపై ప్రతిస్పందించడం' అంశాన్ని రెండుసార్లు నిర్వహించాలి.
- మొదటి F.A. లో 'ఇచ్చిన అంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం' నిర్వహిస్తే రెండవ F.A. లో 'సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందించడం' అనే అంశాన్ని నిర్వహించాలి.

ఇప్పుడు ఒక్కొక్క అంశాన్ని ఎలా నిర్వహించాలో చూద్దాం.

**A) ఇచ్చిన అంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం :**

1) చదివిన అంశంపై మాట్లాడటం - 5 మార్కులు

2) మాట్లాడిన అంశముపై నివేదిక తయారీ మరియు ప్రదర్శన - 5 మార్కులు

విద్యార్థులు వ్యాఖ్యానించడం, ప్రతిస్పందించడం కోసం కింది విధంగా అంశాలను ఎంపిక చేసి ఇవ్వాలి.

1) ఉపాధ్యాయుడు పిల్లలను చదవడానికి ప్రోత్సహించాలి - అనగా పుస్తకాలు, పేపర్ కట్టింగ్స్, మ్యాగ్జైన్స్ ఇతర తరగతుల పుస్తకాలు.

2) ఒక్కొక్కసారి టెక్స్ట్ (text) ఆధారంగా ఇవ్వడం.

3) మరియొకసారి పిల్లలే చర్చించి చదవాల్సిన సమాచారాన్ని సేకరించుకోవడం.

4) ఇంకొకసారి స్థానిక అంశాలకు అన్వయించి, అంశాన్ని ఎంపిక చేయడం.

5) సమకాలీన అంశాలను గుర్తించడం, వాటికి సంబంధించిన పుస్తకాలను సమాచారాన్ని చదివించడం.

- ఈ అంశాలన్ని కూడా పాఠ్యపుస్తకం లోనివికాకుండా, Other than Text book నుండి ఎంపిక చేయాలి. అంతేకాక గ్రంథాలయ పుస్తకాల నుండి, వార్తాపత్రికల నుండి, మ్యాగజైన్లు మొదలైన వాటి నుండి సేకరించాలి.

6) వార్తాపత్రికల నుండి అంశాలను సేకరించడం.

**B) సమకాలీన/సామాజిక అంశాలపై ప్రతిస్పందించుట :** అనగా ప్రతినిత్యం మీడియాలో, వార్తాపత్రికలలో వచ్చిన అంశాలు లేక సామాజిక సమస్యలు అనగా స్త్రీల పట్ల హింస, అవినీతి, రైతు ఆత్మహత్యలు, ప్రజలలో నేరప్రవృత్తి, మద్యపానం మొదలగు సామాజిక అంశాలను పిల్లలతో చెప్పించి నల్లబల్ల మీద రాసి పిల్లలను ఎంపిక చేసుకోమనాలి.

1) అంశము పై ప్రతిస్పందన, నివేదిక తయారీ - 5 మా

2) ప్రదర్శన/అంశం మీద మాట్లాడించుట - 5 మా

### ఎలా నిర్వహించాలి?

- సమకాలీన, సామాజిక అంశాలను తరగతి గదిలో పిల్లలచే గుర్తింప చేయాలి.
- గుర్తించిన అంశాలను పిల్లలకు ఉపాధ్యాయుడే లేదా విద్యార్థుల ఇష్టానుసారముగా ఎంపిక చేసి, కేటాయించాలి.
- చర్చను నిర్వహించడం ద్వారా, మైండ్ మ్యాపింగ్ ద్వారా, డిబేట్స్ ద్వారా, అంశాల ఎంపిక జరగాలి.

### విద్యార్థులు ఏమి చేయాలి?

- అంశాన్ని ఎంపిక చేసుకొనుట.
- నివేదిక తయారు చేయుట.
- నివేదిక ఆధారంగా మాట్లాడుట–చర్చ

### ఎంపిక చేసుకునే అంశం ఎలా ఉండాలి?

- సామాజిక సమస్యలలో, వార్తాపత్రికలో వచ్చినవి.
- అందులో గ్రామ సమస్యలు, జిల్లా సమస్యలు, రాష్ట్ర/దేశ సమస్యలు.

### 2. పిల్లలు రాసిన అంశాలు :

ప్రాథమికంగా పిల్లలు తప్పులేకుండా రాయడం, అందంగా రాయడంతో మొదలైన ఈసామర్థ్యం, క్రమేణా సొంతంగా రాయడం, క్రమపద్ధతిలో రాయడం, విశ్లేషణాత్మకంగా రాయడం, నివేదికలు రాయడం, అభిప్రాయాలు రాయడం, విమర్శనాత్మకంగా రాయడం, సృజనాత్మకంగా రాయడం వంటి సామర్థ్యాల స్థాయికి చేరుతుంది. 'రాయడం' అనే సామర్థ్యం రాస్తు ఉంటేనే వృద్ధి చెందుతుంది. ఇందు కోసం కేవలం పరీక్షలపుడు రాసే జవాబు పత్రాలపైననే ఆధారపడడం వల్ల పిల్లలు రాసే సామర్థ్యాన్ని పూర్తిగా అంచనా వేయలేం. ఇది నిరంతరం జరగాలి. ఇందుకోసం పిల్లలు ప్రతిరోజూ ఏదో ఒకదాని గురించి ఎంతో కొంత రాయాల్సి ఉంటుంది. ఈ సామర్థ్యాన్ని పెంపొందించడానికి పాఠ్యపుస్తకంలో మీ అభ్యసనాన్ని మెరుగుపర్చుకోండి పేరుతో అభ్యాసాలున్నాయి. పిల్లలు వీటికి ఆలోచించి సొంతంగా జవాబులను తమ నోటుబుక్‌లో రాయాలి. పిల్లలు నోట్‌బుక్‌లో జవాబులు రాసిన విధానాన్ని పరిశీలించి మార్కులు కేటాయించాలి. గైడ్లలో చూసి రాసినా, ఇతర నోట్‌బుక్‌ల నుండి కాపీచేసినా మార్కులు కేటాయించకూడదు. ఆలోచించి సొంతంగా చేస్తే మార్కులు ఇవ్వాలి. ఉపాధ్యాయుడు కూడా ప్రశ్నలకు జవాబులను నల్లబల్లపై రాసి పిల్లలను రాసుకోమని చెప్పకూడదు. అలా చేయటంవల్ల పిల్లల్లో సొంతంగా రాసే సామర్థ్యం వృద్ధి చెందదు. పిల్లలు రాసిన అంశాలు క్రింది రూపాలలో ఉంటాయి.

- నోటు పుస్తకాలు విషయాలవారీగా పూర్తిచేసి ఉండటం.
- సమాచార పట్టికలు పూర్తిచేయడం.
- పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పూర్తిచేయడం.

❍ పటాలను గుర్తించడం, గీయడం.

❍ గోడ పత్రికలలో సాంఘికశాస్త్ర అంశాలు ఉంటాయి.

**3. ప్రాజెక్టు పనులు :**

APSCF-2011 పేర్కొనినట్లు అభ్యసనం పాఠ్యపుస్తకాల పరిధిని దాటాలి. అదనపు పఠనాసామగ్రిని పిల్లలు చదవాలి. పఠనాసక్తి పెరిగి స్వతంత్ర పాఠకులుగా ఎదగాలి. ఇందుకోసం అనేక కృత్యాలు, సామర్థ్యాల సమూహమైన ప్రాజెక్టు పనులు నిర్వహించాలి. ప్రాజెక్టు పనుల కోసం విద్యార్థి రకరకాల వ్యక్తులను కలిసి, వారితో మాట్లాడి సమాచారాన్ని సేకరించాలి.

– సేకరించిన సమాచారాన్ని నమోదు చేసి, విశ్లేషించాలి. విశ్లేషణలను నివేదిక రూపంలో రాసి, తరగతిలో ప్రదర్శించాలి. నివేదికపై చర్చించాలి.

**ప్రాజెక్టు పనుల ప్రాధాన్యత :**

నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా విద్యార్థిలోని సమగ్ర అంతర్గత శక్తుల్ని వెలికితీయడం, వాటిని పెంపొందించడం, వినియోగించడం మొదలైన ప్రక్రియల వలననే ప్రాజెక్టు పనులు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

విద్యార్థి మానసిక వికాసంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని, స్నేహభావాన్ని, ఇతరులను గౌరవించడాన్ని, సాంఘికపరమైన సర్దుబాటు మొదలైన జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవటానికి ప్రాజెక్టు పనులు దోహదపడుతాయి.

– **ప్రాజెక్టు పనులు ఎలా నిర్వహించాలి?**

❍ ఏ పాఠానికి చెందిన ప్రాజెక్టును ఆ పాఠ్యాంశం చివర పూర్తి చేయించాలి.

❍ ప్రాజెక్టును ఎలా పూర్తిచేయాలో విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలి.

❍ పూర్తి చేసిన ప్రాజెక్టులను పిల్లలచే మాట్లాడించాలి. రిపోర్టును చదివించాలి.

❍ ప్రాజెక్టు పూర్తి చేయించడంలో ఉపాధ్యాయుడు తగు సలహాలు, సూచనలతోపాటు గ్రంథాలయ పుస్తకాలు, ఇతర సామగ్రి అందుబాటులోకి వచ్చేలా సహకరించాలి.

❍ గ్రూపులలో తయారు చేసిన ప్రాజెక్టులలో విద్యార్థులు ప్రతిఒక్కరు స్వతంగా నివేదికను రాయాలి.

❍ ప్రాజెక్టు నివేదికలలో ఒకరి నివేదికను మరియొకరు కాపీ కొట్టకుండా చూడాలి.

❍ నివేదికలను భద్రపరచాలి.

**– ప్రాజెక్టుల స్వభావం :**

1) వ్యక్తిగత ప్రాజెక్టు 2) గ్రూపు ప్రాజెక్టు

- **ఏ ఏ అంశాల ద్వారా ప్రాజెక్టును నిర్వహించాలి?**

1) ఇంటర్వ్యూ 2) సమాచార సేకరణ 3) పుస్తక పఠనం

4) పరిశీలనలు 5) ప్రయోగాలు, అన్వేషణలు

6) సృజనాత్మక అంశాలు మరియు నూతన ఆవిష్కరణలు.

- **మార్కుల కేటాయింపు :**

| | | | |
|---|---|---|---|
| I | ప్రాజెక్టును చేయడం | – 3 మా | 30% |
| II | నివేదిక తయారీ | – 5 మా | 50% |
| III | నివేదిక/ప్రాజెక్టుపై మాట్లాడుట | – 2 మా | 20% |

(అంటే నివేదికను చదవడం కాదు, ప్రాజెక్టుపై స్వంతంగా మాట్లాడాలి.)

- **ప్రాజెక్టు తయారీ మరియు ప్రదర్శనలోని సోపానాలు/నిర్వహణా క్రమం :**

- ❍ ప్రాజెక్టు పేరు
- ❍ ప్రాజెక్టు స్వభావం : వ్యక్తిగత / జట్టు ప్రాజెక్టు
- ❍ పని విభజన (జట్లలో కలిసి ప్రాజెక్టు నిర్వహిస్తున్నప్పుడు)

- **ప్రాజెక్టు నిర్వహణ**

- ❍ సమాచార/దత్తాంశ సేకరణ
- ❍ సమాచార నమోదు
- ❍ నమోదు చేసిన సమాచార విశ్లేషణ
- ❍ విశ్లేషణపై నివేదిక తయారీ
- ❍ తరగతి గదిలో నివేదిక ప్రదర్శన – చర్చ
- ❍ ప్రాజెక్టు ద్వారా ఏమి నేర్చుకున్నారు? – చర్చ

పాఠ్యాంశాలన్నిటిపైనా ప్రాజెక్టులు నిర్వహించాలి. పాఠ్యాంశాల చివరన ఇచ్చిన ప్రాజెక్టులతో పాటు అవసరమైన సందర్భాలలో విద్యార్థుల ఆసక్తి, పాఠ్యాంశాల మేరకు ఉపాధ్యాయులు స్వయంగా ప్రాజెక్టులను గుర్తించి, విద్యార్థులచే నిర్వహింపచేయాలి.

**4. లఘుపరీక్షను ఎలా నిర్వహించాలి ?**

- ❍ ఈ పరీక్షను యూనిట్ టెస్ట్‌లా కాకుండా/ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్వహించాలి.
- ❍ రాతపరీక్ష 20 మార్కులకు నిర్వహించాలి. దానిని 5 మార్కులకు తగ్గించాలి.
- ❍ 20 మార్కుల పరీక్ష ఒకేసారి కాని లేదా రెండు లేక మూడు సార్లు కాని నిర్వహించుకోవచ్చు.

- దీనికి నిర్దిష్ట సమయం అవసరం లేదు. ఎప్పుడైనా ఒక పీరియడ్ సమయంలో నిర్వహించుకోవచ్చు.
- రాత పరీక్షకు 20 మార్కులున్నాయి కాబట్టి ఏవైనా 2 లేదా 3 విద్యా ప్రమాణాలకనుగుణంగా ప్రశ్నాపత్రాన్ని ఉపాధ్యాయులే తయారుచేసుకొని నిర్వహించి, మూల్యాంకనం చేసి, నల్లబల్లపై పూర్తిస్థాయి అవగాహనను చర్చ ద్వారా కల్పించాలి.
- ప్రశ్నాపత్రం రూపొందించుకోవడంలో ఉపాధ్యాయునికి స్వేచ్ఛ ఉంది. కొన్ని ప్రశ్నలను నల్లబల్లపై రాసి పీరియడ్ వ్యవధిలో పరీక్ష నిర్వహించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లలు సమాధానాలు రాయడానికి ప్రతి సబ్జక్టుకు ప్రత్యేక నోటు పుస్తకం ఉండాలి.
- ఈ నోట్ పుస్తకంలోని సమాధానాలను ఉపాధ్యాయులు దిద్ది, మార్కులు CCE రిజిష్టర్‌లో నమోదుచేయాలి.

**లఘు పరీక్షాంశాలు :-**

- భావనలపై అవగాహన (ప్రశ్న/జవాబు)
- పటాలను విశ్లేషించటం, పటంలో ప్రాంతాలను గుర్తించడం.
- సేకరించిన సమాచారంపై విశ్లేషణ.
- సామాజిక అంశాలపై అవగాహన, అనుభవాల విశ్లేషణ.
- ప్రశంస, విలువలు.
- **ప్రతి FA లో లఘు పరీక్షను 20 మార్కులకు, మిగిలిన వాటిని ఒక్కొక్క దానిని 10మార్కులకు నిర్వహించాలి. కాని రికార్డు చేయునపుడు వానిని 5 మార్కుల చొప్పున కుదించి రికార్డు చేయాలి.**

❍ ఫార్మేటివ్ మూల్యాంకనం వివరాలను కింది విధంగా నమోదు చేయాలి.

| క. సంఖ్య | విద్యార్థి పేరు | ఇచ్చిన అంశాన్ని చదివి వ్యాఖ్యానించడం; సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడం 5 మా॥ | రాత అంశాలు (Written Works) 5 మా॥ | ప్రాజెక్టు పని 5 మా॥ | లఘు పరీక్ష (Slip Test) 5 మా॥ | మొత్తం మార్కులు 20 మా॥ |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

❍ నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని సంవత్సరంలో 4 సార్లు నిర్వహించాలి. (జూలై, ఆగష్టు, నవంబర్, జనవరి/ఫిబ్రవరిలలో)

❍ 4 సార్లు నిర్వహించిన పిమ్మట సంవత్సరాంతంలో వాటి సరాసరి మార్కులను 20కు లెక్కగట్టి బోర్డుకి అందచేయాలి.

**నోట్ :** నిర్మాణాత్మక మూల్యాంకనంలో రాత అంశాలకు ఒక నోటుబుక్‌ను (200 పేజీలు), మిగిలిన మూడింటికి కలిపి ఒక నోటుబుక్‌ను (200 పేజీలు) పెట్టి దానిలోనే రాయాలి. వానిని ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు పరిశీలించి, సూచనలు రాసి మార్కులు ఇవ్వాలి. ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకన సమయంలో మొదటి పేపరు మరియు రెండవ పేపరు పాఠాల ఆధారంగా పరీక్షించాలి. వానిలో విద్యార్థి పొందిన మార్కులలో సగము మార్కులు మొదటి పేపరుకు మిగతా సగం మార్కులు రెండవ పేపరుకు నమోదు చేయాలి.

# ప్రాజెక్టు వివరాలు - నమూనా ప్రాజెక్టులు

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| 1. | భారతదేశం–భౌగోళిక స్వరూపాలు | 1. భౌగోళిక అంశాలతో భారతదేశ నమూనాను తయారు చేసి, వివిధ శిఖరాల ఎత్తులలో తేడాలు చూపుతూ, నదులను, అడవులను గుర్తించి, విశ్లేషించండి. | ❍ అట్లాసు<br>❍ భారతదేశ భౌగోళిక అంశాల ఉబ్బెత్తు పటం (Raised Relief map)<br>❍ బంకమట్టి, ఇసుక<br>❍ ధర్మాకోల్ షీట్<br>❍ ఛార్టులు<br>❍ స్కెచ్‌పెన్<br>❍ భారతదేశ భౌగోళిక అంశాల సమాచారం | ⁕ విద్యార్థులు జట్లలో పాల్గొనాలి.<br>⁕ అట్లాసు సహాయంతో ధర్మాకోల్ షీట్ పై వివిధ ఎత్తులతో భౌగోళిక అంశాల తయారీ.<br>⁕ యూ ట్యూబ్, గ్రంథాలయ పుస్తకాల నుండి సమాచార సేకరణ<br>⁕ ఛార్టు పై భౌగోళిక సేకరణ అంశాల వివరణ–పట్టికలు<br>⁕ ప్రాజెక్టు ప్రణాళిక మొదలుకొని చివరిదాకా పాటించిన సోపానాలు, విశ్లేషణలతో నివేదిక తయారీ.<br>⁕ తరగతి గదిలో నమూనా ప్రదర్శన.<br>⁕ నివేదిక సమర్పణ – చర్చ. |
| 2. | అభివృద్ధి భావనలు | 2. భారతదేశంలోని ఏవేని 5 రాష్ట్రాలకు సంబంధించిన దిగువ సమాచారాన్ని సేకరించి, ఆయా రాష్ట్రాల అభివృద్ధి భావనలకు సంబంధించిన ఒక నివేదికను తయారు చేయండి.<br>ఎ)తలసరి ఆదాయం<br>బి)ఆయు: ప్రమాణం, | ❍ భారతదేశం, ఇతర దేశాల వివిధ, జీవనోపాధుల సమాచారం.<br>❍ జీవనోపాధులు గురించిన వార్తాపత్రికలు/ మ్యాగజైన్ల క్లిప్పింగ్స్.<br>❍ తలసరి ఆదాయం, ఆయు: ప్రమాణం, అక్షరాస్యత, శిశు మరణాలు, మొదలైన వివిధ రాష్ట్రాలకు సంబంధించిన | ⁕ జట్లలో పాల్గొనాలి.<br>⁕ జట్లలోని విద్యార్థులు సమాచార సేకరణకై వివిధ అంశాల వారీ విడిపోయి బాధ్యత స్వీకరించాలి.<br>⁕ సమాచార సేకరణా ప్రశ్నలు, ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రశ్నలు, పట్టికలు ముందుగానే తయారు చేసుకుని సమాచారాన్ని సేకరించాలి.<br>⁕ సేకరించిన సమాచారాన్ని పట్టికలలో నమోదు చేసి విశ్లేషించాలి.<br>⁕ ఛార్టుపై చిత్రాలు అంటించి, పట్టికలు రాయాలి.<br>⁕ అభివృద్ధి భావనలపై తమ విశ్లేషణను నివేదిక రూపంలో తయారు చేసుకోవాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | సి) అక్షరాస్యత,<br>డి) శిశు మరణాలు | సమాచారం, పట్టికలు.<br>❍ కుటుంబ పెద్దలు, ఇంటి ప్రక్కన నివసించే ప్రజలు, అధికారులతో ఇంటర్వ్యూ – సమాచార సేకరణ.<br>❍ అట్లాసు<br>❍ ఛార్టులు, స్కెచ్‌పెన్<br>❍ వివిధ జీవనోపాధులు, వనరులకు సంబంధించిన చిత్రాలు<br>❍ ఇంటర్‌నెట్ నుండి అదనపు సమాచారం. | ⁎ విద్యార్థులందరూ తమ సొంత నివేదికలను రూపొందించుకోవాలి.<br>ఛార్టులు, నివేదిక ప్రదర్శన – చర్చ. |
| 3. | ఉత్పత్తి, ఉపాధి | 3. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి, దేశాభివృద్ధిలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్రను విశ్లేషించండి. | ❍ ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు సంబంధించిన సమాచారం, పట్టికలు, చిత్రాలు.<br>❍ భారతదేశ రాజకీయ పటం.<br>❍ జాతీయోత్పత్తికి సంబంధించిన వార్తాపత్రికలు/ మ్యాగజైన్ల నుండి వార్తలు, చిత్రాలు, పట్టికల క్లిప్పింగ్స్.<br>❍ పరిశ్రమల వారీ కార్మికుల వివరాలు. | ⁎ వ్యక్తిగత/జట్టు ప్రాజెక్టుగా విద్యార్థులు పాల్గొనాలి.<br>⁎ కేస్‌స్టడీ, ఇంటర్వ్యూ, సమాచార పట్టికల కోసం ప్రశ్నావళి రూపొందించుకొని, సమాచారం సేకరించాలి.<br>⁎ కేస్‌స్టడీ, ఇంటర్వ్యూ, ఇంటర్‌నెట్, వార్తాపత్రికల నుండి అంశాల వారీ సేకరించిన సమాచారాన్ని పట్టికలలో నమోదు చేయాలి.<br>⁎ నమోదు చేసిన అంశాలను విడివిడిగా, అనగా ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, స్థూల జాతీయోత్పత్తి, భారతదేశంలో పని పరిస్థితులు–ఉపాధి, వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్ర మొదలైన వాటిని దేశాభివృద్ధి పరంగా విశ్లేషించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | ❍ స్థూల జాతీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా–సమాచారం, గ్రాఫులు.<br>❍ వ్యవసాయ రంగానికి సంబంధించిన కేస్ స్టడీలు–ప్రశ్నావళి.<br>❍ వివిధ రంగాల వారితో ఇంటర్వ్యూ – సమాచార సేకరణ.<br>❍ ఛార్టులు, స్కెచ్‌పెన్.<br>❍ ఇంటర్‌నెట్ సమాచారం | ⁎ ఉపాధి అవకాశాలు, పరిస్థితులను మెరుగుపరచడాన్ని చేరుస్తూ దేశాభివృద్ధిపై నివేదిక తయారు చేయాలి.<br>⁎ ఛార్టులను, నివేదికలను ప్రదర్శించి, చర్చించాలి. |
| 4. | భారతదేశ శీతోష్ణస్థితి | 4. భారతదేశ శీతోష్ణస్థితిలోని మార్పులు వ్యవసాయ రంగంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతున్నాయో విశ్లేషించి, నివేదికను తయారు చేయండి. | ❍ శీతోష్ణస్థితి కాలాలు, కారకాలపైన సమాచారం.<br>❍ తమ గ్రామం/ పట్టణం యొక్క ఒక నెల రోజుల ఉష్ణోగ్రత, వర్షపాతం వివరాలు.<br>❍ శీతోష్ణస్థితిని తెలిపే క్లైమోగ్రాఫులు, పట్టికలు, పటాలు, చిత్రాలు.<br>❍ భారతదేశం<br>❍ శీతోష్ణస్థితి మార్పులను తెలుసుకునే విధానాలపై తమ తల్లిదండ్రులు ఇతర పెద్దలతో | ⁎ వ్యక్తిగతంగా జట్లలో పాల్గొనాలి.<br>⁎ ఇంటర్వ్యూకై ప్రశ్నావళి, సమాచార పట్టికలు సిద్ధం చేసుకుని సంబంధిత వ్యక్తుల నుండి సమాచారం సేకరించాలి.<br>⁎ టి.వి., వార్తాపత్రికల నుండి ఇతర అంవసరమైన సమాచారం, నెలరోజుల శీతోష్ణస్థితి వివరాలు సేకరించాలి.<br>⁎ భూగోళం వేడెక్కడంపై సమాచారం సేకరించాలి.<br>⁎ సేకరించిన సమాచారాన్ని నమోదు చేసి, శీతోష్ణస్థితి, అంశాలు, వాటి ప్రభావం ఆధారంగా విశ్లేషణ చేయాలి.<br>⁎ వ్యవసాయంపై శీతోష్ణస్థితి ప్రభావంపై ప్రత్యేక విశ్లేషణ రూపొందించాలి.<br>⁎ విశ్లేషణలతో నివేదిక రూపొందించి, పటాలు, చిత్రాల ద్వారా తరగతిలో ప్రదర్శించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | ఇంటర్వ్యూ.<br>○ వాతావరణ శాఖ నుండి సమాచారం.<br>○ టి.వి., వార్తా పత్రికల ద్వారా ఉష్ణోగ్రతా ఇతర శీతోష్ణస్థితి అంశాల సమాచారం సేకరణ.<br>○ భూగోళం వేడెక్కడంపై సమాచారం. | ⁕ శీతోష్ణస్థితి ప్రభావం అభివృద్ధిపై చర్చించాలి. |
| 5. | భారతేశ నదులు, నీటివనరులు | 5. నీటి సక్రమ వినియోగం కోసం చేపట్టాల్సిన చర్యలపై ఒక నివేదికను తయారు చేయండి. | ○ భారతదేశ నదులు, జలాలు–పటం.<br>○ నదుల, భూగర్భ జలాల సమాచారం.<br>○ వివిధ అవసరాలకు నీటి వినియోగం –సమాచారం.<br>○ కేస్‌స్టడీలు–హి వారే బజారు, ఇతర గ్రామాలు.<br>○ పెద్దలు, గ్రామస్థులతో నీటివినియోగం, కాలుష్యం, నివారణా చర్యలపై ఇంటర్వ్యూ.<br>○ నీటివనరుల ప్రాజెక్టుల చిత్రాలు.<br>○ ప్రపంచ నదులు, ఆంధ్రప్రదేశ్‌లోని నదుల పటం.<br>○ ఇంటర్‌నెట్, వార్తాపత్రికల నుండి | ⁕ వ్యక్తిగతంగా/జట్లలో పాల్గోనాలి.<br>⁕ నీటిసక్రమవినియోగం, చేపట్టాల్సిన చర్యలపై పెద్దలతో జరపాల్సిన ఇంటర్వ్యూ ప్రశ్నావళి రూపొందించుకోవాలి.<br>⁕ నీటి వనరులు, నదులు, వినియోగంపై సమాచారం సేకరించాలి.<br>⁕ భారతదేశపటంలో నదులను, ప్రాజెక్టులను గుర్తించాలి.<br>⁕ నీటిసమ మరియు హేతుబద్ధ వినియోగంపై సమాచారం సేకరించాలి.<br>⁕ సేకరించిన సమాచారాన్ని నమోదు చేసి, పట్టికలు, సంబంధిత చిత్రాలు, పటాలను ఛార్టులపై అంటించాలి.<br>⁕ సమాచారాన్ని విశ్లేషించి, నీటి సక్రమ వినియోగం, ప్రభుత్వ కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలతో నివేదిక తయారు చేయాలి.<br>⁕ తరగతి గదిలో నివేదిక ప్రదర్శన, విద్యార్థుల మధ్య చర్చను నిర్వహించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | నీటి వినియోగ క్లిప్పింగ్స్.<br>❍ నీటి సమవినియో-గానికై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు. | |
| 6. | ప్రజలు | 6. భారతదేశాభి-వృద్ధిపై వివిధ నివాస ప్రాంతాల ప్రభావాన్ని విశ్లేషిస్తూ నివేదికను తయారు చేయండి. | ❍ భారతదేశం, ఆంధ్ర ప్రదేశ్ ప్రపంచ-భౌతిక, రాజకీయ పటాలు.<br>❍ 2001, 2011, 2014 జనగణన వివరాలు, పట్టికలు.<br>❍ చుట్టు ప్రక్కల నివసించే కుటుంబాల జనాభా వివరాలు.<br>❍ ప్రపంచ జనాభా పెరుగుదల వివరాలు.<br>❍ దేశాభివృద్ధిపై జనాభా పాత్ర.<br>- వార్తాపత్రికల క్లిప్పింగ్స్, గ్రంథాలయాల నుండి సమాచారం.<br>- ఛార్టులు, స్కెచ్‌పెన్<br>- ఇంటర్‌నెట్ | * జనాభా వివరాలను జనగణన నుండి సేకరించుకోవాలి.<br>* సమాచార పట్టికలను దేశ, ప్రాంత, ప్రపంచ వారీ రూపొందించుకోవాలి.<br>* దేశ, ప్రాంత వివరాలను పోలుస్తూ గ్రాఫ్‌లు రూపొందించాలి.<br>* భౌగోళిక వనరుల ఆధారంగా జనాభా పెరుగుదల, తగ్గుదలను విశ్లేషించాలి.<br>* రూపొందించిన సమాచారం సహాయంతో భారతదేశాభివృద్ధిపై జనాభా పెరుగుదల ప్రభావాన్ని విశ్లేషించాలి.<br>* విశ్లేషణల ఆధారంగా నివేదిక రూపొందించి తరగతిలో ప్రదర్శించాలి.<br>* నివేదికపై చర్చించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| 7. | ప్రజలు–నివాస ప్రాంతాలు | 7. జీవన విధానంపై వివిధ నివాస ప్రాంతాల ప్రభావాన్ని విశ్లేషిస్తూ నివేదికను తయారు చేయండి. | ❍ వివిధ నివాస ప్రాంతాల చిత్రాలు.<br>❍ భారతదేశ భౌతిక, రాజకీయ పటాలు.<br>❍ నివాస ప్రాంతాలు ఏర్పడటం, వ్యవసాయ వృద్ధి, పట్టణాల ఆవిర్భావంపై సమాచార సేకరణ.<br>❍ వివిధ ప్రాంతాల ప్రజల జీవన విధానం – నివాస ప్రాంతాల ప్రభావం పై సమాచార సేకరణ.<br>❍ 2014 జనగణన వివరాలు.<br>❍ పట్టణీకరణ సమాచారం<br>❍ ఇంటర్‌నెట్, వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>❍ ఛార్టులు, స్కెచ్‌పెన్. | * వ్యక్తిగత/జట్టు ప్రాజెక్టుగా పాల్గొనాలి.<br>* వివిధ నివాస ప్రాంతాలను గుర్తించి, ప్రాంతాల వారీ జీవన విధాన సమాచారాన్ని సేకరించాలి.<br>* వ్యవసాయాభివృద్ధి, పట్టణాల ఆవిర్భావంపై సమాచారం సేకరించాలి.<br>* సేకరించిన సమాచారాన్ని పట్టికలు, గ్రాఫ్‌ల రూపంలో నమోదు చేసి విశ్లేషించాలి.<br>* విశ్లేషణలపై నివేదకలను తయారు చేసి, ఛార్టుల సాయంతో తరగతిలో ప్రదర్శించాలి.<br>* నివేదికపై చర్చను నిర్వహించాలి. |
| 8. | ప్రజలు – వలసలు | 8. వలసలకు కారణాలను, అవి చూపే ప్రభావాలను విశ్లేషిస్తూ, నివారణా చర్యలను సూచిస్తూ, నివేదికను రాయండి. | ❍ వివిధ వలసలకు కారణాలపై సమాచారం.<br>❍ వలసల వలన జీవన విధానంలో మార్పులపై సమాచారం.<br>❍ వలసల ప్రభావంపై సమాచారం, కేస్‌స్టడీ, ఇంటర్వ్యూ.<br>❍ వార్తాపత్రికలు, మ్యాగజైన్స్, ఇంటర్‌నెట్ నుండి | * విద్యార్థులు వ్యక్తిగతంగా ప్రాజెక్టులో పాల్గొనాలి.<br>* సమాచార సేకరణ, ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నావళితో సంబంధిత వ్యక్తులను ఇంటర్వ్యూ చేసి, సమాచారం సేకరించాలి.<br>* పట్టణీకరణ, కాలానుగుణ వలసల సమాచారాన్ని నమోదు చేయాలి.<br>* వలసలకు కారణాలు, జీవనంలో వచ్చే మార్పులపైన నమోదు చేసిన సమాచారాన్ని విశ్లేషించి, వలసల నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | సమాచారం.<br>○ చుట్టు ప్రక్కల వలస వచ్చిన వారితో ఇంటర్వ్యూ.<br>○ భారతదేశ భౌతిక, రాజకీయ, పట్టణ జనాభాను సూచించు పటాలు, చిత్రాలు, పట్టికలు.<br>○ ఛార్టులు. | * నివేదికలను తయారుచేసి తరగతిలో ప్రదర్శించి, చర్చను చేపట్టాలి. |
| 9. | రాంపురం – గ్రామ ఆర్థిక వ్యవస్థ | 9. మీ గ్రామ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్న వివిధ వనరుల వివరాలను (పనులు, వ్యవసాయ ఉత్పత్తి, గ్రామ రవాణా వంటివి) సేకరించి, విశ్లేషించి, అభివృద్ధి చర్యలను సూచిస్తూ నివేదికను తయారు చేయండి. | ○ తమ గ్రామ పటం, మండల పటం<br>○ వనరుల సమాచారం<br>○ వివిధ వనరుల వివరాలు<br>○ సర్పంచ్ నుండి నిధులు, వినియోగం సమాచారం<br>○ పెద్దలతో ఇంటర్వ్యూ<br>○ క్షేత్ర పర్యటన – గ్రామ వివరాల సేకరణ<br>○ ఛార్టులు<br>○ వివిధ పనుల చిత్రాలు | * తమ గ్రామ పటాన్ని, మండల పటాన్ని తయారుచేసి, వివిద వనరులను గుర్తించాలి.<br>* గ్రామ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడే పనులు, వ్యవసాయ ఉత్పత్తి, గ్రామ రవాణా వ్యవస్థ, మార్కెట్ మొదలైన వాటి వివరాలు సేకరించాలి.<br>* సేకరించిన సమాచారాన్ని పట్టికలు, గ్రాఫ్‌ల రూపంలో నమోదు చేయాలి.<br>* ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న అంశాలను, అభివృద్ధి చర్యలను సూచిస్తూ నివేదిక తయారు చేయాలి.<br>* నివేదిక ప్రదర్శన, చర్చ. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| 10. | ప్రపంచీకరణ | 10. భారతదేశంలో బహుళజాతి సంస్థల ఉత్పత్తుల వివరాలను సేకరించి, అవి స్వదేశీ ఉత్పత్తులపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించి, నష్టాల నివారణా చర్యలను సూచిస్తూ, ఒక నివేదికను రాయండి. | ○ బహుళజాతి సంస్థల ఉత్పత్తులను సూచించే చిత్రాలు, ఉత్పత్తులు.<br>○ భారతదేశ వాణిజ్యం, విదేశీ వాణిజ్యం, మార్కెట్ వ్యవస్థ, షేర్‌మార్కెట్, బహుళ జాతి సంస్థలు, దేశీయ సంస్థలకు సంబంధించిన సమాచారం.<br>○ వార్తాపత్రికలు, మ్యాగజైన్స్ నుండి ప్రపంచీకరణ వార్తల క్లిప్పింగ్స్.<br>○ ఇంటర్‌నెట్ నుండి ప్రపంచీకరణ సమాచారం.<br>○ స్వదేశీ ఉద్యమ వివరాలు.<br>○ భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం, సమస్యలు, పరిష్కారాల సమాచారం.<br>○ చార్టులు, ప్రపంచ, భారతదేవ, ఆంధ్రప్రదేశ్ పటాలు. | ⁕ వ్యక్తిగతంగా/జట్లలో పాల్గొనాలి.<br>⁕ దేశంలో ఉన్న స్వదేశీ సంస్థలు, బహుళజాతి సంస్థలు, ప్రపంచీకరణ ప్రభావం, మార్కెట్ ఒడిదుడుకులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలి.<br>⁕ సేకరించిన సమాచారాన్ని పట్టికలు, గ్రాఫ్‌లు, వ్యాసాలు రూపంలో నమోదు చేసి భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం ఎలా ఉందో విశ్లేషించాలి.<br>⁕ నష్టాల నివారణా చర్యలు, సలహాలు, సూచనలతో నివేదిక రూపొందించాలి.<br>⁕ తరగతిలో నివేదికను ప్రదర్శించి, ప్రపంచీకరణ దృష్ట్యా భారతదేశ అభివృద్ధిపై చర్యను చే పట్టాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| 11. | ఆహారభద్రత | 11. మీ ప్రాంతంలో అందరికీ ఆహారం అందుబాటు కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వివరాలు సేకరించి అవి ఎలా అమలవు-తున్నాయో, విశ్లేషణతో కూడిన ఒక నివేదికను తయారు చేయండి. | ❍ భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమ గ్రామ రాజకీయ పటం.<br>❍ ప్రజాపంపిణీ వ్యవస్థ, ఇతర ప్రభుత్వ ఆహార సంబంధిత కార్యక్రమాల సమాచారం.<br>❍ పోషకాహార స్థాయి వివరాలు<br>❍ అంగన్‌వాడీల సందర్శన.<br>❍ పిడియస్, అంగన్‌వాడీ, వైద్యులు, యఫ్‌సిఐ మొదలగు అధికారులతో ఇంటర్వ్యూ.<br>❍ ఇంటర్నెట్, వార్తా పత్రికల సమాచారం | * వ్యక్తిగతంగాను/ జట్లలోను ప్రాజెక్టులో పాల్గొనాలి.<br>* తమ చుట్టు ప్రక్కల, వివిధ ప్రజలకు, పనివారికి ఆహారం సమానంగా అందుతోందా లేదా సమాచారం సేకరించాలి.<br>* ప్రజాపంపిణీ అధికారులు, అంగన్‌వాడీ సభ్యులను సంప్రదించి ఆహార అందుబాటుపై చర్చించాలి.<br>* వైద్యుని సంప్రదించి పోషకాహార వివరాలు సేకరించాలి.<br>* సేకరించిన సమాచారాన్ని పట్టికలలో నమోదు చేసి, విశ్లేషించాలి.<br>* ఛార్టులు, చిత్రాలు, విశ్లేషణలతో నివేదిక రూపొందించి తరగతిలో ప్రదర్శించాలి.<br>* అందరికీ ఆహారంపై చర్చను చేపట్టాలి. |
| 12. | సమానత – సుస్థిర అభివృద్ధి | ఎ) సుస్థిర అభివృద్ధిపై ప్రభావం చూపుతున్న పర్యావరణ సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాల విశ్లేషణతో, ఒక నివేదికను తయారు చేయడి. | ❍ భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాజకీయ పటాలు, చిత్రాలు.<br>❍ భారతదేశంలో వార్షిక ఆదాయం–2010 సర్వేరిపోర్టు.<br>❍ వనరుల పంపిణీ, పర్యావరణ సమస్యలు, పర్యావరణ ఆధారిత వ్యవసాయం, | * వార్షిక ఆదాయం, 2010 రిపోర్టు, పర్యావరణ హక్కులు, పరిశ్రమలు, ఉపాధి, అభివృద్ధిపై సమాచార సేకరణ.<br>* కేస్‌స్టడీ, రైతులతో, పారిశ్రామిక అధికారులతో ప్రశ్నావళి ద్వారా ఇంటర్వ్యూ, సమాచార సేకరణ.<br>* పర్యావరణ సమస్యలు – అభివృద్ధిపై ప్రభావం, చిప్కో ఉద్యమం, భూదానోద్యమ వివరాల సేకరణ<br>* సేకరించిన సమాచారాన్ని పట్టికలలో, గ్రాఫ్‌ల ద్వారా, చిత్రాల ద్వారా నమోదు చేయుట. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | పంటలు, పరిశ్రమలు, ఉపాధులకు సంబంధించిన సమాచారం.<br>○ పర్యావరణంపై ప్రజల హక్కులు– సమాచారం.<br>○ కేస్‌స్టడీలు<br>○ పెద్దలు, పారిశ్రామిక అధికారులు, రైతులతో ఇంటర్వ్యూ.<br>○ చిప్కో ఉద్యమ సమాచారం, భూదానోద్యమం ఇతర వివరాలు.<br>○ ఖనిజాల లభ్యత సమాచారం.<br>○ ఇంటర్నెట్, వార్తా పత్రికల నుండి సమాచారం. | ⁕ నమోదు చేసిన సమాచారాన్ని పర్యావరణ పరిరక్షణ–అభివృద్ధి దృష్ట్యా విశ్లేషణ చేయుట.<br>⁕ విశ్లేషణతో నివేదిక తయారీ ప్రదర్శన – చర్చ. |
| | | బి) మీ ఇంట్లో సేంద్రియ ఎరువును తయారు చేసి, మొక్కలను పెంచి, అది పర్యావరణ పరిరక్షణకు ఏ విధంగా తోడ్పడిందో విశ్లేషించి, నివేదికను రూపొందించండి. | ○ పెద్దపాత్ర, నీరు.<br>○ మట్టి, కొబ్బరిపీచు<br>○ కూరగాయల పొట్టు, ఇతర వ్యర్థపదార్థాలు<br>○ వానపాములు<br>○ మొక్కలు, కుండీలు<br>○ సేంద్రియ ఎరువులపై సమాచారం<br>○ రైతులతో చర్చ | ⁕ వ్యక్తిగతంగా ప్రాజెక్టును నిర్వహించాలి.<br>⁕ సేంద్రియ ఎరువులు, లాభాలపై సమాచారాన్ని రైతులతో ఇంటర్వ్యూ చేసి వారు ఇచ్చిన సమాచారాన్ని సేకరించాలి.<br>⁕ పెద్దపాత్రను తీసుకుని రంధ్రాలు చేసి, పైన కొబ్బరిపీచును వేయాలి. పీచుపై పలుచటి మట్టి పొరను వేయాలి.<br>⁕ దీనిపైన కూరగాయలపొట్టు, ఇతర |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | ❍ ఛార్టులు, స్కెచ్‌పెన్<br>❍ నర్సరీ సందర్శన | వ్యర్థపదార్థాలను వేయాలి.<br>* పైన మరియొక పొరమట్టిని వేయాలి<br>* కూరగాయుల వ్యర్థాలను మళ్ళీ పొరలాగా వేయాలి.<br>* మట్టితో కప్పాలి.<br>* వారం తరువాత దీంట్లోకి వానపాములను ప్రవేశ పెట్టాలి.<br>* ఇది కుళ్లిన తరువాత ఈ మట్టిని మొక్కలు పెంచడానికి ఉపయగించాలి.<br>* ఈ ప్రక్రియ మొత్తం ఛార్టు రూపంలో వ్రాసి తరగతిలో వివరించాలి.<br>* నివేదికపైన చర్చను చేపట్టి పర్యావరణ పరిరక్షణను ఎలా పెంపొందించాలో అవగాహనకు రావాలి. |
| 13. | భారతదేశ జాతీయోద్యమం–దేశవిభజన, స్వాతంత్ర్యం : 1939–1947 | భారత జాతీయోద్యమంలో పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకుల చిత్రాలు, వివరాలు సేకరించి వారు చేసిన పోరాటాలతో ఆల్బమ్‌ను, నివేదికను తయారు చేయండి. | ❍ భారతదేశ పటం<br>❍ భారతజాతీయోద్యమం స్వాతంత్ర్యం, నాయకుల బలిదానం యొక్క సమాచారం.<br>❍ నాయకుల చిత్రాలు<br>❍ ఛార్టులు – స్కెచ్‌పెన్<br>❍ ఇంటర్నెట్, వార్తాపత్రికల క్లిప్పింగ్స్, మ్యాగజైన్ల నుండి సమాచారం. | * భారతజాతీయోద్యమ చరిత్ర, స్వాతంత్ర్యం రాకకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, నమోదు చేసి, విశ్లేషించాలి.<br>* నివేదికను రాసి, తరగతిలో ప్రదర్శించి, చర్చించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| 14. | స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం | భారత రాజ్యాంగంపై మీ పెద్దల, రాజకీయ ప్రతినిధుల అనుభవాలను ముఖాముఖి (ఇంటర్వ్యూ) ద్వారా సేకరించి, విశ్లేషణతో నివేదికను తయారు చేయండి. | ❍ రాజ్యాంగ విశిష్టతలు, ముఖ్యాంశాలు, లక్షణాల గురించిన సమాచారం.<br>❍ దేశాభివృద్ధికి రాజ్యాంగ తోడ్పాటుపైన సమాచారం.<br>❍ పెద్దలతో రాజ్యాంగం పై వారి అనుభవాల ఇంటర్వ్యూ.<br>❍ రాజ్యాంగ సభలు, సమావేశాల చిత్రాలు.<br>❍ రాజకీయ నాయకులు, సర్పంచు, వార్డ్‌మెంబర్‌తో ముఖాముఖి. | ✳ వ్యక్తిగతంగాను/జట్లలోను ప్రాజెక్టును విద్యార్థులు చేపట్టాలి.<br>✳ మనదేశ రాజ్యాంగ నిర్మాణం, వివిధ నాయకుల పాత్ర, రాజ్యాంగ లక్షణాలు, రాజ్యాంగ విశిష్టతల సమాచారం సేకరించాలి.<br>✳ సేకరించిన సమాచారాన్ని నమోదు చేసి, మన రాజ్యాంగ విశిష్టతలను విశ్లేషించాలి.<br>✳ విశ్లేషణను, చిత్రాలతో నివేదిక రూపంలో రాయాలి.<br>✳ తరగతి గదిలో నివేదికను సమర్పించి చర్చను చేపట్టాలి.<br>✳ తమ పెద్దలను, రాజకీయ ప్రతినిధులను ఇంటర్వ్యూ చేసిన రాజ్యంగం పై వారి అనుభవాలను సేకరించాలి. |
| 15.<br><br>16. | స్వతంత్ర భారతదేశం మొదటి ముప్పై సంవత్సరాలు 1947–1977<br>రాజకీయ ధోరణుల ఆవిర్భావం : 1972–2000 | 1947 నుండి ప్రస్తుత కాలం వరకు భారతదేశంలో ఆవిర్భవించిన ఏవేని అయిదు జాతీయ పార్టీల లక్ష్యాల వివరాలు సేకరించి, దేశాభివృద్ధిలో వాటి పాత్రను విశ్లేషించి, ఒక నివేదికను రూపొందించండి. | ❍ భారతదేశ పటం.<br>❍ 1947 నుండి ప్రస్తుత కాలం వరకు ఆవిర్భవించిన ఐదు రాజకీయ పార్టీల వివరాలు, ఉద్యమాల సమాచారం.<br>❍ అత్యవసర పరిస్థితి – దుష్ఫలితాల సమాచారం.<br>❍ సాంకేతిక అభివృద్ధి సమాచారం.<br>❍ 1947 నుండి ప్రస్తుత కాలందాకా దేశంలో జరిగిన ముఖ్య సంఘటనల టైమ్‌లైన్ ఛార్టు. | ✳ జట్లలో ప్రాజెక్టు విద్యార్థులు చేపట్టి వివిధ సమాచార సేకరణ బాధ్యతలను పంచుకోవాలి.<br>✳ 1947 నుండి ఇప్పటిదాకా జరిగిన సంఘటనల టైమ్‌లైన్ ఛార్టు సమాచార సేకరణ, రాజకీయ పార్టీల కార్యకలాపాల పూర్తి సమాచారం సేకరించి పట్టికలలో నమోదు చేయాలి.<br>✳ నమోదు చేసిన సమాచారాన్ని దేశాభివృద్ధి దృష్ట్యా విశ్లేషించాలి.<br>✳ విశ్లేషణను నివేదికలాగా రూపొందించి, చిత్రాలను చేర్చి తరగతిలో ప్రదర్శించాలి.<br>✳ అభివృద్ధిపై రాజకీయాల పాత్రపై చర్చించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| | | | ○ వివిధనాయకుల చిత్రాలు, వారు చేసిన పనుల సమాచారం.<br>○ పెద్దలతో ఇంటర్వ్యూ.<br>○ వార్తాపత్రికలు, మ్యాగజైన్స్, ఇంటర్నెట్ నుండి 1947 నుండి ప్రస్తుత కాలందాకా సమాచారం.<br>○ ఛార్టులు, చిత్రాలు, స్కెచ్‌పెన్స్. | |
| 17. | సమకాలీన సామాజిక ఉద్యమాలు | కింద ఇవ్వబడిన ఏవైనా రెండు ఉద్యమాల గురించి వివరాలు సేకరించి, మీ ప్రాంతంలో ఈ ఉ ద్యమాల పనితీరు, ప్రభావాన్ని విశ్లేషించి, ఒక నివేదికను తయారు చేయండి.<br>అ) అక్షరాస్యతోద్యమం<br>ఆ) వరకట్న నిషేధం<br>ఇ) వితంతు పునర్వివాహం<br>ఈ) మద్యపాన నిషేధం<br>ఉ) అంటరానితనం<br>ఊ) లింగ వివక్ష | ○ భారతదేశం, ఆంధ్రప్రదేశ్ పటాలు.<br>○ తగ గ్రామంలో సంభవించిన ఏవైనా రెండు సామాజిక ఉద్యమాలు : అక్షరాస్యత, వరకట్నం, వితంతు పునర్వివాహం, మద్యపాన నిషేధం, అంటరానితనం, లింగవివక్షకు సంబంధించిన ఉద్యమాలు, నాయకుల సమాచారం, చిత్రాలు.<br>○ వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>○ మ్యాగజైన్స్, గ్రంథాలయాలు, ఇంటర్నెట్ నుండి సమాచారం.<br>○ ఛార్టులు, చిత్రాలు, ఫోటోలు. | * విద్యార్థులు జట్లలో పాల్గొంటూ ఉద్యమాల సమాచారాన్ని సేకరించాలి.<br>* ఉద్యమాల టైమ్‌లైన్ ఛార్ట్ ఉద్యమ కారణాలు, జరిగిన ప్రదేశాలు, ఫలితాలు, పాల్గొన్న నాయకులు, ప్రజల వివరాలు సేకరించాలి.<br>* సేకరించిన సమాచారాన్ని ఉద్యమ వారీగి విడివిడిగా నమోదు చేయాలి.<br>* పట్టికలు, గ్రాఫ్‌లలో నమోదు చేసిన సమాచారాన్ని ప్రాంతాల వారీ విశ్లేషించాలి.<br>* విశ్లేషణపై నివేదికను రూపొందించి, ప్రదర్శించి, చర్చించాలి. |

| క్రమ సంఖ్య | పాఠం పేరు | ప్రాజెక్టు | కావలసిన సామగ్రి | నిర్వహణా విధానం |
|---|---|---|---|---|
| 18. | పౌరులు, ప్రభుత్వాలు | మీ హెడ్మాష్టరును ఇంటర్వ్యూను చేసి, పాఠశాల నిధులు, ఖర్చులకు సంబంధించిన వివరాలను సేకరించి, పాఠశాల అభివృద్ధికై నిధులను వినియోగించి తీరును విశ్లేషిస్తూ నివేదికను రూపొందించండి. | ○ కేస్‌స్టడీ సమాచార హక్కు<br>○ పాఠశాల హెడ్మాష్టరుతో నిధులు, ఖర్చులపై ఇంటర్వ్యూ.<br>○ నిధులు, ఖర్చులకు సంబంధించిన ప్రశ్నావళి.<br>○ ఛార్టులు, స్కెచ్‌పెన్ | * విద్యార్థులు జట్లలో ప్రాజెక్టును నిర్వహించాలి.<br>* ఇంటర్వ్యూ కోసం ప్రశ్నావళిని రూపొందించుకోవాలి.<br>* హెడ్మాష్టరును ప్రశ్నావళి ద్వారా ఇంటర్వ్యూ చేసి, వివరాలు సేకరించాలి.<br>* సేకరించిన సమాచారాన్ని పట్టికలలో నమోదు చేసి, విశ్లేషించాలి.<br>* వివరాలతో పోస్టర్ రూపొందించాలి.<br>* నివేదికను తరగతిలో ప్రదర్శించి, చర్చించాలి. |

## ప్రాజెక్టు పని - ఒక ఉదాహరణ

ప్రాజెక్టు : సమాచార హక్కు చట్టం ద్వారా మీ ప్రాంతములోని వ్యక్తుల సమస్యలు పరిష్కరించబడిన వారి విజయ గాథలను గురించి ఒక నివేదిక తయారు చేయండి.

ఉపోద్ఘాతము : ప్రభుత్వ పాలనా వ్యవహారాలలో పారదర్శకతను పెంపొందించడానికి ప్రజలు కోరిన సమాచారాన్ని అందించడానికి ఉద్దేశించిన ఈ చట్టాన్ని భారత పార్లమెంటు ఆమోదించింది. ఇది ప్రజల అవసరాలు, తమ పనుల జాప్యానికి గల కారణాలను తెలుసుకోవడానికి అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు, విధుల పట్ల ఎంత బాధ్యతాయుతంగా పనిచేశారో తెలుసుకోవడానికి సామాజిక ఆస్తుల నిర్వహణకు ప్రభుత్వం వెచ్చించే నిధులు అవినీతిని నిర్మూలించుటకు పనుల జాప్యాన్ని నివారించుటకు ఈ చట్టం వ్యక్తుల చట్టంగా మారింది.

ఉద్దేశ్యం : మేము తీసుకొన్న ఈ ప్రాజెక్టు ద్వారా మా ప్రాంతంలో లబ్ధి పొందిన వారి విజయ గాథల స్ఫూర్తి ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ఈ ప్రాజెక్టును ఎంపిక చేసుకోవడం జరిగింది.

సమాచార సేకరణ : మా మండలంలోని మండల రెవిన్యూ కార్యాలయము మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయము నుండి ఈ మాసములో సమాచార హక్కు కింద దరఖాస్తు చేసినవారి

వివరాలు, వారు పొందిన వివరాలు మరియు మా గ్రామ పంచాయతులలో ఈ ఆర్థిక సంవత్సరానికి విడుదలైన విధులు, ఖర్చుల వివరాలు గురించి సమాచార హక్కు చట్టం కింద అడిగిన వారి వివరాలను సేకరించడం జరిగింది. ఈ సేకరణ కోసం ప్రశ్నావళి రూపొందించుకొని సర్వేచేయడం జరిగింది.

ప్రశ్నావళి (సర్వేనిర్వహణకు) :

1) సహచట్టం కింద దరఖాస్తు చేసిన వారి పేరు :

2) చిరునామా గ్రామం :

3) కోరుతున్న సమాచారం :

4) ఆర్థిక పరమైనదా?/సామాజిక పరమైనదా? :

5) కోరిన సమాచారం పొందినారా? లేదా? పొందకపోతే కారణాలు :

పై ప్రశ్నావళి ఆధారంగా ఏప్రిల్ మాసమునందు మండల రెవిన్యూ కార్యాలయమునకు కులధృవీకరణ పత్రము ఇవ్వకపోవడానికి గల కారణాలను కోరుతూ 5 దరఖాస్తులు, ప్రభుత్వ భూముల వివరణ కోరుతూ ఒక దరఖాస్తు, M.P.D.O కార్యాలయానికి మా గ్రామము నుండి మండల కేంద్రానికి, రోడ్డు బాగు చేయుటకు విడుదలైన నిధులు, ఖర్చుల గురించి ఒక దరఖాస్తు, మా గ్రామ పంచాయతీ కార్యాలయానికి గత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన నిధుల వివరాల గూర్చి ఒక దరఖాస్తు వచ్చినట్లు మా సర్వేలో తేలింది.


పై వివరాల ఆధారంగా ప్రశ్నావళి పరిశీలన అనంతరం దరఖాస్తులను సమస్యల ఆధారంగా వర్గీకరించడం జరిగింది. అలాగే కార్యాలయాలపరంగా పట్టికలో నమోదు చేయడం జరిగింది.

| క్ర.సం. | కార్యాలయం పేరు | దరఖాస్తు వివరాలు | | | పరిష్కరించడం జరిగిందా/లేదా | సంతృప్తి చెందారా? లేదా |
|---|---|---|---|---|---|---|
| | | ఆర్థికపర | సామాజికపర | భూముల | | |
| 1. | మండల రెవిన్యూ కార్యాలయం | – | 5 | 1 | 2 | – |
| 2. | MPDO కార్యాలయం | – | 1 | – | పాక్షిక పరిష్కారం జరిగింది. | అసంతృప్తి |
| 3. | గ్రామపంచాయతి | 1 | – | – | పరిష్కారం జరిగింది | – |


**సమాచార విశ్లేషణ :** పై పట్టిక ఆధారంగా సమాచారచట్టం ఆధారంగా తహశీల్ కార్యాలయం నందు కుల ధృవీకరణ పత్రం జారీచేయడానికి రెండు దరఖాస్తులు తిరస్కరించబడినవి. కారణాలు పరిశీలించగా, RI గారు ధృవీకరణ చేయనికారణాంగా, రిజక్ట్ చేయబడినట్లు దరఖాస్తులో రిమార్కులు చేశారు. భూములకు సంబంధించిన విషయాల సమాచారం అందుబాటులో ఉంది. MPDO కార్యాలయం ఇచ్చిన వివరాలు, గణాంకాలు విశ్వసనీయతగా కనపడనందున, పై అధికారులకు అప్పీలు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి.

**ఫలితాలు :** సమాచార చట్టం ద్వారా పొందిన సమాచారం వలన, అధికారుల్లో పారదర్శకత, విధుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించినట్లుగా కనబడలేదు. కొన్ని విషయాల్ల కొంతమంది అస్పష్టంగా సమాచారాన్ని అందించడం వలన చట్టం అమలుకోసం, పై అధికారులకు అప్పీలు చేయడం, వలన అధికారుల బాధ్యతారాహిత్యం బహిర్గతమైంది.


**గ్రాఫుల రూపంలో ప్రదర్శన :**




దరఖాస్తులు




కార్యాలయాలు




పరిష్కారంను తెలుపు పటం

పై గ్రాఫులు సమాచార చట్టం ద్వారా చేసిన దరఖాస్తుల వివరాలు, కార్యాలయాల వివరాలు, చేసిన పనులను వివరిస్తున్నాయి. పరిష్కారం పొందిన దరఖాస్తుల శాతం, అప్పీలు చేసిన దరఖాస్తుల శాతం వివరాలు ప్రదర్శించబడ్డాయి.

**ముగింపు :**

పైన క్రోడీకరించిన సమాచారం ఆధారంగా సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో చైతన్యం పెరిగిందని అధికారుల్లో చాలా వరకు బాధ్యతారాహిత్యం, విధుల పట్ల అలసత్వం తగ్గినట్లు ప్రాజెక్టు ఫలితాలు తెలియచేస్తున్నాయి.

# 9 సంగ్రహణాత్మక మూల్యాంకనం - పరీక్షాంశాలు

నిర్దిష్ట కాలపరిమితికి నిర్ధారించిన అంశాల ఆధారంగా ఆశించిన సాంఘికశాస్త్ర సామర్థ్యాలను ఎంత మంది పిల్లలు సాధించగల్గుతున్నారు? లేదా ఒక విద్యార్థి ఎంత మేరకు ఏ ఏ సామర్థ్యాలను పొందాడా తెల్సుకోవడానికి దోహదపడేది సంగ్రహణాత్మక మూల్యాంకనం. సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని సాధారణంగా రాత పరీక్షలు ద్వారా నిర్వహిస్తారు. దీనిలో పిల్లలు తమ అభిప్రాయాలను, సమాధానాలను రాసిన దానిని బట్టి ఉపాధ్యాయులు వాటిని నిశితంగా పరిశీలించి పిల్లల ప్రగతిని అంచనా వేయాలి.

**సంగ్రహణాత్మక మూల్యాంకనం :**

- సాంఘిక శాస్త్రంలో సంగ్రహణాత్మక మూల్యాంకనంను రాత పరీక్షగా నిర్వహించాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకన విదానం 9, 10 తరగతులకు ఒకే విదముగా ఉంటుంది.
- సాంఘిక శాస్త్రంలో 9, 10 తరగతులకు ఒకే విదానం ఉంటుంది.
- సాంఘిక శాస్త్రంలో 9, 10 తరగతులకు మూడు సంగ్రహణాత్మక పరీక్షలు నిర్వహించాలి.
- సంగ్రహణాత్మక పరీక్ష ప్రశ్నపత్రాలను 9, 10 తరగతులకు జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (DCEB) సరఫరా చేస్తుంది. ఈ ప్రశ్న పత్రాలను విషయ నిపుణత గల్గిన ఉపాధ్యాయుల బృందం (10 నుండి 15) తయారు చేస్తుంది.
- SA-I సెప్టెంబర్/అక్టోబరులలో, SA-II డిసెంబరు/జనవరిలో నిర్వహించాలి. 9వ తరగతికి SA III ను వార్షిక పరీక్షగా జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (DCEB) నిర్వహిస్తుంది. 10వ తరగతికి SA III ను పబ్లిక్ పరీక్షగా సెకండరీ స్కూల్ బోర్డు నిర్వహిస్తుంది.
- 10వ తరగతిలో సంగ్రహణాత్మక మూల్యాంకనం రెండు పేపర్లుగా ఉంటుంది.

  పేపర్-I పాఠ్యపుస్తకంలోని భాగం-I : వనరుల అభివృద్ధి, సమానత (1-12 పాఠాలు)

  పేపర్-II పాఠ్యపుస్తకంలోని భాగం-II : సమకాలిన ప్రపంచం, భారతదేశం (13-22 పాఠాలు)
- SA - సాంఘిక శాస్త్రంలో పేపరు-I 40 మార్కులకు, పేపరు-II 40 మార్కులకు ఉంటుంది.
- నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessement) 20 మార్కులకు ఉంటుంది.

| సాంఘికశాస్త్రం | మార్కులు | పబ్లిక్ పరీక్ష మార్కులు | నాలుగు FAల సగటు |
|---|---|---|---|
| పేపరు–I | 50 | 40 | |
| పేపరు–II | 50 | 40 | 20 |
| మొత్తం | 100 | 80 | 20 |

- పేపరు–I లో 40 మార్కులకు 14 మార్కులు తెచ్చుకోవాలి. అలాగే పేపరు–II లో కూడా 40 మార్కులకు 14 మార్కులు తెచ్చుకోవాలి. అంతర మూల్యాంకనంలో 20 మార్కులకు 7 మార్కులు తెచ్చుకోవాలి. అప్పుడు మాత్రమే విద్యార్థి పాస్ అవుతాడు. (35% మార్కులు తెచ్చుకోవాలి)

**గ్రేడింగ్ :–**

- 9, 10 తరగతులకు SA లో వచ్చిన మార్కులు ఆధారంగా కింది విధంగా గ్రేడ్ ఇవ్వాలి.

| Grade | Marks | Grade Points |
|---|---|---|
| A1 | 46-50 Marks | 10 |
| A2 | 41-45 | 9 |
| B1 | 36-40 | 8 |
| B2 | 31-35 | 7 |
| C1 | 26-30 | 6 |
| C2 | 21-25 | 5 |
| D | 18-20 | 4 |
| E | 0-17 | 3 |

**సంగ్రణాత్మక మూల్యాంకనం (SA) – గుణాత్మక అంశలు :**

**1) ప్రశ్నాపత్రం స్వభావం :–**

- ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు జ్ఞాపకముంచుకొని రాయడానికి, బట్టీపట్టి రాయడానికి వీలుగా ఉండకూడదు.
- ప్రశ్నలు బహుళ సమాధానాలు రాసేటట్లుగా ఉండాలి. అలాగే వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా సమాధానాలు రాసేటట్లుగా ఉండాలి.
- ప్రశ్నలు, పిల్లల ఆలోచనా సామర్థ్యాన్ని, తార్కిక, విశ్లేషణ, నిర్ణయం (Judgement) అభిప్రాయాలు వ్యక్తపరచేవిధంగా ఉండాలి.

- ప్రశ్నలకు జవాబులు ఆలోచించి రాసేటట్లుగా ప్రశ్నలుండాలి.
- పబ్లిక్ పరీక్షలలో ఒకసారి వచ్చిన ప్రశ్నలు మళ్లీ పునరావృతంకావు.
- పాఠం చివర ఇచ్చిన ప్రశ్నలను యథాతంగా పరీక్షలలో అడగరాదు.
- ప్రశ్నలు విద్యాప్రమాణాలను ప్రతిబింబించాలి. అనగా విద్యా ప్రమాణాల ఆధారంగా ఉండాలి.

**విద్యాప్రమాణాల సాధన - ప్రశ్నలు :-**

- ప్రశ్నలు విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.
- ప్రశ్నలు విద్యా ప్రమాణాలను సాధించేటట్లుగా ఉండాలి.

**ఎ) విషయావగాహన - పరీక్షాంశాలు :-**

- ప్రశ్నాపత్రంలో ఇచ్చిన ప్రశ్నలు విషయావగహన విద్యా ప్రమాణాన్ని సాధించేటట్లు ఉండాలి. అనగా ఒక విషయానికి సంబంధించి కారణాలు, వర్గీకరించడం, పోలికలు, భేదాలు, ఉదాహరణలు వివరించడం, విశ్లేషించడం చేస్తూ రాయగల్గాలి.

1) గ్రామీణ ప్రాంతం వారు పట్టణాలకు వలసపోవడానికి గల కారణాలు రాయండి.
2) ఆహార ఉత్పత్తి పెరగటానికి, ఆహార భద్రతకు మధ్యగల సంబంధాన్ని వివరించండి.
3) లిఖిత రాజ్యాంగం గల దేశాలకు ఉదాహరణలివ్వండి?
4) అమెరికాలోని నల్లజాతీయులు, మైదాపైబీ ఉద్యమాల మధ్యగల తేడాలు, పోలికలు రాయండి.
5) గ్రామ పెద్దలు, లోక్ అదాలత్‌ల మధ్య వివాదాలను పరిష్కరించే విధానాల పై మీ అభిప్రాయం రాయండి.

**బి) పాఠ్యాంశాన్ని (ఇచ్చిన) చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం :**

- ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు ఈ విధంగా ఉండాలి. పాఠ్యాంశంలోని ఒక అంశాన్ని ఇచ్చి, దానిని అర్థం చేసుకొని వ్యాఖ్యానించేలా ఉండాలి. దానిని విద్యార్థి సొంత మాటలలో రాయగల్గాలి.
- ఈ సామర్థ్యం/విద్యాప్రమాణం కింద ఇచ్చే ప్రశ్నలు పిల్లల భావ వ్యక్తీకరణ, తార్కిక, విశ్లేషణ సామర్థ్యం అంచనా వేయడానికి ఉద్దేశించినవి. ఉదాహరణకు కొన్ని ప్రశ్నలను పరిశీలిద్దాం.

1. ఒకే పరిస్థితులు ఉంటే మగపిల్లల కంటే ఆడపిల్లలు ఎక్కువ మనగలుగుతారని వైద్య పరిశోధనలు చెపుతున్నాయి. అంటే, వివక్షత లేకపోతే మగపిల్లలల కంటే ఆడపిల్లల సంఖ్య ఎక్కువగా లేదా సమానంగా ఉండాలి. సెన్సెస్ సర్వేనుంచి మనకు మరో విషయం కూడా తెలుస్తోంది. భారతదేశంలో ప్రతి వందమంది మగపిల్లలకు 103 మంది ఆడపిల్లలు పుడుతున్నారు. కానీ మగపిల్లల కంటే ఎక్కువ సంఖ్యలో ఆడపిల్లలు చనిపోతున్నారు. 0–5 వయస్సులో బతికి బట్టకట్టిన మగపిల్లల సంఖ్య కంటే ఆడపిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉందని సెన్సెస్ చెపుతోంది. ఆడపిల్లలు బతకటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నప్పటికీ ఇలా జరుగుతోందంటే వారి పోషణ, సంరక్షణలలో ఏదో వివక్షత ఉండి ఉండాలి.

పై పేరాగ్రాఫ్ చదివి దానిపై నీ అభిప్రాయాన్ని సొంత మాటలలో వివరించండి.

2. వ్యవసాయానికి ఇప్పుడు ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతోంది. ఉత్పత్తిలో మిగుల్చుకున్న డబ్బు ద్వారా మధ్యతరగతి, పెద్ద రైతులకు తరువాతి పంటకు పెట్టుబడి ఏర్పాటు అవుతుంది. ఇంకొకవైపున భారతదేశంలో 87 శాతంగా ఉన్న చిన్న రైతులకుపెట్టుబడి దొరకటం కష్టంగా ఉంది. వాళ్ల సాగుభూమి తక్కువగా ఉండటం వల్ల వాళ్ల ఉత్పత్తి సరిపోదు. అదనపు ఉత్పత్తి లేనందువల్ల వాళ్ల మిగులునుంచి పెట్టుబడి అందక అప్పు చెయ్యాల్సి వస్తుంది. తక్కువ ఆదాయం కారణంగా చిన్న రైతులు వ్యవసాయ కూలీ పనికి వెళ్లాల్సి వస్తుంది.

పై పేరా చదివి, పెట్టుబడి గురించి నీ అభిప్రాయం చెప్పండి.

3. స్థానిక పర్యావరణం నుంచి నిర్వాసితులు కావటం వల్ల నష్టపోయేది ప్రజలు ఒక్కరే కాదన్నది ముఖ్యంగా గుర్తించాలి. ప్రజలతోపాటు సాంప్రదాయ జ్ఞానం మాయమైపోతుంది, సుసంపన్నమైన పర్యావరణ జీవ వైవిధ్యత అంతరించిపోతుంది. ఈ జ్ఞానంఎన్నో తరాలలో ఏర్పడి పెంపొందుతూ వచ్చింది. ఇటువంటి సాంప్రదాయ జ్ఞానం బావా మహాలియా వంటి వాళ్లలో ఉంది. "మాకు అడవిలోని ప్రతి చెట్టు, పొద, మొక్క పేరు తెలుసు; వాటి ఉపయోగాలు తెలుసు. అడవులు లేని ప్రాంతంలో మేం నివసించాల్సి వస్తే ఎన్నో తరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఈ జ్ఞానమంతా ఉపయోగం లేకుండా అయిపోతుంది. మెల్లగా ఇదంతా మరచిపోతాం." పర్యావరణం అనేక రకాలుగా ముప్పుకు లోనవుతున్న ప్రస్తుత తరుణంలో దానిని బాగా అర్థం చేసుకున్న ఇటువంటి సమూహాల పాత్ర ఎంతో ముఖ్యమని గుర్తించాలి.

పై పేరాగ్రాఫ్ చదవండి. నీ అభిప్రాయంను విశ్లేషిస్తూ వివరించండి.

**సి) సమాచార నైపుణ్యాలు :-**

* ప్రశపత్రంలోని ప్రశ్నలు కింది విధంగా ఉండాలి.

- సమాచారం ఇచ్చి, దానిని పట్టిక రూపంలో రాయడం.
- పట్టిక ఇచ్చి, దాని కింద ప్రశ్నలు ఇచ్చి విశ్లేషించడం.
- గ్రాఫ్‌లు ఇచ్చి, ప్రశ్నలు ఇచ్చి విశ్లేషించడం.
- గ్రాఫ్ ఇచ్చి, దానిని పట్టిక రూపంలోకి మార్చడం.
- గ్రాఫ్ ఇచ్చి, దానిని క్రమపద్ధతిలో సమాచారాన్ని రాయడం.

ఉదాహరణకు

**1. 2013లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు పట్టికలో ఉన్నాయి. పరిశీలించండి.**


**పట్టిక 5 : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు**

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

1. తలసరి ఆదాయం ఎక్కువగా ఉండి మానవ అభివృద్ధి సూచికలో మెరుగుగా గలదేశం ఏది?
2. సగటున బడిలో గడిపిన సంవత్సరాలు, పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాల మధ్యన వ్యత్యాసం ఎక్కువగా ఉన్నదేశం ఏది?
3. ఆయు: ప్రమాదం తక్కువగా ఉన్న దేశాలు ఏవి?
4. మానవ అభివృద్ధి సూచికలో నేపాల్ చివరగా ఉండడానికి గల కారణాలు ఊహించండ్జి.


**2. కింది 'పై' గ్రాఫ్‌లను పరిశీలించి పట్టికను నింపండి.**

*గ్రాఫ్ 3 : మూడు రంగాలలో ఉపాధి వాటా*




*గ్రాఫ్ 4 : మూడు రంగాలలో స్థూల జాతీయోత్పత్తి (GDP) వాటా*

1972-73




2009-2010




- ఇచ్చిన 'పై' చార్టులు చూసి కింది పట్టిక నింపండి.

| రంగం | ఉపాధి (%) | | స్థూల జాతీయోత్పత్తి (%) | |
|---|---|---|---|---|
| | **1972-73** | **2009-10** | **1972-73** | **2009-10** |
| వ్యవసాయం | | | | |
| పరిశ్రమలు | | | | |
| సేవలు | | | | |

**డి) సమకాలిన అంశాలపట్ల ప్రతిస్పందన-ప్రశ్నించడం :**

- సమకాలిన అంశాలపై అడిగే ప్రశ్నలు కింది స్వభావం కలిగి ఉండాలి.
- సమకాలిన/సామాజిక అంశాలు ప్రతిబింబించాలి.
- పిల్లలు ఆలోచించడానికి, బహుళ సమాధానాలు వచ్చేటట్లుగా ఉండాలి.
- పిల్లలలో ప్రశ్నించే సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ఉండాలి.

ఉదాహరణకు కింది ప్రశ్నలు గమనించండి.

1. చిన్న పరిశ్రమలు ప్రపంచీకరణ నుండి తట్టుకోవడానికి ఎలాంటి సూచనలు చేస్తావు?
2. గనుల తవ్వకం వేగంగా వృద్ధి చెందటం వల్ల పర్యావరణానికి, మనుషులకు ఏ విధమైన నష్టాలు జరుగుతాయి?
3. అవినీతి, పేదరికం దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు, వీటిని గురించి తెలుసుకోవడానికి కొన్ని ప్రశ్నలు రాయండి.


ఇ) **పట నైపుణ్యాలు :**

పట నైపుణ్యాల కింద అడిగే ప్రశ్నలు కింది స్వభావం కలిగి ఉండాలి.

- పటాలు విద్యార్థులు స్వంతంగా గీయగల్గేలా ఉండాలి.
- పటంలో ప్రదేశాలు గుర్తించేలా ఉండాలి.
- పటాన్ని చదివి (పరిశీలించి) విశ్లేషింపచేయడానికి అవకాశం ఉండాలి.
- పట నైపుణ్యములోని ప్రశ్నలు కేవలం పటం గీసే వరకే పరిమితం కాకుండా, పటాలను పరిశీలించి, ఆలోచించి, వివరించుటకు అవకాశం ఉండునట్లుగా ఉండాలి.

ఉదాహరణకు

1. భారతదేశ ఔట్‌లైన్ పటం గీసి ముఖ్యనగరాలు, చారిత్రక ప్రదేశాలను గుర్తించండి.
2. ఆంధ్రప్రదేశ్ ఔట్‌లైన్ పటం గీసి సీమాంధ్ర, తెలంగాణ జిల్లాలను వివిధ రంగులతో నింపండి.
3. ఆంధ్రప్రదేశ్ పటములో గోదావరి పరివాహక ప్రాంతాన్ని గుర్తించి, వివరించండి.
4. కింది పటాన్ని పరిశీలించండి.




*పటం 3 : భారతదేశం – నైరుతి ఋతుపవనాల ప్రవేశం.*

పటం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. జూన్ 10వ తేది నాటికి నైరుతి ఋతుపవనాలు ఏ ఏ రాష్ట్రాలలో ప్రవేశించాయి?

2. జులై 1 నాటికి ఏ ఏ రాష్ట్రాలలో నైరుతి ఋతుపవనాలు ప్రవేశించాయి?

3. ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

1) అమెరికా 2) చైనా 3) భారతదేశం 4) వియత్నాం

**ఎఫ్) ప్రశంస, సున్నితత్వం :-**

- ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు పిల్లల్లో ఒక సమస్య పట్ల స్పందించే గుణం, దయ, ప్రేమ, ప్రశంసించే గుణం, మానవ, సాంఘిక, రాజ్యాంగ విలువలు పెంపొందించేటట్లు ఉండాలి.

ఉదాహరణకు కింది విధంగా ప్రశ్నలు స్వభావం ఉండాలి.

1. ప్రపంచ దేశాల మధ్య ఆయుధ పోటిని తగ్గించడానికి, యుద్ధనివారణ గురించి కొన్ని నినాదాలు రాయండి.

2. పర్యావరణ పరిరక్షణకొరకు ఆలోచించి ఒక లోగో తయారు చెయ్యండి.

3. మీకు నచ్చిన రాజ్యాంగ రూపకర్త ఎవరు? ఆయనలో నీకు నచ్చిన గుణాలు ఏవి?

4. మానవ హక్కుల పరిరక్షణ కొరకు కొన్ని సూచనలు చేస్తూ మానవ హక్కుల కమీషన్‌కు ఉత్తరం రాయండి.

**విద్యా ప్రమాణాలు భారత్వం :-**

ప్రశ్నా పత్రాలు రూపొందించుకొనుటకు విద్యాప్రమాణాల ప్రకారం భారత్వాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. అలాగే ప్రశ్నల సంఖ్య, ప్రశ్నల రకం (Types of Questions) ను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రశ్నాపత్రాలు రూపొందించుకోవాలి.

| | విద్యా ప్రమాణం | మొత్తం మార్కులు | భారత్వం |
|---|---|---|---|
| 1. | విషయ అవగాహన | 16 | 40% |
| 2. | చదివి, వ్యాఖ్యానించుట | 4 | 10% |
| 3. | సమాచార నైపుణ్యాలు | 6 | 15% |
| 4. | సమకాలీన అంశాలు-ప్రతిస్పందన | 4 | 10% |
| 5. | పట నైపుణ్యాలు | 6 | 15% |
| 6. | ప్రశంస-సున్నితత్వం | 4 | 10% |
| | మొత్తం | 40 | 100% |

**ప్రశ్నల సంఖ్య :**

ప్రశ్నల భారత్వం క్రింది విధంగా ఉండాలి.

| క్రమ సంఖ్య | ప్రశ్నల రకం | ప్రశ్నల సంఖ్య | కేటాయించిన మార్కులు | మొత్తం మార్కులు | భారత్వం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 4 | 4 | 16 | 40% |
| 2. | స్వల్పసమాధాన ప్రశ్నలు | 6 | 2 | 12 | 30% |
| 3. | అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు | 7 | 1 | 7 | 17.5% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 10 | 1/2 | 5 | 12.5% |
| | మొత్తం | 27 | | 40 | 100% |

**1. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :-**

- వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు సమాధానాన్ని 12 నుండి 15 వాక్యాలలో రాయాలి.
- సమాధానంను పుస్తకం చదివి, తరగతిలో నేర్చుకున్న అంశాల ఆధారంగా సొంత మాటలలో రాయాలి.
- సమాధానంలో విషయ అవగాహన, విశ్లేషణ, అన్వయం వంటి వాటిని చూడాలి.

**2. స్వల్పసమాధాన ప్రశ్నలు :-**

- లఘుసమాధాన ప్రశ్నలకు సమాధానాలు ఒక పేరాలో రాయాలి. లేదా ఐదు నుండి ఆరు వాక్యాలలో సమాధానం రాయాలి.
- సమాధానం సంక్షిప్తంగా, సూటిగా ఉండాలి.

**3. అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు :-**

- అతిస్వల్ప సమాధాన ప్రశ్నలకు సమాధానం ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానం రాయాలి.
- సమాధానాలు సూటిగా, స్పష్టంగా ఉండాలి.

**4. లక్ష్యాత్మక ప్రశ్నలు :-**

- లక్ష్యాత్మక ప్రశ్నలకు సమాధానంను ఉన్న సమాధానాలలో నుండి ఒక దాన్ని ఎన్నుకోవాలలి.
- లక్ష్యాత్మక ప్రశ్నలు ఆలోచించి రాసేవిగా ఉండాలి.
- లక్ష్యాత్మక ప్రశ్నలు సమాధానాలు దగ్గరి సంబందమును కల్గిఉండునట్లు ఉండాలి.
- లక్ష్యాత్మక ప్రశ్నలు అన్ని బహుళైచ్ఛిక (Multiple Choice Questions only) ప్రశ్నలు మాత్రమే.

**⁕ప్రశ్నాపత్రం తయారీకి కొన్ని సూచనలు :**

- సామర్థ్యాల ఆధారంగా రూపొందించుకొన్న భారత్వ పట్టికను దృష్టిలో ఉంచుకొని తదనుగుణంగా తయారు చేయాలి.
- ప్రశ్నల రకం భారత్వ పట్టికను ప్రతిబింబించాలి.
- ప్రశ్నల రకం, కేటాయించిన మార్కులు, విద్యా ప్రమాణాలను దృష్టిలో వుంచుకొని ఒక బ్లూ ప్రింట్‌ను తయారు చేసుకోవాలి.
- వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.
- పాఠాల వారిగా ప్రశ్నలకు భారత్వం కేటాయించరాదు. పాఠ్యపుస్తకంలోని వేటినుండైనా ప్రశ్నలు విద్యా ప్రమాణాల ఆధారంగా తయారు చేసుకోవాలి.
- పాఠ్య పుస్తకంలోని విషయం ఆధారంగా కొన్ని ప్రశ్నలు పాఠ్య పుస్తక పరిధి దాటి ఇవ్వవచ్చు. (ఉదా : సమాచార నైపుణ్యాలు, ప్రశంస సమకాలీన అంశాలు).

# మాదిరి ప్రశ్నాపత్రములు

## సాంఘికశాస్త్రం - పేపర్-I

### (వనరుల అభివృద్ధి, సమానత)

సమయం : 2 గం॥ 45 ని.లు. **బ్లూప్రింట్** మార్కులు : 40

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య ప్రశ్నల భారత్వం | (4) (4 మా) | (6) (2 మా) | (7) (1 మా) | (10) (1/2 మా) | విద్యా ప్రమాణం మొత్తం మా॥ |
| విద్యాప్రమాణం | | | | | |
| విషయావగాహన | 1(4 మా) | 2 (2 మా) (2×2=4 మా) | 3 (3 మా) (3×1=3 మా) | 10 (1/2 మా) (10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | 1 (4 మా) | - | - | - | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | 1 (4 మా) | 1 (2మా) | | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | - | 2 (2 మా) | - | - | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా) | - | 2 (1 మా) | - | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | - | 1 (2మా) | 2 (1 మా) | - | 4 మా |
| **మొత్తం** | **16** | **12** | **7** | **5** | **40 మా** |

## సాంఘికశాస్త్రం - పేపర్-I

### (వనరుల అభివృద్ధి, సమానత)

సమయం : 2 గం॥ 45 ని.లు. మార్కులు :40

**సూచనలు :**

i) ఈ ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగములు (I, II, III, IV) ఉన్నాయి.

ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii) విభాగము 1లోని ప్రతిప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) మీ కివ్వబడిన 2 గం॥45 ని॥ సమయంలో 15 ని॥ కేవలం ప్రశ్నాపత్రమును చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

### విభాగము - I

**సూచనలు :** 4×4=16 మార్కులు

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

iii) ప్రతి ప్రశ్న నుంచి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి.

1. బహుళ జాతి కంపెనీలు ప్రపంచీకరణను ప్రోత్సహించడానికి గల కారణాలను వివరించండి. (వి.అ.)

(లేదా)

హిమాలయాలలోని వివిధ శ్రేణుల గురించి వివరించండి. (వి.అ.)

2. కింది పేరాను చదివి, మీ అభిప్రాయాలు రాయండి.


ఎ) వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా అధికశాతం కార్మికులకు చాలా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత ఉద్యోగాలు తప్పించి మరోదారిలేదు. వీళ్ళుతరచు దోపిడికి గురవుతుంటారు. వీళ్ళకు న్యాయమైన వేతనం చెల్లింపబడదు. వీళ్ళ సంపాదన చాలా తక్కువ, అది కూడా క్రమం తప్పకుండా ఉండదు. వ్యవస్థీకృత రంగంలోని కార్మికుల ఉద్యోగాలు పోవటం కూడా సాధారణంగా చూస్తూ ఉంటాం. ఫలితంగా వీళ్లు కూడా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత రంగంలో పని చేయాల్సి వస్తుంది. అంటే మరింత పని అవసరంతో పాటు అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం.

(లేదా)

బి) కింది పేరాను చదివి, భారతదేశ శీతోష్ణస్థితిపై వ్యాఖ్యానించండి.

భారతదేశంలోని దక్షిణాది ప్రాంతం భూమధ్యరేఖకి దగ్గరగా ఉష్ణమండలంలో ఉంది. ఈ కారణంగా ఈ ప్రాంతంలో సగటు ఉష్ణోగ్రతలు ఉత్తరప్రాంతం కంటే ఎక్కువగా ఉంటాయి. కన్యాకుమారిలో శీతోష్ణస్థితి భోపాల్ లేదా ఢిల్లీ శీతోష్ణస్థితి కంటే భిన్నంగా ఉండటానికి ఇది ఒక కారణం. భారతదేశం సుమారుగా $8^0$ఉ-$37^0$ఉ అక్షాంశాల మధ్య ఉంది. భారతదేశాన్ని కర్కటరేఖ ఇంచుమించు రెండు సమభాగాలుగా చేస్తుంది. కర్కటరేఖకు దక్షిణప్రాంతం ఉష్ణమండలంలో ఉంది. కర్కటరేఖకు ఉత్తర ప్రాంతం సమశీతోష్ణమండలంలో ఉంది.

3. ఎ) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు రాయండి. (సమాచార నైపుణ్యాలు)



*గ్రాఫ్ 2 : భారతదేశ జనాభా : స్త్రీ, పురుష నిష్పత్తి*

**ప్రశ్న :** 1) పైన ఇచ్చిన గ్రాఫ్ మనకు ఏ విషయాన్ని తెలుపుతుంది?

2) ఏ సంవత్సరంలో అతి తక్కువ స్త్రీ, పురుష నిష్పత్తి నమోదయింది?

3) ఎన్ని సంవత్సరాలకు ఒకసారి స్త్రీ, పురుష నిష్పత్తిని లెక్కగట్టారు?

4) స్త్రీల సంఖ్య 935 కంటే ఎక్కువగా ఎన్నిసార్లు నమోదయింది?

(లేదా)

బి) క్రింది పట్టిక భారతదేశంలో సాగుకింద ఉన్నభూమిని మిలియన్ హెక్టార్లలో చూపిస్తుంది (స.నై.)

| సంవత్సరం | సాగువిస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో) |
|---|---|
| 1950 | 120 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |

పై పట్టిక ఆధారంగా భారతదేశంలో సాగు కింద ఉన్న భూముల గురించి రాయండి.

4. ఎ) భారతదేశ అవుట్‌లైన్ మ్యాపులో కింది వానిని గుర్తించండి. (పట నైపుణ్యాలు)

1) ఆరావళి పర్వతాలు 2) న్యూఢిల్లీ 3) బంగాళాఖాతం 4) నర్మదానది

(లేదా)

బి) ఆంధ్రప్రదేశ్ అవుట్‌లైన్ మ్యాపులో కింది ప్రదేశాలను గుర్తించండి. (పట నైపుణ్యాలు)

1) హైదరాబాదు 2) ఆదిలాబాదు జిల్లా 3) విజయనగరం 4) గోదావరి నది

## విభాగము - II

**సూచనలు :** **6×2=12 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం రాయండి.**

5. పెద్ద రైతులకు, చిన్న రైతులకు మధ్యన ఉండే తేడాలను రాయండి. (విషయావగాహన)

6. ప్రజా పంపిణీ వ్యవస్థను వివరించండి. (విషయావగాహన)

7. కింది సమాచార పట్టికను పరిశీలించి, విశ్లేషిస్తూ ఒక పేరా రాయండి. (సమాచార నైపుణ్యాలు)

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యతశాతం (2011) | బడికి హాజరవుతున్న పిల్లల శాతం |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

8. ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు అధికంగా వలస వెళ్ళడం వలన ఏ ఏ సమస్యలు వస్తాయని మీరనుకుంటున్నారు? (సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట)

9. లింగ వివక్షను రూపుమాపడానికి కొన్ని మార్గాలను సూచించండి.(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట)

10. సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు ఏ విధంగా తోడ్పడుతుంది. (ప్రశంస, సున్నితత్వం)

## విభాగము - III

**సూచనలు :** **7×1=7 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**


iii) **ప్రతి ప్రశ్నకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం రాయండి.**

11. వివిధ దేశాల అభివృద్ధిని పోల్చడానికి ఏ యే అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలి? (విషయావగాహన)

12. డెల్టా ప్రాంతాలు వ్యవసాయపరంగా ఎందుకు అభివృద్ధి చెందాయి? (విషయావగాహన)

13. పోషకాహారంలో ఏమేమి ఉండాలి? (విషయావగాహన)

✻ కింది పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబు లివ్వండి. (పటనైపుణ్యాలు)




పటం 2 : భారతదేశం–ఉత్తర దక్షిణ, తూర్పు–పడమరల విస్తీర్ణం, ప్రామాణిక రేఖాంశం

14. భారతదేశం ఏ ఏ రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది? (పట నైపుణ్యాలు)

15. భారతదేశానికి వాయవ్యంలో ఉన్నదేశమేది? (పట నైపుణ్యాలు)

16. నదులు మానవ జీవితానికి ఏ విధంగా ఉపయోగపడతాయి. (ప్రశంస, సున్నితత్వం)

17. ఆహార భద్రతపై ఏ ఏ అంశాలను అమలు పరచాలని మీరు అనుకుంటున్నారు? (ప్రశంస, సున్నితత్వం)

## విభాగము - IV

**సూచనలు :** **10×1/2=5 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 సమాధానాలు ఇవ్వబడినాయి. సరియైన సమాధానాన్ని ఎన్నుకొని ప్రతి ప్రశ్నను మరియు దాని సమాధానానికి సంబంధించిన అక్షరాన్ని (A/B/C/D) మీ కిచ్చిన జవాబు పత్రంలో రాయండి.**

18. భారతదేశ ప్రామాణిక కాలం, గ్రీనిచ్ ప్రామాణిక కాలానికి ముందు ఉండే సమయం.

A) 5 గం. B) 6 గం. C) 4 1/2 గం. D) 5 1/2 గం.

19. లింగ వివక్ష అంటే .............

A) స్త్రీ, పురుషులు
B) స్త్రీ, పురుషులను అసమానంగా చూడటం
C) స్త్రీలు, స్త్రీలను అసమానంగా చూడడం
D) పురుషులు, పురుషులను అసమానంగా చూడడం

20. ఈ క్రింది వానిలో అవ్యవస్థీకృత రంగానికి ............... ఉదాహరణ

A) బ్యాంకులు B) ప్రభుత్వ పాఠశాలలు C) చిన్నరైతు వ్యవసాయం D) రైల్వేలు

21. ఈ కింద ఇవ్వబడిన ఏ ప్రాంతాలలో అన్నిటికన్నా ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది?

A) ధృవ ప్రాంతాలు
B) భూమధ్య రేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలు
C) సమశీతోష్ణ మండల ప్రాంతాలు
D) భూమధ్య రేఖకు దూరంగా ఉండే ప్రాంతాలు

22. ఈ కింది వానిలో ఏ నది రెండు నదులు కలువగా ఏర్పడుతుంది?

A) గోదావరి నది B) గంగానది C) బ్రహ్మపుత్రానది D) సింధూనది

23. బ్రహ్మపుత్రానది జన్మించే స్థలం.

A) సతప్‌నాథ్ B) మానస సరోవరం C) త్రయంబక్ D) నాసిక్

24. ఒక చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఉన్న జనాభా

A) జనాభా సమతుల్యత B) జనసాంద్రత

C) జనాభా పెరుగుదల D) జనాభా తగ్గుదల

25. ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తులను నియంత్రించే సంస్థలు

A) ప్రభుత్వ కంపెనీ B) అవ్యవస్థీకృత రంగం

C) ఏక జాతి సంస్థలు D) బహుళ జాతి సంస్థలు

26. ప్రభుత్వం ఆహార పదార్థాలను ప్రజలకు ............... ద్వారా అందచేస్తాయి.

A) ప్రైవేటు కంపెనీ B) ప్రజా పంపిణీ వ్యవస్థ

C) సూపర్ బజార్ D) బహుళ జాతి వ్యవస్థ

27. ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమ లక్ష్యం

A) అటవీ సంరక్షణ B) భూ సంరక్షణ

C) నదీ సంరక్షణ D) వ్యవసాయాభివృద్ధి

# సాంఘిక శాస్త్రం - పేపర్-II
## (సమకాలీన ప్రపంచం, భారతదేశం)

### బ్లూప్రింట్

సమయం : 2 గం॥ 45 ని॥లు                                                   మార్కులు : 40

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య<br>ప్రశ్నల భారత్వం | (4)<br>(4 మా) | (6)<br>(2 మా) | (7)<br>(1 మా) | (10)<br>(1/2 మా) | మొత్తం |
| **విద్యాప్రమాణం** | | | | | |
| విషయావగాహన | 1(4మా)<br>(1×4=4 మా) | 2 (2 మా)<br>(2×2=4 మా) | 3 (1 మా)<br>(3×1=3 మా) | 10 (1/2 మా)<br>(10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | 1 (4 మా) | – | – | – | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | | 1 (2 మా)<br>(1×2=2 మా) | 4<br>(4×1=4మా) | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1<br>4(మా) | – | – | – | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా)<br>(1×4=4 మా) | 1 (2మా)<br>(1×2=2మా) | – | – | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | – | 2<br>(2×2=4 మా) | – | – | 4 మా |
| **మొత్తం** | **16** | **12** | **7** | **5** | **40 మా** |

## సాంఘిక శాస్త్రం - పేపర్-II

### (సమకాలీన ప్రపంచం, భారతదేశం)

సమయం : 2 గం|| 45 ని.లు. మార్కులు :40

**సూచనలు :**

i) ఈ ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగములు (I, II, III, IV) ఉన్నాయి.

ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii) విభాగము 1లోని ప్రతిప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) మీ కివ్వబడిన 2 గం||45 ని|| సమయంలో 15 ని|| కేవలం ప్రశ్నాపత్రమును చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

### విభాగము - I

**సూచనలు :** 4×4=16 మార్కులు

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

iii) ప్రతి ప్రశ్న నుంచి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి.

1. ఎ) ఆధునిక యుద్ధాలకు పారిశ్రామికీకరణ కారణమయిందని ఎలా చెప్పగలవు? (వి.అ.)

(లేదా)

బి) లోక్ అదాలత్ ప్రయోజనాలేవి? (వి.అ.)

2. ఎ) కింది పేరాను చదివి 'బ్రిటీషువారి విభజించి పాలించు' పై వ్యాఖ్యానించండి. (ఇ.పా.వ్యా.)

నిరాశతో తమ పాలనపై తిరగబడుతున్న భారతీయులతో ఎలా వ్యవహరించాలో బ్రిటన్‌కు తెలియలేదు. ప్రజలపై కాంగ్రెస్‌కు ఉన్న పట్టు బలహీనపడేలా చేసి దానిని దండించటానికి గల మార్గాలకోసం చూశారు. దేశప్రజలకు ప్రాతినిధ్యం వహించటానికి కాంగ్రెస్‌కు ఏమి అధికారం ఉందంటూ అనుమానాలను లేవనెత్తసాగారు. ఇదే అదనుగా 'విభజించి పాలించు' అన్న సిద్ధాంతాన్ని వాళ్లు పూర్తిస్థాయిలో అమలు చేశారు.

ఈ దిశగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లిం లీగు ప్రణాళికలకు మద్దతు ఇచ్చి, ప్రోత్సహించి కాంగ్రెస్‌కి ఇచ్చే ప్రాముఖ్యతను తగ్గించసాగింది. ఈ కాలంలోనే ముస్లిం లీగు, ఎం. ఎ. జిన్నా వంటి నాయకులు ప్రజారాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించసాగారు.

(లేదా)

బి) కింది పేరాను చదివి సామాజిక మార్పు కోసం రాజ్యాంగం ఏమి చేసిందో వ్యాఖ్యానించండి. (ఇ.పా.వ్యా)

సామాజిక మార్పునకు దోహదం చేసే అనేక అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి. అంటరానితనాన్ని నిషేధించటం గురించి మీరు చదివారు. దీనికి ఒక మంచి ఉదాహరణ రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లను కల్పించటం. ఈ బృందాలు తరతరాలుగా ఎదుర్కొన్న అన్యాయాలను అధిగమించటానికి, వాళ్ల ఓటు హక్కుకి సరైన అర్థాన్ని ఇవ్వడానికి సమానత్వంకి కేవలం సమానత్వానికి హక్కు ఇస్తే సరిపోదని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. వాళ్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాజ్యాంగ చర్యలు అవసరం. అందుకనే షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలను కాపాడటానికి శాసన సభా స్థానాల రిజర్వేషను వంటి అనేక ప్రత్యేక అంశాలను రాజ్యాంగ నిర్మాతలు కల్పించారు. ఈ వర్గాలకు ప్రభుత్వరంగ ఉద్యోగాలలో రిజర్వేషన్లకు కూడా రాజ్యాంగం అవకాశం కల్పించింది.

3. ఎ) స్వాతంత్ర్యం రాక మునుపు బ్రిటీషువారిని పారద్రోలడమే రాజకీయ పార్టీల పని. ప్రస్తుతం మనదేశంలోని వివిధ రాజకీయ పార్టీలు ఏ పనులు చేస్తున్నాయో తెలుపండి. (స.ప్ర.ప్ర.)

(లేదా)

బి) పొరుగు దేశాలతో శాంతి, సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.

4. ఎ) ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి. (పటనైపుణ్యాలు)

1) ఫిన్‌లాండ్ 2) రష్యా 3) జర్మనీ 4) జపాన్

(లేదా)

బి) 1) ఇంగ్లాండు 2) ఫ్రాన్స్ 3) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 4) న్యూఢిల్లీ

## విభాగము - II

**సూచనలు :** **6×2=12 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**


ii) **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం రాయండి.**

5. రష్యన్ విప్లవం వలన సమాజంలో వచ్చిన మార్పులను ఏవైనా నాలుగింటిని పేర్కొనండి. (వి.అ.)


6. భారత జాతీయ సైన్యంలో భారత సైనికులు చేరడానికి కారణాలేమిటి? (వి.అ.)

7. 2014 సాధారణ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలిచిన సీట్ల సంఖ్యను సూచించే కింది 'పై' రేఖా చిత్రాన్ని పరిశీలించి, రాజకీయ పార్టీల బలాబలాలను విశ్లేషించండి. (స.వై.)




మొత్తం స్థానాలు : 543

2014 సాధారణ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు బలబలాలు.




*చిత్రం 18.3 : రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను చూపించే చిత్రం*

8. కింది భారతదేశ పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి. (ప.నై.)

   1) హైద్రాబాద్ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న రాష్ట్రాలేవి?

   2) మొత్తం ఎన్ని రాష్ట్రాలు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతాలలో ఉన్నాయి?

9. భాషావిధానం జాతిఐక్యతకు ఎలా దోహదపడుతుంది. (ప్ర.సు.)

10. సర్ధార్ వల్లబాయ్ పటేల్‌లో నీకు నచ్చిన గుణం ఏది ? ఎందుకు ?

## విభాగము - III

**సూచనలు :** **7×1=7 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం రాయండి.**

11. ప్రపంచ యుద్ధాల తరువాత ఏ రెండు దేశాల నాయకత్వం కింద మిగతా దేశాలు కూటములుగా ఏర్పడ్డాయి? (వి.అ.)

12. అలీనోద్యమం అంటే ఏమిటి? (వి.అ.)

13. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో జపాన్‌లోని ఏ రెండు నగరాలపైన అణుబాంబులు వేసినారు ? (వి.అ.)


కింది బార్ గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి. (స.నై.)

14. ఏ సంవత్సరంలో అత్యధిక సవరణలు చేయబడ్డాయి?

15. 1951–60లో ఎన్ని సవరణలు చేసారు?

16. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన దగ్గరి నుండి 2013వ సంవత్సరం వరకు చేసిన మొత్తం సవరణలు ఎన్ని?

17. రాజ్యాంగ సవరణ అనగా …………




*రేఖాచిత్రం 17.1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

## విభాగము - IV

**సూచనలు :** **10×1/2=5 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 సమాధానాలు ఇవ్వబడినాయి. సరియైన సమాధానాన్ని ఎన్నుకొని ప్రతి ప్రశ్నను మరియు దాని సమాధానానికి సంబంధించిన అక్షరాన్ని (A/B/C/D) మీ కిచ్చిన జవాబు పత్రంలో రాయండి.**

18. కింది వానిలో ఏ హక్కు ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన రికార్డు రూపంలో ఉన్న విషయాలను తెలుసుకోవచ్చు?

A) స్వేచ్ఛా హక్కు B) సమాచార హక్కు

C) వాక్ స్వాతంత్ర్యపు హక్కు D) పత్రికా హక్కు

19. దూబగుంటలోని మహిళలు ఈ క్రింది వానిలో దేనికి వ్యతిరేకంగా పోరాడారు?

A) మద్యపానం B) నదీ ప్రాజెక్టు C) ఋణాల సేకరణ D) సైనికచర్య

20. తమిళ తీవ్రవాదులు రాజీవ్‌గాంధిని హత్య చేయడానికి గల ప్రధాన కారణం.

A) ఎన్నికలలో అత్యధిక మెజారిటి రావడం

B) ప్రతి రూపాయిలో 15 పైసలు మాత్రమే పేదలకు చేరుతున్నందుకు

C) ఆయిధాల కొనుగోలు పెంచినందుకు

D) భారతదేశం తన సైన్యాన్ని శ్రీలంకకు పంపడం

21. కింది వానిలో ఏ రెండు దేశాల మధ్య సరిహద్దుగా మెక్‌మోహన్ రేఖను గీశారు?

A) భారత్-శ్రీలంక B) భారత్-పాకిస్తాన్ C) భారత్-నేపాల్ D) భారత్-చైనా

22. 1977 ఎన్నికలలో ఏ పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది?

A) భారతీయ జనతాపార్టీ B) జనతాపార్టీ

C) జనసంఘ్ D) జనతాదల్ (యు)

23. ఆహార ఉత్పత్తికి సంబంధించిన విప్లవం ..................

A) హరిత విప్లవం B) నీలి విప్లవం

C) నర్మదా బచావో ఆందోళన్ D) సామాజిక విప్లవం

24. రాజ్యాంగ ప్రశేశికలో లేనివి.

A) లౌకిక B) సామ్యవాద C) సర్వసత్తాక D) సమాఖ్య

25. మొదటి పంచవర్ష ప్రణాళికలో దేనికి ప్రాముఖ్యత ఇచ్చారు.

A) వ్యవసాయం B) పరిశ్రమలు C) సేవల రంగం D) ఉపాధి అవకాశం

26. క్రింది వానిలో హిట్లర్‌తో సంబంధం లేనిది.

A) రెండో ప్రపంచ యుద్ధం B) కాన్‌సెంట్రెషన్ క్యాంపులు

C) అప్రజాస్వామిక నియంత పాలన D) యూదులకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం

27. ఐక్యరాజ్య సమితి విద్యా విషయానికి చెందిన సంస్థ.

A) UNESCO B) UNICEF C) W.H.O. D) F.A.O.

## సాంఘికశాస్త్రం - పేపర్-II

## (సమకాలీన ప్రపంచం, భారతదేశం)

### బ్లూప్రింట్

**సమయం : 2 గం|| 45 ని.లు.** **మార్కులు : 40**

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య ప్రశ్నల భారత్వం | (4) (4 మా) | (6) (2 మా) | (7) (1 మా) | (10) (1/2 మా) | మొత్తం |
| విద్యాప్రమాణం | | | | | |
| విషయావగాహన | 1(4 మా) | 1 (2 మా) (1×2=2 మా) | 5 (1 మా) (5×1=5 మా) | 10 (1/2 మా) (10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | - | 2 (2 మా) (2×2=4 మా) | - | - | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | 1 (4 మా) (1×4=4 మా) | | 2 (1 మా) (2×1=2 మా) | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1 4 (మా) (1×4=4 మా) | - | - | - | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా) (1×4=4 మా) | 1 (2మా) (1×2=2 మా) | - | - | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | - | 2 (2 మా) (2×2=4 మా) | - | - | 4 మా |
| **మొత్తం** | **16** | **12** | **7** | **5** | **40 మా** |

# సాంఘికశాస్త్రం - పేపర్-II

## (సమకాలీన ప్రపంచం, భారతదేశం)

**సమయం : 2 గం॥ 45 ని.లు.** **మార్కులు :40**

**సూచనలు :**

i) ఈ ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగములు (I, II, III, IV) ఉన్నాయి.

ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii) విభాగము 1లోని ప్రతిప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) మీ కివ్వబడిన 2 గం॥45 ని॥ సమయంలో 15 ని॥ కేవలం ప్రశ్నాపత్రమును చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

## విభాగము - I

**సూచనలు :** **4×4=16 మార్కులు**

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

iii) ప్రతి ప్రశ్న నుంచి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి.

1. ఎ) రాష్ట్ర, కేంద్ర సమాచార కార్యాలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వడానికి గల కారణాలు ఏమిటి ?

(లేదా)

బి) హిందీ వ్యతిరేక ఉద్యమం ఎందుకు ప్రారంభమయింది? దాని పరిణామాలను వ్రాయండి.

2. ఎ) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి.

ఎ) పై గ్రాఫు దేనిని తెలుపుతుంది?


బి) అత్యధికంగా ఆయుధాలు తయారయిన సంవత్సరం ఏది?

సి) ప్రతి 10 సంవత్సరాలకి సైనిక ఖర్చు ఎందుకు పెరిగి ఉంటుంది?

డి) ఆయుధాలపై ధనాన్ని ఖర్చు చేసిన ప్రధాన దేశాలేవి?


(లేదా)

**గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ**




*1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

బి) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, జవాబులు రాయండి.




*రేఖాచిత్రం 20.1:అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు*

ఎ) పై గ్రాఫ్ దేనిని సూచిస్తుంది?

బి) ఏ దేశం అధికంగా అణ్వాయుధాలను నిల్వచేస్తోంది?

సి) అణ్వాయుధాల నిల్వలు క్రమేపీ తగ్గడానికి కారణమేమై ఉండవచ్చు?

డి) అమెరిక ఆయుధ నిల్వలకంటే రష్యా ఆయుధ నిల్వలు ఎంత ఎక్కువ ?

3. ఎ) భారతదేశం ఏ రెండు కూటములలోను చేరక అలీన విధానాన్ని పాటిస్తోంది. అలీన విధానం వలన ఏ ఏ లాభాలు చేకూరవచ్చో మీ ప్రతిస్పందనను తెలియచేయండి.

(లేదా)

బి) భారత, పాకిస్తాన్ సంబంధాలు ప్రస్తుతమున్న తీరును తెలపండి.

4. ఎ) ప్రపంచ పటంలో కింది దేశాలను గుర్తించండి.

1) జర్మనీ 2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 3) చైనా 4) దక్షిణాఫ్రికా

(లేదా)

బి) 1) ఫ్రాన్సు 2) రష్యా 3) భారతదేశం 4) ఇటలీ

## విభాగము - II

**సూచనలు :** **6×2=12 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం రాయండి.**

5. భారతదేశ సమాఖ్య వ్యవస్థలోని ఏవేని నాలుగు ప్రత్యేకతలను తెలుపండి.

6. కింది పాఠ్యాంశాన్ని చదివి, మీకు అర్థమయిన విషయాన్ని మీ సొంత మాటలలో 4 వాక్యాలలో పేర్కొనండి.


భారతదేశ స్వాతంత్ర్య అనంతర చరిత్రలో తొలి సంవత్సరాలు నిర్ణయాత్మక పాత్రను పోషించాయనటంలో సందేహం లేదు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం, సామాజిక, ఆర్థిక మార్పులను తీసుకురావడం, ప్రజాస్వామిక వ్యవస్థ పనిచేసేలా చూడటం అన్నవి దేశ నాయకత్వం ముందున్న ప్రధాన సవాళ్లు. ఈ సమస్యలలో ఒకదానికొకటి సంబంధం ఉండి, సమతౌల్యం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవలసి వచ్చింది. ఉదాహరణకు ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టి అభివృద్ధి లక్ష్యాలను, దేశ ఐక్యత, సమగ్రతలను సాధించటానికి లేదు.

7. కింది పేరాను చదివి, మీ అభిప్రాయాన్ని రాయండి.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం తరుచు మారుస్తుండటం, పైనుంచి నాయకులను రుద్దటం ఇక్కడి ప్రజలకు నచ్చలేదు. జాతీయ కాంగ్రెస్ నాయకత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ నాయకత్వానికి తగినంత గౌరవం లభించటంలేదని భావించసాగారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి అవమానం జరిగిందని భావించసాగారు. జనాదరణ ఉన్న సినీ నటుడైన ఎన్.టి. రామారావు (ఎన్‌టిఆర్) ఈ అంశాన్ని చేపట్టాడు. 1982లో తన 60వ పుట్టినరోజునాడు తెలుగుదేశం పార్టీ (తెదేపా) ని స్థాపించాడు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెదేపా కృషి చేస్తుందని అతడు చెప్పాడు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ యొక్క క్రిందిస్థాయి కార్యాలయంగా పరిగణించటానికి వీలు లేదని అతడు వాదించాడు.

8. కింది పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

***పటం 1 : 1942లో జపాను నియంత్రణలో ఉన్న ప్రాంతం***




1) జపాన్ నియంత్రణలో లేని ఏవేని రెండు దేశాలను పేర్కొనండి.

2) జపాన్ నియంత్రణలో ఉండి, జపాన్ పశ్చిమవైపున ఉన్న రెండు ప్రాంతాలను పేర్కొనండి.

9. మహాత్మాగాంధీలో మీకు నచ్చిన గుణం ఏది, ఎందుకు?

10. యుద్ధాల పరిణామాలను ప్రజలకు తెలుపాలని మీరు అనుకున్నారు. మీరు తయారుచేసే పోస్టర్‌లో ఏ ఏ అంశాలను పొందుపరుస్తారో నాలుగింటిని పేర్కొనండి.

## విభాగము - III

**సూచనలు :** **7×1=7 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం రాయండి.**

11. నర్మదా బచావో ఆందోళన ముఖ్య ఉద్దేశ్యమేమి ?

12. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలలో ఏదైనా ఒక దానిని పేర్కొనండి.

13. దేశ విభజన వల్ల తలెత్తిన ఏదైనా ఒక సమస్యను పేర్కొనండి?

14. రాజ్యాంగంలో పొందుపరచబడిన సామాజిక మార్పుకు దోహదం చేసే ఏదైనా అంశాలను పేర్కొనండి.

15. తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఏర్పడిన పరిణామాలను తెల్పండి.

కింది కాలపట్టికను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి.

కాలపట్టిక - II

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ గా కావడం | జనవరి 30, 1933 |
| జర్మనీ పోలెండ్‌పై దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దడెత్తడం | జూన్ 22, 1941 |
| యూధులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

16. రెండవ ప్రపంచ యుద్ధం దేనితో ప్రారంభమయింది?

17. హిట్లర్ ఏ దేశం తరపున యుద్ధం చేసాడు.

## విభాగము - IV

**సూచనలు :** **10×1/2=5 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 సమాధానాలు ఇవ్వబడినాయి. సరియైన సమాధానాన్ని ఎన్నుకొని ప్రతి ప్రశ్నను మరియు దాని సమాధానానికి సంబంధించిన అక్షరాన్ని (A/B/C/D) మీ కిచ్చిన జవాబు పత్రంలో రాయండి.**

18. ఈ క్రింది వానిలో ప్రపంచ ఆధిపత్యం కోసం పోటీపడిన దేశం.

A) భారతదేశం B) జర్మనీ C) దక్షిణాఫ్రికా D) కొరియా

19. మొదటి ప్రపంచ యుద్ధ కాలం

A) 1914-1918 B) 1914-1919 C) 1939-1942 D) 1939-1945

20. న్యాయసేవల సంస్థ ద్వారా ఉచిత న్యాయసహాయం పొందడానికి అర్హులు కానివారు.

A) మానవ అక్రమ రవాణా బాధితులు B) పారిశ్రామిక కార్మికులు

C) లక్షలోపు వార్షిక ఆదాయం ఉన్న వ్యక్తులు D) లక్షపైన వార్షిక ఆదాయం ఉన్న వ్యక్తులు

21. నైజీరియా దేశీయులు ఈ క్రింది వానిలో ఎవరికి వ్యతిరేకంగా పోరాడారు?

A) ఫ్రెంచి వారు B) డచ్చివారు C) బ్రిటీషువారు D) అమెరికన్లు

22. ఈ క్రింది వానిలో హిందువుల ఐక్యత కోసం పోరాడుతున్న సంస్థ ఏది?

A) కాంగ్రెస్ B) ముస్లింలీగు C) ఆర్.ఎస్.ఎస్. D) లోక్‌సత్తా

23. L.T.T.E. తీవ్రవాదులచే హత్యకావించబడిన భారతదేశ మాజీ ప్రధాని .................. పార్టీకి చెందినవాడు.

A) భారతీయ జనతా పార్టీ B) కాంగ్రెస్

C) జన సంఘ్ D) స్వతంత్ర పార్టీ

24. అంతరిక్షంలోకి ప్రవేశించిన మొదటి వ్యక్తి ..................

A) యూరీ గగరిన్ B) నీల్ ఆమ్‌స్ట్రాంగ్ C) రైట్ బ్రదర్స్ D) కల్పనా చావ్లా

25. మైరా పైబీ ఉద్యమం ముఖ్య ఉద్దేశం.

A) తాగి బజారులో గొడవ చెయ్యకుండా నివారించడం

B) మణిపూర్ స్వాతంత్రోద్యమము కొరకు

C) పర్యావరణ పరిరక్షణ కొరకు

D) మానవ హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఉద్యమించడం

26. రూజ్‌వెల్టు కొత్త ఒప్పందం (New deal) తో సంబంధం లేనిది.

A) ఆర్థిక మంధ్యానికి గురైన వారికి పునరావసం

B) ఆర్థిక సంస్థల సంస్కరణలు

C) ఆర్థిక పరిసితి కోలుకోవడానికి చర్యలు చేపట్టడం

D) నిరుద్యోగ భీమాను రద్దు చేయడం

27. హరిత విప్లవం అనగా

A) చెట్లు పెంచడం

B) ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచడం

C) ఆహార ధాన్యల ఉత్పత్తి తగ్గించడం

D) చెట్లనరకడం

## సాంఘికశాస్త్రం - పేపర్-I

**(వనరుల అభివృద్ధి, సమానత)**

**బ్లూప్రింట్**

సమయం : 2 గం॥ 45 ని.లు. మార్కులు : 40

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య<br>ప్రశ్నల భారత్వం | (4)<br>(4 మా) | (6)<br>(2 మా) | (7)<br>(1 మా) | (10)<br>(1/2 మా) | మొత్తం |
| **విద్యాప్రమాణం** | | | | | |
| విషయావగాహన | 2 (4 మా) | 2 (2 మా) | 2 (1 మా) | 4 (1/2 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | 1 (4 మా) | - | - | - | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | - | 2 (2 మా) | 1 (1 మా) | - | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1 (4 మా) | - | - | 2 (1/2 మా) | 4 మా |
| పట నైపుణ్యాలు | - | 1 (2మా) | 3 (1మా) | 2 (1/2 మా) | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | - | 1 (2 మా) | 1 (1మా) | 2 (1/2 మా) | 4 మా |
| **మొత్తం** | **16** | **12** | **7** | **5** | **40 మా** |

# సాంఘికశాస్త్రం పేపర్-I

## (వనరుల అభివృద్ధి, సమానత)

**సమయం : గం. 2 : 45 ని॥లు** **మార్కులు : 40**

**సూచనలు :**

i) ఈ ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగములు (I, II, III, IV) ఉన్నాయి.

ii) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii) విభాగము 1లోని ప్రతిప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) మీ కివ్వబడిన 2 గం॥45 ని॥ సమయంలో 15 ని॥ కేవలం ప్రశ్నాపత్రమును చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

## విభాగము - I

**సూచనలు :** **4×4=16 మార్కులు**

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

iii) ప్రతి ప్రశ్న నుంచి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి.

1. ఎ) ఈశాన్య రాష్ట్రాలలో జనసాంద్రత తక్కువగా ఉండటానికి కారణాలు తెలుపండి. (వి.అ.)

(లేదా)

బి) "ఒక దేశ అభివృద్ధి అంటే మానవాభివృద్ధియే". దీనిని సమర్థిస్తూ ఒక వ్యాసం రాయండి. (వి.అ.)

2. ఎ) భారతదేశంలో ఋతుపవనాలు ప్రవేశించే విధానాన్ని వివరించండి. (వి.అ.)

(లేదా)

బి) భారతదేశంలో ఆహారపదార్థం లభ్యత ఏ విధంగా ఉన్నదో తెలుపండి. (వి.అ.)

3. ఎ) ప్రభుత్వం ఖర్చు పెట్టడం ద్వారా కానీ లేక బ్యాంకులు రుణాలు ఇవ్వడం ద్వారా కానీ గాయత్రి తన భూమికి సాగునీరు అందించడానికి బావి తవ్వుకోగలదు. ఈ సాగునీటి ద్వారా గాయత్రి తన భూమిలో రెండవ పంటగా గోధుమ సాగు చెయ్యగలుగుతుంది. 2.5 ఎకరాల గోధుమపంటలో (విత్తనం, నీళ్ళుపెట్టడం, ఎరువులు చల్లటం, కోతకొయ్యటం వంటి అన్ని పనులు కలిపి) ఇద్దరు వ్యక్తులకు 50 రోజుల పాటు పని దొరుకుతుంది. అంటే ఆమెకున్న భూమిలో మరో ఇద్దరికి ఉపాధి దొరుకుతుంది. ఒక ఆనకట్ట కట్టి, ఇటువంటి అనేక రైతుల భూములకు సాగు నీరు అందించడానికి కాలువలు తవ్వామనుకుందాం. దీని ద్వారా వ్యవసాయ రంగంలోనే ఉపాధి అవకాశాలు లభించి అల్ప ఉపాధి వంటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయి. (ఇ.అ.చ.వ్యా)

ప్రశ్న : వ్యవసాయ రంగంలో గ్రామీణ పేదరికాన్ని తగ్గించడంపై వ్యాఖ్యానించండి.

(లేదా)

బి) భూగర్భ జలాలకు సంబంధించి ప్రస్తుత చట్టాలు ఇప్పటి పరిస్థితులకు అనువైని కావు. భూమి హక్కుకు, భూగర్భజలాలపై ఉండే హక్కుతో సంబంధం కలపటం అన్నది ఈ నియమాలలో ఉన్న లోపం. భూమిపై నుంచే భూగర్భ జలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను రూపొందించారు. భూమి కింది నుంచి తీసిన భూగర్భజలాలపై ఆ భూయజమానికి హక్కు ఉందని భావించారు. దీని అర్థం భూగర్భజలంపై భూమి ఉన్న వాళ్ళకే హక్కు ఉంటుంది. భూగర్భజలాల నుంచి ఎంత తోడుకుంటారన్న దానిపై ఎటువంటి పరిమితి విధించలేదు. (ఇ.అ.చ.వ్యా)

ప్రశ్న: భూగర్భజలాల వినియోగం పై చట్టాలలో ఉండాల్సిన ముఖ్య నిబంధనలను సూచించండి.

4. ఎ) భారతదేశంలో స్త్రీ శిశుహత్యలు (భ్రూణహత్యలు–Female foeticide) ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతున్నాయో కారణాలు తెలుపండి. (సమ.అం.ప్ర.)

(లేదా)

బి) వలస కుటుంబాలలోని పిల్లలు బడికి వెళ్ళడంలో ఉండే ఇబ్బందులను చర్చించండి.

## విభాగము - II

**సూచనలు :** **6×2=12 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం రాయండి.**

5. ప్రపంచ వాణిజ్యసంస్థ గూర్చి రాయండి. (వి.అ.)

6. నివాస ప్రాంతాలు ఎందుకు మారుతాయో వివరించండి. (వి.అ.)

7.

**పట్టిక 6 హిమాచల్ ప్రదేశ్‌లో ప్రగతి**

| | హిమాచల్ ప్రదేశ్ | | భారత దేశం | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

ఈ పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. (స.నై.)

ఎ) విద్యారంగంలో ముందు వరుసలో ఏ ప్రాంతం ఉంది?

బి) నీ దృష్టిలో దేనికి అభివృద్ధిలో ప్రథమ స్థానాన్ని కేటాయిస్తావు. ఎందుకు?

8. ప్రపంచంలో 1500 సం॥లో 458 మి॥ యూరప్‌లో 84 మి. 1900లో ఆసియా జనాభా 1650, 2012లో 1052 మి. 2050లో ఆఫ్రికా జనాభా 1766 మి. ఆసియా 5268 మి॥ 1500 సం॥లో ఆఫ్రికా జనాభా 86, ఆసియా 243 మి॥. 1900 సం॥లో యూరప్-ఆఫ్రికా జనాభాలు 408 మరియు 133 మి॥లు. 2050 సం॥లో ప్రపంచ జనాభా 8909 మి॥లు 2050లో యూరప్ జనాభా 628 మి॥, 2012 లో 740 మి॥. ఆసియా జనాభా 1900లో 4250 మి॥, 1900 సం॥లో 947 మి॥లు. 2012లో ఆఫ్రికా జనాభా 1,052 మి॥లు.

**ప్రశ్న:** పై గణాంకాలను ఈ క్రింది పట్టికలో నింపండి. (స.వై.)

| ప్రాంతం/సం॥ | 1500 | 1900 | 2012 | 2050 |
|---|---|---|---|---|
| ప్రపంచం | | | | |
| ఆఫ్రికా | | | | |
| ఆసియా | | | | |
| యూరప్ | | | | |

9. భారతదేశ పటంలో కింది వానిని గుర్తించండి.

1) హిమాలయాలు 2) హిందూమహాసముద్రం 3) దక్కను పీఠభూమి 4) థార్ ఎడారి



10. ఆధునిక దేవాలయాలుగా కీర్తింపబడ్డ ఆనకట్ట నిర్మాణాలు, ఇటీవల కాలంలో ప్రాంతాల మధ్య తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నాయి. వీటి నిర్మాణంలో ప్రభుత్వాలు వ్యవహరించాల్సిన తీరును రాయండి. (ప్రశంస – సున్నితత్వం)

## విభాగము - III

**సూచనలు :** **7×1=7 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం రాయండి.**

11. ప్రపంచీకరణ ప్రభావం ఉత్పత్తిదారులు, కార్మికులపై ఒకే విధంగా లేదు ఎలా? (వి.అ.)


12. ఒక దేశంలో లేదా ప్రాంతంలో ఒక నిర్ధిష్ట కాలంలో ఉదాహరణకు 10 సంవత్సరాలలో ప్రజల సంఖ్యలో మార్పుని జనాభాలో మార్పు అంటారు. ఈ మార్పుని ఏ విధంగా వ్యక్తపరచవచ్చు. (వి.అ.)

13. కింది పట్టికను పరిశీలించి, ప్రశ్నకు జవాబును రాయండి.

| సాంప్రదాయ భారతీయ కాలాలు | | |
|---|---|---|
| ఋతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లీషు నెలలు (సూర్యమాన సంవత్సరం) |
| వసంతం | చైత్రం – వైశాఖం | మార్చి – ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠ – ఆషాఢం | మే – జూన్ |
| వర్ష | శ్రావణం – భాద్రపదం | జులై – ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం – కార్తీకం | సెప్టెంబరు – అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం – పుష్యం | నవంబరు – డిసెంబరు |
| శిశిరం | మాఘం – ఫాల్గుణం | జనవరి – ఫిబ్రవరి |

**ప్రశ్న :** భారతదేశంలో ఏ ఏ నెలలో వర్షం సంభవిస్తుంది?

ఈ క్రింది పటాన్ని పరిశీలించి, 14, 15, 16 ప్రశ్నలకు సమాధానం రాయండి.




14. నైరుతి ఋతుపవనాలు ముందుగా మన దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నాయి?

15. జూలై 15న నైరుతి ఋతుపవనాలు ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నాయి ?

16. మనదేశంలో ఏ రాష్ట్రములలో నైరుతి ఋతుపవనాల ప్రభావం లేదు?

17. "సామాజిక ఆర్థిక ప్రగతికి అక్షరాస్యత కీలకమైనది" దీని గురించి నీవు ఏమంటావు.

## విభాగము - IV

**సూచనలు :** **10×1/2=5 మార్కులు**

i) **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ii) **ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.**

iii) **ప్రతి ప్రశ్నకు 4 సమాధానాలు ఇవ్వబడినాయి. సరియైన సమాధానాన్ని ఎన్నుకొని ప్రతి ప్రశ్నను మరియు దాని సమాధానానికి సంబంధించిన అక్షరాన్ని (A/B/C/D) మీ కిచ్చిన జవాబు పత్రంలో రాయండి.**

18. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం వస్తుసేవల విలువ.

A) GDP B) NDP C) GNP D) NNP

19. ఈ క్రింది వాక్యాలలో తప్పుగా పేర్కొనబడిన వాక్యం.

A) ఉష్ణప్రాంతాలు భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్నవి.

B) కర్కటరేఖకు దక్షిణ ప్రాంతం ఉష్ణమండలంలో ఉంది.

C) భూఉపరితల ఉష్ణోగ్రతలు సూర్యపుటంపై ఆధారపడును.

D) ధృవాలపై పోవుకొద్దీ సగటు వార్షిక ఉష్ణోగ్రతలు పెరుగుదాయి.

20. IPCC అనునది

A) అంతర్జాతీయ పోలీస్ వ్యవస్థ

B) శీతోష్ణస్థితి మార్పులపై ఏర్పడిన అంతర్జాతీయ వ్యవస్థ

C) అంతర్జాతీయ సముద్ర తీరప్రాంతాలపై ఏర్పడిన వ్యవస్థ

D) అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధిపై అంతర్జాతీయంగా ఏర్పడిన వ్యవస్థ

21. మద్ధతుధర (Minimum Support price) అనునది


A) వినియోగదారులు చెల్లించే ధర

B) రైతులు ఎరువుల కొనుగోలుకు చెల్లించే ధర


C) ప్రభుత్వం రైతుల ఉత్పత్తులకొనుగోలుకు చెల్లించే ధర

D) టోకువ్యాపారస్తులు, ధళారులు రైతులు ఉత్పత్తిలకు చెల్లించే ధర.

గ్రాఫ్ 12.2: భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)




గ్రాఫ్ 12.3: భారతదేశంలో శత కోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య పెరుగుదల




పై గ్రాఫ్ సహాయంతో క్రింది ప్రశ్నలకు (22, 23) సమాధానాలు రాయండి. (స.నై.)

22. 2004 నండి 2011 వరకు బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదల ఎంత ?

A) 9 B) 12 C) 55 D) 46

23. 2011లో బిలయనీర్ల సంఖ్య పెరుగుదల ఏమి సూచించును.

A) పేద వారి సంఖ్య తగ్గుదల B) ఆదాయ అసమానతల తగ్గుదల

C) దేశ ఆర్థికాభివృద్ధి D) ధనవంతులు/కోటీశ్వరుల సంఖ్యలో పెరుగుదల

24. మీ వద్ద ఆహారధాన్యాలు నిల్వ ఎక్కువగానే ఉన్నాయి. కరువు వచ్చింది. మీరు ఏమిచేస్తారు.

A) ఇంకా ఎక్కువగా ఆహారధాన్యాలు కొని నిల్వచేసుకుంటారు.

B) మీ నిల్వలను అధికధరలను అమ్మడానికి ప్రయత్నిస్తారు.

C) ప్రభుత్వానికి సహాయం కొరకు లేఖ రాస్తాను.


D) నా అవసరాలు పోను మిగిలిన నిల్వలను లేనివారకి పంపిణీ చేస్తాను.

25. ఒక వ్యక్తి యొక్క సొంత నివాస స్థానం/ సొత ఊరు (Nativity) నీవు ఏవిధంగా నిర్ణయిస్తావు.

A) జన్మించిన ప్రాంతాన్ని బట్టి B) తల్లిదండ్రుల జన్మస్థానాల్ని బట్టి

C) ఎక్కువకాలం నివసించిన ప్రాంతాన్ని D) పైవన్నీ

పటాన్ని పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.




పటం 3 : ద్వీపకల్ప పీఠభూమి, కనుమలు కొండలు

26. భారతదేశానికి వాయవ్యం వైపు గల పర్వతాలు.

A) వింధ్య పర్వతాలు B) సాత్పురా పర్వతాలు

C) ఆరావళి పర్వతాలు D) తూర్పు కనుమలు

27. దక్కన్ పీఠభూమికి సరిహద్దు కానిది.

A) పశ్చిమ కనుమలు B) తూర్పు కనుమలు

C) వింధ్య, సాత్పుర పర్వతాలు D) ఆరావళి పర్వతాలు

## Unit/Lesson wise Improve Your Learning & Academic Standards


**తరగతి - 9**

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 1. | భూమి - మనం | 1. అట్లాస్‌లో భారతదేశ పటాన్ని చూసి కింది ప్రదేశాల అక్షాంశ, రేఖాంశాలను గుర్తించండి:<br>కన్యాకుమారి: ..........................., ...........................<br>ఇంఫాల్: ..................................., ........................<br>జైసల్మేర్: ..........................., ...........................<br>పూనా: ..........................., ...........................<br>పాట్నా: ..........................., ........................... | $AS_5$ |
| | | 2. అక్షాంశ, రేఖాంశాలతో సరిపోయే పదాలను గుర్తించండి (సమాంతర రేఖలు, నిలువు రేఖలు, అడ్డ వృత్తాలు) | $AS_1$ |
| | | 3. పక్క పేజీలో ఉన్న ప్రపంచ కాల మండలాల పటం చూడండి.<br>(అ) మీరు విజయవాడ నుంచి పారిస్‌కు వెళుతుంటే ఏ కాల మండలానికి ప్రయాణిస్తున్నారు? .......<br>(ఆ) హైదరాబాదు నుంచి టోక్యోకు వెళుతుంటే ఏ కాల మండలానికి ప్రయాణిస్తున్నారు? ........... | $AS_5$ |
| | | 4. భూమి ఏర్పడటం, దాని నిర్మాణం గురించి అధ్యయనం చేయటం ఎందుకు కష్టమైనది? | $AS_1$ |
| | | 5. 'భూమి అంతర్గత నిర్మాణం' శీర్షిక కిందగల పేరాను చదివి కింది ప్రశ్నకు సమాధానం రాయండి.<br>భూమి ఇప్పటికి క్రియాశీలంగా ఉందని మీరు ఎలా చెప్పలగరు? | $AS_2$ |
| | | 6. గ్రిడ్ అనగానేమి? అది మనకు ఎలా సహాయపడుతుంది? | $AS_1$ |
| | | 7. కింది వాని మధ్యగల తేడాలు వివరించండి.<br>అ) స్థానిక కాలం-ప్రామాణిక కాలం<br>ఆ) భూమధ్యరేఖ-ప్రామాణిక రేఖాంశం | $AS_1$ |
| | | 8. భారతదేశంలో ప్రతి రాష్ట్రం తమ స్థానిక సమయం తాము పాటిస్తే ఎలాంటి సమస్యలు వస్తాయి? | $AS_4$ |
| | | 9. మీ ఉపాధ్యాయుల సహాయంతో నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లాండు, మలేషియా, జపాన్ దేశాల ప్రామాణిక రేఖాంశాన్ని గుర్తించండి. | $AS_5$ |
| | | 10. భూ పరిరక్షణ కోసం ఆలోచింపజేసే ఒక పోస్టరు తయారు చేయండి. | $AS_6$ |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>యూనిట్/ పాఠం</th><th>ప్రశ్నలు/అభ్యాసాలు</th><th>విద్యా ప్రమాణం</th></tr>
<tr><td>2.</td><td>భూమి - ఆవరణములు</td><td>
1. ఖాళీలను పూరించండి.<br>
జలావరణం ......................... కు సంబంధించినది.<br>
శిలావరణం ......................... కు సంబంధించినది.<br>
వాతావరణం ......................... కు సంబంధించినది.<br>
జీవావరణం ......................... కు సంబంధించినది.<br>
2. శిలావరణం నేపథ్యంలో కింద ఇచ్చిన వాటిలో సరిపోనిది ఏమిటి? మీ ఎంపికకు కారణం పేర్కొనండి. బైసర్‌గార్జ్, గ్రాండ్‌కాన్యన్, ఓజోన్, థార్ ఎడారి.<br>
3. శిలావరణం ఎలా ఏర్పడింది?<br>
4. ఖండ ఫలకలు ఎలా ఏర్పడ్డాయి? అవి అంతిమంగా ఎలా అంతరించి పోతాయి?<br>
5. నదీ ప్రభావం వల్ల ఏర్పడే భూస్వరూపాలను పేర్కొనండి.<br>
6. క్రింద పేర్కొన్న విధంగా పట్టిక తయారుచేసి సమాచారాన్ని నింపండి. భూమి బయటి మార్పుల నేపథ్యంలో మీకు కనిపించే తేడాలు, పోలికలను వివరించడానికి ఒక పేరా రాయండి. (పాఠంలో వీటికి సంబంధించిన సమాచారం లేకపోతే ఆ గళ్ళు ఖాళీగా వదిలేయండి)
<table>
<tr><th></th><th>గాలి</th><th>నీరు</th><th>హిమనీనదం</th></tr>
<tr><td>భూ స్వరూపం</td><td></td><td></td><td></td></tr>
<tr><td>ప్రక్రియ</td><td></td><td></td><td></td></tr>
</table>
7. మీ పరిసరాల్లో హిమానీ నదాలు ఎందుకు కనిపించవు?<br>
8. బీచ్‌లు ఎలా ఏర్పడతాయి? కొన్ని బీచ్‌ల పేర్లు రాయండి.<br>
9. ఎడారుల విస్తరణకు మానవ జీవన విధానం ఏవిధంగా కారణమౌతున్నది?<br>
10. ఇవి ఏ శ్రేణి భూస్వరూపాలో తెలియజేయండి.
<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>భూ స్వరూపం</th><th>భూస్వరూప శ్రేణి</th></tr>
<tr><td>1</td><td>హిమాలయ పర్వతాలు</td><td>రెండవశ్రేణి భూస్వరూపం</td></tr>
<tr><td>2</td><td>పసిఫిక్ మహాసముద్రం</td><td></td></tr>
<tr><td>3</td><td>ఆసియా ఖండము</td><td></td></tr>
<tr><td>4</td><td>బైసన్ గార్జ్</td><td></td></tr>
<tr><td>5</td><td>జోగ్ జలపాతం</td><td></td></tr>
<tr><td>6</td><td>రాకీ పర్వతాలు</td><td></td></tr>
<tr><td>7</td><td>హిందూ మహా సముద్రం</td><td></td></tr>
<tr><td>8</td><td>గొప్ప విధీర్ణధరి</td><td></td></tr>
</table>
11. పటం-2ను చూసి ప్రపంచ పలకలను గీయండి.<br>
12. పేజి నెం. 20లోని క్రమక్షయం పేరాను చదివి, వ్యాఖ్యానించండి.
</td><td>
$AS_1$<br><br><br><br><br>$AS_1$<br><br><br>$AS_1$<br>$AS_1$<br><br>$AS_1$<br>$AS_3$<br><br><br><br><br><br><br><br><br>$AS_1$<br>$AS_1$<br>$AS_4$<br>$AS_1$<br><br><br><br><br><br><br><br><br><br><br>$AS_5$<br>$AS_2$
</td></tr>
</table>

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 3. | జలావరణం | 1. భిన్నంగా ఉన్న దానిని గుర్తించి మీ ఎంపికకు గల కారణాన్ని వివరించండి.<br>(i) అ) బాష్పీభవనం ఆ) ద్రవీభవనం<br>ఇ) లవణీకరణ ఈ) అవపాతం<br>(ii) అ) ఫలకాలు ఆ) అపకేంద్రబలం<br>ఇ) సౌరశక్తి ఈ) అవపాతం | $AS_1$ |
| | | 2. తప్పు వాక్యాలను సరిచేయండి.<br>అ) సముద్రాలకు దగ్గరగా సముద్రపు అగాథాలు ఉంటాయి.<br>ఆ) మైదాన ప్రాంతంలో మాదిరిగానే సముద్రాలలోనూ ఉపరితల రూపాలు ఉంటాయి.<br>ఇ) శతాబ్దాలుగా భూమి మీద నుంచి కొట్టుకురావడం వల్ల సముద్రాలలో, అధికశాత లవణం ఏర్పడింది.<br>ఈ) ప్రపంచమంతటా మహా సముద్రాల నీళ్లు ఒకే ఉష్ణోగ్రతను కలిగి ఉంటాయి. | $AS_1$ |
| | | 3. మీరు నివసిస్తున్న ప్రాంతంపై సముద్ర తరంగాలు చూపే ఒక ప్రభావాన్ని వివరించండి. | $AS_1$ |
| | | 4. భూమిని నీలి గ్రహం అనడం సరైనదేనా? సముద్రాలను ప్రభావితం చేసే మీ చర్యల్లో ఒకదానిని వివరించండి. | $AS_1$ |
| | | 5. సముద్రాల లవణీయతలో వ్యత్యాసాలు ఎందుకు ఉంటాయి? | $AS_1$ |
| | | 6. మానవ మనుగడ మహా సముద్రాలతో ఏవిధంగా ముడిపడి ఉంది? | $AS_6$ |
| | | 7. పేజి నెం. 35లోని పటాన్ని పరిశీలించి, కొన్ని ఉష్ణ, శీతల ప్రవాహాలను రాయండి. | $AS_5$ |
| | | 8. పేజి నెం. 33, 34లోని 'వనరులుగా మహా సముద్రాలు' అంశం చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 4. | వాతావరణం | 1. వాతావరణంలోని వివిధ అంశాలను వివరించండి. | $AS_1$ |
| | | 2. చిత్రం సహాయంతో వాతావరణంలోని విస్తరణను చర్చించండి. | $AS_1$ |
| | | 3. శీతోష్ణస్థితులు (climate), స్థానిక వాతావరణ స్థితులు (weather) మధ్య తేడాలను తెలియచేయండి. | $AS_1$ |
| | | 4. సంవహన వర్షపాతం, పర్వతీయ వర్షపాతాల మధ్య తేడాలు, పోలికలు తెలియచేయండి. | $AS_1$ |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>యూనిట్/ పాఠం</th><th>ప్రశ్నలు/అభ్యాసాలు</th><th>విద్యా ప్రమాణం</th></tr>
<tr><td></td><td></td><td>
5. ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం ఎలా ఉంటుందో వివరించండి.<br>
6. శీతోష్ణస్థితులలోని మార్పులు మానవ జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి?<br>
7. సాపేక్ష ఆర్ద్రతను వివరించండి.<br>
8. ఎత్తు పెరిగేకొలది నీటి ఆవిరి వేగంగా తగ్గుతుంది. ఎందువల్ల.<br>
9. కొరియాలిస్ ప్రభావం అనగా నేమి? దాని ప్రభావాన్ని వివరించండి?<br>
10. ప్రపంచం పటంలో క్రింది స్థానిక పవనాలను గుర్తించండి?<br>
ఎ) చినూక్   బి) లూ   సి) సైమూన్<br>
డి) యోమా   ఇ) నార్‌వెస్టర్   ఎఫ్) మిస్ట్రాల్<br>
జి) ఫ్యూనా   హెచ్) పాంపెరో<br>
11. పేజి నెం. 43లోని ‘ప్రపంచ పవనాల ప్రభావం’ అంశాన్ని చదివి, వ్యాఖ్యానించండి.
</td><td>
$AS_1$<br>$AS_4$<br>$AS_1$<br>$AS_1$<br>$AS_1$<br>$AS_5$<br>$AS_2$
</td></tr>
<tr><td>5.</td><td>జీవావరణం</td><td>
1. జీవులను ఒక ప్రత్యేకమైన జీవావరణంగా వర్ణిస్తారు. వివరించండి.<br>
2. ఆధునిక కాలంలో పర్యావరణ సంక్షోభం సృష్టించబడుతున్నది. వాటి యొక్క ప్రభావాన్ని వివరించండి.<br>
3. సహజ వృక్ష సంపదను శీతోష్ణస్థితి ప్రభావితం చేస్తుంది. వివిధ రకాలైనటువంటి అడవులను, వాటిని ప్రభావితం చేసే శీతోష్ణస్థితులను వివరించండి.<br>
4. అంతరించిపోతున్న అడవులను ఎలా సంరక్షించుకోవచ్చు. ఎందుకు?<br>
5. పాఠ్యాంశాన్ని చదివి కింది పట్టిక నింపండి.
<table>
<tr><th>క్ర.సం.</th><th>అటవీ రకం</th><th>విస్తరించిన దేశాలు</th><th>పెరిగే చెట్లు</th><th>జంతువులు</th></tr>
<tr><td></td><td></td><td></td><td></td><td></td></tr>
</table>
6. ప్రపంచ పటంలో ఈ కింది దేశాలను గుర్తించండి.<br>
1) న్యూజిలాండ్   2) బ్రెజిల్<br>
3) ఆస్ట్రేలియా   4) ఉత్తర అమెరికా<br>
5) చైనా   6) ఇండియా<br>
7. పేజి నెం. 57లోని ‘వనరులు అంతరించిపోవటం’ అంశం చదివి వ్యాఖ్యానించండి.
</td><td>
$AS_1$<br>$AS_4$<br>$AS_1$<br>$AS_6$<br>$AS_3$<br>$AS_5$<br>$AS_2$
</td></tr>
</table>

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 6. | భారతదేశంలో వ్యవసాయం | 1. ఏదైనా ఒక పానీయపు పంటను పేర్కొని దాని పెరుగుదలకు కావలసిన భౌగోళిక అంశాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 2. సాగుభూమి యొక్క విస్తీర్ణం రోజురోజుకు తగ్గుతున్నది. దీని పరిణామాలను ఊహించి రాయండి. | $AS_4$ |
| | | 3. భారతదేశంలో చిరుధాన్యాలు పండే ప్రాంతాలను గుర్తించండి. | $AS_5$ |
| | | 4. కనీస మద్దతు ధర (MSP) అంటే ఏమిటి? దీని అవసరం ఏమిటి? | $AS_1$ |
| | | 5. భారత ప్రభుత్వం హరిత విప్లవానికి అన్ని రకాలుగా ఎందుకు సహకారాన్ని అందించిందో తెలపండి? | $AS_1$ |
| | | 6. భారతదేశం ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని మీరు భావిస్తారా? చర్చించండి. | $AS_6$ |
| | | 7. ఇతర ప్రాంతాలలోని వ్యవసాయానికి వర్షాధార వ్యవసాయానికి తేడా ఏమిటి? | $AS_1$ |
| | | 8. 'శీతల పానీయాలలో క్రిమి సంహారకాలు కనబడ్డాయి' వంటి సంఘటనను గుర్తుకు తెచ్చుకున్నారా? ఇవి క్రిమి సంహారకాల వాడకంతో ఏ సంబంధాన్ని కల్గి ఉంది? చర్చించండి? | $AS_4$ |
| | | 9. నూతన వ్యవసాయ పద్ధతులలో రసాయనిక ఎరువులను ఎందుకు వాడుతున్నారు. వీటి వాడకం వల్ల నేల సారం ఎలా తగ్గుతుంది? నేలను సారవంతం చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? | $AS_1$ |
| | | 10. హరిత విప్లవం ఎందుకు కొన్ని ప్రాంతాలలో రైతులకు స్వల్ప కాలంలో లాభాన్ని, దీర్ఘకాలంలో నష్టాన్ని ఎలా కల్గించింది? | $AS_1$ |
| | | 11. వ్యవసాయదారుల ఆదాయంపై విదేశీ వర్తక ప్రభావం ఏమిటి? | $AS_1$ |
| | | 12. కింది తరగతుల్లో భూమి పంపిణీ గురించి చదివియున్నారు. ఆ భావాన్ని ఈ చిత్రం ఎలా ప్రతిబింబిస్తుంది? భారతీయ వ్యవసాయం దృష్టి కోణంలో దీనిపై ఒక పేరా రాయండి.  | $AS_1$ |
| | | 13. పేజి నెం. 70లోని 'ఎరువుల సమస్యలు' అంశం చదివి వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| | | 14. పేజి నెం. 74లోని పటాన్ని పరిశీలించి, భారతదేశంలో అవుట్‌లైన్ పటంలో వరి పండించే రాష్ట్రాలను గుర్తించండి. | $AS_5$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 7. | భారతదేశంలో పరిశ్రమలు | 1. మౌలిక సరుకుల పరిశ్రమలను నెలకొల్పటానికి ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకుంది? | $AS_1$ |
| | | 2. కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోనే పరిశ్రమలు ఎందుకు నెలకొల్పబడ్డాయి? | $AS_1$ |
| | | 3. మౌలిక సరుకుల పరిశ్రమలు ఏవి? వినియోగ వస్తువుల పరిశ్రమలకూ వీటికి తేడా ఏమిటి? | $AS_1$ |
| | | 4. ఖనిజ వనరులు ఉన్న పట్టణాలు/ ప్రాంతాల పేర్లు విద్యార్థులచే గుర్తింపజేసి, అక్కడ ఎలాంటి పరిశ్రమలు స్థాపించవచ్చో వాళ్లని రాయమనండి. | $AS_3$ |

| క్రమ సంఖ్య | ఖనిజాలు/ వనరులు | ఇవి లభించే పట్టణాలు/ ప్రాంతాలు | ఈ ప్రాంతంలో స్థాపించగల ప్రాంతాలు |
|---|---|---|---|
| 1 | ఇనుప ఖనిజం | | |
| 2 | బొగ్గు | | |
| 3 | జనుము | | |
| 4 | ముడిచమురు | | |
| 5 | సహజవాయువు | | |
| 6 | అడవులు | | |
| 7 | మాంగనీసు | | |
| 8 | బాక్సైట్ | | |


| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 5. అంతకు ముందు ప్రభుత్వరంగానికే పరిమితమైన అనేక పరిశ్రమలలోకి 1990లలో ప్రైవేటు సంస్థలను ప్రభుత్వం ఎందుకు అనుమతించింది? | $AS_6$ |
| | | 6. పారిశ్రామిక అభివృద్ధి వల్ల ఉపాధి కల్పన ఎలా ప్రభావితమైంది? | $AS_1$ |
| | | 7. పారిశ్రామిక అభివృద్ధి వల్ల ప్రభుత్వ ఆదాయం ఎలా ప్రభావితమైంది? | $AS_1$ |
| | | 8. 'పరిశ్రమల వల్ల పర్యావరణ సమస్యలు పెరుగుతాయి.' చర్చించండి. | $AS_4$ |
| | | 9. పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కొన్ని నినాదాలు రాయండి. | $AS_6$ |
| | | 10. పేజి నెం. 83లోని రెండవ పేరాను చదివి వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| | | 11. పేజి నెం. 95లోని పటాన్ని పరిశీలించి, భారతదేశ అవుట్‌లైన్ పటంలో మన దేశంలోని ఇనుము-ఉక్కు కర్మాగారాలను గుర్తించండి. | $AS_5$ |
| 8. | భారతదేశంలో సేవా కార్యకలాపాలు | 1. "సేవా కార్యకలాపాలు" అంటే ఏమిటి? | $AS_1$ |
| | | 2. ఏవైనా ఐదు సేవా కార్యకలాపాలను రాసి, అవి ఎందుకు వ్యవసాయ, పారిశ్రామిక కార్యకలాపాల కిందికి రావో కారణాలు తెలపండి? | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 3. దేశ సమగ్ర అభివృద్ధికి సేవా కార్యకలాపాలు ఎలా తోడ్పడతాయి? | $AS_1$ |
| | | 4. వ్యవసాయ, పారిశ్రామిక కార్యకలాపాలు సేవలతో ఎలా ముడిపడి ఉన్నాయి? | $AS_1$ |
| | | 5. సేవారంగం పెరుగుదల సుస్థిరమైనది. మరియు అది భారతదేశాన్ని ఒక ధనిక దేశంగా చేస్తుంది. ఈ వ్యాఖ్యతో నీవు ఏకీభవిస్తావా? వివరించండి. | $AS_4$ |
| | | 6. సేవారంగం కార్యకలాపాలు ఎందుకు ప్రాముఖ్యత సంతరించు-కుంటున్నాయి? | $AS_1$ |
| | | 7. వ్యవసాయం, పరిశ్రమలు లేకుండా సేవా కార్యకలాపాలను ఒక స్థాయిని దాటి విస్తరించలేం. వివరించండి. | $AS_1$ |
| | | 8. భారతదేశంలో చదువుకున్నవారి నిరుద్యోగితను సేవారంగం ఎలా తగ్గించగలదు? | $AS_1$ |
| | | 9. మీ ప్రాంతం నుండి ఎవరైనా పనివారు వలస వెళ్లారా? వారు ఎందుకు వలస వెళ్లారో కారణాలు తెలుసుకోండి. | $AS_4$ |
| | | 10. ఈ పాఠంలోని 9వ పేరా చదవండి. (సేవా కార్యకలాపాలనేవి వ్యవసాయం...) ఈ కింది ప్రశ్నకు సమాధానం రాయండి.<br>వ్యవసాయం, పరిశ్రమలకు అవసరమైన సేవా కార్యకలాపాలు ఏమిటి? | $AS_2$ |
| | | 11. పేజి నెం. 104లోని పటాన్ని పరిశీలించి భారతదేశ అవుట్‌లైన్ పటంలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజి పార్కులుగల నగరాలను గుర్తించండి. | $AS_5$ |
| 9. | ద్రవ్యవ్యవస్థ - ఋణం | 1. పేద కుటుంబాలలో చాలా కుటుంబాలు అనియత వనరుల నుండి రుణాలు పొందుతాయి. అనియత రుణాలపై ధనిక కుటుంబాలు చాలా తక్కువగా ఆధారపడతాయి. ఈ వాక్యాలను మీరు సమర్థిస్తారా? మీ సమాధానాన్ని సమర్థించడానికి పేజి నెం. 114లోని సమాచారాన్ని ఉపయోగించండి. | $AS_3$ |
| | | 2. రుణాలపై అధిక వడ్డీ రేట్లు ఎందుకు హానికరం? | $AS_1$ |
| | | 3. పేదలకోసం గల స్వయం సహాయక బృందాల ప్రధాన ఉద్దేశ్యం ఏది? మీ సొంత వాక్యాల్లో వివరించండి. | $AS_4$ |
| | | 4. బ్యాంకర్‌తో మాట్లాడి పట్టణ ప్రాంత ప్రజలలో ఎవరు ఎక్కువ రుణాలు ఎందుకోసం పొందుతారో తెలుసుకోండి. | $AS_3$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 5. స్వయం సహాయక బృందాల ద్వారా వచ్చే రుణానికి, బ్యాంక్ ద్వారా వచ్చే రుణానికి తేడాలేమిటి? | $AS_1$ |
| | | 6. స్వయం సహాయక బృందాల గురించి ఉన్న మూడవ పేరా చదివి ఈ కింది ప్రశ్నకు జవాబు రాయండి.<br>మీ ప్రాంతంలో స్వయం సహాయక బృందాలు ఏ విధంగా పనిచేస్తున్నాయి? | $AS_2$ |
| | | 7. రైతుల అవసరాలు తీర్చడంలో బ్యాంకులు అందజేసే సేవలు ఏమిటి? | $AS_6$ |
| 10. | ధరలు – జీవనవ్యయం | 1. ధరలను నియంత్రించాల్సిన ఆవశ్యకత ఏమిటి? | $AS_1$ |
| | | 2. వస్తువులను ఉత్పత్తి చేసేవారు, అమ్మేవారు ధరలను ఎలా నిర్ణయిస్తారు? | $AS_1$ |
| | | 3. జీవన వ్యయం, జీవన ప్రమాణానికి మధ్యగల తేడా ఏమిటి? | $AS_1$ |
| | | 4. జీవన వ్యయంలో పెరుగుదల ఎవరిపై ఎక్కువ ప్రభావం చూపుతుంది? ఎందుకు? | $AS_4$ |
| | | 5. ద్రవ్యోల్బణ కాలంలో ఏ సమూహాలు ఎక్కువ ఆదాయాన్ని పొందుతాయి? | $AS_4$ |
| | | 6. టోకు ధరల సూచిక (WPI), వినియోగదారుల ధరల సూచిక (CPI) కంటే ఏవిధంగా భిన్నమైనది? | $AS_1$ |
| | | 7. ఆహార ద్రవ్యోల్బణం, వినియోగదారుల ధరల సూచికల మధ్యగల భేదమేమి? | $AS_1$ |
| | | 8. వినియోగదారుల ధరల సూచిక యొక్క ఉపయోగాలు ఏమిటి? | $AS_1$ |
| | | 9. వినియోగదారుల ధరల సూచికను లెక్కించుటకు ఐదు అంశాలను రాయండి. | $AS_1$ |
| | | 10. ధరల పాలనా యంత్రాంగం (APM), కనీస మద్దతు ధర (MSP) కంటే ఎలా భిన్నమైనది? | $AS_1$ |
| | | 11. 'ధరలను నియంత్రించడంలో ప్రభుత్వ పాత్ర' అనే శీర్షిక కింద గల 6వ పేరాను చదివి ఈ ప్రశ్నకు జవాబు రాయండి.<br>ప్రభుత్వ రాబడిని ధరల పాలనా యంత్రాంగం (APM) ఎలా ప్రభావితం చేస్తుంది? చర్చించండి. | $AS_2$ |
| | | 12. మీ కుటుంబం వినియోగించే ఐదు రకాల వస్తువులను లేదా సేవలను తీసుకొని మీ కుటుంబానికి సంబంధించిన వినియోగదారుల ధరల సూచికను తయారు చేయండి. | $AS_3$ |
| | | 13. ఈ కింది వాక్యాలలో తప్పొప్పులను గుర్తించండి.<br>అ. ద్రవ్యోల్బణం ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచుతుంది. [ ] | $AS_1$ |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>యూనిట్/ పాఠం</th><th>ప్రశ్నలు/అభ్యాసాలు</th><th>విద్యా ప్రమాణం</th></tr>
<tr><td></td><td></td><td>
ఆ. ద్రవ్యం యొక్క కొనుగోలు శక్తిలోని మార్పు ఆ ద్రవ్యం విలువను తెలుపుతుంది. [ ]<br>
ఇ. జీవన వ్యయంలో వచ్చిన మార్పు పెన్షనర్ల జీవన ప్రమాణంపై ఎటువంటి ప్రభావం చూపదు. [ ]<br>
ఈ. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఎ. ను పెంచడం ద్వారా ద్రవ్యోల్బణం నుండి వారు మినహాయింపు పొందుతారు. [ ]<br>
ఉ. వినియోగ వస్తువుల ధరలలో వచ్చిన మార్పులను మాత్రమే టో.ధ.సూ. లెక్కిస్తుంది. [ ]<br>
14. పారిశ్రామిక వస్తువుల టోకు ధరల సూచికలు ఈ కింది పట్టికలో ఇవ్వబడ్డాయి. వీటి ద్వారా రేఖాపటం గీసి, కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.
<table>
<tr><th>సంవత్సరం</th><th>బొగ్గు వస్త్రం</th><th>నూలు</th><th>ఎరువులు</th><th>సిమెంట్</th><th>ఇనుము, ఉక్కు, ఫెర్రో సంబంధ మిశ్రమ లోహాలు</th></tr>
<tr><td>2005-06</td><td>118</td><td>99</td><td>102</td><td>102</td><td>100</td></tr>
<tr><td>2006-07</td><td>118</td><td>97</td><td>104</td><td>119</td><td>105</td></tr>
<tr><td>2007-08</td><td>122</td><td>99</td><td>106</td><td>138</td><td>119</td></tr>
<tr><td>2008-09</td><td>151</td><td>103</td><td>107</td><td>139</td><td>137</td></tr>
<tr><td>2009-10</td><td>156</td><td>107</td><td>108</td><td>149</td><td>124</td></tr>
<tr><td>2010-11</td><td>165</td><td>115</td><td>117</td><td>151</td><td>136</td></tr>
</table>
అ. గత కొన్ని సంవత్సరాలుగా ఏ వస్తువుల ధరలు అధికంగా పెరుగుతున్నాయి?<br>
ఆ. నూలు వస్త్రం, ఎరువుల ధరలు నెమ్మదిగా పెరగడానికి గల కారణాలు ఏమిటి?<br>
ఇ. పై వస్తువుల విషయంలో ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుందా? ఎలా?<br>
15. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమ నిర్వహణకై సలహాలను సూచిస్తూ మీ తహశీల్దారుకు ఒక లేఖ రాయండి.
</td><td>$AS_3$<br><br>$AS_6$</td></tr>
<tr><td>11.</td><td>ప్రభుత్వ బడ్జెట్ – పన్నులు</td><td>
1. ప్రభుత్వానికి బడ్జెట్ ఎందుకు అవసరం? బడ్జెట్ పన్నుల గురించి ఎందుకు మాట్లాడుతుంది?<br>
2. ఆదాయపు పన్ను, ఎక్సైజ్ సుంకానికి మధ్య వ్యత్యాసాలు ఏమిటి?<br>
3. కింది వానిని జతపరచండి:<br>
అ. ఎక్సైజ్ సుంకం — ఎ) వ్యక్తుల వార్షిక ఆదాయంపై విధించేది<br>
ఆ. అమ్మకపు పన్ను — బి) వ్యాపార, వాణిజ్య సంస్థల వార్షిక
</td><td>$AS_1$<br>$AS_1$<br>$AS_1$</td></tr>
</table>

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | లాభాలపై విధించేది<br>ఇ. దిగుమతి సుంకం సి) వస్తువు తయారీ లేదా ఉత్పత్తి మీద విధించేది<br>ఈ. ఆదాయపు పన్ను డి) వస్తువుల అమ్మకం జరిగినపుడు విధించేది<br>ఉ. కార్పోరేట్ పన్ను ఇ) విదేశాల నుండి వస్తువులు తీసుకురావడంపై విధించేది | |
| | | 4. ఉక్కు, అగ్గిపెట్టెలు, గడియారాలు, వస్త్రం, ఇనుము వీటిలో వేటి మీద పన్నులు పెరిగితే అవి ఇతర వస్తువుల ధరలను ఎక్కువ ప్రభావితం చేస్తాయి? ఎందుకు? | $AS_1$ |
| | | 5. సాధారణ ఆహార పదార్థాలైన ధాన్యం, పప్పులు, నూనెలను ప్రతి ఒక్కరూ ఉపయోగిస్తారు. ఈ వస్తువుల మీద పన్నులు విధించడం పేదవారి మీద చాలా ప్రభావం చూపుతుందని ఎలా చెప్పవచ్చు. | $AS_4$ |
| | | 6. నలుగురు స్నేహితులు కలసి ఒక ఇంటిని అద్దెకు తీసుకొని ఆ అద్దెను నలుగురు కలసి చెల్లిద్దామనుకున్నారు. అద్దె నెలకు రూ. 2000.<br>- వారి మధ్య ఆ అద్దె ఎలా పంచబడుతుంది?<br>- వారిలో ఇద్దరు నెలకు రూ. 3000, మరో ఇద్దరు రూ. 7000లు సంపాదిస్తున్నారని మనకు ముందే తెలుసు. ఈ వ్యయాన్ని వేరొక రకంగా వాటాలు వేస్తే, వారిలో ఒక్కొక్కరు అనుభవించే బాధ ఒకేవిధంగా ఉంటుందా?<br>- అద్దె పంపకం ఎలా ఉంటే బాగుంటుందని నీవు భావిస్తున్నావు? ఎందుకు? | $AS_1$ |
| | | 7. ఆదాయాలపై లేదా వస్తువులపై పన్ను, ఈ రెండింటిలో ధనికులు, పేదల మీద ఏది ఎక్కువ ప్రభావం చూపుతుంది? కారణాలతో వివరించండి. | $AS_1$ |
| | | 8. విలువ ఆధారిత పన్ను (VAT) వస్తువులపై పన్ను ఎగవేతను ఏవిధంగా తగ్గిస్తుంది? | $AS_1$ |
| | | 9. ఎక్సైజ్ సుంకానికి, దిగుమతి సుంకానికి మధ్య గల వ్యత్యాసాలేమిటి? | $AS_1$ |
| | | 10. ఇటీవలి కాలంలో బస్సు చార్జీలు ఒక్కసారిగా పెరిగాయా? అయితే దానికి గల కారణాలు తెలుసుకోండి. | $AS_4$ |
| | | 11. 'ప్రత్యక్ష పన్నులు' శీర్షిక క్రింద గల (వ్యక్తుల యొక్క వ్యక్తిగత ఆదాయంపై) పేరాను చదివి కింది ప్రశ్నకు సమాధానం రాయండి.<br>ఎక్కువ ఆదాయం సంపాదించేవారు ఎక్కువ పన్నును ఎందుకు చెల్లించాలి? | $AS_2$ |
| | | 12. మన ఆర్థిక వ్యవస్థపై నల్లధనం చూపే ప్రభావం ఏమిటి? | $AS_6$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 12. | యూరప్‌లో మారుతున్న సాంస్కృతిక సంప్రదాయాలు 1300–1800 | 1. ఈ అధ్యాయంలో పునరుజ్జీవనంపై చర్చ ప్రధానంగా ................. (ఇంగ్లాండు/ఇటలీ/ ఫ్రాన్స్/జర్మనీ. | $AS_1$ |
| | | 2. పునరుజ్జీవన కాలంలో కింద పేర్కొన్న భావనలలో వచ్చిన మార్పుల గురించి ఒక పదం లేదా ఒక వాక్యంతో రాయండి.<br>అ. మానవతావాదులు:............... నుంచి .................. వరకు<br>ఆ. పుస్తకాలు: ............... నుంచి ........................ వరకు<br>ఇ. చిత్రకళలు: ................. నుంచి ........................ వరకు<br>ఈ. మానవులు:............. నుంచి ........................ వరకు<br>ఉ. మహిళలు: ............... నుంచి ................... వరకు | $AS_1$ |
| | | 3. బైబిలును ముద్రించడం ద్వారా దేవుడు, చర్చిపై భావనలు ఎలా ప్రభావితం అయ్యాయి? | $AS_1$ |
| | | 4. మధ్యకాలంనాటి ఇటలీ నగరాలను ప్రస్తుత ఇటలీ నగరాలతో పోల్చండి. వాటి ప్రస్తుత పేర్లలో ఏమైనా తేడాలు ఉన్నాయా? | $AS_1$ |
| | | 5. 14, 15వ శతాబ్దాలలో గ్రీకు, రోమను సంస్కృతులలో ఏ అంశాలను పునరుద్ధరించారు? | $AS_1$ |
| | | 6. మానవతావాద భావనలు ఇటలీలోని పట్టణాలను ముందుగా ఎందుకు ప్రభావితం చేశాయి? | $AS_1$ |
| | | 7. మానవతావాద ఆలోచనల్లోని అంశాలు ఏమిటి? | $AS_1$ |
| | | 8. పక్కన ఉన్న పట్టిక పుస్తకాల ముద్రణలో వృద్ధి గురించి చెబుతుంది. దాని గురించి ఏం చెప్పగలరు?<br>1450–1800 మధ్య కాలంలో యూరప్‌లో ప్రచురితమైన పుస్తకాలు<br> | $AS_3$ |
| | | 9. "ముద్రింపబడిన పుస్తకాలు మన జీవితాలలో ఇంకా ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి" అన్న వాక్యంతో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు తెలపండి. | $AS_4$ |
| | | 10. 17వ శతాబ్దపు ఐరోపావాసులకు ప్రపంచం ఎలాగ భిన్నంగా అనిపించి ఉంటుందో వివరించండి. | $AS_1$ |


| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 11. పునరుజ్జీవన కాలం నాటి భవన నిర్మాణంలో రెండు ముఖ్యమైన అంశాలను చెప్పండి. | $AS_6$ |
| | | 12. ప్రపంచ అవుట్‌లైన్ పటంలో పేజి నెం. 155లోని భౌగోళిక అన్వేషణలను గుర్తించండి. | $AS_5$ |
| | | 13. పేజి నెం. 150లోని నాల్గవ పేరాను చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 13. | 17, 18వ శతాబ్దాలలో ప్రజాస్వామిక, జాతీయవాద విప్లవాలు | 1. కింద పేర్కొన్న వాక్యాలు ఏ దేశానికి సంబంధించినవో గుర్తించండి: (బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్)<br>● విప్లవం ద్వారా పార్లమెంటరీ వ్యవస్థ నెలకొల్పబడింది.<br>● విప్లవం తరవాత కూడా రాజుకి పాలనలో కొంత పాత్ర ఉన్న దేశం.<br>● ప్రజాస్వామ్యాన్ని స్థాపించటానికి మరొక దేశంతో యుద్ధం చేయవలసి వచ్చిన దేశం.<br>● హక్కుల చట్టాన్ని ఆమోదించారు.<br>● రాచరికాన్ని కూలదోయటానికి రైతాంగం నాయకత్వం వహించింది.<br>● మానవ పౌర హక్కుల ప్రకటనను ఆమోదించారు. | $AS_1$ |
| | | 2. కొత్త రూపాలలో ప్రభుత్వాలు ఏర్పడటం వెనక సామాజిక మేధావుల ప్రధాన ఆలోచనలు ఏమిటి? అవి ప్రజాదరణను ఎలా పొందాయి? | $AS_1$ |
| | | 3. ఫ్రాన్స్‌లో విప్లవ తిరుగుబాటులకు దారి తీసిన పరిస్థితులను వివరించండి. | $AS_1$ |
| | | 4. విప్లవం వల్ల ఫ్రెంచి సమాజంలో ఏ వర్గాలు ప్రయోజనం పొందాయి? ఏ బృందాలు అధికారాన్ని వదులుకోవలసి వచ్చింది? విప్లవానంతర పరిణామాల వల్ల ఏ సామాజిక వర్గాలు నిరాశకు గురై ఉంటాయి? | $AS_1$ |
| | | 5. ప్రాథమిక హక్కుల అధ్యాయం పూర్తిచేసిన తరవాత ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ఏ ప్రజాస్వామిక హక్కుల మూలాలు ఫ్రెంచి విప్లవంలో ఉన్నాయో జాబితా తయారుచేయండి. | $AS_1$ |
| | | 6. సార్వజనీన హక్కుల ప్రకటన వైరుధ్యాలతో కూడుకుని ఉందన్న అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా? వివరించండి. | $AS_4$ |
| | | 7. 'ప్రాతినిధ్యం లేకుండా పన్నులు లేవు' అన్న నినాదాన్ని అమెరికా వలస రాష్ట్రాలు లేవనెత్తటానికి కారణాలు ఏమిటి? | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 8. మధ్య తరగతి అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు? అది యూరపులో ఎలా ఏర్పడింది? | $AS_1$ |
| | | 9. యూరపు పటంలో ఇంగ్లాండు, ఫ్రాన్స్, ప్రష్యా, స్పెయిన్, ఆస్ట్రియాలను గుర్తించండి. | $AS_5$ |
| | | 10. ఫ్రెంచి విప్లవం నందు మహిళలు నిర్వహించిన పాత్రను ఎలా అర్థం చేసుకోవచ్చు? | $AS_6$ |
| | | 11. పేజి నెం. 168లోని 'భీతావహ పాలన' అనే శీర్షిక కింద ఉన్న పేరాను చదివి, దానిపై వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 14. | 19వ శతాబ్దంలో ప్రజాస్వామిక, జాతీయవాద విప్లవాలు | 1. సరైన వాటిని ఎంచుకోండి<br>● ఒక దేశానికి ...................... (ఉమ్మడి చరిత్ర, ఉమ్మడి సంస్కృతి, ఉమ్మడి ఆర్థిక వ్యవస్థ, పైవన్నీ, పైవి ఏవీకావు) ఉండాలని ప్రజాస్వామిక, జాతీయతావాద ఉద్యమాలు భావించాయి.<br>● వివిధ దేశాలలో జాకొబిన్ క్లబ్బులను ......................(రైతాంగం; రాచరికం; మధ్యతరగతి; సైన్యం) ఏర్పాటు చేసింది.<br>● 18వ శతాబ్దం మధ్యకాలంలో భూమి ..................... కింద ఉండేది. దానిని ................. సాగు చేసే వాళ్లు (మధ్యతరగతి, సైన్యం, రాచరిక కుటుంబాలు, కౌలుదారులు) | $AS_1$ |
| | | 2. 18వ శతాబ్దపు మధ్యకాలంనాటి యూరపులోని ప్రజలలో భాష, జాతిమూలాలు, వాణిజ్య పద్ధతులలో గల పోలికలు, తేడాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 3. "జాతీయ రాజ్యాలు ఏర్పడటంతో రాచరిక వర్గాల ఆధిపత్యం తగ్గి మధ్య తరగతి ప్రాభవం పెరిగింది" అన్న వాక్యంతో మీరు ఏకీభవిస్తారా? కారణాలు ఇవ్వండి. | $AS_1$ |
| | | 4. మీరు చదివిన ఒక భారత దేశ జాతీయతావాదికి, మాజినికి మధ్య సంభాషణను ఊహించి రాయండి. | $AS_6$ |
| | | 5. సాంప్రదాయవాదులు, ఉదారవాదుల గురించి వివరించే వాక్యాలను గుర్తించండి. మన ప్రస్తుత నేపథ్యంలో వీటికి ఉదాహరణలు ఇవ్వండి. | $AS_1$ |
| | | 6. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలో జాతీయ రాజ్యాలు ఏర్పడటంలో తేడాలు, పోలికలు చూపించే పట్టికను తయారు చేయండి. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 7. 1848 ఉదారవాదుల తిరుగుబాటు అంటే ఏమిటో వివరించండి. ఉదారవాదులు సమర్ధించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలు ఏమిటి? | $AS_1$ |
| | | 8. జర్మనీ ఏకీకృతమయిన ప్రక్రియను క్లుప్తంగా వివరించండి. | $AS_1$ |
| | | 9. వియన్నా సమావేశం చేసిన మార్పులను యూరపు పటంలో చూపించండి. | $AS_5$ |
| | | 10. పేజి నెం. 177లోని 'ఆకలి, కష్టాలు, ప్రజాతిరుగుబాటు' శీర్షిక కింద ఉన్న మొదటి పేరాను చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 15. | పారిశ్రామికీకరణ, సామాజిక మార్పు | **సరైన పదాలతో ఖాళీలు పూరించండి:** | |
| | | 1. ---------, -------- ల కోసం బ్రిటను ఇతర దేశాలపై ఆధారపడలేదు. (శ్రామికులు; ముడి సరుకులు; పెట్టుబడి; ఆవిష్కరణలు) | $AS_1$ |
| | | 2. పారిశ్రామిక విప్లవకాలంలో ప్రధానమైన రెండు రవాణా మార్గాలు: -------, ------ (రోడ్డు, వాయు, జల, రైలు) | $AS_1$ |
| | | 3. పారిశ్రామిక విప్లవ నేపథ్యంలో కింది వాటి గురించి రెండు వాక్యాలు రాయండి:<br>అ) సాంకేతిక విజ్ఞానం<br>ఆ) ఆర్థిక వనరులు సమకూర్చటం, డబ్బులు<br>ఇ) వ్యవసాయిక విప్లవం ఈ) రవాణా వ్యవస్థలు | $AS_1$ |
| | | 4. పారిశ్రామిక విప్లవ సమయంలో జరిగిన ఆవిష్కరణల ప్రత్యేకత ఏమిటి? | $AS_1$ |
| | | 5. పారిశ్రామిక విప్లవం వల్ల బ్రిటిషు మహిళలలోని వివిధ వర్గాలు ఏ విధంగా ప్రభావితమయ్యాయి? | $AS_1$ |
| | | 6. కాలువల ద్వారా, రైళ్ల ద్వారా రవాణాలలోని లాభాలు ఏమిటి? | $AS_1$ |
| | | 7. పారిశ్రామిక విప్లవకాలంలో ఇంగ్లాండులో వస్త్ర, ఇనుము పరిశ్రమలు కేంద్రీకృతమై ఉన్న ప్రదేశాలను పటంలో గుర్తించండి. | $AS_5$ |
| | | 8. పారిశ్రామిక విప్లవ కాలంలో ఆవిష్కరణలకు సంబంధించిన పట్టికను తయారు చేయండి. | $AS_3$ |
| | | 9. పేజి నెం. 191లోని 'కార్మికులు' అనే శీర్షిక కింద ఉన్న పేరాను చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 16. | సామాజిక నిరసనో-ద్యమాలు | 1. పారిశ్రామిక కార్మికుల జీవితాలకు సంబంధించి కింద ఉన్న వాక్యాలలో సరైనవి ఏవి? సరికాని వాటిని సరి చేయండి.<br>● కార్మికులు పరిశ్రమలను నియంత్రించే వాళ్లు.<br>● కార్మికుల జీవన పరిస్థితులు సౌకర్యంగా ఉండేవి.<br>● కార్మికుల అసంతృప్తికి తక్కువ వేతనాలు ఒక కారణం.<br>● పారిశ్రామికీకరణ దశలో ఉద్వేగాలు, భావనలకు ప్రాధాన్యత ఉండేది.<br>● జానపద కథలు, జానపద పాటలలో ప్రకృతికి దగ్గరగా ఉన్న విలువలకు కాల్పనికవాద రచయితలు, కళాకారులు ప్రాధాన్యతనిచ్చారు. | $AS_1$ |
| | | 2. ఆ కాలపు కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను కొన్నింటిని పేర్కొనండి. ఈ కాలంలో కూడా ఆ సమస్యలు ఉన్నాయేమో చర్చించండి. | $AS_4$ |
| | | 3. పెట్టుబడిదారీ విధానం, సామ్యవాదం (సోషలిజం)ల భావనలను పోలుస్తూ ఒక పేరా రాయండి. అవి ఎంత వరకు సారూప్యాన్ని, వైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి? | $AS_1$ |
| | | 4. సమానత్వం సాధించటంలో కార్మిక, మహిళా ఉద్యమాలు అనుసరించిన విధానాలలో పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 5. కార్మికులు, మహిళల నేపథ్యంలో "స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం" అన్న భావనలను తెలియచేయటానికి ఒక గోడపత్రిక తయారుచేయండి. ఈ హక్కులు ఉల్లంఘింపబడుతున్న సందర్భాలను గుర్తించండి. | $AS_6$ |
| | | 6. సామాజిక నిరసన ఉద్యమాలు జరిగిన దేశాలను ప్రపంచ పటంలో గుర్తించండి. | $AS_5$ |
| | | 7. పేజి నెం. 202లోని చివరి రెండు పేరాలు చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 17. | లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికాలలో వలసవాదం | 1. కింది వాటిని జతపరచండి.<br>1. నల్లమందు యుద్ధాలు — అ) బెల్జియం<br>2. ఓట్టోమన్ సామ్రాజ్యం — ఆ) స్పెయిన్<br>3. వ్యక్తిగత ఆస్తిగా వలసప్రాంతం — ఇ) వలసప్రాంతంగా మార్చటానికి ముందు వ్యాపారాన్ని నియంత్రించారు<br>4. రైతులు స్థిరపడేలా చేయటం — ఈ) చైనా | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 2. ఐరోపావాసులు 'కనుగొనటం', 'అన్వేషణ' అన్న పదాలను ఎలా ఉపయోగిస్తారు? ఆ భౌగోళిక ప్రాంతాలలో ఉంటున్న ప్రజలను ఇవి ఎలా ప్రభావితం చేశాయి? | $AS_1$ |
| | | 3. వలస ప్రాంతాలుగా మార్చటంలో వ్యాపారం పోషించిన పాత్ర ఏమిటి? | $AS_1$ |
| | | 4. వలస పాలన వివిధ దేశాలలో స్థానిక ప్రజలను ఏవిధంగా ప్రభావితం చేసింది? మూడు ఖండాలకు వేరుగా ఒక్కొక్కదాని గురించి ఈ కింది నేపథ్యంలో రాయండి.<br>ఎ) పండించిన పంటలు బి) మతం సి) ప్రకృతి వనరుల వినియోగం | $AS_1$ |
| | | 5. చైనా, భారతదేశం, ఇండోనేషియాలపై వలసపాలన తీరుగురించి రాయండి. వాటి మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 6. ప్రపంచ పటం నందు పోర్చుగీసు, డచ్, బ్రిటీషు, ఫ్రెంచి వలసలను గుర్తించి, రంగులతో నింపండి. | $AS_5$ |
| 18. | భారతదేశంపై వలసవాద ప్రభావం | 1. బ్రిటిషు పాలనకు ముందు ప్రజలు అడవులను ఎలా ఉపయోగించుకున్నారు? ఆ రోజుల్లో అడవులు పూర్తిగా నాశనమయ్యే అవకాశం అంత ఎక్కువగా ఎందుకు లేదు? | $AS_1$ |
| | | 2. ఆదివాసీలు ఎవరికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు? తమ కోపాన్ని, నిరసననీ వాళ్లు ఎలా వ్యక్తం చేశారు? కొన్ని ఉదాహరణలు ఇవ్వండి. | $AS_1$ |
| | | 3. ఆదివాసీ తిరుగుబాటులను బ్రిటిషు పాలకులు ఏవిధంగా అణచివేశారు? | $AS_1$ |
| | | 4. భారతదేశ వివిధ ప్రాంతాలలో ఆదివాసీల తిరుగుబాటులను తెలియచేసే కాల పట్టిక తయారు చేయండి. | $AS_3$ |
| | | 5. బ్రిటిషు ప్రభుత్వంతో భారతీయ పారిశ్రామికవేత్తలకు ఎటువంటి సమస్యలు ఉండేవి? | $AS_1$ |
| | | 6. బ్రిటిషు పాలనలో పరిశ్రమలు నెలకొల్పటం భారతీయ కంపెనీలకంటే విదేశీ కంపెనీలకు ఎందుకు ఎక్కువ అవకాశాలు ఉండేవి? కొన్ని కారణాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 7. కార్మిక చట్టాలు ముందుగా పిల్లలకు, ఆ తరవాత మహిళలకు, చివరికి పురుషులకు చేశారు. వీటిని ఈ క్రమంలో ఎందుకు చేశారు? | $AS_1$ |
| | | 8. పారిశ్రామిక అభివృద్ధిని విద్య ఎలా ప్రభావితం చేస్తుంది? తరగతిలో చర్చించండి. | $AS_6$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 9. 20వ శతాబ్దంలోని ప్రధాన పారిశ్రామిక పట్టణాలను భారతదేశ పటంలో గుర్తించండి. | $AS_5$ |
| | | 10. ఆదివాసీల తిరుగుబాటులు ఎక్కడెక్కడ జరిగాయో తెలుసుకుని ఆ ప్రదేశాలను భారతదేశ పటంలో గుర్తించండి. | $AS_5$ |
| | | 11. పేజి నెం. 221లోని 'ఆదివాసీ తిరుగుబాట్లు' అంశాన్ని చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 19. | విస్తరిస్తున్న ప్రజాస్వామ్యం | *పటం 1: 1900–1950లో ప్రజాస్వామిక దేశాలు*<br><br><br>*పటం 2: 2011లో ప్రజాస్వామిక దేశాలు*<br><br> | |
| | | 1. (అ) పై పటాల ఆధారంగా కింద ఇచ్చిన పట్టికలోని ఖండాలలో ప్రజాస్వామిక దేశాల పేర్లు రాయండి.<br>(ఆ) 2011లో ప్రజాస్వామికంగా ఉన్న ఆఫ్రికా దేశాలను గుర్తించండి. | $AS_5$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | (ఆ) 2011లో ప్రజాస్వామికం లేని పెద్ద దేశాలను గుర్తించండి. | |
| | | 2. పటాలను అధ్యయనం చేసి కింది విషయాల గురించి ఆలోచించండి. | $AS_5$ |
| | | (అ) పటాల ఆధారంగా 20వ శతాబ్దం ప్రజాస్వామ్య విస్తరణకు ముఖ్యమైన యుగంగా పేర్కొనవచ్చా? | |
| | | (ఆ) 20వ శతాబ్దంలో ప్రజాస్వామ్యం ప్రధానంగా ................, .............. ఖండాలలో ఉండింది. ఇంకోవైపు ............., .......... ఖండాలలో దాదాపుగా ప్రజాస్వామిక దేశాలు లేవు. | |
| | | (ఇ) ఈనాటికి కూడా ప్రజాస్వామిక ప్రభుత్వాలు లేని..............., ................. వంటి కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. | |
| | | 3. చాలా దేశాలు ఎన్నికలు నిర్వహిస్తూ తాము ప్రజాస్వామిక దేశాలమని పేర్కొంటాయి. ఈ ఎన్నికలుమయన్మార్, లిబియాలలో ఎలా జరిగాయి? | $AS_1$ |
| | | 4. ప్రసార మాధ్యమాల (మీడియా)ను నియంత్రించటానికి పాలకులు ఎందుకు ప్రయత్నిస్తారు? మీ ప్రాంతంలో ప్రసార మాధ్యమాలపై నియంత్రణ ఏవిధంగా ఉందో మీకు తెలుసా? | $AS_4$ |
| | | 5. తమ దేశాలలోని ప్రజాస్వామ్యం కోసం జరిగిన పోరాటాలు, ఘటనల గురించి లిబియా, మయన్మార్‌కు చెందిన పౌరుల మధ్య సంభాషణను ఊహించి రాయండి. | $AS_1$ |
| | | 6. ప్రజాస్వామ్యం పని చేయటంలో అక్షరాస్యత, అందరికి చదువు ఏవిధంగా దోహదం చేస్తాయి? | $AS_6$ |
| | | 7. ప్రజాస్వామ్యం, నియంతృత్వాల మధ్య తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 8. మయన్మార్‌లో ప్రజాస్వామ్యానికై పోరాడటంలో ఆంగ్ సాన్ సూకి పాత్ర ఏమిటి? | $AS_6$ |
| | | 9. ఈ అధ్యాయం చివరి పేరా చదివి కింది ప్రశ్నకు సమాధానమివ్వండి. నూతన ప్రజాస్వామ్యం ఎలా ఉంటుంది? | $AS_2$ |
| 20. | ప్రజాస్వామ్యం -రూపుదిద్దు- కుంటున్న భావన | 1. జవాబుదారీ, బాధ్యతాయుత, చట్టబద్ధ ప్రభుత్వం ఉండేలా ప్రజాస్వామ్యం ఎలా చూస్తుంది? | $AS_1$ |
| | | 2. సామాజిక వైవిధ్యతలను కలుపుకుని వెళ్లే స్వభావాన్ని ప్రజాస్వామ్యాలు ఏ స్థితిలో ప్రదర్శిస్తాయి? | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 3. కింద వ్యాఖ్యానాలను సమర్థించటానికి/ వ్యతిరేకించటానికి మీ వాదనలు పేర్కొనండి:<br>అ. పారిశ్రామిక దేశాలు ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించగలవు, కానీ పేద దేశాలు ధనిక దేశాలు కావాలంటే నియంతృత్వం ఉండాలి.<br>ఆ. పౌరుల మధ్య ఆదాయాలలో అసమానతలను ప్రజాస్వామ్యం తగ్గించలేదు.<br>ఇ. పేద దేశాలలోని ప్రభుత్వాలు పేదరికం తగ్గించటం, ఆరోగ్యం, విద్యలపై తక్కువ ఖర్చు చేసి పరిశ్రమలకు, మౌలిక సదుపాయాలకు ఎక్కువ ఖర్చు చేయాలి.<br>ఈ. ప్రజాస్వామ్యంలో పౌరులందరికీ ఒక ఓటు ఉంటుంది కాబట్టి ఆధిపత్యానికి, ఘర్షణలకు తావు ఉండదు. | $AS_1$ |
| | | 4. ప్రజాస్వామ్యాన్ని అంచనా వేయటంలో కింద ఉన్న వాటిల్లో ఏది వర్తించదు? ప్రజాస్వామ్యంలో:<br>అ. స్వేచ్ఛాయుత ఎన్నికలు ఆ. వ్యక్తి గౌరవం<br>ఇ. అధిక సంఖ్యాకుల పాలన<br>ఈ. చట్టం ముందు అందరూ సమానులు | $AS_1$ |
| | | 5. ప్రజాస్వామ్యంలో రాజకీయ, సామాజిక అసమానతలపై అధ్యయనం ఈ కింది విషయాన్ని వెల్లడి చేస్తోంది.<br>అ. ప్రజాస్వామ్యం, అభివృద్ధి కలసి ఉంటాయి<br>ఆ. ప్రజాస్వామ్యంలో అసమానతలు ఉంటాయి<br>ఇ. నియంతృత్వంలో అసమానతలు ఉండవు<br>ఈ. ప్రజాస్వామ్యం కంటే నియంతృత్వం మంచిది | $AS_1$ |
| | | 6. ఆరు దేశాలకు సంబంధించిన సమాచారం దిగువన ఉంది. ఈ సమాచారాన్ని బట్టి ఆయా దేశాలను ఏ రకంగా వర్గీకరిస్తారు? ఒక్కొక్కదాని ఎదురుగా 'ప్రజాస్వామికం' లేదా 'అప్రజాస్వామికం' లేదా 'ఖచ్చితంగా చెప్పలేం' అని రాయండి.<br>దేశం (అ) : దేశ అధికారిక మతాన్ని అంగీకరించని ప్రజలకు ఓటు హక్కు ఉండదు.<br>దేశం (ఆ) : ఒకే పార్టీ గత ఇరవై సంవత్సరాలుగా ఎన్నికలలో గెలుస్తోంది.<br>దేశం (ఇ) : గత ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీ ఓడిపోయింది.<br>దేశం (ఈ) : సైన్యాధిపతి ఆమోదం లేకుండా సైన్యానికి సంబంధించిన చట్టాన్ని పార్లమెంటు చేయలేదు. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | దేశం (ఉ) : న్యాయవ్యవస్థ అధికారాలను తగ్గిస్తూ పార్లమెంటు చట్టం చేయలేదు. | |
| | | దేశం (ఊ) : దేశానికి సంబంధించి ముఖ్య ఆర్థిక నిర్ణయాలన్నీ కేంద్ర బ్యాంకు అధికారులు తీసుకుంటారు, వీటిని మంత్రులు మార్చలేరు. | |
| | | 7. కింద ఉన్న ప్రతి వాక్యంలో ప్రజాస్వామిక, అప్రజాస్వామిక అంశాలు ఉన్నాయి. ప్రతి వాక్యానికి ఆ రెండింటినీ వేరుగా రాయండి. | $AS_1$ |
| | | అ. ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్ణయించిన నియంత్రణలకు లోబడి పార్లమెంటు కొన్ని చట్టాలు చేయాలని మంత్రి చెప్పారు. | |
| | | ఆ. పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరిగిందని నివేదికలు వచ్చిన నియోజకవర్గంలో మళ్లీ ఎన్నికలను నిర్వహించ వలసిందిగా ఎన్నికల సంఘం ఆదేశించింది. | |
| | | ఇ. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం ఏనాడూ 10 శాతం మించలేదు. ఈ కారణంగా పార్లమెంటులో మూడవ వంతు సీట్లు మహిళలకు కేటాయించాలని మహిళా సంఘాలు ఉద్యమం మొదలు పెట్టాయి. | |
| | | 8. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్న కింది వాదనలకు మీ ప్రతిస్పందన రాయండి: | $AS_4$ |
| | | అ. దేశంలో అత్యంత క్రమశిక్షణ ఉండి, అవినీతిలేని వ్యవస్థ సైన్యం ఒక్కటే. కాబట్టి దేశాన్ని సైన్యం పరిపాలించాలి. | |
| | | ఆ. అధిక సంఖ్యాకుల పాలన అంటే ఏమీ తెలియని ప్రజల పాలన. తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ మనకు కావలసింది విజ్ఞుల పాలన. | |
| | | ఇ. ఆధ్యాత్మిక విషయాలలో మతగురువుల మార్గదర్శనం కోరుకున్నప్పుడు రాజకీయాల్లో కూడా మార్గదర్శనం చేయమని ఎందుకు అడగకూడదు? దేశాన్ని మతగురువులు పరిపాలించాలి. | |
| | | 9. ప్రపంచ పటంలో ఈ క్రింది దేశాలను గుర్తించండి. | $AS_5$ |
| | | అ. శ్రీలంక ఆ. బెల్జియం ఇ. రష్యా ఈ. అమెరికా (యు.ఎస్.ఎ.) | |
| | | 10. 'పౌరుల గౌరవం, స్వేచ్ఛ' అనే శీర్షిక కిందగల మొదటి రెండు పేరాలు చదివి దిగువ ప్రశ్నకు సమాధానం ఇవ్వండి: | $AS_2$ |
| | | ప్రజాస్వామిక దేశంలో పౌరుల గౌరవం, స్వేచ్ఛ గురించి మీ సొంత మాటల్లో రాయండి. | |
| | | 11. ప్రజలు ప్రజాస్వామ్యం కొరకు పోరాడటానికి గల కారణాలను తెల్పండి. | $AS_1$ |
| | | 12. మన పాఠశాలల్లో ప్రజాస్వామ్యం అమలు జరుగుతుందనడానికి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి. | $AS_6$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 21. | మానవహక్కులు, ప్రాథమిక హక్కులు | 1. కింద పేర్కొన్న వాటిలో ఏది ప్రాథమిక హక్కులలో భాగం కాదు?<br>అ. బీహార్ కార్మికులు పంజాబ్‌కి వెళ్లి అక్కడ పని చేయటం.<br>ఆ. అల్పసంఖ్యాక మత వర్గం బడులు నడపటం.<br>ఇ. ప్రభుత్వ ఉద్యోగాలలో స్త్రీ, పురుషులకు ఒకే జీతం లభించటం.<br>ఈ. తల్లిదండ్రుల ఆస్తి పిల్లలకు సంక్రమించటం. | $AS_1$ |
| | | 2. కింద పేర్కొన్న వాటిల్లో ఏ స్వేచ్ఛ భారత పౌరులకు లేదు?<br>అ. ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ.<br>ఆ. సాయుధ విప్లవంలో పాల్గొనే స్వేచ్ఛ.<br>ఇ. ప్రభుత్వాన్ని మార్చే ఉద్యమాన్ని చేపట్టే స్వేచ్ఛ.<br>ఈ. రాజ్యాంగ మౌలిక విలువలను వ్యతిరేకించే స్వేచ్ఛ. | $AS_1$ |
| | | 3. ప్రజాస్వామ్యానికి, హక్కులకు మధ్యగల సంబంధాల గురించి కింద పేర్కొన్న వాటిల్లో ఏది సరైనది? మీ ఎంపికకు కారణాలు పేర్కొనండి.<br>అ. ప్రజాస్వామికమైన ప్రతి దేశం తన పౌరులకు హక్కులను ఇస్తుంది.<br>ఆ. పౌరులకు హక్కులు ఇచ్చే ప్రతి దేశం ప్రజాస్వామిక దేశం అవుతుంది.<br>ఇ. హక్కులు ఇవ్వటం మంచిదే, కాని ప్రజాస్వామ్యానికి అవి తప్పనిసరి కాదు. | $AS_1$ |
| | | 4. స్వాతంత్ర్యపు హక్కుకు దిగువ పేర్కొన్న పరిమితులు విధించటం సరైనదేనా? మీ సమాధానాలకు కారణాలను ఇవ్వండి.<br>అ. భద్రత దృష్ట్యా దేశంలోని కొన్ని సరిహద్దు ప్రాంతాలను సందర్శించటానికి భారతీయ పౌరులకు అనుమతి కావాలి.<br>ఆ. స్థానిక ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి కొన్ని ప్రాంతాలలో బయటివాళ్లు ఆస్తులు కొనటాన్ని నిషేధించారు.<br>ఇ. రాబోయే ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే పుస్తక ప్రచురణను<br>ప్రభుత్వం నిషేధించింది. | $AS_1$ |
| | | 5. ఈ అధ్యాయం, గత అధ్యాయం చూసి రాజ్యాంగం ఇచ్చిన ఆరు ప్రాథమిక హక్కుల జాబితాను తయారు చేయండి. | $AS_1$ |
| | | 6. కింద పేర్కొన్న వాటిల్లో ప్రాథమిక హక్కులు ఉల్లంఘింపబడుతున్నాయా? అలా అయితే ఏ హక్కు లేదా హక్కులు ఉల్లంఘింపబడుతున్నాయి? తరగతిలో మీ తోటి విద్యార్థులతో చర్చించండి. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | అ. ఏ చట్టాన్ని అతిక్రమించారో చెప్పకుండా ఒక వ్యక్తిని నాలుగు రోజులపాటు పోలీసు స్టేషనులో ఉంచారు.<br>ఆ. నీ ఆస్తిలో కొంత భాగం తనదని పక్క వ్యక్తి పేర్కొనటం.<br>ఇ. మీ తల్లిదండ్రులు నిన్ను బడికి వెళ్లనివ్వటం లేదు. నీకు ఆహారం సరిగా పెట్టలేకపోతున్నారు కాబట్టి నిన్ను అగ్గిపెట్టెల కర్మాగారంలో పనిచేయటానికి పంపిస్తున్నారు.<br>ఈ. మీ తండ్రినుంచి వారసత్వంగా నువ్వు పొందిన ఆస్తిని నీ సోదరుడు నీకు ఇవ్వటానికి నిరాకరిస్తున్నాడు. | |
| | | 7. మీరు ఒక న్యాయవాది అనుకోండి. కొంతమంది ప్రజలు దిగువ పేర్కొన్న విన్నపంతో మీ దగ్గరకు వచ్చారు. వాళ్ల తరఫున మీరు ఏవిధంగా వాదిస్తారు?<br>"ఎగువన ఉన్న కర్మాగారాల వల్ల మా ప్రాంతంలోని నదీజలాలు బాగా కలుషితం అవుతున్నాయి. మాకు మంచినీళ్లు ఈ నదినుంచే వస్తాయి. ఈ నీళ్లు కలుషితం కావటం వల్ల మా ఊరి ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. మేం ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాం కాని వాళ్లు ఎటువంటి చర్యా తీసుకోలేదు. ఇది ఖచ్చితంగా మా ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే." | $AS_4$ |
| | | 8. 'బిరుదుల రద్దు' అన్న శీర్షిక కింద ఉన్న వాక్యాలను చదివి ఈ ప్రశ్నకు సమాధానమివ్వండి.<br>ఈ బహుమతులు పొందిన వ్యక్తి దానిని బిరుదుగా ఉపయోగించుకోకూడదు. ఎందుకు? | $AS_2$ |
| | | 9. మీకు తెలిసిన ఒక హక్కుల ఉల్లంఘన సందర్భాన్ని విశ్లేషించండి. | $AS_6$ |
| 22. | మహిళా రక్షణ చట్టాలు | 1. బాల్య వివాహాల దుష్ఫలితాలు ఏవి? | $AS_1$ |
| | | 2. గృహహింస ఎందుకు సర్వసాధారణమైంది? అది ఏయే రూపాల్లో కనిపిస్తుంది? కారణాలు రాయండి. | $AS_1$ |
| | | 3. మీరు బాలికలు, మహిళల యొక్క వివిధ సమస్యల గురించి చదివారు. ఇలాంటి సమస్యలు మీ గ్రామంలో లేదా పట్టణంలో ఎప్పుడైనా గమనించారా? అయితే, ఏం చేయాలి? | $AS_4$ |
| | | 4. బాలికలు, మహిళల సంరక్షణకై ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసింది. వాటిని సక్రమంగా అమలుచేయడానికి మీరిచ్చే సూచనలు ఏవి? | $AS_6$ |
| | | 5. మహిళలు ఎదుర్కొనే సాధారణ సమస్యలపై ఒక వ్యాసం రాయండి. | $AS_6$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 6. మీరు తహశీల్దారు అయితే, బాల్య వివాహాలను ఎలా అరికడతారు? | $AS_4$ |
| | | 7. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కొరకు ఒక కరపత్రాన్ని తయారు చేయండి. | $AS_6$ |
| | | 8. పేజి నెం. 275లోని 'అత్యాచారం, లైంగిక వేధింపులు' అంశం చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 23. | విపత్తుల నిర్వహణ | 1. ప్రకృతి ప్రమాదాలు ఏ విధంగా విపత్తులుగా మారుతున్నాయో వివరించండి? | $AS_1$ |
| | | 2. ఉగ్రవాదం అనగానేమి? వారి యొక్క లక్ష్యాలు ఏమిటి? | $AS_1$ |
| | | 3. అగ్నిప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? | $AS_1$ |
| | | 4. రోడ్డు ప్రమాదాలకు ప్రధానమైన కారణాలేవి? వాటికి తగ్గించడానికి మనం ఎలాంటి చర్యలు తీసుకోవాలి | $AS_1$ |
| | | 5. ఉగ్రవాదుల దాడుల వలన ఆస్తి, ప్రాణ నష్టం జరగుతుంది. వీరి చర్యలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? | $AS_4$ |
| | | 6. రైలు ప్రమాదాలకు గల కారణాలను గుర్తించండి? | $AS_1$ |
| | | 7. మీ గ్రామంలో, పాఠశాలలో, మీ ఇంటి దగ్గర సంభవించ గల ప్రమాదాలను గుర్తించండి. | $AS_4$ |
| | | 8. భారతదేశ పటంలో ఉగ్రవాదుల దాడులకు గురైన ఈ కింది నగరాలను గుర్తించండి.<br>ఎ) ముంబై బి) హైదరాబాదు సి) భాగల్‌పూర్<br>డి) కుంభకోణం ఇ) బెంగళూరు | $AS_5$ |
| | | 9. మీకు తెలిసిన ఒక ప్రమాద సంబంధ వైపరీత్యం గురించి రాయండి. | $AS_6$ |
| | | 10. పేజి నెం. 281లోని 'అగ్ని ప్రమాదం' అంశం చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| | | | |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 24. | రోడ్డు భద్రతా విద్య | 1. వాహన చోదకులు ఏవిధమైన ధృవపత్రాలను తమ వెంట ఉంచుకోవాలి. ఏవిధమైన నైపుణ్యాలు భద్రతాపరమైన డ్రైవింగ్‌కు అవసరం? | $AS_1$ |
| | | 2. ట్రాఫిక్ గుర్తులను ఒకవేళ ఎవరైనా పాటించకుండా వెళితే ఏమవుతుంది? | $AS_1$ |
| | | 3. రోడ్డు భద్రతకుగాను మీ ప్రాంతంలో తీసుకుంటున్న చర్యలను సూచించండి. | $AS_4$ |
| | | 4. తప్పనిసరిగా, జాగ్రత్తపడే, సమాచార నిమిత్తం ఉన్న ట్రాఫిక్ గుర్తులను ఉదాహరణలతో వివరించండి. | $AS_1$ |
| | | 5. కమల ఒక నూతన వాహనాన్ని కొనాలని భావించింది. ఆమెకు ఏవిధమైన ధృవపత్రాలు రిజిస్ట్రేషన్ సమయంలో అవసరమవుతాయో వివరించండి. | $AS_1$ |
| | | 6. రాము తన వాహన రిజిస్ట్రేషన్ నెంబర్‌ను వేరే వాహనానికి మార్చాలని భావించాడు. ఇది చేయవచ్చా/ చేయకూడదా? ఎందుకో వివరించండి. | $AS_6$ |
| | | 7. రోడ్డు భద్రతా ఆవశ్యకతను వివరించండి. | $AS_1$ |
| | | 8. పేజి నెం. 286లోని 'ప్రమాద బాధితులు-వయస్సు' పట్టిక చదివి అత్యధిక కేసులు నమోదైన వయస్సు వారిని గుర్తించి, బార్‌గ్రాఫ్‌ను గీయండి. | $AS_3$ |
| | | 9. పేజి నెం. 287లోని 'ట్రాఫిక్ ఇబ్బందులు' అంశాన్ని చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |

## తరగతి - 10

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | **భాగం-I : వనరుల అభివృద్ధి, సమానత** | |
| 1. | భారతదేశం : భౌగోళిక స్వరూపాలు | 1. పశ్చిమాన ఉన్న గుజరాత్‌లో కంటే అరుణాచల్‌ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటల ముందు అవుతుంది. కానీ, గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని? | $AS_1$ |
| | | 2. హిమాలయాలు ప్రస్తుతం ఉన్నస్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి? | $AS_1$ |
| | | 3. ఇక్కడ పేర్కొన్న వాటిల్లో ఏ ఏ రాష్ట్రాలలోనికి హిమాలయాలు విస్తరించి లేవు: మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, సిక్కిం, హర్యానా, పంజాబ్, ఉత్తరాంచల్ | $AS_5$ |
| | | 4. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి? హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులతో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చండి. | $AS_1$ |
| | | 5. భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయి? | $AS_1$ |
| | | 6. గంగా-సింధూ నది మైదానంలో జనసాంద్రత ఎక్కువ. కారణాలను తెలుపండి. | $AS_1$ |
| | | 7. భారతదేశ సరిహద్దులను చూపించే పటంలో కింది వాటిని గుర్తించండి:<br>(i) కొండలు, పర్వతశ్రేణులు - కారకోరం, జస్కర్, పాట్‌కాయ్, జైంతియా, వింధ్య పర్వతాలు, ఆరావళి, కార్డమం కొండలు.<br>(ii) శిఖరాలు - కె2, కాంచనగంగ, నంగ పర్వతం, అనైముడి.<br>(iii) పీఠభూములు - ఛోటానాగ్‌పూర్, మాల్వా.<br>(iv) భారత ఎడారి, పశ్చిమ కనుమలు, లక్షద్వీప దీవులు. | $AS_5$ |
| | | 8. అట్లాసు ఉపయోగించి కింది వాటిని గుర్తించండి:<br>(i) అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల ఏర్పడిన దీవులు<br>(ii) భారత ఉపఖండంలోని దేశాలు<br>(iii) కర్కటరేఖ పోయే రాష్ట్రాలు<br>(iv) భారత భూభాగంలో అన్నిటి కంటే ఉత్తరాన ఉన్న అక్షాంశం, డిగ్రీలలో<br>(v) భారత భూ భాగంలో అన్నిటికంటే దక్షిణాన ఉన్న అక్షాంశం, డిగ్రీలలో<br>(vi) అన్నిటి కంటే తూర్పున, పడమరన ఉన్న రేఖాంశాలు, డిగ్రీలలో | $AS_5$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | (vii) మూడు సముద్రాలు ఉన్న ప్రదేశం | |
| | | (viii) భారతదేశం నుండి శ్రీలంకను వేరుచేస్తున్న జలసంధి | |
| | | (ix) భారతదేశ కేంద్రపాలిత రాష్ట్రాలు | |
| | | 9. తూర్పు మైదాన ప్రాంతాలు, పడమటి మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 10. భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు – దీనికి కారణాలు ఏమిటి? | $AS_1$ |
| | | ● హిమాలయాలలోని వివిధ పర్వత శ్రేణుల వివరాలను పొందుపరుస్తూ ఒక పట్టికను తయారు చేయండి. | $AS_3$ |
| | | ● భారతదేశ అభివృద్ధి హిమాలయాలతో ముడిపడిఉంది ఎట్లు? | $AS_6$ |
| 2. | అభివృద్ధి భావనలు | 1. వివిధ దేశాలను వర్గీకరించటంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికాలు ఏమిటి? పై ప్రామాణికాలలో ఏమైనా పరిమితులు ఉంటే వాటిని పేర్కొనండి. | $AS_1$ |
| | | 2. ప్రతి సామాజిక అంశం వెనక ఒకటి కాక అనేక కారణాలు ఉంటాయి. ఇక్కడ కూడా అది వర్తిస్తుంది. మీ అభిప్రాయంలో హిమాచల్‌ప్రదేశ్‌లో ఏ ఏ అంశాలు పాఠశాల విద్యకు దోహదం చేశాయి? | $AS_1$ |
| | | 3. అభివృద్ధిని కొలవటానికి ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ప్రామాణికాలకూ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ఉపయోగించే వాటికీ తేడా ఏమిటి? | $AS_1$ |
| | | 4. మానవ అభివృద్ధిని కొలవటానికి మీ దృష్టిలో ఇంకా ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి? | $AS_1$ |
| | | 5. 'సగటు' ఎందుకు ఉపయోగిస్తాం? దీనిని ఉపయోగించటంలో ఏమైనా పరిమితులు ఉన్నాయా? అభివృద్ధికి సంబంధించి మీ సొంత ఉదాహరణను తీసుకుని దీనిని వివరించండి. | $AS_1$ |
| | | 6. హిమాచల్‌ప్రదేశ్‌లో తలసరి ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పంజాబ్ కంటే మానవ అభివృద్ధి సూచికలో ముందుండటం అన్న వాస్తవం నేపథ్యంలో ఆదాయం యొక్క ప్రాముఖ్యత గురించి ఎటువంటి నిర్ధారణలు చేయవచ్చు? | $AS_1$ |
| | | 7. పట్టిక 2.6 లో ఉన్న వివరాల ఆధారంగా కింది వాటిని పూరించండి: ఆరు సంవత్సరాలు పైబడిన ప్రతి 100 మంది ఆడపిల్లల్లో | $AS_3$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | హిమాచల్‌ప్రదేశ్‌లో 1993లో ....... ఆడపిల్లలు ప్రాథమిక స్థాయి దాటి చదివారు. 2006 నాటికి ఇది వందలో ....... మందికి చేరుకుంది. భారతదేశం మొత్తం మీద 2006లో ప్రాథమిక స్థాయి దాటి చదివిన మగపిల్లల సంఖ్య వందలో ...... మాత్రమే. | |
| | | 8. హిమాచల్‌ప్రదేశ్‌లో తలసరి ఆదాయం ఎంత? అధిక ఆదాయం ఉన్నప్పుడు పిల్లల్ని బడికి పంపటం తల్లిదండ్రులకు తేలిక అవుతుందా? చర్చించండి. హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం పాఠశాలలు నడపటం ఎందుకు అవసరమయ్యింది? | $AS_4$ |
| | | 9. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు? తరగతిలో చర్చించండి. | $AS_4$ |
| | | 10. ఆడవాళ్లు ఇంటి బయట పని చెయ్యటానికీ, లింగ వివక్షతకూ మధ్యగల సంబంధం ఏమిటి? | $AS_1$ |
| | | 11. ఎనిమిదవ తరగతి పాఠ్యపుస్తకంలో మీరు విద్యాహక్కు చట్టం (విహచ) గురించి చదివారు. 6–14 సంవత్సరాల బాలలకు ఉచిత విద్యకు హక్కు ఉందని ఈ చట్టం పేర్కొంటోంది. పరిసర ప్రాంతాలలో తగినన్ని పాఠశాలలు నిర్మించేలా, అర్హులైన టీచర్లను నియమించేలా, అవసరమైన సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం చూడాలి. మీరు ఈ అధ్యాయంలో చదివినది, మీకు తెలిసిన దాన్నిబట్టి (i) బాలలకు (ii) మానవ అభివృద్ధికి ఈ చట్టం ఎలాంటి ప్రాధాన్యత కలిగి ఉందో చర్చించండి, గోష్ఠి నిర్వహించండి. | $AS_2$ |
| 3. | ఉత్పత్తి, ఉపాధి | 1. బ్రాకెట్టులో ఇచ్చిన వాటినుంచి సరైన వాటితో ఖాళీలు పూరించండి.<br>(i) ఉత్పత్తితో సమానంగా సేవారంగంలో ఉపాధి ............ (పెరిగింది/ పెరగలేదు)<br>(ii) ............. రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చెయ్యరు. (సేవా/ వ్యవసాయం)<br>(iii) ............ రంగంలోని అధిక శాతం కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంది. (వ్యవస్థీకృత / అవ్యవస్థీకృత)<br>(iv) భారతదేశంలోని కార్మికులలో ..... శాతం అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారు. (ఎక్కువ/తక్కువ)<br>(v) పత్తి .......... ఉత్పత్తి, గుడ్డ ............ ఉత్పత్తి (సహజ / పారిశ్రామిక) | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 2. సరైన సమాధానాన్ని ఎంచుకోండి.<br>(అ) ఎక్కువగా సహజ ప్రక్రియలను ఉపయోగించుకుని ............ రంగంలో వస్తువులు ఉత్పత్తి చేస్తారు.<br>(i) ప్రాథమిక (ii) ద్వితీయ<br>(iii) తృతీయ (iv) సమాచార సాంకేతిక<br>(ఆ) స్థూల జాతీయ ఉత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ................ మొత్తం విలువ.<br>(i) అన్ని వస్తువులు, సేవల<br>(ii) అన్ని అంతిమ వస్తువులు, సేవల<br>(iii) అన్ని మాధ్యమిక వస్తువులు, సేవల<br>(iv) అన్ని అంతిమ, మాధ్యమిక వస్తువులు, సేవల<br>(ఇ) 2009-10 స్థూల జాతీయోత్పత్తిలో సేవా రంగం వాటా ................<br>(i) 20-30 శాతం మధ్య (ii) 30-40 శాతం మధ్య<br>(iii) 50-60 శాతం మధ్య (iv) 70 శాతం. | $AS_1$ |
| | | 3. వేరుగా ఉన్నదానిని గుర్తించండి, కారణం చెప్పండి.<br>(i) టీచరు, డాక్టరు, కూరగాయలు అమ్మే వ్యక్తి, న్యాయవాది.<br>(ii) పోస్టుమాన్, చెప్పులుకుట్టే వ్యక్తి, సైనికుడు, పోలీసు కానిస్టేబులు. | $AS_1$ |
| | | 4. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి. | $AS_1$ |
| | | 5. అధ్యాయంలో మనం చూసిన ప్రతి రంగంలో స్థూల జాతీయోత్పత్తిలోనూ, ఉపాధిలోనూ దృష్టి ఎందుకు కేంద్రీకరించాలి? ఇంకా పరిశీలించాల్సిన ఇతర అంశాలు ఏమైనా ఉన్నాయా? చర్చించండి. | $AS_1$ |
| | | 6. సేవా రంగం ఇతర రంగాలకంటే ఎలా భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి. | $AS_1$ |
| | | 7. అల్ప ఉపాధి అంటే ఏమి అర్థం చేసుకున్నారు? పట్టణ, గ్రామీణ ప్రాంతాలనుంచి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి. | $AS_1$ |
| | | 8. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఈ కింది అంశాలలో రక్షణ కావాలి. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | కూలీ, భద్రత, వైద్యం : ఉదాహరణలతో వివరించండి. | |
| | | 9. అహ్మదాబాదు నగరంలో జరిపిన అధ్యయనంలో 15 లక్షల కార్మికులు ఉండగా అందులో 11 లక్షల మంది అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారని తెలిసింది. ఆ సంవత్సరం (1997-98) లో నగరం మొత్తం ఆదాయం 6000 కోట్ల రూపాయలు. అందులో వ్యవస్థీకృత రంగం వాటా 3200 కోట్ల రూపాయలు. ఈ గణాంకాలను ఒక పట్టిక రూపంలో ఇవ్వండి. పట్టణంలో మరింత ఉపాధి కల్పించే మార్గాలు ఏమిటి? | $AS_3$ |
| | | ● పేజినంబరు 37లోని 1వ పేరాలో సేవారంగం ......... కొనసాగుతున్నారు వరకు చదివి, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| 4. | భారతదేశ శీతోష్ణస్థితి | 1. కింది వాక్యాలు చదివి అవి వాతావరణానికి లేదా శీతోష్ణస్థితికి, ఏ అంశానికి ఉదాహరణో చెప్పండి.<br>అ) హిమాలయాల్లోని అనేక మంచుపర్వతాలు గత కొద్ది సంవత్సరాలలో కరిగిపోయాయి.<br>ఆ) గత కొన్ని దశాబ్దాలలో విదర్భ ప్రాంతంలో కరువులు ఎక్కువగా సంభవించాయి. | $AS_1$ |
| | | 2. కింది వాటిని జతపరచండి. అవసరమైతే పటాలను చూడండి. (ఒకటి కంటే ఎక్కువ సరైన సమాధానాలు ఉండవచ్చు.)<br>అ) తిరువనంతపురం — భూమధ్యరేఖకు దూరంగా ఉండి శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.<br>ఆ) గ్యాంగ్‌టాక్ — భూమధ్య రేఖకు దగ్గరగా ఉంది, కాని సముద్రానికి దగ్గరగా లేదు, వర్షపాతం తక్కువ.<br>ఇ) అనంతపురం — సముద్రానికి దగ్గరగా ఉంది, శీతోష్ణస్థితిపై సముద్ర ప్రభావం ఎక్కువ. | $AS_5$ |
| | | 3. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి. | $AS_1$ |
| | | 4. కొండ ప్రాంతాలలోని, ఎడారులలోని శీతోష్ణస్థితులను ప్రభావితం చేసే అంశాలను వివరించండి. | $AS_1$ |
| | | 5. భూగోళం వేడెక్కడంలో మానవుని పాత్రను తెలపండి. | $AS_4$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 6. AGW విషయంలో అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలేమిటి? | $AS_1$ |
| | | 7. భూగోళం వేడెక్కడంలో శీతోష్ణస్థితిలో మార్పులు ఏవిధంగా కారణమవుతాయి? భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి కొన్ని చర్యలను సూచించండి. | $AS_4$ |
| | | 8. భారతదేశ భౌగోళిక పటంలో కింది వానిని గుర్తించండి:<br>(i) $40^0$ సెం.గ్రే. కన్నా ఎక్కువ సంవత్సర సగటు ఉష్ణోగ్రతను నమోదు చేసిన ప్రాంతాలు.<br>(ii) $10^0$ సెం.గ్రే. కన్నా తక్కువ సంవత్సర సగటు ఉష్ణోగ్రతను నమోదు చేసిన ప్రాంతాలు.<br>(iii) భారతదేశంపై వీచే నైరుతి ఋతుపవనాల దిశామార్గం. | $AS_5$ |
| | | 9. కింది క్లైమోగ్రాఫ్‌లను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి:<br>(i) ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది?<br>(ii) ఏ నెలలలో అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి?<br>(iii) జూన్, అక్టోబర్‌ల మధ్య గరిష్ఠ వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది?<br>(iv) మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది?<br>(v) ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పులకు కారణమయ్యే భౌగోళిక అంశాలను పేర్కొనండి. | $AS_3$ |
| 5. | భారతదేశ నదులు, నీటి వనరులు | 1. భారత దేశంలోని ప్రధాన నదీవ్యవస్థలను వివరించటానికి కింది అంశాల ఆధారంగా ఒక పట్టిక తయారుచేయండి: నది ప్రవహించే దిశ, అవి ఏ రాష్ట్రాలు లేదా దేశాలగుండా ప్రవహిస్తున్నాయి, ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు. | $AS_5$ |
| | | 2. వ్యవసాయం, పరిశ్రమలు వంటి వివిధ సందర్భాలలో భూగర్భజలాల వినియోగాన్ని సమర్థించే, వ్యతిరేకించే వాదనలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 3. నీటి వనరుల విషయంలో అంతర్గత, బాహ్య ప్రవాహాల ప్రక్రియలను వివరించండి. | $AS_1$ |
| | | 4. భూగర్భ జల వనరులను అంతర్గత, బాహ్య ప్రవాహాలలో ఏ ప్రక్రియ ఎక్కువగా ప్రభావితం చేస్తుంది? | $AS_1$ |
| | | 5. తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతంలో నీటి వనరులకు సంబంధించి ఎదుర్కొంటున్న సవాళ్ల జాబితా తయారుచేయండి. ఈ అధ్యాయంలో | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | కానీ, లేదా ఇతర తరగతులలో కానీ ఈ సమస్యలకు సంబంధించి చర్చించిన పరిష్కారాలను పేర్కొనండి. | |
| | | 6. నీటి వనరులలో అనేక రకాల మార్పులు సంభవించాయి. ఈ అధ్యాయంలో చర్చించిన సానుకూల, ప్రతికూల మార్పులను వివరించండి. | $AS_1$ |
| | | 7. నీటి సంరక్షణను మెరుగుపరచటానికి హివ్రే బజారులో వ్యవసాయంలో ఏ పద్ధతులపై నియంత్రణలు విధించారు? | $AS_1$ |
| | | 8. నీటి వనరుల విషయంలో ప్రజల కార్యాచరణ, చట్టాల ప్రాముఖ్యత ఏమిటి? ఈ అధ్యాయంలోని చివరి రెండు భాగాలలో చర్చించిన అంశాలను క్లుప్తంగా రాయండి. | $AS_1$ |
| | | 9. మీకు ఇంటర్నెట్ అందుబాటులో ఉంటే www.aponline.gov.in కి వెళ్లి ఆంధ్రప్రదేశ్ నీళ్లు, భూమి, చెట్ల సంరక్షణ (Andhra Pradesh WALTA Act.) చట్టం గురించి మరింత తెలుసుకోండి. | $AS_3$ |
| | | 10. మీ ప్రాంతంలో ఏ ఏ అవసరాలకు నీటి కొనుగోలు, అమ్మకం జరుగుతోంది? దీనిపై ఏమైనా నియంత్రణలు ఉండాలా? చర్చించండి. | $AS_4$ |
| 6. | ప్రజలు | 1. తప్పు వాక్యాలను గుర్తించి వాటిని సరిచేయండి:<br>అ. ప్రతి పది సంవత్సరాలకు జనాభా గణన చేపడతారు.<br>ఆ. జనాభాలోని పెద్దవాళ్లలో ఆడవాళ్ల సంఖ్యను లింగ నిష్పత్తి తెలియజేస్తుంది.<br>ఇ. వయస్సును బట్టి జనాభా విస్తరణను వయస్సు సమూహం తెలియజేస్తుంది.<br>ఈ. కొండ ప్రాంతాలలోని వాతావరణాన్ని ప్రజలు ఇష్టపడతారు కాబట్టి అక్కడ జనాభా సాంద్రత ఎక్కువ. | $AS_1$ |
| | | 2. దిగువ పట్టిక ఆధారంగా కింద ఉన్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.<br>**ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు అంచనా (మిలియన్లలో)**<br>-------------<br>● ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు కావటానికి సుమారుగా ఎన్ని శతాబ్దాలు పట్టిందో తెలుసుకోండి.<br>● ఇంతకు ముందు తరగతులలో మీరు వలస పాలన గురించి చదివారు. పట్టిక చూసి 1800 నాటికి ఏ ఖండాలలో జనాభా తగ్గిందో తెలుసుకోండి. | $AS_3$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | ● ఏ ఖండంలో ఎక్కువ కాలంపాటు అధిక జనాభా ఉంది?<br>● భవిష్యత్తులో జనాభా గణనీయంగా తగ్గనున్న ఖండం ఏదైనా ఉందా? | |
| | | 3. లింగ నిష్పత్తి చాలా ఎక్కువగాని, లేదా చాలా తక్కువగాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి. | $AS_4$ |
| | | 4. భారతదేశ అక్షరాస్యతను ఇతర దేశాలతో పోల్చండి:<br>బ్రెజిల్, శ్రీలంక, దక్షిణ ఆఫ్రికా, నేపాల్, బంగ్లాదేశ్, నార్వే, చిలి, ఇండోనేసియా. ఎటువంటి సారూప్యాలు, తేడాలు మీరు గమనించారు? | $AS_1$ |
| | | 5. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువగా ఉంది, దానికి కారణాలు ఏమిటి? | $AS_1$ |
| | | 6. జనాభా పెరుగుదల, జనాభా మార్పు మధ్య తేడాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 7. క్రింద ఇచ్చిన స్వీడన్, కెన్యా, మెక్సికో దేశాల వయస్సు సమూహాన్ని పోల్చండి.<br>● ఈ దేశాల్లో జనాభా పెరుగుదల ఎలా ఉంటుంది?<br>● ఏ దేశాల జనాభా ఇంకా తగ్గవచ్చు?<br>● అన్ని దేశాలలో లింగ నిష్పత్తి సమతుల్యంగా ఉందా?<br>● ఈ దేశాల కుటుంబ సంక్షేమ పథకాలు ఏమై ఉండవచ్చు? | $AS_3$ |
| | | 8. పటం పని<br>అ.రాష్ట్రాలను సూచించే భారతదేశ పటంలో 2011 జనాభా గణాంకాల ఆధారంగా అయిదు స్థాయిలలో జనాభా సాంద్రతను సూచించండి.<br>ఆ. జిల్లాలను సూచించే ఆంధ్రప్రదేశ్ పటంలో చుక్కల పద్ధతిని ఉపయోగించి (ఒక చుక్క పదివేల జనాభాను సూచిస్తుంది) జనాభా విస్తరణను చూపించండి. | $AS_5$ |
| | | ● 81వ పేజీలోని మొదటి పేరాలో 'జనాభా పెరుగుదల............ ఆధారపడి ఉంటాయి' వరకు చదివి, జవాబివ్వండి. ఈ భిన్న దృష్టికోణాలను మీరు ఎలా అర్థం చేసుకుంటారు? | $AS_2$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 7. | ప్రజలు – నివాస ప్రాంతాలు | 1. నివాస ప్రాంతం అంటే ఏమిటి?<br>2. స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవటంతో మానవ జీవనశైలి ఎలా మారింది?<br>3. ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి. మీరు ఉంటున్న ప్రాంతంనుంచి ఒకొక్క ఉదాహరణ ఇవ్వండి.<br>4. వివిధ ప్రాంతాలను భారతదేశ జనాభా గణన విభాగం ఎలా నిర్వచిస్తోంది? పరిమాణం, ఇతర అంశాల రీత్యా వాటిని ఎలా వ్యవస్థీకరిస్తోంది?<br>5. విమానాశ్రయ నగరం అంటే ఏమిటి? దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?<br>● భారతదేశ పటంలో కింది వానిని గుర్తించండి.<br>అ) చెన్నై ఆ) బెంగుళూరు ఇ) ఢిల్లీ ఈ) హైద్రాబాద్<br>ఉ) కోల్‌కతా<br>● ప్రపంచ పటంలో కింది వానిని గుర్తించండి.<br>అ) థాయిలాండ్ ఆ) ఈజిప్టు ఇ) యు.కె. ఈ) యు.ఎ.ఇ.<br>● 92వ పేజీలోని చివరిపేరాను 'ఆ విధంగా........ మారుతూ ఉన్నాయి వరకు చదివి', దీనిపై వ్యాఖ్యానించండి. | $AS_1$<br>$AS_1$<br>$AS_1$<br><br>$AS_1$<br><br>$AS_1$<br>$AS_5$<br><br><br>$AS_5$<br><br>$AS_2$ |
| 8. | ప్రజలు – వలసలు | 1. కింది వాటితో ఒక పట్టిక తయారుచేసి వలస కార్మికుల వివిధ ఉదాహరణలను క్రోడీకరించండి :<br>(1) వలస కార్మికులు; (2) వలసల కారణాలు; (3) వలస వెళ్లిన వాళ్ల జీవన ప్రమాణాలు; (4) వాళ్ల జీవితాల ఆర్థిక స్థితిపై ప్రభావం; (5) వాళ్లు వలస వచ్చిన ప్రాంత ప్రజల జీవితాల ఆర్థిక స్థితిపై ప్రభావం.<br>2. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు వలసల మధ్య పోలికలు, తేడాలు రాయండి.<br>3. వీటిల్లో దేనిని కాలానుగుణ వలసగా పరిగణించవచ్చు? ఎందుకు?<br>అ. వివాహం కారణంగా తల్లిదండ్రుల ఇంటినుంచి భర్త ఇంటికి స్త్రీ వెళ్లటం.<br>ఆ. తమిళనాడులో పసుపుదుంప తీయటానికి ఒక జిల్లానుంచి మరొక జిల్లాకి మూడు నెలలపాటు వెళ్లటం.<br>ఇ. సంవత్సరంలో ఆరునెలల కోసం ఢిల్లీలో రిక్షా తోలటానికి బీహారు గ్రామీణ ప్రాంతాల నుంచి వెళ్లటం. | $AS_3$<br><br><br>$AS_1$<br><br>$AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | ఈ. హైదరాబాదులో ఇళ్లల్లో పనిచెయ్యటానికి నల్గొండ జిల్లా నుంచి ఆడవాళ్లు రావటం. | |
| | | 4. వలస వెళ్లిన వాళ్లు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా/ సమస్యలకు కారణం అవుతారా? మీ సమాధానానికి కారణాలు ఇవ్వండి. | $AS_1$ |
| | | 5. కింద వివిధ రకాల వలస ఉదాహరణలు ఉన్నాయి. వాటిని అంతర్గత, అంతర్జాతీయ వలసలుగా వర్గీకరించండి.<br>అ. సాంకేతిక పనివాళ్లుగా పనిచెయ్యటానికి భారతదేశం నుంచి సౌదీ అరేబియాకి వెళ్లటం.<br>ఆ. బీహారు నుంచి పంజాబుకి వెళ్లే వ్యవసాయ కూలీలు.<br>ఇ. ఒడిశా నుంచి ఆంధ్రప్రదేశ్‌కి ఇటుక బట్టీలలో పనిచెయ్యటానికి వెళ్లటం.<br>ఈ. భారతీయ పిల్లలకు చైనీస్ భాష నేర్పటానికి చైనా నుంచి వచ్చే టీచర్లు. | $AS_1$ |
| | | 6. 'వలస కుటుంబాలలోని అధిక శాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు.' దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి. | $AS_1$ |
| | | 7. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లటం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది? | $AS_1$ |
| | | 8. వృత్తి నైపుణ్యం ఉన్నవాళ్లే అభివృద్ధి చెందిన దేశాలకు ఎందుకు వలస వెళ్లగలుగుతున్నారు? నైపుణ్యంలేని కార్మికులు ఈ దేశాలకు ఎందుకు వెళ్లలేరు? | $AS_1$ |
| | | 9. పశ్చిమ ఆసియా దేశాలలో భారతదేశం నుంచి నైపుణ్యంలేని కార్మికులనే ఎందుకు కోరుకుంటున్నారు? | $AS_1$ |
| | | 10. మూడు రాష్ట్రాల ప్రజలు చాలా దూరంలోని పశ్చిమ ఆసియాకు ఎలా వెళ్లగలుగుతున్నారు? | $AS_1$ |
| | | 11. అంతర్గత, అంతర్జాతీయ వలసల ప్రభావాల మధ్య పోలికలను, తేడాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | • 109వ పేజీలోని మొదటి పేరాలో "మగవాళ్ళు ...... చేయాల్సి ఉంటుంది" వరకు చదివి, ఇలాంటి పరిస్థితులలో ఆడవాళ్ళు ఇంటి పనులు చేయటం ఎంతవరకు సమంజసం వ్యాఖ్యానించుము? | $AS_2$ |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>యూనిట్/ పాఠం</th><th>ప్రశ్నలు/అభ్యాసాలు</th><th>విద్యా ప్రమాణం</th></tr>
<tr><td>9.</td><td>రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ</td><td>1. భారతదేశంలోని ప్రతి గ్రామాన్ని ప్రతి పదేళ్ళకు ఒకసారి జనాభా గణనలో సర్వేచేసి కింద ఇచ్చిన విధంగా వివరాలను పొందుపరుస్తారు. రాంపురానికి సంబంధించిన సమాచారం ఆధారంగా కింది వివరాలను నింపండి.<br>అ. ఎక్కడ ఉంది (ఉనికి) :<br>ఆ. గ్రామ మొత్తం విస్తీర్ణం:<br>ఇ. భూ వినియోగం హెక్టార్లలో:
<table>
<tr><td colspan="2">సాగులో ఉన్న భూమి</td><td>సాగుకు అందుబాటులో లేని భూమి</td></tr>
<tr><td>సాగునీటి కింద</td><td>సాగునీరు లేకుండా</td><td>(ఇళ్ళు, రోడ్లు, చెరువులు, పశువులబీడు ఉన్న ప్రాంతం)</td></tr>
<tr><td></td><td></td><td>26 హెక్టార్లు</td></tr>
</table>
<table>
<tr><td>ఈ. సౌకర్యాలు</td><td></td></tr>
<tr><td>విద్య</td><td></td></tr>
<tr><td>వైద్యం</td><td></td></tr>
<tr><td>మార్కెటు</td><td></td></tr>
<tr><td>విద్యుత్తు సరఫరా</td><td></td></tr>
<tr><td>ప్రసార సాధనాలు</td><td></td></tr>
<tr><td>సమీప పట్టణం</td><td></td></tr>
</table></td><td>$AS_3$</td></tr>
<tr><td></td><td></td><td>2. రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలి ఎందుకు లభిస్తోంది?</td><td>$AS_1$</td></tr>
<tr><td></td><td></td><td>3. మీ ప్రాంతంలోని ఇద్దరు కూలీలతో మాట్లాడండి. ఇందుకు వ్యవసాయ కూలీలనుగానీ, భవన నిర్మాణంలో పని చేసేవాళ్ళనుగానీ ఎంచుకోండి. వాళ్ళకు ఎంత కూలీ లభిస్తోంది? వాళ్ళకు నగదు రూపంలో చెల్లిస్తారా, వస్తు రూపంలోనా? వాళ్ళకు క్రమం తప్పకుండా పని దొరుకుతుందా? వాళ్ళ అప్పుల్లో ఉన్నారా?</td><td>$AS_3$</td></tr>
<tr><td></td><td></td><td>4. ఒకే విస్తీర్ణం ఉన్న భూమినుంచి ఉత్పత్తిని పెంచటానికి ఉన్న వివిధ పద్ధతులు ఏమిటి? కొన్ని ఉదాహరణలతో వివరించండి.</td><td>$AS_1$</td></tr>
<tr><td></td><td></td><td>5. మధ్యతరగతి, పెద్ద రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి ఎలా</td><td>$AS_1$</td></tr>
</table>

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | సమకూరుతుంది? చిన్నరైతులకూ వీళ్ళకు మధ్య ఉన్న తేడా ఏమిటి? | |
| | | 6. ఏ షరతుల మీద తేజ్‌పాల్‌నుంచి సవిత అప్పు పొందింది? తక్కువ వడ్డీకి బ్యాంకు నుంచి రుణం లభిస్తే సవిత పరిస్థితి భిన్నంగా ఉండేదా? | $AS_1$ |
| | | 7. మీ ప్రాంతంలోని పెద్దవాళ్ళతో మాట్లాడి గత 30 సంవత్సరాలలో సాగునీటి విధానాలలోనూ, వ్యవసాయ పద్ధతులలోనూ వచ్చిన మార్పుల గురించి ఒక నివేదిక రాయండి. | $AS_3$ |
| | | 8. మీ ప్రాంతంలోని ప్రధాన వ్యవసాయేతర పనులు ఏమిటి? ఏదైనా ఒక కార్యక్రమాన్ని ఎంచుకుని ఒక చిన్న నివేదిక తయారుచేయండి. | $AS_3$ |
| | | 9. ఉత్పత్తికి భూమి కాకుండా శ్రమ కొరతగా ఉండే పరిస్థితిని ఊహించుకోండి. అప్పుడు రాంపురం కథ ఇందుకు భిన్నంగా ఉండేదా? ఎలా? తరగతిలో చర్చించండి. | $AS_1$ |
| | | 10. గోసాయిపూర్, మజాలి అనేవి ఉత్తర బీహార్‌లోని రెండు గ్రామాలు. రెండు గ్రామాలలోని 850 కుటుంబాలనుంచి 250 కంటే ఎక్కువ మగవాళ్ళు పంజాబ్ లేదా హర్యానా గ్రామీణ ప్రాంతాలలో, లేదా ఢిల్లీ, ముంబయి, సూరత్, హైదరాబాదు, నాగపూర్ వంటి నగరాలలో పనిచేస్తున్నారు. ఇలా వలస వెళ్ళటం భారతదేశమంతటా గ్రామాలలో సాధారణమే. ప్రజలు ఎందుకు వలస వెళతారు? (గత అధ్యాయానికి మీ ఊహను జోడించి) గోసాయిపుర్, మజాలి గ్రామాలనుంచి వలస వెళ్ళినవాళ్లు ఆయా ప్రాంతాలలో ఏ పని చేస్తారో రాయండి. | $AS_1$ |
| | | 11. పట్టణ ప్రాంతాలలో వస్తువుల ఉత్పత్తికి కూడా భూమి అవసరం. గ్రామీణ ప్రాంతంలో భూ వినియోగానికీ, దీనికీ తేడా ఏమిటి? | $AS_1$ |
| | | 12. ఉత్పత్తి ప్రక్రియలో "భూమి" అన్న దాని అర్థం మరొకసారి చదవండి. వ్యవసాయం కాకుండా ఇతర ఉత్పత్తి ప్రక్రియలో భూమి ముఖ్యమైన అవసరంగా ఉన్న మరొక మూడు ఉదాహరణలు ఇవ్వండి. | $AS_1$ |
| | | 13. ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజ వనరు. ఇప్పుడు నీటిని పొందటానికి దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతోంది. ఈ వాక్యాలను వివరించండి. | $AS_1$ |
| | | ● భూగర్భ జల మట్టాలు రాను రాను ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే జరుగబోవు పరిణామాలను రాయండి. | $AS_4$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 10. | ప్రపంచీకరణ | 1. విదేశీ పెట్టుబడి, వాణిజ్యాలపై భారత ప్రభుత్వం అవరోధాలు కల్పించటానికి గల కారణాలు ఏమిటి? ఈ అవరోధాలను తొలగించాలని అది ఎందుకు అనుకుంది? | $AS_1$ |
| | | 2. కార్మిక చట్టాల సడలింపు కంపెనీలకు ఏ విధంగా సహాయపడుతుంది? | $AS_1$ |
| | | 3. ఉత్పత్తిని చేపట్టటానికి, దానిని నియంత్రించటానికి, లేదా ఇతర దేశాలలో స్థిరపడటానికి బహుళజాతి సంస్థలు అవలంబించే విధానాలు ఏమిటి? | $AS_1$ |
| | | 4. అభివృద్ధి చెందుతున్న దేశాలు వాణిజ్యం, పెట్టుబడులలో సరళీకృత విధానాలను అవలంబించాలని అభివృద్ధి చెందిన దేశాలు ఎందుకు కోరుకుంటున్నాయి? దీనికి ప్రతిగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏ షరతులను కోరాలి? | $AS_1$ |
| | | 5. "ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు." ఈ వాక్యాన్ని వివరించండి. | $AS_1$ |
| | | 6. వాణిజ్య, పెట్టుబడి విధానాలను సరళీకరించటం వల్ల ప్రపంచీకరణ ప్రక్రియకు మేలు ఎలా జరిగింది? | $AS_1$ |
| | | 7. దేశాల మధ్య మార్కెట్ల అనుసంధానానికి విదేశీ వాణిజ్యం ఎలా దోహదం చేస్తుంది? ఇక్కడ ఇచ్చినవి కాకుండా కొత్త ఉదాహరణలతో దీనిని వివరించండి. | $AS_1$ |
| | | 8. ప్రపంచీకరణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. ఇప్పటినుంచి ఇరవై ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించండి మీ ఊహలకు కారణాలను పేర్కొనండి. | $AS_4$ |
| | | 9. ఇద్దరు వ్యక్తులు వాదించుకోవటం మీరు వింటున్నారు: ఒకరు ప్రపంచీకరణ మన దేశ అభివృద్ధిని కుంటుపరిచిందని అంటున్నారు. మరొకరు భారతదేశం అభివృద్ధి చెందటానికి ప్రపంచీకరణ సహాయపడుతోందని అంటున్నారు. ఈ వాదనలకు మీరు ఎలా స్పందిస్తారు? | $AS_4$ |
| | | 10. ఖాళీలను పూరించండి:<br>భారతీయ కొనుగోలుదారులకు రెండు దశాబ్దాల క్రితంతో పోలిస్తే ఇప్పుడు సరుకుల ఎంపికకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ------- ప్రక్రియ వల్ల ఇది సాధ్యమయ్యింది. అనేక ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులను భారతదేశ మార్కెట్లలో అమ్ముతున్నారు. దీని అర్థం ఇతర దేశాలతో -------- పెరుగుతోంది. అంతేకాకుండా మనం మార్కెట్లో చూస్తున్న అనేక బ్రాండ్లను బహుళజాతి సంస్థలు భారతదేశంలోనే ఉత్పత్తి చేసి | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | ఉండవచ్చు. బహుళజాతి సంస్థలు ---------, -------- కారణంగా భారతదేశంలో పెట్టుబడులుపెడుతున్నాయి. మార్కెట్లో వినియోగదారుల ఎంపికకు అవకాశాలు పెరిగాయి కానీ ---------------- , -------------- వల్ల ఉత్పత్తిదారుల మధ్య ----------- తీవ్రతరం అయ్యింది. | |
| | | 11. కిందివాటిని జతపరచండి:<br>(i) బహుళజాతి సంస్థలు తక్కువ ధరకు చిన్న ఉత్పత్తిదారుల నుంచి కొంటాయి — (అ) వాహనాలు<br>(ii) వస్తువుల వాణిజ్యాన్ని నియంత్రించటానికి కోటాలు, పన్నులు ఉపయోగిస్తారు — (ఆ) దుస్తులు, పాదరక్షలు, క్రీడాపరికరాలు<br>(iii) విదేశాలలో పెట్టుబడులు పెట్టిన భారతీయ కంపెనీలు — (ఇ) కాల్ సెంటర్లు<br>(iv) సేవల ఉత్పత్తి విస్తరించటానికి సమాచార సాంకేతిక రంగం (IT) దోహదపడింది — (ఈ) టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, రాన్‌బాక్సి<br>(v) భారతదేశంలో ఉత్పత్తి చెయ్యటానికి అనేక బహుళజాతి సంస్థలు కర్మాగారాల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టాయి. — (ఉ) వాణిజ్య అవరోధాలు | $AS_1$ |
| | | ● ప్రపంచ పటంలో ఈ కింది వానిని గుర్తించండి.<br>అ) చైనా ఆ) జపాన్ ఇ) మెక్సికో ఈ) బ్రెజిల్ ఉ) దక్షిణాఫ్రికా | $AS_5$ |
| 11. | ఆహార భద్రత | 1. తప్పు వాక్యాలను సరి చేయండి<br>★ ఆహార భద్రత సాధించటానికి ఆహార ఉత్పత్తిని మాత్రమే పెంచితే సరిపోతుంది.<br>★ ఆహార భద్రత సాధించటానికి ఒకే పంటసాగును ప్రోత్సహించాలి.<br>★ తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలో తక్కువ కాలరీల వినియోగం ఎక్కువగా ఉంటుంది.<br>★ ఆహార భద్రతను సాధించటంలో చట్ట సభల ప్రాధాన్యత ఎక్కువ. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | ★ పిల్లల్లో పోషకాహారలోపాన్ని సరిచెయ్యటానికి ప్రజా పంపిణీ వ్యవస్థను ఉపయోగించవచ్చు. | |
| | | 2. గ్రామీణ ప్రాంతాలలో కాలరీల వినియోగం గత కొద్ది కాలంగా ............. 2004-05లో తలసరి సగటు కాలరీల వినియోగం అవసరమైన దానికంటే .............ఉంది. పట్టణ ప్రాంతంలో ఉంటున్న వ్యక్తికి రోజుకు కనీసం 2100 కాలరీలు అవసరం. పట్టణ ప్రాంతంలో 2004-05లో కాలరీల అవసరం............. వినియోగం మధ్య అంతరం .............. | $AS_1$ |
| | | 3. ప్రకృతి వైపరీత్యం వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిందని అనుకుందాం. ఆ సంవత్సరంలో ఆహార ధాన్యాల లభ్యత పెరగటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి? | $AS_4$ |
| | | 4. బరువు తక్కువగా ఉండటానికి, ఆహార అందుబాటుకు మధ్య గల సంబంధాన్ని తెలియజేయటానికి మీ ప్రాంతంనుంచి ఒక ఊహాజనిత ఉదాహరణను ఇవ్వండి. | $AS_1$ |
| | | 5. వారం రోజుల మీ కుటుంబ ఆహార అలవాట్లను విశ్లేషించండి. దాంట్లోని పోషకాలను వివరించటానికి ఒక పట్టిక తయారుచెయ్యండి. | $AS_3$ |
| | | 6. ఆహార ఉత్పత్తి పెరగటానికి, ఆహార భద్రతకు మధ్య గల సంబంధాన్ని వివరించండి. | $AS_1$ |
| | | 7. "ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు." ఈ వ్యాఖ్యానానికి మద్దతుగా వాదనలు పేర్కొనండి. | $AS_1$ |
| | | 8. ఆహార భద్రత గురించి ఇటువంటిదే ఒక పోస్టరు తయారుచెయ్యండి. | $AS_6$ |
| | | ● పేజి నంబరు 149లోని 2వ పేరాను చదివి, ఆహార ఉత్పత్తికి, లభ్యతకు గల సంబంధాన్ని విశ్లేషిస్తూ, వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| | | ● భారతదేశ పటంలో కింది వానిని గుర్తించండి.<br>అ) కర్ణాటక ఆ) ఒడిస్సా ఇ) గుజరాత్ ఈ) మహారాష్ట్ర<br>ఉ) మధ్యప్రదేశ్ ఊ) పశ్చిమ బెంగాల్ ఋ) ఛత్తీస్‌గఢ్ | $AS_5$ |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>యూనిట్/ పాఠం</th><th>ప్రశ్నలు/అభ్యాసాలు</th><th>విద్యా ప్రమాణం</th></tr>
<tr><td>12.</td><td>సమానత – సుస్థిర అభివృద్ధి</td><td>1. మీరు తినే ఆహార పదార్థాలలో పదింటిని తీసుకుని మీ వద్దకు చేరటానికి ఉత్పత్తి అయిన స్థలం నుంచి ఎంత దూరం ప్రయాణించాయో తెలుసుకోండి.
<table>
<tr><th>క్ర.సం.</th><th>ఆహార పదార్థం</th><th>ప్రయాణించిన దూరం</th></tr>
<tr><td>1</td><td>బియ్యం</td><td></td></tr>
<tr><td>2</td><td>వంటనూనె</td><td></td></tr>
<tr><td>3</td><td>అరటి పళ్లు</td><td></td></tr>
</table>
చాలా మంది ఆహారం దూర ప్రాంతాలు రవాణా చెయ్యటం కాకుండా స్థానికంగా ఉత్పత్తి చెయ్యాలని అంటారు. స్థానికంగా ఆహారం ఉత్పత్తి చెయ్యటానికీ, పర్యావరణానికీ సంబంధం ఏమిటి? స్థానికంగా ఆహారాన్ని పండించి, వినియోగించాలన్న ఉద్యమం గురించి మరింత తెలుసుకుని తరగతి గదిలో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించండి. (మీకు ఇంటర్నెట్ అందుబాటులో ఉంటే యుట్యూబ్‌లో కింద లింకులో ఉన్న హెలెనా నార్బెర్గ్–హాడ్జ్ ఉపన్యాసాన్ని వినండి:<br>
https:/ www.youtube.comwatch? v=4r06_F2F1KM</td><td>$AS_3$</td></tr>
<tr><td></td><td></td><td>2. జలసింధి గ్రామ ప్రజలు తమ ఊరినుంచి తరలి వెళ్లటాన్ని ఎందుకు తిరస్కరించారు?</td><td>$AS_1$</td></tr>
<tr><td></td><td></td><td>3. “ఇది మా పూర్వీకుల భూమి. దీనిపై మాకు హక్కు ఉంది. దీనిని కోల్పోతే మా చేతికి పారలు, గడ్డపారలు వస్తాయి తప్ప ఇంకేమీ మిగలదు…” అన్న బావా మహాలియా మాటలను వివరించండి.</td><td>$AS_1$</td></tr>
<tr><td></td><td></td><td>4. “చివరిగా (అంతమాత్రాన దీని ప్రాముఖ్యత తక్కువేమీకాదు) వ్యర్థ పదార్థాలు, కాలుష్యం తక్కువగా ఉండేలా మన జీవన సరళిని మార్చుకోవటంపైన పర్యావరణ సమస్యల పరిష్కారం ఆధారపడి ఉంది.”<br>
● మన జీవన శైలి పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? మీ నేపథ్యం నుంచి కొన్ని ఉదాహరణలు తీసుకుని దీనిని వివరించండి.<br>
● ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధికమిస్తున్న వివిధ పద్ధతులను పేర్కొనండి.</td><td>$AS_4$</td></tr>
<tr><td></td><td></td><td>5. ఖనిజాలు, ఇతర సహజ వనరులను వేగంగా సంగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బ తింటాయి. మీరు ఏకీభవిస్తారా?</td><td>$AS_1$</td></tr>
</table>

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 6. వాతావరణ మార్పు ప్రభావం అన్ని దేశాలపై ఉంటుందని ఎందుకనుకుంటున్నారు? | $AS_1$ |
| | | 7. భూమి సగటు ఉష్ణోగ్రతలను ప్రజలందరికీ సహజ వనరుగా పరిగణించాలా? | $AS_1$ |
| | | 8. ఆంధ్రప్రదేశ్‌లోని జహీరాబాద్ మండలంలోని ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ నుంచి ఏ గుణపాఠాలు నేర్చుకోవచ్చు? | $AS_4$ |
| | | 9. "స్థానిక జన జీవనానికి, జీవనోపాధులకు, పరిసరాలతో సహజీవనం చేసే జీవన విధానానికి పర్యావరణం చాలా ముఖ్యమైనది." వివరించండి. | $AS_1$ |
| | | ● భారతదేశపటంలో నర్మదానదిని, సర్దార్‌సరోవర్ డ్యాంను గుర్తించండి. | $AS_5$ |
| | | **భాగం-II : సమకాలీన ప్రపంచం, భారతదేశం** | |
| 13. | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950 : భాగం-I | 1. తప్పు వాక్యాలను సరిచేయండి.<br>★ 20వ శతాబ్ద ఆరంభంలో ప్రపంచదేశాల మధ్య తేడాలు పాశ్చాత్య దేశాలు, మిగిలిన దేశాలుగా వ్యక్తమయ్యాయి.<br>★ ప్రజాస్వామ్యం పుంజుకోవటంతో పాటు కొన్ని నియంతృత్వ ధోరణులను, కొత్త సామ్రాజ్యాలు ఏర్పడటాన్ని 20వ శతాబ్దం చూసింది.<br>★ సమానత్వం, సౌభ్రాతృత్వం అన్న సిద్ధాంతాల పునాదిపై సోషలిస్టు సమాజాలు ఏర్పడ్డాయి.<br>★ యుద్ధంలో పాల్గొన్న దేశాల సైనికులే కాకుండా వివిధ దేశాల సైనికులు పోరాటాలలో ఉన్నారు.<br>★ మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో, లేదా ఆ తరువాత అనేక దేశాలు రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దేశాలుగా మారాయి. | $AS_1$ |
| | | 2. ప్రపంచ యుద్ధాలలో మిత్ర రాజ్యాల, అక్ష రాజ్యాల, కేంద్ర రాజ్యాల కూటములలో భాగస్వాములైన దేశాలతో కూడిన పట్టికను తయారు చేయడం: ఆస్ట్రేలియా, యు.ఎస్.ఎస్.ఆర్.(రష్యా), జర్మనీ, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, యు.ఎస్.ఐ. | $AS_1$ |
| | | 3. ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఎలా ప్రభావితం చేశాయి? | $AS_1$ |
| | | 4. రెండు ప్రపంచ యుద్ధాల కారణాల మీద క్లుప్తంగా రాయండి. ప్రపంచంలో ఏదైనా దేశాలలో ఈనాటికీ ఈ అంశాలు ఏమైనా ఉన్నాయా? ఏ రూపంలో? | $AS_4$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 5. 20వ శతాబ్దపు ప్రథమ అర్ధభాగంలో యుద్ధాల యొక్క వివిధ ప్రభావాలు ఏమిటి? | $AS_1$ |
| | | ● ప్రపంచ పటంలో ఈ కింది వానిని గుర్తించండి.<br>1) జర్మనీ 2) ఇటలీ 3) ఆస్ట్రియా 4) అమెరికా 5) చైనా<br>6) రష్యా 7) బ్రిటన్ | $AS_5$ |
| | | ● యుద్ధాలను నివారించి, శాంతిని పెంపొందించే కొన్ని నినాదాలను తయారుచేయండి. | $AS_6$ |
| 14. | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950 : భాగం-II | 1. రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులను తెచ్చింది. అవి ఏమిటి? వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి? | $AS_1$ |
| | | 2. తీవ్ర మాంద్యానికి కారణాల గురించి భిన్న వాదనలను పోల్చండి. వాటిల్లో దేనితో మీరు ఏకీభవిస్తారు? కారణాలు పేర్కొనండి. | $AS_1$ |
| | | 3. నాజీ జర్మనీల చేతిలో యూదులు ఏవిధమైన వేధింపులకు గురయ్యారు? ప్రతి దేశంలోనూ కొంతమంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూడబడుతున్నారా? | $AS_4$ |
| | | 4. తీవ్ర మాంద్య పరిస్థితులలో సంక్షేమ రాజ్యం అన్న భావన కింద చేపట్టిన వివిధ చర్యలను పేర్కొనండి. రష్యాలో చేపట్టిన సంస్కరణలకూ, వీటికీ ఉన్న పోలికలు, తేడాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 5. తీవ్ర మాంద్యంతో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి? నాజీ పాలకులు, హిట్లర్ వాటిని ఎలా ఉపయోగించుకున్నారు? | $AS_1$ |
| | | 6. నాజీ పాలనలో తీసుకొచ్చిన రాజకీయ మార్పులు ఏమిటి? ఒక బలమైన నాయకుడు ఉంటే చాలు దేశ సమస్యలు తీరిపోతాయని తరచు ప్రజలు వాదిస్తూ ఉంటారు. నాజీ జర్మనీలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో ఈ వాదనకు ఎలా స్పందిస్తారు? | $AS_4$ |
| | | ● పేజి.నెం. 188లోని పైన పేరా "దీనితో ఫ్యూడల్ భూస్వాములు...... చెయ్యటానికి USSR ప్రయత్నించింది. దీనిపై నీ అభిప్రాయమేమి? | $AS_2$ |
| | | ● పేజి.నెం. 198లోని పటం1ని పరిశీలించి ఈ ప్రశ్నలకు జవాబులివ్వండి.<br>1) జపాను నియంత్రణలో లేని ఏవేని రెండు దేశాలను పేర్కొనండి.<br>2) జపాను నియంత్రణలో ఉండి దానికి పశ్చిమవైపున ఉన్న రెండు ప్రాంతాలను పేర్కొనండి. | $AS_5$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 15. | వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు | 1. కింది వాటిని జతపరచండి<br>● సన్‌యట్-సెన్ — దేశాన్ని సైనిక దేశం చేశాడు<br>● చియాంగ్ కైషేక్ — పర్యావరణ ఉద్యమం<br>● మావో జెడాంగ్ — జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం<br>● కెన్ సారో వివా — రైతాంగ విప్లవం | $AS_1$ |
| | | 2. దశాబ్దాల కాలంలో చైనాలో మహిళల పాత్రలో వచ్చిన మార్పులను గుర్తించండి. రష్యా, జర్మనీలో సంభవించిన మార్పులకూ, వీటికీ తేడాలు, పోలికలు ఏమిటి? | $AS_1$ |
| | | 3. రాచరిక పాలనను పడదోసిన తరువాత చైనాలో రెండు రకాల పాలనలు ఏర్పడ్డాయి. వీటి మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 4. ఈ అధ్యాయంలో చర్చించిన దేశాలన్నీ ప్రధానంగా వ్యవసాయం పైన ఆధారపడినవే. అందులోని పద్ధతులు మార్చటానికి ఈ దేశాలలో ఎటువంటి ప్రయత్నాలు జరిగాయి? | $AS_1$ |
| | | 5. పైన చర్చించిన దేశాలలో పరిశ్రమలు ఎవరి అధీనంలో ఉన్నాయి? ఈ పద్ధతులను మార్చటానికి ఎటువంటి ప్రయత్నాలు జరిగాయి. పోల్చటానికి ఒక పట్టికను తయారుచెయ్యండి. | $AS_1$ |
| | | 6. భారతదేశం, నైజీరియాలలోని జాతీయ ఉద్యమాలను పోల్చండి. భారతదేశంలో ఇది ఎందుకు బలంగా ఉండింది? | $AS_1$ |
| | | 7. స్వతంత్ర నైజీరియా దేశం ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి? స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న సవాళ్లతో పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 8. భారతదేశం, వియత్నాంల లాగా స్వాతంత్ర్యం కోసం నైజీరియా మరీ అంత కష్టపడాల్సి రాలేదు. దీనికి కొన్ని కారణాలను పేర్కొనండి. | $AS_1$ |
| | | 9. పైన చర్చించిన దేశాలలోని జాతీయ ఉద్యమాలలో పాఠశాల విద్య పాత్ర ఏమిటి? | $AS_1$ |
| | | 10. ఈ దేశాల స్వాతంత్ర్య పోరాటాలలో పాలకులపై యుద్ధాలు చేశారు. వాటి ప్రభావాన్ని క్లుప్తంగా వివరించండి. | $AS_1$ |
| | | ● పేజి.నెం. 209 లోని "నాగరికులుగా చేసే భాధ్యత"లోని మొదటి నాలుగు వాక్యాలు చదవండి. దానితో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు? | $AS_2$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 16. | భారతదేశ జాతీయోద్యమం –దేశ విభజన, స్వాతంత్ర్యం : 1939–1947 | 1. భారతదేశంలో వివిధ బృందాలు, వ్యక్తులు రెండవ ప్రపంచ యుద్ధం పట్ల స్పందించిన విధానాన్ని పోల్చటానికి ఒక పట్టిక తయారు చెయ్యండి. ఈ బృందాలు ఎటువంటి సందిగ్ధతకు లోనయ్యాయి? | $AS_1$ |
| | | 2. యూదులు, ఇతర సమూహాల పట్ల జర్మనీ దారుణంగా వ్యవహరించిన నేపథ్యంలో జర్మనీకిగాని, జపానుకిగాని మద్దతు ఇవ్వడం నైతికంగా సరైనదేనా? | $AS_1$ |
| | | 3. భారతదేశ విభజనకు దారితీసిన వివిధ కారణాల జాబితా తయారుచేయండి. | $AS_1$ |
| | | 4. దేశ విభజనకు ముందు వివిధ సమూహాల మధ్య అధికారాన్ని పంచుకోటానికి ఏఏ విధానాలను అవలంబించారు? | $AS_1$ |
| | | 5. బ్రిటిష్ వలసపాలకులు తమ విభజించి, పాలించు అన్న విధానాన్ని భారతదేశంలో ఏ విధంగా అమలు చేశారు? నైజీరియాలో అవలంబించిన విధానానికీ, దీనికీ మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 6. దేశ విభజనకు ముందు రాజకీయాలలో మతాన్ని ఏ ఏ విధంగా ఉపయోగించుకున్నారు? | $AS_1$ |
| | | 7. స్వాతంత్ర్య పోరాట చివరి సంవత్సరాలలో కార్మికులను, రైతాంగాన్ని ఏ విధంగా సమీకరించారు? | $AS_1$ |
| | | 8. సాధారణ ప్రజల జీవితాలను దేశ విభజన ఏ విధంగా ప్రభావితం చేసింది? విభజన తరువాత జరిగిన వలసలకు రాజకీయ ప్రతిస్పందన ఏమిటి? | $AS_1$ |
| | | 9. కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది. చర్చించండి. | $AS_1$ |
| | | • భారతదేశ రాజకీయ పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి.<br>1) కాశ్మీరు 2) హైద్రాబాద్ 3) జునాఘడ్ 4) బెంగాల్<br>5) తెలంగాణా ప్రాంతం | $AS_5$ |
| | | • భారతస్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పోషించిన పాత్రను ప్రశంసిస్తూ రాయండి. | $AS_6$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 17. | స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం | 1. విభిన్నంగా ఉన్నదానిని గుర్తించండి:<br>★ స్వాతంత్ర్య పోరాట అనుభవాల నుంచి భారత రాజ్యాంగం ఏర్పడింది.<br>★ అప్పటికే ఉన్న రాజ్యాంగాల నుంచి భారత రాజ్యాంగం రూపొందింది.<br>★ ముసాయిదా రాజ్యాంగాన్ని ఉన్నది ఉన్నట్టుగా ఆమోదించారు.<br>★ దేశాన్ని పాలించటానికి రాజ్యాంగ సూత్రాలను, అంశాలను పేర్కొంది. | $AS_1$ |
| | | 2. తప్పు వాక్యాలను సరిదిద్దండి:<br>★ రాజ్యాంగ సభ చర్చలలో కొన్ని అంశాలపై అందరూ ఒకటే భావాన్ని వ్యక్తం చేశారు.<br>★ రాజ్యాంగ నిర్మాతలు దేశంలోని కొన్ని ప్రాంతాలకే ప్రాతినిధ్యం వహించారు.<br>★ రాజ్యాంగంలోని అధికరణాలను సవరించటానికి అది అవకాశం కల్పించింది.<br>★ రాజ్యాంగంలోని మౌలిక అంశాలను కూడా సవరించవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. | $AS_1$ |
| | | 3. రాజ్యాంగ సభ చర్చల నుంచి భారత ప్రభుత్వ ఏకీకృత, సమాఖ్య సూత్రాలను వివరించండి. | $AS_1$ |
| | | 4. ఆనాటి రాజకీయ ఘటనలను రాజ్యాంగం ఎలా ప్రతిబింబిస్తోంది? స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించి ఇంతకు ముందు అధ్యాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. | $AS_1$ |
| | | 5. రాజ్యాంగ సభను సార్వత్రిక వయోజన ఓటు హక్కుతో ఎన్నుకుని ఉంటే రాజ్యాంగాన్ని రూపొందించటంలో అది ఎటువంటి ప్రభావాన్ని చూపించి ఉండేది? | $AS_1$ |
| | | 6. భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల గురించి చిన్న వ్యాసం రాయండి. | $AS_1$ |
| | | 7. దేశంలోని రాజకీయ వ్యవస్థలను రాజ్యాంగం ఎలా నిర్వచించింది, వాటిని ఎలా మార్చింది? | $AS_1$ |
| | | 8. రాజ్యాంగంలో, మౌలిక సూత్రాలు ఉంటాయి, అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | ● ప్రపంచ పటంలో ఈ కింది వానిని గుర్తించండి.<br>1) నేపాల్ 2) జపాన్ 3) ఢిల్లీ 4) అమెరికా | $AS_5$ |
| | | ● పేజి నెం. 246లోని బార్‌గ్రాఫ్‌ను పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానము రాయండి.<br>1) అత్యధికంగా రాజ్యాంగ సవరణలు ఏ సం॥లో చేయబడినవి?<br>2) 1961–70 కంటే 1971–80లో ఎన్ని సవరణలు ఎక్కువగా అయినవి. | $AS_3$ |
| | | ● మీ పాఠశాలలో సమానత్వం భావన ఎలా అమలు అవుతున్నదో తెలిపే ఒక కరపత్రంను తయారు చేయండి. | $AS_6$ |
| 18. | స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్పై సంవత్సరాలు–1947–1977) | 1. బ్రాకెట్టు ముందున్న వ్యాఖ్యానానికి సంబంధించి అనువైన వ్యాఖ్యానం/ వ్యాఖ్యానాలను బ్రాకెట్టు లోపల ఉన్నవాటి నుంచి గుర్తించండి.<br>అ) రాజకీయ సమానత్వాన్ని దీనితో గుర్తించవచ్చు(ఏ పాఠశాలలోనైనా ప్రవేశం పొందే హక్కు, ఒక వ్యక్తి – ఒక ఓటు అన్న సూత్రం, దైవారాధన ప్రదేశంలోకి ప్రవేశించే హక్కు)<br>ఆ) భారతదేశ విషయంలో అందరికీ వయోజన ఓటు హక్కు అంటే (అందరినీ ఏదో ఒక రాజకీయ పార్టీకి ఓటు వెయ్యటానికి అనుమతించటం, అందరినీ ఎన్నికలలో ఓటు వెయ్యటానికి అనుమతించటం, అందరినీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యటానికి అనుమతించటం)<br>ఇ) కాంగ్రెస్ ఆధిపత్యం దీని వల్ల సాధ్యమయ్యింది (విభిన్న సిద్ధాంతాలు ఉన్న వాళ్లని ఆకర్షించగలగటం, ఎన్నికల తరువాత అత్యధిక శాసన సభా స్థానాలను గెలుచుకోగలగటం, ఎన్నికలలో పోలీసు బలగాన్ని ఉపయోగించుకోగలగటం)<br>ఈ) అత్యవసర పరిస్థితి ఫలితంగా (ప్రజల హక్కులకు పరిమితులు విధింపబడ్డాయి, పేదరికం తొలగింపబడింది, అన్ని రాజకీయ పార్టీల ఆమోదం పొందింది) | $AS_1$ |
| | | 2. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో సామాజిక–ఆర్థిక మార్పు తీసుకురావటానికి ఏ చర్యలు చేపట్టారు? | $AS_1$ |
| | | 3. ఒక పార్టీ ఆధిపత్యం అంటే ఏం అర్థం చేసుకున్నారు? అది ఎన్నికలలో మాత్రమే ఆధిపత్యమా, లేక సిద్ధాంత భావజాలంలో కూడా ఆధిపత్యమా? మీ కారణాలను పేర్కొంటూ చర్చించండి. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 4. ఐక్యత సాధించే అంశంగానో లేక విభజించే దానిగానో భారతదేశ రాజకీయాలలో భాష కేంద్ర బిందువుగా అనేకసార్లు తెరమీదకు వచ్చింది. ఈ ఘటనలను గుర్తించి వాటిని వివరించండి. | $AS_1$ |
| | | 5. 1967 ఎన్నికల తరువాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి? | $AS_1$ |
| | | 6. రాష్ట్రాలను ఏర్పరచటానికి మరొక ఆధారం ఏమైనా ఉందా? భాష ఆధారంగా పునఃవ్యవస్థీకరణ కంటే అది ఏవిధంగా మెరుగైనదిగా ఉండేది? | $AS_1$ |
| | | 7. ఇందిరాగాంధీ తీసుకున్న ఏ చర్యలను 'వామపక్ష పంథా వైపు మళ్లించటం'గా పేర్కొన్నారు? అందుకు ముందు దశాబ్దాల విధానాలతో పోలిస్తే ఇవి ఏ విధంగా భిన్నమైనవి? ఆర్థిక శాస్త్ర అధ్యాయాల ఆధారంగా ప్రస్తుత విధానాలకూ, వాటికీ తేడా ఏమిటో పేర్కొనండి. | $AS_1$ |
| | | 8. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏ విధంగా వెనక్కి తీసుకుపోయింది? | $AS_1$ |
| | | 9. అత్యవసర పరిస్థితి కాలంలో ఏ విధమైన వ్యవస్థాగత మార్పులు వచ్చాయి? | $AS_1$ |
| | | ● భారత దేశ పటంలో ఈ కింది వానిని గుర్తించండి.<br>1) మహారాష్ట్ర 2) గుజరాత్ 3) బీహార్ 4) ఉత్తర ప్రదేశ్<br>5) జమ్మూకాశ్మీర్ 6) నాగాలాండ్ 7) పంజాబ్ 8) మేఘాలయం | $AS_5$ |
| | | ● భారతదేశంలో గల బహుళపార్టీ వ్యవస్థ వలన ప్రజలు పొందుతున్న ప్రయోజనాలు, ఎదుర్కొంటున్న సమస్యలను విశ్లేషించండి. | $AS_4$ |
| | | ● పేజి.నెం. 252లోని రెండవ పేరాను చదివి, దానిపై వ్యాఖ్యానించుము? | $AS_2$ |
| 19. | రాజకీయ ధోరణుల ఆవిర్భావం : 1977–2000 | 1. కింది వాటిని జతపరచండి:<br>సరళీకృత ఆర్థిక విధానం — విదేశీ దిగుమతులపై పన్నులమీద పరిమితులు<br>ఇష్టమొచ్చినట్లు తొలగించటం — కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు<br>ఇతరుల తొలగింపు — తమకంటే భిన్నంగా ఉన్న ప్రజలకు<br>సమాఖ్య సిద్ధాంతం — రాష్ట్ర ప్రభుత్వాలకు మరింత స్వయం ప్రతిపత్తి | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 2. స్వాతంత్ర్యానంతర రెండవ దశలో పార్టీ వ్యవస్థలో ప్రధాన మార్పులను గుర్తించండి. | $AS_1$ |
| | | 3. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో వివిధ ప్రభుత్వాల ప్రధాన ఆర్థిక విధానాలలో వేటిని గురించి ఈ అధ్యాయంలోనూ, ఇంతకు ముందు అధ్యాయాలలోనూ చర్చించారు? వాటిల్లో పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |
| | | 4. ప్రాంతీయ ఆకాంక్షలు ప్రాంతీయ పార్టీల ఏర్పాటుకు ఎలా దారితీశాయి? రెండు దశలలోని పోలికలు, తేడాలను వివరించండి. | $AS_1$ |
| | | 5. ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యాలంటే రాజకీయ పార్టీలు సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఆకర్షించాలి. స్వాతంత్ర్యానంతర రెండవ దశలో ఈ పనిని వివిధ రాజకీయ పార్టీలు ఎలా చేశాయి? | $AS_1$ |
| | | 6. భారతీయ పరిపాలనా విధానంలో అందరినీ కలుపుకునే స్వభావం బలహీన పడటానికి కారణమైన పరిణామాలు ఏమిటి? వివిధ ప్రజలను, రాజకీయ ఆకాంక్షలను కలుపుకుని వెళ్లగల సామర్థ్యం ఏ విధంగా దెబ్బతింటోంది? | $AS_1$ |
| | | 7. వివిధ ప్రాంతీయ ఆకాంక్షలు సాంస్కృతిక, ఆర్థిక కోణాలను ఏ విధంగా ఉపయోగించుకుంటాయి? | $AS_1$ |
| | | 8. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి సగంలో ప్రణాళికాబద్ధ అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. రెండవ సగంలో సరళీకృత ఆర్థిక విధానానికి ప్రాధాన్యతను ఇచ్చారు. ఇవి రాజకీయ భావాలను ఎలా ప్రతిభింబించాయో చర్చించండి. | $AS_1$ |
| | | 9. సంకీర్ణ ప్రభుత్వం వల్ల విధానాలలో మధ్యేమార్గాన్ని అవలంబించటానికి సంకీర్ణ ప్రభుత్వంలోని వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రాంతీయ కోరికలను సాధించుకునే విధానానికి ఉదాహరణలను వార్తా పత్రికలు, వార పత్రికలు చదవటం ద్వారా గుర్తించండి. | $AS_3$ |
| | | • మనదేశ ప్రధానమంత్రుల చిత్రాలను సేకరించి, వారి ప్రత్యేకతలను తెలియజేస్తూ ఒక ఆల్బం తయారు చేయండి. | $AS_3$ |
| | | • పేజీ.నెం.268లోని ఆంధ్రప్రదేశ్ శీర్షిక కిందగల ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను ......... అతడు వాధించాడు. వరకు చదివి దానిపై వ్యాఖ్యానించండి. | $AS_2$ |
| | | • 'టెలికం విప్లవం' ద్వారా వచ్చిన మార్పులు ప్రస్తుతం మానవాళి జీవన విదానంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతున్నాయి? | $AS_4$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| 20. | ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం | 1. సరైన సమాధానాన్ని ఎంచుకోండి: ప్రచ్ఛన్న యుద్ధం గురించి కింద ఉన్న వ్యాఖ్యానాలలో ఏది సరైనది కాదు?<br>అ) అమెరికా, యుఎస్ఎస్ఆర్‌ల మధ్య విరోధం<br>ఆ) అమెరికా, యుఎస్ఎస్ఆర్‌లు ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొనటం<br>ఇ) ఆయుధ పోటీకి కారణం అవ్వటం<br>ఈ) రెండు అగ్రరాజ్యాల మధ్య సైద్ధాంతిక పోరు | $AS_1$ |
| | | 2. కింద పేర్కొన్న వాటిల్లో ఏది పశ్చిమ ఆసియా సంక్షోభంలో లేదు?<br>అ) ఈజిప్టు ఆ) ఇండోనేసియా ఇ) బ్రిటన్ ఈ) ఇజ్రాయెల్ | $AS_1$ |
| | | 3. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ అధికారంలో ఎటువంటి మార్పులు వచ్చాయి? | $AS_1$ |
| | | 4. ప్రపంచంలో శాంతి నెలకొల్పటానికి ఐక్యరాజ్య సమితి నిర్వహించే వివిధ పాత్రలు ఏమిటి? | $AS_1$ |
| | | 5. ప్రజాస్వామ్య భావన నేపథ్యంలో నిర్ణయాలు తీసుకోవటంలో కొన్ని దేశాలకు ప్రత్యేక అధికారాలు ఉండటం సరైనదేనా? | $AS_1$ |
| | | 6. సైనిక ఒప్పందాలతో అగ్రరాజ్యాలు ఎలా లాభపడ్డాయి? | $AS_1$ |
| | | 7. ప్రచ్ఛన్న యుద్ధం వల్ల ఆయుధ పోటీ, ఆయుధ నియంత్రణ రెండూ ఎలా జరిగాయి? | $AS_1$ |
| | | 8. ప్రపంచంలో ఘర్షణలకు కేంద్రంగా పశ్చిమ ఆసియా ఎందుకు మారింది? | $AS_1$ |
| | | 9. 20వ శతాబ్దం చివరి నాటికి ఒక్క దేశమే ప్రపంచంమీద పెత్తనం వహిస్తోంది. ఈ నేపథ్యంలో అలీనోద్యమం పాత్ర ఏమై ఉంటుంది? | $AS_1$ |
| | | 10. "కేవలం సైనిక ఒప్పందాల నేపథ్యంలోనే కాకుండా ఆర్థిక విధానాల నేపథ్యంలో కూడా అలీనోద్యమం ఏర్పడింది." దీనిని సమర్థించండి. | $AS_1$ |
| | | 11. భారత దేశానికి పొరుగుదేశాలతో ఈ దిగువ అంశాలతో సంబంధాన్ని చూపటానికి ఒక పట్టిక తయారుచెయ్యండి: ఘర్షణకు కారణమైన అంశాలు; యుద్ధ సంఘటనలు; సహాయ, సహకార ఘటనలు. | $AS_3$ |
| | | 12. "శ్రీలంకలో జాతి వైరుధ్యాలు భారతదేశంతో దాని సంబంధాలను ప్రభావితం చేశాయి." వివరించండి. | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | • ప్రపంచ పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి.<br>1) పోలాండ్ 2) యు యస్ యస్ ఆర్ 3) వియత్నాం<br>4) స్పెయిన్ 5) లాటిన్ అమెరికా 6) ఆఫ్ఘనిస్తాన్ | $AS_5$ |
| | | • పేజి.నెం. 294లోని రేఖాచిత్రం 2ను పరిశీలించి ఈ కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.<br>1) ఏ దేశం సైనిక ఖర్చు ఎక్కువగా ఉన్నది.<br>2) జిడిపి లో శాతముగా రెండు దేశాల సైనిక ఖర్చులో నీవు గమనించిన విషయాలేమి? | $AS_3$ |
| | | • 3) పేజి నెం. 295లోని చివరి పేరాను చదివి, దానిపై వ్యాఖ్యానించుము. | $AS_2$ |
| 21. | సమకాలీన సామాజిక ఉద్యమాలు | 1. సామాజిక ఉద్యమాలపై ఒక పట్టిక తయారు చెయ్యటానికి ఇక్కడ కొన్ని అంశాలు ఉన్నాయి. వీటి ఆధారంగా పట్టిక తయారుచేసి వివిధ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలను గుర్తించండి:<br>ఉద్యమం దృష్టిపెట్టిన ప్రధాన అంశం; ఎక్కడ జరిగింది; ప్రధాన కోరికలు; నిరసన తెలియచేసిన పద్ధతులు; ముఖ్యమైన నాయకులు; ప్రభుత్వం స్పందించిన తీరు; సమాజంపై ఉండే ప్రభావం. | $AS_3$ |
| | | 2. కన్నయ్య, రమ్య, సల్మా ఒక విషయాన్ని చర్చిస్తున్నారు. వాళ్ల కోరికలు వేరు. మానవ హక్కుల కోణం నుంచి మీరు ఎవరితో ఏకీభవిస్తారో పేర్కొని మీ కారణాలను తెలియచెయ్యండి.<br>ప్రజలు పేదరికంలో మగ్గకుండా చూడాలి, అందుకు అవసరమైతే పత్రికా స్వేచ్ఛను కొంతవరకు నియంత్రించినా ఫర్వాలేదని రమ్య అంటుంది. ఆహారం ఒక్కటే ఉంటే చాలదని, పత్రికా స్వేచ్ఛ కూడా ఉండటం ముఖ్యమని లేకపోతే దేశ వివిధ ప్రాంతాలలో మానవ హక్కులు ఎక్కడైనా ఉల్లంఘింప బడుతున్నాయేమో తెలిసే మార్గమే ఉండదన్నది సల్మా వాదన. పత్రికలు ధనికులు, శక్తిమంతుల చేతుల్లో పత్రికలు ఉన్నప్పుడు ప్రయోజనం ఏమిటి, అవి సాధారణ ప్రజలకు సంబంధించిన అంశాలను ఎందుకు ప్రచురిస్తాయని కన్నయ్య అంటాడు. | $AS_2$ |
| | | 3. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి? | $AS_1$ |
| | | 4. పైన ఇచ్చిన ఉదాహరణలో సాధారణ ప్రజల పాత్రను ఎలా పేర్కొన్నారు? | $AS_1$ |
| | | 5. అమెరికాలోని నల్ల జాతీయులు, మైరా పైబీ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
|---|---|---|---|
| | | 6. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక రాజకీయ వ్యవస్థలుగా ప్రజాస్వామ్యాలే ఉన్నాయి. ఇవి ప్రజల ఆకాంక్షలకు పూర్తి న్యాయం చేశాయా? ఈ అధ్యాయంలో ఇచ్చిన ఉదాహరణల ఆధారంగా 'ప్రజాస్వామ్యం - సామాజిక ఉద్యమాలు' అన్న అంశంపై చిన్న వ్యాసం రాయండి. | $AS_4$ |
| | | 7. భోపాల్ గ్యాస్ దుర్ఘటన వంటి వాటి నేపథ్యంలో నిరసనలు, ఉద్యమాలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఎలా సమీకరిస్తారో తెలుసుకుని, చర్చించండి. | $AS_3$ |
| 22. | పౌరులు, ప్రభుత్వాలు | 1. కింది కథనం ఆధారంగా సమాచార హక్కు చట్టం నేపథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖల, పౌరుల పాత్రలను వివరించండి. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వ పని మరింత పారదర్శకంగా ఎలా అవుతుందో రాయండి.<br><br>కింద పేర్కొన్న ఘటన మెదక్ జిల్లాలోని చిన్నశంకరంపేటలో జరిగింది. స్వయం సహాయక బృందాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ పథకాలైన అభయ హస్తం, ఆమ్ ఆద్మీలలో చేరారు. ఈ పథకం కింద 9 నుంచి 12 తరగతులు చదువుతున్న పిల్లలకు 1200 రూపాయల స్కాలర్‌షిప్ పొందడానికి అర్హత ఉంది. అయితే 2008-11 మధ్య మూడు సంవత్సరాల పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్ మొత్తం అందలేదు. విద్యార్థులు ఇందిరా క్రాంతి పథం (IKP) కార్యాలయానికి వెళ్లి అడిగారు. కానీ అక్కడి అధికారులు వాళ్లను పట్టించుకోలేదు.<br><br>ఇది స్థానిక దినపత్రికల దృష్టికి వచ్చింది. ఆమోదించిన స్కాలర్‌షిప్పుల వివరాలు ఇవ్వమంటూ వాళ్లు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేశారు. 2008-09, 2009-10, 2010-11 సంవత్సరాలలో లబ్ధిదారుల సంఖ్య, మంజూరు చేసిన మొత్తం ఎంత అని అడిగారు. వాళ్లకు ఒక వారంలోపు సమాచారం వచ్చింది. మొత్తం ఏడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. సమాచార హక్కు ద్వారా అందిన వివరాలను బట్టి డబ్బు మంజూరయ్యింది కానీ, దానిని పంచలేదని తెలిసింది. ఈ విషయం వార్తాపత్రికలలో ప్రచురితం కాగానే 15 రోజుల లోపు 1167 విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందచేశారు. | $AS_2$ |
| | | 2. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగు పరచటం, పర్యవేక్షించటం ఎలా సాధ్యమవుతుంది? | $AS_1$ |

| క్రమ సంఖ్య | యూనిట్/ పాఠం | ప్రశ్నలు/అభ్యాసాలు | విద్యా ప్రమాణం |
| --- | --- | --- | --- |
| | | 3. సమాచారం అని దేనిని అంటారు? ఇది ప్రభుత్వ శాఖలలో ఎలా ఉత్పన్నమవుతుంది? పై అధికారి, కింది అధికారి మధ్య జరిగే మౌఖిక సంభాషణ సమాచారం అవుతుందా? | $AS_1$ |
| | | 4. రాష్ట్ర, కేంద్ర సమాచార కార్యాలయాలకు స్వయంప్రతిపత్తి ఎందుకు ఇచ్చారు? | $AS_1$ |
| | | 5. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి ఉన్న అసలైన స్ఫూర్తిని తెలియచేస్తుంది. దీనిని మీరు ఎలా సమర్థిస్తారు? | $AS_1$ |
| | | 6. దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖలనుంచి ఏ పౌరుడికైనా సమాచారం అందుబాటులో ఉండేలా చెయ్యటానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? | $AS_1$ |
| | | 7. న్యాయ సహాయం ఆశించే ప్రజలకు న్యాయ సేవల ప్రాధాన్యత సంస్థ ఏ విధంగా దోహదపడుతుంది? | $AS_1$ |
| | | 8. లోక్ అదాలత్ ఉద్దేశం ఏమిటి? | $AS_1$ |
| | | 9. ఈ చట్టం కింద చేపట్టే కేసులు, ఉచిత న్యాయ సేవలు పొందటానికి పేర్కొన్న అర్హతలపై మీ అభిప్రాయం ఏమిటి? | $AS_2$ |
| | | 10. గ్రామ పెద్దలు, కోర్టులు వివాదాలు/ తగాదాలను పరిష్కరించే విధానాలను పోల్చండి. మీరు దేనిని ఇష్టపడతారు, ఎందుకు? | $AS_4$ |

**Note :**

$AS_1$ = Academic Standard 1 (Conceptual Understanding)

$AS_2$ = Academic Standard 2 (Reading the given text & interpretation

$AS_3$ = Academic Standard 3 (Information Skills)

$AS_4$ = Academic Standard 4 (Reflection on Contemporary issues and questioning)

$AS_5$ = Academic Standard 5 (Mapping Skills)

$AS_6$ = Academic Standard 6 (Appreciation and Sensitivity)

# 10 బోధనా వనరులు

తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు సమర్ధవంతంగా నిర్వహించడానికి వనరులు దోహదపడతాయి. పిల్లలకు అదనపు సమాచారం అందించడానికి, ఒక విషయం అర్థం చేయించడానికి, పిల్లలు సామగ్రితో ప్రతిచర్యలు జరపడానికి, బోధనను ఆకర్షణీయంగా చేయడానికి, పిల్లలు అదనపు సమాచారం సేకరించడానికి, పిల్లలో నైపుణ్యాలు పెంపొందించడానికి, ఒక విషయం గురించి తెలుసుకొనడానికి, ప్రశ్నించడానికి వనరులు తోడ్పడుతాయి.

**Resources required for Class 10 :**

## భూగోళశాస్త్రం మరియు అర్థశాస్త్రము - పార్టు-I

| పాఠం / | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 1 | భారతదేశం - భౌగోళిక స్వరూపాలు | • ఉనికి<br>• భౌగోళిక పూర్వ స్థితిగతులు<br>• ప్రధాన భౌతిక విభాగాలు<br>• హిమాలయ పర్వతాలు<br>• గంగాసింధు మైదానం<br>• ద్వీపకల్ప పీఠభూమి<br>• థార్ ఎడారి<br>• తీరమైదానాలు మరియు ద్వీపములు | • భారతదేశ నైసర్గిక పటము, ఉబ్బెత్తు పటము (Relief maps)<br>• భారతదేశ భౌగోళిక లక్షణాలపైగల విషయాన్ని చదువుట<br>• అట్లాసు, గ్లోబు<br>• వివిధ నైసర్గిక స్వరూపాలను తెలిపే చిత్రాలు / ఫొటోలు, హిమాలయాల చిత్రాలు ఎవరెస్ట్ అధిరోహించిన వారి చిత్రాలు. |
| 2 | అభివృద్ధి భావనలు | • అభివృద్ధి వేటికి హామినిస్తుంది?<br>• వివిధ రకాల ప్రజలు, వివిధ లక్ష్యాలు<br>• ఆదాయం మరియు ఇతర లక్ష్యాలు<br>• వివిధ దేశాలను, రాష్ట్రాలను ఏ విధంగా పోల్చాలి?<br>• ఆదాయము, ఇతర అంశాలు<br>• ప్రజా సౌకర్యాలు<br>• మానవాభివృద్ధి నివేదిక | • ప్రపంచ రాజకీయ పటం<br>• ప్రపంచ నైసర్గిక పటం<br>• గ్లోబు మరియు అట్లాస్<br>• క్షేత్ర పర్యటనలు<br>• అభివృద్ధిపై అదనపు సమాచారం<br>• అభివృద్ధిపై వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు<br>• ప్రపంచ అభివృద్ధి నివేదిక-2012<br>• 2011- జనగణన పట్టికలు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| | | • భారతదేశం మరియు పొరుగు దేశాలు, 2013 దత్తాంశము ఆధారంగా<br>• గడచిన కాలం నుండి ప్రగతి దిశగా అభివృద్ధి | |
| 3 | ఉత్పత్తి, ఉపాధి | • ఆర్థిక వ్యవస్థ రంగాలు<br>• స్థూల దేశీయోత్పత్తి (GDP)<br>• GDP ని ఎలా గణించాలి?<br>• రంగాల ప్రాముఖ్యతలో మార్పులు : ఉత్పత్తి అయిన వస్తుసేవల విలువ మరియు ప్రజల ఉపాధి<br>• ఉపాధి : భారతదేశంలో శ్రమ జీవనం<br>• భారతదేశంలో సంఘటిత, అసంఘటిత రంగాల ఉపాధి ఏవిధంగా ఎక్కువ ఉపాధి అవకాశాలు మరియు మంచి పరిస్థితులు కల్పించాలి? | • క్షేత్ర పర్యటనలు<br>• ఉత్పత్తి, ఉద్యోగితకు సంబంధించిన విషయాన్ని చదువుట<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• అవ్యవస్థీకృత రంగాల చిత్రాలు |
| 4 | భారతదేశ శీతోష్ణస్థితి | • శీతోష్ణస్థితి & వాతావరణం<br>• క్లైమోగ్రాఫ్స్ – భారతదేశం<br>• శీతోష్ణస్థితి & వాతావరణంను ప్రభావితం చేయు కారకాలు : భూమధ్యరేఖ నుండి అక్షాంశాల దూరం, భూమి నీరు సంబంధం, భౌతిక స్థితి, ఉపరితల వాతావరణ ఆవర్తనం<br>• శీతాకాలం<br>• వేసవికాలం<br>• ఋతుపవన ఆగమనం<br>• తిరోగమన ఋతుపవనం<br>• భూతాపం & (Global warming) శీతోష్ణ స్థితిలో మార్పు<br>• AGW మరియు శీతోష్ణస్థితి మార్పు<br>• భారతదేశంపై మార్పు ప్రభావం | • నైసర్గిక స్వరూపాలను తెలిపే భారతదేశ పటం<br>• భారతదేశం – శీతోష్ణస్థితి పటాలు<br>• శీతోష్ణస్థితి & వాతావరణంపైగల విషయాన్ని చదువుట<br>• భారతదేశ శీతోష్ణస్థితిపై వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• చిత్రాలు<br>• అట్లాసు<br>• గ్లోబు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 5 | భారతదేశ నదులు, నీటి వనరులు | • హిమాలయా నదులు : సింధు నదీ వ్యవస్థ, బ్రహ్మపుత్ర వ్యవస్థ<br>– ద్వీపకల్ప నదులు<br>– నీటి వినియోగం<br>– ఇన్‌ఫ్లో మరియు అవుట్ ఫ్లో<br>• తుంగభద్ర నది పరివాహకంలో నీటి వినియోగం<br>• నీటి సద్వినియోగంపై ఒక అధ్యయనం : మహారాష్ట్రలోని హైవెర్ బజార్<br>• నీరు ఒక సాధారణ వనరు | • నదులు మరియు ఇతర నీటి వనరులను చూపే భారతదేశ పటం<br>• క్షేత్ర పర్యటనలు<br>• నదులు & ఇతర నీటి వనరులపై గల సమాచారాన్ని చదువుట<br>• డ్యాములు, ప్రకృతి వైపరీత్యాల చిత్రాలు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• ఇంటర్‌నెట్ |
| 6 | జనాభా | • మన స్వంత ప్రాంతంపై సర్వే (జనాభా)<br>• జనాభా గణన దేనిని తెలుపుతుంది?<br>• వయస్సు నిర్మాణం<br>• లింగ నిష్పత్తి<br>• అక్షరాస్యత రేటు<br>• ఆయుః ప్రమాణం జనాభావృద్ధి & జనాభా మార్పులో ప్రక్రియలు<br>• జనాభా పరిమాణంలో మార్పులు<br>• జనసాంద్రత | • క్షేత్ర పర్యటనలు<br>• జనాభా గణన –2011 చదువుట<br>• స్థానిక పటం<br>• అట్లాసు |
| 7 | ప్రజలు – నివాస ప్రాంతాలు | • నివాస ప్రాంతమంటే ఏమిటి?<br>• నివాస ప్రాంతాలు ఎలా ప్రారంభమయ్యాయి?<br>• వ్యవసాయం విస్తరణ మరియు పట్టణాల ఆవిర్భావం<br>• నివాస ప్రాంతాలు ఎలా మార్పు చెందాయి?<br>• ఎలాంటి ప్రాంతాలు నివాస ప్రాంతాలుగా ఆకర్షించబడ్డాయి?<br>• నివాస ప్రాంతాలు ఏవిధంగా సంఘటితమయ్యాయి?<br>• భారతదేశంలో పట్టణీకరణ<br>• భారతదేశ నివాస ప్రాంతాలు – క్రమానుగతశ్రేణి<br>• పట్టణీకరణ సమస్యలు | • ముఖ్యపట్టణాలు, నగరాలను సూచించే భారతదేశ పటం<br>• వివిధ రకాల ఇళ్ల చిత్రాలు<br>• క్షేత్రపర్యటన<br>• విషయాన్ని చదువుట<br>• పట్టణీకరణ & దాని సమస్యలపై చిత్రాలు<br>• అట్లాసు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 8 | ప్రజలు, వలసలు | • వలస – ఒక కేస్ స్టడీ<br>• వలస పోకడలను (రీతులను) లెక్కించడం & వర్గీకరించడం<br>• భారతదేశంలో వలసలు (2001, 2011 జనాభా లెక్కలు)<br>• గ్రామీణ – పట్టణ వలసలు<br>• ఋతు సంబంధ & తాత్కాలిక వలసలు<br>• మహారాష్ట్రలోని చెరకు కొనేవారు<br>• ప్రజలు వలసపోతే ఏమవుతుంది?<br>• అంతర్జాతీయ వలస | • కేస్ స్టడీ<br>• భారతదేశ రాజకీయ పటం<br>• వలసలపై గల విషయాన్ని చదువుట<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• వలసలకు సంబంధించిన చిత్రాలు<br>• అట్లాసు<br>• ప్రపంచ రాజకీయ పటం |
| 9 | రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ | • రాంపూర్ గ్రామం కథ<br>• రాంపూర్‌లో వ్యవసాయం<br>• భూమి & ఇతర సహజవనరులు<br>• రాంపూర్‌లో భూపంపిణీ<br>• ఉత్పత్తి వ్యవస్థాపన a)భూమి, b)యంత్రాలు, పరికరాలు, c)ముడిపదార్థాలు & ద్రవ్యము, d)విజ్ఞానము & నిర్వహణ<br>• శ్రమ : పొలంలో & వేతనాలకు<br>• మూలధనం : భౌతిక & వర్కింగ్ మూలధనం ఏర్పాటు<br>• అధికోత్పత్తి లేదా వ్యసాయదారులకు నష్టం<br>• వ్యవసాయేతర కార్యకలాపాలు<br>• రాంపూర్‌లోని చిన్న తరహా పరిశ్రమలు<br>• రాంపూర్‌లోని దుకాణదారులు<br>• రవాణా | • గ్రామ పటం<br>• క్షేత్ర పర్యటన<br>• చిత్రాలు<br>• గ్రామ వృత్తుల చిత్రాలు<br>• అట్లాసు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 10 | ప్రపంచీకరణ | • వివిధ దేశాలలో ఉత్పత్తి<br>• వివిధ దేశాల ఉత్పత్తి అనుసంధానం<br>• విదేశీ వ్యాపారం & మార్కెట్ల సమైక్యత<br>• ప్రపంచీకరణ అనగానేమి?<br>• ప్రపంచీకరణకు తోడ్పడిన కారకాలు<br>• సాంకేతికత<br>• విదేశీ వ్యాపారం మరియు విదేశీ మూలధన విధానాల సరళీకరణ<br>• అంతర్జాతీయ (విశ్వవ్యాప్త) పాలనా సంస్థలు<br>• ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)<br>• భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావం<br>• చిన్న ఉత్పత్తిదారులు<br>• శుద్ధ ప్రపంచీకరణ కొరకు పోరాటాలు | • ప్రపంచం – రాజకీయపటం<br>• ప్రపంచీకరణపై గల విషయాన్ని చదవడం<br>• ప్రపంచీకరణ సంబంధించిన వ్యాసాల వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• యూ ట్యూబ్<br>• అట్లాసు<br>• మార్స్–చిత్రాలు |
| 11 | ఆహార భద్రత | • దేశం కోసం ఆహారభద్రత<br>• ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల<br>• ఆహార ధాన్యాల లభ్యత<br>• ఇతర ఆహార పదార్థాలు<br>• ఆహారాన్ని పొందుట<br>• ప్రజా పంపిణీ వ్యవస్థ<br>• పోషకాహార స్థితి | • క్షేత్ర పర్యటనలు<br>• ఆహార భద్రత గురించిన అదనపు విషయాన్ని చదువుట<br>• చిత్రాలు<br>• సమాచార పట్టికలు<br>• పోషకాహార ఛార్టులు, చిత్రాలు |
| 12 | సమానత – సుస్థిర అభివృద్ధి | • మళ్ళీ అభివృద్ధి...<br>• పర్యావరణం & అభివృద్ధి<br>• పర్యావరణం పట్ల ప్రజల హక్కులు<br>• న్యాయంతో కూడిన సుస్థిరాభివృద్ధి దిశగా<br>• ప్రజాపంపిణీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం | • ప్రపంచ పటం, అట్లాసు<br>• క్షేత్ర పర్యటనలు<br>• నిరంతరాభివృద్ధి గురించిన విషయాన్ని చదువుటత<br>• పట్టణీకరణ, అభివృద్ధిని సూచించే చిత్రాలు<br>• స్థానిక ఉద్యమాల చిత్రాలు, సమాచారం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| | | | |
| **పార్టు-II - చరిత్ర మరియు రాజనీతి శాస్త్రం** | | | |
| 13 | ప్రపంచ యుద్ధముల మధ్య ప్రపంచం (1900-1950) భాగం-I | • ప్రపంచ యుద్ధాలు : నమ్మశక్యంకాని నిజాలు<br>• రెండు ప్రపంచ యుద్ధాల కారణాలను పోల్చడం<br>• తీవ్రమైన జాతీయ భావం, సామ్రాజ్య వాదం, రహస్య కూటములు, ఆయుధపోటీ, సైనిక వాదం<br>• రెండవ ప్రపంచ యుద్ధానికి గల ప్రత్యేక పరిస్థితులు<br>• వర్సయిల్స్ సంధి<br>- నానాజాతి సమితి<br>- క్రూరమైన పెత్తనం కోసం జర్మనీ సవాలు<br>- సామ్యవాము & USSR వలన భయము<br>• ప్రపంచ యుద్ధాల ఫలితాలు<br>- వ్యక్తుల విలువ ఆధారంగా ప్రజాస్వామ్య సూత్రాల ఏర్పాటు<br>- నూతన అధికార సమతుల్యలము<br>- నూతనఅంతర్జాతీయ సంస్థలు<br>- మహిళలకు ఓటు హక్కు కల్పన | • చిత్రాలు - ప్రపంచ యుద్ధం<br>• యుద్ధం జరిగిన తీరుపై ఫ్లో చార్ట్<br>• అట్లాసు<br>• గ్లోబు<br>• ప్రపంచ పటం<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |
| 14 | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం (1900-1950) భాగం-II | • రష్యా సామ్యవాద విప్లవాలు<br>• గొప్ప ఆర్థిక మాంద్యము<br>• జర్మనీలో నాజీయిజం ఆవిర్భావం<br>• ఓటమి మరియు ముగింపు | • ప్రపంచ రాజకీయ పటం<br>• అట్లాసు, గ్లోబు<br>• విషయాన్ని చదువుట<br>• యుద్ధ చిత్రాలు, టైమ్‌లైన్ ఛార్టు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 15 | వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉ ద్యమాలు | • చైనా : రెండు విభిన్న దశలు<br>• రిపబ్లిక్ ఏర్పాటు<br>• చైనా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం<br>• నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటు చేయడం : 1949–54<br>• భూ సంస్కరణలు<br>• వియత్నాం: వలస పాలకులిద్దరికీ వ్యతిరేకంగా<br>• వలపవాద అనుభవాలు<br>• వియత్నామీయుల జాతీయోద్యమ ఆవిర్భావం<br>• నూతన వియత్నాం రిపబ్లిక్<br>• యుద్ధంలోకి అమెరికా ప్రవేశం<br>• నైజీరియా : వలస పాలకులకు వ్యతిరేకంగా సంఘటితం<br>• బ్రిటిష్ వలస వాదము, జాతి నిర్మాణము<br>• స్వాతంత్ర్యము & బలహీన ప్రజాస్వామ్యము<br>• చమురు, పర్యావరణం & రాజకీయాలు | • ప్రపంచపటం<br>• చిత్రాలు, వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• విషయ సమాచారాన్ని చదువుట<br>• గ్లోబు, అట్లాసు, ఫ్లో ఛార్టు |
| 16 | భారతదేశ జాతీయోద్యమం – దేశ విభజన, స్వాతంత్ర్యం 1939–1947 | • యుద్ధానికి భారతీయులు మద్దతు ఇచ్చారా? 1939–42<br>• ముస్లిం లీగ్<br>• హిందూ మహాసభ మరియు RSS<br>• పాకిస్తాన్ తీర్మానం<br>• బ్రిటిష్ వారిని ఎవరు వెళ్ళేలా చేసారు?<br>• ప్రజల తిరుగుబాటు 1946–48<br>• ముస్లింలీగ్ & కాంగ్రెస్ : అధికార బదిలీకి సంప్రదింపులు<br>• విభజన ప్రత్యామ్నాయ మార్గాలు<br>• విభజన & వలస<br>• సంస్థానాల విలీనం | • భారతదేశ రాజకీయ పటం<br>• విషయ సమాచారాన్ని చదువుట<br>• స్వాతంత్ర్యోద్యమ నాయకుల చిత్రాలు<br>• టైమ్‌లైన్ ఛార్టు |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 17 | స్వతంత్ర భారత రాజ్యాంగం నిర్మాణం | • రాజ్యాంగ అవసరం ఏమిటి?<br>• భారత రాజ్యాంగ పునః సందర్శన<br>• నేపాల్ రాజ్యాంద ప్రవేశిక 2007<br>• జపాన్ రాజ్యాంగ ప్రవేశిక 1946<br>• రాజ్యాంగ సభ చర్చలు<br>• ముసాయిదా రాజ్యాంగం<br>• రాజ్యాంగం భవిష్యద్దర్శనం<br>• ప్రాథమిక హక్కులపై చర్చలు<br>• నేటి రాజ్యాంగం | • విషయ సమాచారాన్ని చదువుట<br>• చిత్రాలు<br>• సమాచార పట్టికలు<br>• భారతదేశ పటం, అట్లాసు<br>• ప్రపంచపటం<br>• రాజ్యాంగ నిర్మాతల చిత్రాలు |
| 18 | స్వతంత్ర భారతదేశం (మొదటి 30 సంవత్సరాలు 1947–1977) | • మొదటి సార్వత్రిక ఎన్నికలు<br>• ఎన్నికల విధానం<br>• రాజకీయ వ్యవస్థలో ఏకపార్టీ ఆధిపత్యం<br>• రాష్ట్రాల పునర్వవస్థీకరణ డిమాండ్<br>• రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం 1956<br>• సామాజిక – ఆర్థిక మార్పు<br>• విదేశీ విధానం – యుద్ధాలు<br>• హిందీ వ్యతిరేక ఉద్యమాలు<br>• హరిత విప్లవం<br>• ప్రాంతీయ పార్టీలు, ప్రాంతీయ ఉద్యమాలు<br>• బంగ్లాదేశ్ యుద్ధం<br>• అత్యవసర పరిస్థితి | • భారతదేశ రాజకీయ పటం<br>• కాలశ్రేణి చార్ట్ (Time line chart)<br>• చిత్రాలు<br>• ప్రపంచ పటం<br>• దేశనాయకుల చిత్రాలు<br>• అట్లాసు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• ఆంధ్రప్రదేశ్ పటం |

| పాఠం / అధ్యాయం సంఖ్య | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 19 | రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977–2007 | • అత్యవసర పరిస్థితి తరువాత తిరిగి ప్రజాస్వామ్యం<br>• 1977 ఎన్నికలు – అత్యవసర పరిస్థితి ముగింపు<br>• 1970 నాటి కొన్ని ముఖ్య పార్టీలు BLD కాంగ్రెస్, CPI (M) DMK, జన సంఘ్ SAD<br>• ప్రాంతీయ పార్టీలు – ఆంధ్రప్రదేశ్<br>• అస్సాం ఉద్యమం<br>• పంజాబ్ ఆందోళన<br>• రాజీవ్ గాంధీ కాలంలో నాటి నూతన చర్యలు<br>• మతతత్వం ఉన్నత స్థానాలలో అవినీతి పెరుగుదల<br>• సంకీర్ణ రాజకీయాల శకం<br>• మండల్, మందిర్ & మార్కెట్ | • ఎమర్జెన్సీ–సమాచారం<br>• చిత్రాలు, వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• భారతదేశ పటం<br>• దేశనాయకుల చిత్రాలు |
| 20 | ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం | • రెండవ ప్రపంచ యుద్ధం తరువాత<br>• UNO<br>• ప్రచ్ఛన్న యుద్ధం (1945–1991)<br>• పరోక్ష ఎన్నికలు<br>• సైనిక ఒప్పందాలు<br>• ఆయుధ, అంతరిక్ష పోటీ<br>• నానాజాతి సమితి<br>• పశ్చిమ ఆసియా ఘర్షణలు<br>• మధ్య ప్రాచ్యంలో పెరుగుతున్న జాతీయోద్యమము<br>• శాంతి ఉద్యమము<br>• USSR పతనం | • ప్రపంచ పటం<br>• భారతదేశ పటం<br>• మాదిరి (MOCK) UNO<br>• అట్లాసు, గ్లోబు<br>• అదనపు సమాచారం<br>• UNO చిత్రాలు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |

| పాఠం / అధ్యాయం | పాఠం పేరు | కీలక భావనలు | బోధనా వనరులు మరియు TLM |
|---|---|---|---|
| 21 | సమకాలీన సామాజిక ఉద్యమాలు | • పౌర హక్కులు & 1960 నాటి ఇతర ఉద్యమాలు<br>• USSRలో మానవ హక్కుల ఉద్యమము<br>• అణు వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు<br>• ప్రపంచీకరణ, నిర్వాసితులైన ప్రజలు, పర్యావరణ ఉద్యమాలు<br>• యూరప్‌లో గ్రీన్‌పీస్ ఉద్యమము<br>• భోపాల్ గ్యాస్ దుర్ఘటన<br>• సంబంధింత ఉద్యమాలు<br>• సైలెంట్ వ్యాలీ ఉద్యమము 1973–85<br>• నర్మదానదిపై ఆనకట్టలకు వ్యతిరేకంగా ఉద్యమము<br>• సామాజిక న్యాయం కోసం మహిళా ఉద్యమాలు<br>• ఆడవాళ్ళు ఏకమైతే<br>• మానవ హక్కులపై సామాజిక అవగాహన కల్పించడం<br>• మెరియా–ఫైబీ ఉద్యమము | • ప్రపంచ పటం<br>• విషయాన్ని చదువుట<br>• భారతదేశ పటం<br>• పేపర్ క్లిప్పింగ్స్<br>• క్షేత్ర పర్యటనలు<br>• స్థానిక ఉద్యామాల సమాచారం<br>• కొన్ని విజయగాథలు |
| 22 | పౌరులు, ప్రభుత్వాలు | • సమాచారమంటే ఏమిటి?<br>• ఎవరు బాధ్యులు?<br>• బహిరంగపరచక పోవడానికి (రహస్యం) మినహాయింపులు<br>• ప్రజలు మరియు RTI | • ఇంటర్వ్యూ<br>• సర్వే<br>• పేపర్ క్లిప్పింగ్స్<br>• ఛార్ట్స్<br>• భారతదేశం, ఆంధ్రప్రదేశ్ పటాలు<br>• కొన్ని విజయగాథలు |

## Resources required for classes 9 & 8

- Video of space
- Atlas
- Charts
- India map
- Chart showing fixed and variable assets
- Map of Africa
- Different forms related to driving license
- World map
- Different types of rocks
- Globe
- Cereals
- Map of Europe
- Traffic signals
- World map (physical and poilitical)
- Atlas (Oxford)
- India map (political and physical)
- Andhra Pradesh map (political and physical)
- Movements of the earth (Videos CDs) a) Rotation of the earth b) Revolution of ther earth
- Available Raw materials / minerals
- Currency - coins - notes old / new (according to availability)
- Cheque
- Cash deposit form
- Bank pass book
- A/c opening application form etc
- Copy of Indian Constitution
- Photo of parliament
- Model Form of FIR
- Copy of RTE Act
- Differnt musical instruments
- Different varieties of sports material
- Different pictures related to natural calamities collected from, news papers / magazines
- Globe
- Charts
- Particulars of populations 2011
- Baro meter
- Samples of different soils
- Stationary of bank transactions
- Draft
- Cash with drawl form
- ATM Card
- Photos of National leaders
- National symbols
- Photo of president palace
- BMI chart
- Copy of RTI act
- Pictures video of differnt dance forms of India

## సాంఘిక శాస్త్రం అవసరమైన ఇతర వనరులు

| | | |
|---|---|---|
| 1. రెఫరెన్స్ పుస్తకాలు | – | ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం పుస్తకాలు. |
| | – | డిగ్రీ తెలుగు అకాడమి భూగోళశాస్త్రం |
| | – | యోజన |
| | – | ఇండియా టుడే |
| | – | CBSE Books (NCERT) |
| | – | ICSE Books |
| | – | ఏకలవ్య Text Books |
| | – | దినపత్రికలు |
| | – | దిన పత్రికలలోని ఆర్టికల్స్ |
| 2. సోషల్ స్టడీస్ ఫోరాలు/క్లబ్‌లు | – | సోషల్ స్టడీస్ ఫోరం/క్లబ్‌లు |
| | – | ఉపాధ్యాయ సంఘాలు |
| 3. వనరుల కేంద్రాలు | – | SCERT, Hyd |
| | – | DIET |
| | – | జిల్లా గ్రంథాలయాలు |
| | – | పాఠశాల గ్రంథాలయాలు |
| 4. మానవ వనరులు | – | బ్యాంక్ సిబ్బంది |
| | – | అడ్వకేట్స్ |
| | – | పోలీస్ సిబ్బంది |
| | – | ప్రజా ప్రతినిధులు |
| | – | MRO, MDO, MEO |
| 5. మీడియా | – | టెలికాన్ఫరెన్స్‌లు |
| | – | Suject వారి C.Dలు |
| | – | MANA T.V |
| | – | సప్తగిరి ఛానల్ |
| | – | www.weekly.com |
| | – | www.aravindaguptatoys.com |
| | – | www.pbs.org/teachers |

పైన తెలిపిన వనరులతో పాటు సాంఘికశాస్త్ర బోధకులు తమ బోధనాభ్యసన ప్రక్రియలను పరిపుష్టి చేసుకొనడానికి మరికొన్ని వివరాలు తెలుసుకోవాల్సిన అవసరముంది. ప్రధానంగా సాంఘికశాస్త్ర విద్యాప్రణాళికలు రూపొందించడం, పాఠ్యప్రణాళికలు తయారుచేయడం, పాఠ్యపుస్తకాల సామగ్రిని రూపొందించే సంస్థల వివరాలను తెలుసుకోవాలి. అట్లే కొన్ని ప్రచురణ సంస్థల వివరాలు, పఠనీయ గ్రంథాల వివరాలు, ఉపయుక్తమైన చలనచిత్రాల వివరాలు, ఉపయుక్తమైన వెబ్‌సైట్ల వివరాలు తెలుసుకొని ఉండాలి. వీటి సహాయంతో సాంఘికశాస్త్ర బోధనాభ్యసన ప్రక్రియలు ఫలవంతంగా (affectively) నిర్వహించవచ్చు. ఈవివరాలను తెలుసుకుందాం.

## Website

- www.weebly.com
- www.pbs.org/teachers
- www.askgerography.com
- http://www.nationalgeographic.com
- http://www.animalplanet.co.uk
- http://www.britanica.com
- www.siethyd.ap.gov.in
- www.neok12.com/History-of-India.htm - has many videos on topics in social science
- Eklavya publications, http://www.eklavya.in
- Sangati interactive teaching learning skills, http://avehiabacus.org/about.htmlhttp://scholls.indiawaterportal.org/
- Me and my city - Sunitha Nadhamuni and Rama Errabelli

  Janagraha center for Citizenship and Democracy, www.janaagraha.org
- Water related projects and resources, http://schools.indiawaterportal.org/
- Heritage related resources

  The Indian National Trust for National culture heritage, http://www.intach.org/
- Curriculum based story books: IETS publications

  http://www.ilfsets.com/solutions.asp?secid=1&menuid=1&childid=2&pageid=345
- http://www.worldsocialscience.org/, the site of the Internatios Social Science Council.
- UNESCO's Social and Human Sciences page, http://www.unesco.org/new/en/social-and-human-sciences/ and Education page, http://www.unesco.org/en/education
- The IEA's Civic Education study link is, http://www.iea.nl/icces.html.
- Bombay Natural History Society, http://www.bnhs.org
- Kalpavriksha Environment Action Group, http://www.kalpavriksha.org

- Center of Environment Eduction, India, http://www.ceeindia.org/cee/index.html
- www.aravindaguptatoys.com
- www.new/teaching strategies
- http://www.school.discovery.com
- http://www.incredibleindia.org
- http://www.greenpeace.org
- http://www.arvindguptatoys.om
- Down to Earth magazine, http://www.downtoearth.org.in
- Center for science and environment, India,http://www.cseindia.org
- Kotagiri shekar youtube
- Gurudeva.come new
- www.khanacadem.com

**Organisations that Work on Social Sciences at School Level - On Curriculum and Material Development Issues**

| Sl.No. | Name of Organisation | Location |
|---|---|---|
| 1 | Eklavya | Bhopal, MP |
| 2 | Uttrakhand Seva Nidhi | Almora, Uttarakhand |
| 3 | Nirantar | New Delhi |
| 4 | Khoj | Mumbai |
| 5 | Avehi Abacus | Mumbai |
| 6 | Swanirbhar, Organisation based in Noth 24 Pargana | West Bengal |
| 7 | SAHMAT, Safdar Hashmi Memorial Trust | New Delhi |
| 8 | Vidya Bhawan Society | Udipur, Rajasthan |
| 9 | Digantar | Jaipur, Rajasthan |
| 10 | Pravah | Delhi |

**Schools that have used Innovative Methods to Teach Social Science**

| Sl.No. | Name of School | Location |
|---|---|---|
| 1 | The School | Chennai |
| 2 | Rishi Valley School, (Social Science and History curriculum for classes 4 to 7) | Madanapalle |
| 3 | Shishu Van | Bombay |
| 4 | Center for Learning | Bangalore, Hyderabad |
| 5 | Aadharshila | Sendhwa, MP |
| (Most of these schools have their websites where contacts and materials can be accessed | | |

**Publishers in Social Sciences**

- **Granthshilpi -** New Delhi
- **Bharat Gyan Vigyan Samiti -** Delhi
- **Publication division -** New Delhi
- **Children's Book Trust** - New Delhi
- **Books on Social Science education by Sage Publications,** New Delhi
- **Books published for Children by Oxford University Press,** New Delhi
- **People's History series, Tulika Publications,** Chennai
- **Katha,** New Delhi
- **Navayana,** New Delhi
- **Eklavya**, Bhopal
- **NCERT,** New Delhi
- **National Book Trust,** New Delhi
- **Tara,** Chennai

## Some useful Books

- **Samjik Adhayanan -** 6, 7 and 8 - Text books developed and publshed by Eklavya, Bhopal (Hindi)
- **Textbook of Social Science** for class 6, 7 and 8 (English, 1994) : Eklavya, Bhopal.
- **Textbooks of Social Science** for classes 6 & 7, developed by Eklavya for Lok Jumbish Parishad, Rajasthan, 1999 / 2000
- **Samajik Adhayan Sikshan -** Ek Prayog, published by Eklavya

- **Hamari Dharati, Hamara Jeewan,** textbooks for classes 6, 7 & 8, Uttarakhand Sewa Nidhi, Almora
- **Workbooks** for Rajasthan textbooks for classes 6, 7 & 8
- **Workbooks** for Haryana for Class 6, 7 & 8 (2008)
- **Text Book of Chattisgarh** for classes 3 to 8 : EVS and Social Sciences, SCERT, Raipur
- **Textbooks for Ladakh Hill council** on Environmental Studies Part-II for classes 4 & 5
- **Out Tribal Ancestors -** Prehistory for Indian Schools, Part 1 & 2, Rishi Valley Education Series
- **Sangam Age and Age of the Pallavas -** TVS Education Society & Macmilan
- **The Yound Geographer Series,** Haydn Evans, Wheaton - Pergamon
- **Geography Direct -** Colins Educational
- **Khushi-Khushi** for class 3, 4, 5 : Eklvya, Bhopal
- **Apne As pas,** textbook for classes 4 & 5, Digantar, Jaipur
- **Kuchh Karen,** Vidya Bhawan Society, Udaipur
- **Textbooks** of NCERT for class 3 to 8 : NCERT, New Delhi
- **Textbooks** of EVS and Social Science for classes 3 to 8, SCERT, Delhi

### Some Resource & Reference Books

- **Itihas ke Srote,** bhag - 1, A resource book for teachers, published by Eklavya
- **People, Places and Change** : An Introduction to Wrold Cultures by Berry and Ford
- **Puffin History of India** series by Puffin Books, Delhi
- **Social Science Learning in Schools -** Documentation of the Eklavya's social science experiment, Edited by Prof Poonam Batra and published by SAGE
- **Teaching Social Science in Schools -** by Alex M George and Amman Madan, Published by SAGE
- **Walk With Me -** A guide for inspiring Citizenship Action - Pravah, New Delhi
- **Writings of Teachers Ideas for the Classroom -** East West Books, Madras
- **Social Studies Instruction in the Elementary School** by Richard E Servey
- **Learning from Conflict** by Prof Krishna Kumar
- **Turning the Pot Tilling the Land** byu Kancha IKAIAH - Narayana Books
- **Different Tales Series -** Anveshi and D.C.Books, Kerala
- **Localised Resource Books as Models for Creation**
- **Our City Delhi -** Narayani Gupta - Oxford University Press

***(Source : Azim Premji Foundation News Letter IssueXV August - 2010***